: fb.com/vaartha
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

14-3-2023
మంగళవారం
సంపుటి : 29
సంచిక : 42,
పేజీలు : 10+6
వెల : 6.50

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM


తెలుగు పాట ఖ్యాతి ఖండాంతరాలను దాటింది. కళలకు ఎల్లలు లేవని నిరూపించింది. ఆర్ఆర్ఆర్‌లోని 'నాటు నాటు' పాటకు ఆస్కార్ పురస్కారం భారతీయ చలన చిత్ర చరిత్రలో సరికొత్త అధ్యాయం. 95వ ఆస్కార్ పురస్కారానికి మొత్తం ఐదు పాటలు నామినేట్ కాగా, వాటిలో నాటు నాటు పాట మాత్రమే ఎంపిక కావడం ఒక విశేషమైతే, ఈ అత్యున్నత అవార్డు మరో భారతీయ డాక్యుమెంటరీ చిత్రానికి కూడా లభించడం మరో విశేషం.







తెలుగు పాట ఇప్పుడు ప్రపంచవ్యాప్తమైంది.
-రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



ప్రతిష్టాత్మక గౌరవం అందుకున్న ఆర్ఆర్ఆర్ టీమ్‌కు అభినందనలు.
-ప్రధాని నరేంద్ర మోడీ



తెలుగుపాటకు అంతర్జాతీయ గుర్తింపుతో మనసు ఉప్పొంగిపోతోంది
-ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి





ఈ విజయం ఆర్ఆర్ఆర్ చిత్రానికే కాదు.. మొత్తం దేశానికి లభించిన అరుదైన గౌరవం.
-రాజమౌళి

# తెలుగు పాటకు పట్టాభిషేకం

## ఆస్కార్ అందుకున్న 'నాటు.. నాటు'

**ప్రపంచ గౌరవం సాధించిన 'ఆర్ఆర్ఆర్'**

**లాస్‌ఏంజెల్స్‌లోని డాల్బీ వేదికపై ఆనందడోలికల్లో రాజమౌళి, కీరవాణి, చంద్రబోస్ ఎన్టీఆర్, రామ్‌చరణ్**

**కోట్లాది అభిమానుల జేజేలు అందుకున్న త్రిబుల్ఆర్ టీమ్**

**'ది ఎలిఫెంట్ విష్పరర్స్' డ్యాక్యుమెంటరీ చిత్రానికీ ఆస్కార్**

**అభినందనలు తెలిపిన ప్రధాని, సిఎంలు కెసిఆర్, జగన్ ఇతర ప్రముఖులు**

మరికొన్ని వార్తలు 2, 5 పేజీల్లో

**లాస్‌ఏంజెల్స్, మార్చి 13:** ప్రపంచం మొత్తం యావత్తుఎదురుచూసిన ఆస్కార్ అవార్డుల వేడుక అట్టహాసంగా కొనసాగింది. లాస్‌ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్స్‌లో సోమవారం ఉదయం ఐదున్నర గంటలకు ప్రారంభం అయిన ఈ వేడుకల్లో ఆర్‌ఆర్ ఆర్ చిత్రం పాట నాటునాటు ఇపుడు విశ్వవ్యాప్తం అయింది. అందరి ఆశలు అంచనాలకు తగినట్లుగానే ఆర్ఆర్ఆర్ ఆస్కార్ విజేతగా నిలిచింది. ఒరిజినల్ సాంగ్‌కేటగిరీలో నాటునాటు పాటకు ఈ అవార్డు రావడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అయింది. ఎనిమిది దశాబ్దాలు దాటిన తెలుగు సినీ చరిత్రలో ఇప్పటివరకూ ఏ తెలుగు సినిమాకు రాని ప్రపంచస్థాయి గుర్తింపు ఇది. దీనిపై యావత్ తెలుగుప్రజలు సంతోషం వ్యక్తంచేసారు. ఆర్ఆర్ఆర్ టీమ్‌కి అభిమానులతోపాటు సినీ సెలబ్రిటీలు రాజకీయ నాయకులు అభినందనలు తెలిపారు. ఆస్కార్ అవార్డు ఫస్ట్ ఇండియన్ ఫీచర్‌ఫిలిమ్‌కూడా ఆర్ఆర్ఆర్ కావడమే విశేషం. ఒరిజినల్‌సాంగ్‌కేటగిరీలో ఆర్ఆర్ఆర్ పాటకు అవార్డు దక్కింది. పాటకు సంగీతం అందించిన కీరవాణి, పాటను రాసిన రచయిత చంద్రబోస్ స్టేజ్ ఎక్కి అవార్డును అందుకున్నారు. స్టేజిపై కీరవాణి యావత్‌భారత అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. 95వ అకాడమీ అవార్డుల్లో ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో 81 పాటలు పోటీపడ్డాయి. అందులో 15 పాటలను క్రోడీకరించారు. వాటినుంచి ఐదు పాటలను నామినేట్‌చేసారు. ఫిక్షనల్ పీరియాడిక్ మూవీగా ≫2

# వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ చర్యలు




ముస్లిం మత పెద్దలతో సిఎం జగన్

**ముస్లిం ఖాజీల పదవీకాలం పదేళ్లు పొడిగింపు**

**విజయవాడలో హౌజ్‌హౌస్ నిర్మాణం: సిఎం జగన్**

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్తప్రతినిధి:** వక్ఫ్‌బోర్డు ఆస్తులను రక్షించే దిశగా పటిష్టమైన కార్యచరణను చేపడుతున్నట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.విజయవాడలో హాజ్‌హౌస్‌ను నిర్మించాలన్న ముస్లిము మత పెద్దల విజ్ఞ ప్తి మేరకు అందుకు అనుగుణంగా చర్యలను చేపడుతున్నట్లు తెలిపారు.ఇందుకు అవసరమైన స్థల సేకరణకు అధికారులకు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు.ముస్లిం ఖాజీల పదవి కాలాన్ని మూడేళ్ల నుంచి 10 ఏళ్లకు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి జగన్ ప్రకటించారు. కర్నూలులో ఉర్దూ విశ్వవిద్యాలయాల భవనాలను వేగవంతంగా పూర్తి చేస్తామని స్పష్టం చేసారు.సయ్యద్ కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదించామన్నారు.సోమవారం తన వ్యక్తిగత కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి హాజరైన ముస్లిం సంఘాల ప్రతినిధులతో సిఎం జగన్ సమావేశమయ్యారు.,ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు. వక్ఫ్‌బోర్డు ఆస్తులు అన్యాక్రాంతమవుతున్న విషయాన్ని సిఎం దృష్టిలో వారుపెట్టారు. వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ, మదరసాలలో విద్యావాలంటీర్లు జీతాల చెల్లింపు, ముస్లింల అభ్యున్నతికి సలహాదారుల నియామకం వంటి అంశాలను వారు సీఎం జగన్‌కు తెలిపారు.కడపలో అసంపూర్తిగా ఉన్న హౌజ్ నిర్మాణం చేపట్టాలని సిఎం జగన్ ముస్లిమ్ మత పెద్దల విజ్ఞప్తి మేరకు ఆదేశించారు. అన్ని మతాల భూముల ఆస్తులు పరిరక్షణకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీని ≫2

# నేటినుండి అసెంబ్లీ



**సమావేశాలకు ముందు మంత్రి మండలి భేటీ**

**తొలిరోజే గవర్నర్ ప్రసంగం**

**విజయవాడ,మార్చి13, ,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ సమావేశాలు నేటినుంచి జరుగునున్నాయి. సభ ప్రారంభం రోజునే ఉదయం 10గంటల ప్రాంతంలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అహ్మద్ నజీర్ ప్రసంగిస్తారు. ఆమరుసటి రోజు నుంచి వివిధ బిల్లులపై చర్చలు జరుగుతాయి,మార్చి17వ తేదిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది.దాదాపు రూ.2.60 లక్షల కోట్లతో రాష్ట్ర బడ్జెట్ ఉండే అవకాశముందని సమాచారం. ఇప్పటికే బడ్జెట్‌పై అన్ని శాఖ కసరత్తు దాదాపు పూర్తియింది.ఈ పర్యాయం బడ్జెట్‌లో విద్య, వైద్యరంగాలకు ఈ బడ్జెట్లో అధిక ప్రాధాన్యమివ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. వ్యవసాయం, పాడి పరిశ్రమపై దృష్టి పెడు తున్నట్లు అధికార వర్గాల సమాచారం. ఈ సమావేశాల్లో బడ్జెట్‌పైనే కాకుండా కొన్ని అంశాలపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. కొన్ని ముఖ్య ≫2

# ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎంఎల్‌సీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఒక్కటి,రెండు చోట్ల తప్పించి పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు పోలీసులు చెప్పుకుని వస్తే, అధికార పార్టీ ఈ ఎన్నికల్లో భారీగా అక్రమాలకు పాల్ప డిందని విపక్షాలు ఆరోపించాయి. టిడిపి నేత చంద్రబాబు ఏకంగా ఎన్నికల జరిగిన తీరు అక్రమాలపై ఎన్నికల కమీషనర్‌కు లేఖ రాసారు. అయితే అనేక ప్రాంతాల్లో టిడిపి, వామపక్షాలు ఉద్దేశపూర్వకంగా గొడవలు సృష్టించినట్లు అధికార పార్టీ నేతలు ఆరోపించారు. ఎపిలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మూడు గ్రాడ్యుయేట్, రెండు ఉపాధ్యాయ, నాలుగు స్థానిక సంస్థల నియోజక వర్గాల నుంచి జరిగింది. సోమవారం రాష్ట్రంలో మొత్తం తొమ్మిది ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి 1,538 పోలింగ్ స్లేషన్లలో పోలింగ్ జరిగింది. మొత్తం 10,59,420 మంది ఓటర్లుగా ఉన్నారు. లభించిన సమాచారాన్ని అనుసరించి పట్టభద్రుల నియోజకవర్గాల్లో పోలింగ్ మందకొండిగా సాగింది. మొత్తం తొమ్మిది నియోజకవర్గాల్లో కడపటి సమాచారాన్ని అనుసరించి 70శాతానికిపైగా పోలింగ్ జరిగింది.

శ్రీకాకుళం - విజయనగరం - విశాఖపట్టణం, ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు, కడప- అనంత పురం- కర్నూల్ మూడు పట్టభద్రుల నియోజకవర్గ స్థానాలకు, ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు, కడప- అనంతపురం - కర్నూలు రెండు ఉపాధ్యాయ నియోజకవర్గ స్థానాలకు, శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి, కర్నూలు స్థానిక సంస్థల నియోజకవర్గ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. అనంత పురం, కడప,నెల్లూరు.తూర్పుగోదావరి, చిత్తూరు స్థానిక సంస్థల నియోజకవర్గ స్థానాలకు అధికార వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎదురుగా ఎవ్వరు పోటీ చేయకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు, మొత్తం రేపు ఎన్నికలు జరిగే మొత్తం 9 స్థానాల్లో మూడు పట్టభద్రుల స్థానాలకు 1,172 పోలింగ్ స్టేషన్లు, 2 ఉపాధ్యాయ ≫2



# గవర్నర్‌తో పవన్ భేటీ

**తమ పార్టీ విధానాలను గవర్నర్‌కు వివరించిన జనసేన అధినేత**

**విజయవాడ, మార్చి 13, ప్రభాతవార్త:** గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను జెఎస్పీ నేత పవన్ కల్యాణ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జనసేన పార్టీ కార్యాలయం నుంచి బయలు దేరిన పవన్ కల్యాణ్ రాజ్‌భవన్‌కు చేరుకున్నారు. ముందుగా గవర్నర్‌ను కలుసుకునేందుకు అనుమతి తీసుకున్న పవన్‌కు రాజ్‌భవన్‌లో సిబ్బంది సాదర స్వాగతం పలికారు.పవన్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో కొద్ది సేపు భేటీ అయ్యారు.రాష్ట్ర గవర్నర్‌గా ఆయన దేశ అత్యున్నత న్యాయస్థానం న్యాయమూర్తిగా పనిచేసిన అనంతరం రావడం ఆనందదాయకమని పవన్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను అభినందించారు.తమ పార్టీ నేపథ్యం, ఆలోచనా విధానాలు తదితరంశాలను పవన్ ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్‌కు వివరించారు. వర్తమాన రాజకీయాలు, రాష్ట్ర పరిస్థితులు,తాజా పరిణామాలపై పవన్ గవర్నర్‌తో చర్చించారు. పవన్‌తో కలిసి జనసేన పార్టీ రాజకీయ వ్యవహా రాల ఇన్‌చార్జి గవర్నర్‌ను కలుసుకున్నారు. గవర్నర్‌ను కలిసిన అనంతరం పవన్ తిరిగి తన పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఆయన అక్కడ పార్టీ ముఖ్యనేతలు,కార్యకర్తలతో పలు అంశాలపై మాట్లాడారు.

**నేడు మచిలీపట్టణంలో జనసేన పార్టీ 10వ ఆవిర్భావసభ**


జనసేన పార్టీ ఆవిర్భావ సభ ఈ నెల 14న మచిలీ పట్టణంలో జరుగుతుంది.ఈ సభకు విజయవాడ నుంచి పవన్‌కల్యాణ్ తన రాజకీయ ప్రచార యాత్ర కోసం సిద్ధం చేసుకున్న వారాహి వాహనంపై తొలిసారిగా బందరు చేరుకుంటారు.ఇందుకోసం జెఎస్పీ రూపొందించిన రూట్‌మ్యాప్‌కు పోలీసులు కొద్దిపాటి మార్పులతో అనుమతినిచ్చారు.ఇక మచిలీ పట్టణంలో జనసేన ఆవిర్భావసభకు అనుమతి ఉందని, సభకు ర్యాలీలుగా, ఇతరత్రా హంగామాలు చేసేందుకుఅనుమతి లేదని ≫2

# అవినాష్ అరెస్టుపై సర్వత్రా ఉత్కంఠ

**సునీతారెడ్డి వేసిన ఇంప్లీడ్ పిటీషన్‌పై హైకోర్టులో ముగిసిన వాదనలు**

**నేడు తీర్పు వెలువడే అవకాశం**

**కడప క్రైం, మార్చి 13, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్.వివేకా హత్య కేసులో మొదటి నుంచి కుట్ర, సూత్రదారులుగా ఆరోపణలు ఎదుర్కొం టున్న కడప ఎంపి అవినాష్‌రెడ్డి అరెస్టు విషయంలో జిల్లాలో ఉత్కంఠ నెలకొంది. ఆయన్ను సిబిఐ అధికారులు అరెస్టు చేస్తారా లేక సాక్షిగా పరిగణిస్తారా అన్న అంశంపై పలు రకాల ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కేసులో ఎంపీ అవినాష్‌రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డిలను మొదటి నుంచి సిబిఐ కుట్రదారులుగా ఆరోపిస్తూ తమ విచారణను కొనసాగించింది. ఇప్పటికే సునీల్‌యాదవ్‌తో పాటు గజ్జల ఉమాశంకర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, ఎర్రగంగిరెడ్డి, దస్తగిరిలను నిందితులుగా పరిగణించిన సిబిఐ తాజాగా కేసు తుది దశకు తీసుకొచ్చే తరుణంలో అవినాష్‌రెడ్డిని, ఆయన తండ్రిని విచా ≫2

# మా సంతోషానికి అవధుల్లేవు..


## ఈ అవార్డు మొత్తం భారత దేశానికే గుర్తింపు!

### జూనియర్ ఎన్టీఆర్, రామ్‌చరణ్



లాస్‌ఏంజెల్స్‌లో రాజమౌళి, ఎన్టీఆర్, రామ్‌చరణ్ తదితరులు

**లాస్‌ఏంజెల్స్,మార్చి 13:** ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కించిన ట్రిపుల్ ఆర్ చిత్రంలోని నాటునాటు పాటకు ఆస్కార్ రావడంతో ఇపుడు ఆపాట ప్రపంచదేశాల్లో మారుమోగుతోంది. అవార్డుల ప్రధానోత్సవానికి హాజరయిన ఆ చిత్రంలోని హీరో జూనియర్ ఎన్టీరామారావు మాట్లాడుతూ సంతోషంతో తనకు మాటలు రావడంలేదన్నాడు. కేవలం విజయం మాత్రమేకాదని, ఆర్ఆర్ఆర్ చిత్రానికే కాదని, మొత్తం భారత దేశానికి లభించిన అరుదైన గౌరవమని పేర్కొన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని భవిష్యత్తులోభారతీయ సినిమా మరింత దూరం వెళ్లగలదని ఆయన ఆకాంక్షించారు. కీరవాణి, చంద్రబోస్‌లకు ఈసందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ అభినందనలు తెలిపారు. అలాగే డాక్యుమెంటరీ ఫిలిం యూనిట్ కిర్తీ గోన్సాల్వెజ్ ఇతర బృందానికి ఆయన అభినందనలు తెలిపారు. ఆర్ఆర్ఆర్‌నటుడు రామ్‌చరణ్ కూడా తాను పాల్గొన్న పాటకు అవార్డు రావడంపై హర్షం ప్రకటించారు. ఇందుకు ఆర్ఆర్ఆర్ టీమ్‌ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మా టీమ్ విజయం సాధించిందని, భారతీయ సినిమాగా ఆస్కార్ గెలిచామని భారత దేశం మొత్తానికి ఈ ఆస్కార్ వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. మాజీవితాల్లోట్రిపుల్ ఆర్ సినిమా అత్యంత ప్రత్యేకమైనదని, అలాగే భారతీయ చలనచిత్రరంగంలోకూడా ప్రత్యేకతను సంతరించుకున్నదన్నారు. చలనచిత్రరంగంలో కోహినూర్ వజ్రం లాంటివారు ఎస్ఎస్ రాజమౌళి, ఎంఎంకీరవాణిలని వారి కృషివల్లనే ఆస్కార్‌కు తెలుగు చలనచిత్రం చేరువ అయిందన్నారు.




సోమవారం లాస్‌ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో ఆస్కార్ వేదికపై నాటునాటు పాట ఆలపిస్తున్న దృశ్యం

# తెలుగు పాటకు పట్టాభిషేకం

≫ రాజమౌళి దర్శకత్వంలోరూపొందిన ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటునాటు పాటలో ఎన్టీఆర్, రామ్‌చరణ్‌కలిసి డాన్స్‌చేయడం విశేషం. ఈ పాటను రాజమౌళి 17 రోజులపాటు చిత్రీకరించారు. వారంరోజులపాటు పాటను నృత్యదర్శకుడు ప్రేమ్‌రక్షిత్ రిహార్సల్స్ చేయించిన తర్వాత షూట్‌చేసారు. 150 మంది నర్తకులు, 200 మంది యూనిట్ సభ్యులతో ఈ పాట చిత్రీకరణ అంతా సందడిగా సాగింది. కీరవాణి సంగీత సార్థ్యం వహించిన ఈపాటను చంద్రబోస్ రాయగా రాహుల్‌సిప్లిగంజ్, కాలభైరవలు పాడిన సంగతి తెలిసిందే.

**ఆస్కార్ అవార్డు పొందిన భారత డాక్యుమెంటరీ**

ఆస్కార్ 95వ అవార్డుల ప్రధానోత్సవంలో భారతీయ చిత్రం తొలి అవార్డును సొంతంచేసుకుంది. బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్‌ఫిలిమ్‌విభాగంలో భారత్‌నుంచి నామినేట్ అయిన ది ఎలిఫెంట్ విస్పరర్స్ ఆస్కార్‌ను దక్కించుకుంది. ఈ మేరకు దర్శకురాలు కార్తికి గోన్సాల్వెజ్, నిర్మాత గునీత్ మోగ్నలు అవార్డులు అందుకున్నారు. తమ శ్రమను గుర్తించి ప్రతిష్ఠాత్మక అవార్డును అందించిన అకాడమీబృందానికి ధన్యవాదాలుచెప్పారు. ఈడార్యుమెంటరి ఒటిటి నెట్‌ఫ్లిక్స్‌లో ప్రసారం అవుతోంది. రఘు, అమ్ము అనే రెండు అనాథ ఏనుగు పిల్లలు వాటిని ఆదరించిన దంపతుల కథను చిత్రంగామలిచారు. 42 నిమిషాల



'ది ఎలిఫెంట్ విష్పరర్స్' డ్యాక్యుమెంటరీకి ఆస్కార్ అందుకుంటున్న దృశ్యం

నిడిఉన్న ఈచిత్రం కనిపించేది ఇద్దరు వ్యక్తులు, రెండు ఏనుగు పిల్లలే. కానీ దీనికోసం 450 గంటల ఫుటేజిని చిత్రీకరించి ప్రపంచం దృష్టిని ఆకర్షించి నేడు ఆస్కార్ వేదికపై అవార్డును సొంతంచేసుకున్నారు. దర్శకురాలు కార్తికి గోన్సాల్వెస్ దర్శకురాలిగా తొలిప్రయత్నంలోనే ప్రతిష్టాత్మక అకాడమీ పురస్కారాన్ని సొంతంచేసుకున్న కార్తికి తన సినిమాపై వివరాలను అందించారు.

# విశాఖలో ఎన్నికల నిబంధనల ఉల్లంఘన

## రాష్ట్ర ఎన్నికల అధికారికి చంద్రబాబు ఫిర్యాదు

**విజయవాడ, మార్చి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖలో ఎమ్మెల్సీ ఎన్నికల నిబంధనలను వైకాపా నేత వైవి సుబ్బారెడ్డి ఉల్లంఘిస్తున్నారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి టిడిపి అధినేత, మాజీ సిఎం చంద్రబాబు నాయుడు ఫిర్యాదు చేశారు.. ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో సానికేతరుడైన వైవి సుబ్బారెడ్డి విశాఖలోపర్యటిస్తున్నారని ఎపి చీఫ్ ఎలక్టోరల్ అధికారికి చంద్రబాబు ఫిర్యాదు చేశారు.. స్థానికేతరుడైన వైవి సుబ్బారెడ్డి పట్టణంలోని బూత్‌లలో పర్యటించి ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని చంద్రబాబు ఫిర్యాదులో పేర్కొన్నారు. విశాఖజిల్లాలో స్థానికేతరుడైనప్పటికీ వైఎస్సార్సీ నేత వైవి విశాఖ నగరంలోనే ఉన్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పోలింగ్ బూత్‌ల వద్ద తిరుగుతున్న సుబ్బారెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:13/03/23

**DAY - SINGAM SERIES Dr No:178**
1st Prize Rs.100000/- 687114
2nd Prize Rs.7000/- 12356
3rd Prize Rs.3500/-
06150 07119 24929 28819 39478
44447 46088 54839 55676 94487
4th Prize Rs.200/-
2585 2614 3028 3717 4192 6028 7235
7614 8620 8902
5th Prize Rs.100/-
0900 2173 2279 3488 3954 5373 6099
6413 7365 7833
6th Prize Rs.50/-
0116 2189 2951 4353 5724 7248 8987
0228 2224 2999 4387 5741 7526 9042
0388 2280 3018 4499 5805 7576 9064
0513 2296 3411 4546 5824 7733 9182
0539 2318 3430 4570 5941 7772 9238
0575 2417 3471 4696 5949 7875 9247
0729 2442 3478 4956 5968 8003 9411
0856 2454 3680 5262 6017 8073 9456
0891 2460 3789 5282 6061 8278 9651
1005 2566 3851 5303 6301 8332 9801
1008 2647 3898 5343 6384 8469
1035 2717 3999 5379 6581 8625
1267 2848 4043 5524 6644 8736
1957 2857 4213 5540 6744 8905
2005 2876 4214 5550 6884 8933

**DAY - KUIL SERIES Dr No:178**
1st Prize Rs.100000/- 271543
2nd Prize Rs.7000/- 71594
3rd Prize Rs.3500/-
20017 21093 26185 33252 42713
49959 52989 67722 87775 90845
4th Prize Rs.200/-
1386 2662 3083 3139 3184 3529 4792
6104 7799 8353
5th Prize Rs.100/-
0121 0434 0774 2899 6409 6687 7312
8042 8286 8563
6th Prize Rs.50/-
0548 2582 4453 5862 6886 8213 9224
0848 2657 4563 5887 6903 8407 9227
1114 2664 4600 6008 7270 8445 9250
1414 2867 4722 6070 7542 8461 9251
1452 3175 4723 6136 7724 8474 9500
1508 3213 4808 6174 7729 8605 9540
1660 3387 4885 6394 7801 8607 9679
1676 3395 5090 6473 7906 8664 9814
1689 3755 5113 6525 7920 8686 9827
1836 3851 5346 6596 7945 8735 9907
1893 4041 5461 6614 7995 8808
1918 4180 5528 6631 8036 8936
2292 4251 5621 6809 8081 8949
2466 4302 5673 6823 8189 9112
2492 4325 5721 6837 8192 9211

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:13/03/23

**DAY - ROSA SERIES Dr No:178**
1st Prize Rs.100000/- 384867
2nd Prize Rs.7000/- 98267
3rd Prize Rs.3500/-
03023 06778 26930 28152 40185
40562 56198 56797 76789 92923
4th Prize Rs.200/-
1916 3908 4255 4603 5829 6074 6773
6954 8533 9645
5th Prize Rs.100/-
0189 0853 1418 1552 2430 4332 4641
7564 8385 9549
6th Prize Rs.50/-
0108 1690 3478 4990 6509 7324 9101
0115 1804 3532 4997 6538 7428 9138
0222 1874 3544 5024 6628 7462 9189
0260 1936 3726 5025 6629 7533 9194
0342 2041 3743 5042 6699 7602 9246
0362 2179 3991 5263 6943 7791 9326
0439 2320 4094 5274 6945 7794 9400
0613 2443 4204 5283 7009 8007 9430
0714 2668 4621 5394 7018 8125 9441
1133 2691 4816 5447 7058 8130 9451
1245 2701 4833 5600 7174 8192
1324 2806 4884 6155 7186 8207
1369 2893 4887 6216 7187 8291
1518 3215 4936 6295 7211 8349
1557 3435 4969 6484 7315 8651

**DAY - DEAR SERIES Dr No:178**
1st Prize Rs.100000/- 744935
2nd Prize Rs.7000/- 70045
3rd Prize Rs.3500/-
11411 28327 33487 38953 51429
68007 81465 83814 91168 98536
4th Prize Rs.200/-
1363 2051 2535 3691 4310 6074 6493
7273 7828 8040
5th Prize Rs.100/-
0407 0795 1183 1824 2380 5111 5958
8053 8075 9649
6th Prize Rs.50/-
0330 1790 3496 5080 6840 7643 8799
0359 1819 3517 5222 6864 7763 8846
0380 2015 3634 5465 6876 7764 9013
0758 2027 3811 5488 6899 7805 9072
0780 2035 4069 5716 6952 7857 9221
0785 2102 4073 5736 6994 8197 9366
0819 2321 4150 5779 7067 8246 9435
1007 2323 4349 5849 7117 8262 9723
1153 2339 4399 6081 7169 8302 9908
1284 2501 4432 6113 7279 8322 9998
1329 2558 4851 6146 7288 8384
1355 2563 4864 6157 7292 8457
1468 2576 4908 6233 7354 8643
1476 2668 4986 6342 7414 8698
1641 2707 4991 6482 7437 8710

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:13/03/23

**DAY - THANGAM SERIES Dr No:178**
1st Prize Rs.100000/- 528629
2nd Prize Rs.7000/- 40198
3rd Prize Rs.3500/-
05714 14960 22103 29538 35921
47591 51778 71984 76763 81428
4th Prize Rs.200/-
0100 1124 1736 2142 2155 6173 6456
6699 7933 8930
5th Prize Rs.100/-
0780 1800 2106 2273 2328 4942 5282
5539 7716 7997
6th Prize Rs.50/-
0054 1714 3100 4170 6383 7926 9083
0187 1834 3289 4351 6397 7951 9181
0395 1944 3332 4509 6560 7999 9184
0425 2075 3560 4623 6584 8247 9285
0761 2094 3576 4707 6836 8317 9412
0775 2162 3631 4969 6996 8387 9452
0993 2248 3653 5070 7047 8395 9525
1044 2329 3682 5167 7076 8423 9633
1045 2334 3716 5253 7104 8531 9755
1282 2343 3958 5273 7187 8539 9774
1294 2373 3991 5453 7274 8758
1364 2604 4042 5683 7801 8780
1467 2768 4068 6061 7843 8865
1518 2821 4070 6255 7884 9023
1587 2969 4088 6336 7910 9042

**DAY - VAIRAM SERIES Dr No:37**
1st Prize Rs.50000/- 469873
2nd Prize Rs.7000/- 12777
3rd Prize Rs.3500/-
05383 19575 19978 20221 23742
41084 61297 63631 77743 91304
4th Prize Rs.200/-
2659 3008 3164 3202 4114 5841 6412
6415 6630 9865
5th Prize Rs.100/-
0430 1291 2733 4052 4306 4492 8597
8956 9268 9853
6th Prize Rs.50/-
0033 1348 2903 4538 6172 7426 8779
0175 1551 2963 4771 6316 7696 8867
0247 1621 3025 4789 6325 7774 9038
0312 1670 3311 5034 6368 7784 9051
0341 1775 3434 5290 6423 7840 9078
0450 1855 3598 5324 6446 7885 9448
0476 1891 3604 5408 6474 8005 9532
0516 1949 3704 5435 6573 8019 9701
0590 2257 3736 5457 6636 8065 9800
0659 2440 3771 5526 6697 8104 9937
0701 2575 3851 5778 7084 8184
0716 2580 3865 5882 7104 8322
1087 2610 3942 5997 7182 8340
1180 2657 4204 6052 7326 8497
1313 2728 4464 6062 7363 8592

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:13/03/23

**DAY - NALLANERAM SERIES Dr No:178**
1st Prize Rs.50000/- 386845
2nd Prize Rs.7000/- 26370
3rd Prize Rs.3500/-
11169 11318 17346 22992 28211
34816 39561 50779 51545 85397
4th Prize Rs.200/-
0782 1356 1484 2164 4152 4598 5095
5806 6858 7047
5th Prize Rs.100/-
0107 0153 3559 4120 4447 5307 7336
7513 8319 8455
6th Prize Rs.50/-
0168 1409 2925 4410 5797 7816 9085
0201 1428 3118 4517 5882 7969 9226
0221 1561 3163 4708 5973 8009 9289
0250 1817 3184 4731 6159 8254 9534
0394 1889 3338 4732 6338 8313 9577
0412 2095 3359 4792 6385 8328 9581
0515 2179 3701 4927 6517 8384 9643
0587 2280 3715 4954 6696 8433 9676
0651 2377 3877 4972 7032 8562 9852
0907 2557 3951 5198 7384 8572 9869
0926 2583 4043 5427 7403 8650
1089 2644 4065 5476 7619 8756
1201 2707 4096 5494 7624 8911
1266 2775 4113 5498 7741 8975
1301 2914 4374 5579 7807 8981

**DAY - MANI SERIES Dr No:37**
1st Prize Rs.50000/- 194187
2nd Prize Rs.7000/- 39071
3rd Prize Rs.3500/-
06424 10151 19134 44374 46079
47512 47832 51245 54880 80363
4th Prize Rs.200/-
0479 1548 1560 2153 2935 3314 4418
6199 6266 6394
5th Prize Rs.100/-
1059 1623 2612 2900 3036 4678 4765
4835 5162 7747
6th Prize Rs.50/-
0021 0852 2530 3994 5585 7215 8957
0046 0894 2571 4042 5632 7246 9078
0093 0939 2644 4491 5713 7372 9234
0159 1182 2688 4760 5766 7697 9471
0218 1183 2762 4807 6059 7746 9673
0240 1344 2771 4853 6076 7924 9702
0255 1355 2799 4973 6087 8052 9704
0303 1400 2851 5001 6499 8109 9706
0471 1473 2984 5010 6782 8330 9836
0598 1526 3015 5157 6794 8568 9903
0635 1937 3271 5204 6870 8626
0713 1956 3337 5422 6917 8763
0797 1964 3401 5495 6982 8773
0821 2161 3572 5496 6993 8854
0840 2494 3943 5504 7047 8937

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:13/03/23

**DAY - KUMARAN SERIES Dr No:178**
1st Prize Rs.50000/- 768723
2nd Prize Rs.7000/- 82823
3rd Prize Rs.3500/-
13422 14332 20111 50486 61135
61755 63296 65883 66287 90848
4th Prize Rs.200/-
2963 3339 3375 4011 5181 6179 7275
8721 9381 9387
5th Prize Rs.100/-
2153 4981 5932 6803 6968 8028 8108
8281 9296 9319
6th Prize Rs.50/-
0345 1827 3667 4549 6137 8167 9469
0375 2007 3692 4719 6243 8256 9477
0413 2431 3813 4800 6317 8295 9521
0593 2557 3899 5084 6524 8345 9651
0736 2645 3950 5144 6615 8357 9654
0809 2906 3998 5187 6729 8624 9716
0879 2965 4045 5250 6825 8857 9771
0888 3063 4062 5290 6839 8868 9778
1137 3092 4089 5337 7058 9024 9781
1211 3209 4144 5469 7342 9161 9837
1244 3224 4155 5611 7367 9180
1273 3230 4163 5792 7423 9363
1294 3256 4319 5808 7789 9393
1672 3380 4414 5881 7819 9417
1757 3424 4440 5983 7998 9432

**DAY - VISHNU SERIES Dr No:178**
1st Prize Rs.50000/- 237856
2nd Prize Rs.7000/- 57678
3rd Prize Rs.3500/-
03734 07685 16496 17592 32265
47388 64540 80004 93301 99851
4th Prize Rs.200/-
0135 0401 1318 2888 2985 3155 3176
3268 4478 9191
5th Prize Rs.100/-
0189 3154 3385 3623 5066 5679 6718
6871 6957 7438
6th Prize Rs.50/-
0011 1597 2994 4778 6203 7364 8977
0087 1917 3004 4826 6289 7552 9172
0119 2079 3085 4947 6477 7622 9210
0152 2097 3223 4948 6516 7723 9215
0303 2278 3369 5027 6566 7849 9318
0498 2380 3379 5088 6601 7982 9622
0559 2462 3596 5177 6710 8151 9653
0619 2492 3867 5242 6810 8158 9749
0766 2510 3881 5442 6813 8216 9856
0794 2546 3904 5546 6852 8424 9923
0865 2598 4024 5689 6947 8464
0904 2651 4036 6096 7045 8699
1213 2737 4391 6127 7070 8733
1336 2860 4394 6162 7280 8903
1356 2863 4518 6168 7354 8907

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:13/03/23

**DAY - SWARNALAXMI SERIES Dr No:178**
1st Prize Rs.50000/- 449841
2nd Prize Rs.7000/- 16827
3rd Prize Rs.3500/-
13970 25496 35762 44789 49823
57069 71946 75215 84212 93632
4th Prize Rs.200/-
1667 2274 3165 4908 4960 5419 6414
6674 9155 9872
5th Prize Rs.100/-
0078 0615 2429 3862 3980 4322 4848
8971 9053 9395
6th Prize Rs.50/-
0043 1248 3219 4647 6180 7440 9118
0073 1583 3371 4702 6195 7559 9196
0109 1608 3562 4759 6250 7564 9346
0157 1632 3568 4817 6267 7621 9642
0245 1642 3801 4936 6311 7629 9709
0425 1687 3955 5168 6382 7685 9716
0523 1854 3998 5226 6404 7743 9793
0662 2094 4072 5305 6639 7917 9805
0754 2130 4153 5430 6748 7933 9852
0784 2268 4161 5550 6751 8070 9896
0832 2275 4205 5633 6845 8246
0918 2744 4282 5671 6919 8462
0952 2818 4463 5714 6975 8476
1189 2867 4509 6153 7274 8730
1237 3091 4616 6165 7348 8990

**DAY - LION SERIES Dr No:37**
1st Prize Rs.50000/- 672958
2nd Prize Rs.7000/- 39574
3rd Prize Rs.3500/-
18464 18578 23480 24584 38267
55784 58334 63687 93642 97354
4th Prize Rs.200/-
0332 2655 4268 4384 5654 6535 7454
7496 8226 8927
5th Prize Rs.100/-
0987 1930 2950 4427 4550 5100 5972
6134 7871 9926
6th Prize Rs.50/-
0030 1805 3132 4515 6503 8301 9328
0032 1839 3256 4529 6537 8414 9362
0528 1892 3280 4951 7208 8476 9373
0606 1946 3415 5371 7266 8486 9519
0651 1996 3477 5398 7370 8525 9529
0842 2216 3498 5464 7468 8559 9634
0927 2243 3541 5509 7633 8830 9770
1023 2265 3563 5568 7729 8858 9822
1147 2418 3741 5693 7771 8860 9828
1160 2464 3813 5702 7905 8889 9920
1224 2631 3911 5781 8049 8947
1262 2665 4006 5913 8127 9068
1275 2668 4060 6056 8209 9224
1573 2763 4063 6301 8210 9241
1611 2831 4492 6368 8295 9290

# నేటినుండి అసెంబ్లీ

≫ మైన బిల్లులు ప్రవేశపెట్టే అవకాశముంది.వీటిలో ముఖ్యంగా మూడు రాజధానుల బిల్లులను గత అసెంబ్లీలో ప్రస్తావించే అవకాశం ఉంది.ఈ బిల్లులను సమగ్రంగా రూపొందించి అసెంబ్లీలో ప్రవేశపెడాతామని గతంలో ప్రభుత్వం ప్రకటించింది.ఈ బిల్లులను ప్రభుత్వం ఈ సమావేశంలో పెట్టే అవకాశాలపైన ఆసక్తి కలుగుతుంది. ఈ బిల్లు మాట ఏలా ఉన్నా సిఎం జగన్ తన మజిలీ కార్యాలయాన్ని విశాఖకు మార్చే అవకాశం ఉంది,దీనిపైన సభలో చర్చించి నిర్ణయం తీసుకుంటారు.వారు/సచివాలయం ఉద్యోగులకు చట్టబద్ధత కల్పించే అంశంపై నిర్ణయం తీసుకుంటారు.దీని వలన 1.34లక్షల మంది శాశ్వత ఉద్యోగులుగా మారే అవకాశాలున్నాయి.వీటితో పాటు ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించిన వివిధ బిల్లుల చెల్లింపు ఓటీఎస్‌తో ఇతర అంశాలు సమావేశంలో చర్చకు రానున్నాయంటున్నారు. అసెంబ్లీల్లో ప్రవేశపెట్టే కీలక బిల్లులపై ఈ నెల 14వ తేదిన ఉదయం జరిగే మంత్రిమండలి సమావేశంలో చర్చించి ఆమోదించే అవకాశం ఉంది.ఈ సమావేశానికి హాజరయ్యే దిశలోనే టిడిపి పక్షం ఆలోచన చేస్తోంది.ఆ పార్టీ శాసనసభా పక్షనేత చంద్రబాబు మినహా ఇతర నేతలు ఈ సమావేశాలకు హాజరవుతారు.సభలో గతంలో టీడీపీ వ్యవహరించిన తీరును దృష్టి ఉంచుకుని ముందస్తుగానే వారిని గట్టిగా ఎదుర్కొనే వ్యూహంలో అధికార పక్షం ఉంది.సభలు ఈ నెల26వ తేది వరకు జరుగుతాయని భావిస్తున్నా,బీఏసీలో తీసుకునే నిర్ణయాన్ని బట్టి ఎన్ని రోజులు జరిగేది స్పష్టమవుతుంది.

# వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ చర్యలు

≫ నియమించాలని సీఎం జగన్ ఆదేశించారు.జిల్లా స్థాయిలో ఈ కమిటీల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. కలెక్టర్ ఆధ్వర్యంలో జేసీ,ఎస్పీలతో ఒక కమిటీ వేసి,జిల్లా స్థాయిలో ఒక సమన్వయకమిటీ ఏర్పాటు చేయాలన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వ హయంలో ఖాజీల పదవీ కాలం మూడేళ్లుగా నిర్ణయించిందన్నారు.ఖాజీల రెన్యువల్ కోసం ఇబ్బంది పడుతున్న విషయాన్ని ముస్లిం మతపెద్దలు సీఎం జగన్‌కు వివరించారు.గత తెలుగుదేశం ప్రభుత్వం హయంలో ఖాజీల పదవీ కాలం మూడేళ్లుగా నిర్ణయించిందని సిఎం దృష్టికి ముస్లిం మత పెద్దలు తీసుకుని వచ్చారు.ఖాజీల పదవీ కాలాన్ని పెంచడంతో పాటు రెన్యూవల్ విధానాన్ని సులభతరం చేయాలని సీఎం జగన్ కోరారు.వారి వినతిపై సీఎం జగన్ స్పందించి వెంటనే ఆదేశాలు ఇచ్చారు.గ్రామ,వార్డు సచివాలయాల స్థాయిలో సులభతరమైన రెన్యువల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని అధికారులను ఆదేశించారు.మదరసాలల్లో పనిచేస్తున్న విద్యా వాలంటీర్ల జీతాల సమస్యను వెంటనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

తన వద్దకు వచ్చిన ముస్లిం పెద్దలందరికి ఆయన పేరు,పేరునా కృతజ్ఞతలు తెలిపారు. భగవంతుడి దయ వలన,మీ అందరి ఆశీర్వాదం వలన,ప్రజల చల్లని దీవెనలు, సహాయ, సహకారాలతో తమ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ఇది మనందరి ప్రభుత్వం అన్న విషయం మనసులో పెట్టుకోవాలన్నారు. ఇవాళ మిమ్మల్ని పిలిచామన్నారు. మీరు చెప్పిన అన్ని అంశాలను యుద్ధ ప్రతిపాదికన పరిష్కరిస్తామన్నారు.మీరు చెప్పిన అన్ని సమస్యలను పరిష్కరించడంతో పాటుగా అవసరమైన నిధులను కేటాయిస్తామన్నారు.అన్ని సమస్యలకు సానుకూలమైన పరిష్కారం ఇదన్నారు.ముస్లిం మైనార్టీలకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.వారికి తమ ప్రభుత్వం ఇచ్చినన్ని పదవులు ఏ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు.డిప్యూటీ సీఎం,శాసనమండలి డిప్యూటీ చైర్మన్, ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలతో పాటు కార్పోరేషన్ చైర్మన్ పదవులు అందించామన్నారు.ఈ దపా మన లక్ష్యం 175 స్థానాలకు 175 స్థానాలు గెలవడం,కచ్చితంగా దాన్ని సాధిస్తామన్నారు. ప్రతి ఇంటికి, ప్రతి గడపకు మంచి చేసామన్నారు. దేవుడి దయతో ఇదంతా చేయగలిగానన్నారు.ఇక్కడికి వచ్చిన మీ అందరికి ధన్యవాదాలన్నారు.

## వారం - వర్జ్యం

**14-3-2023 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
సప్తమి సా.04-59; జ్యేష్ఠ తె.04-32
వర్జ్యం ఉ.10-52 ల 12-24
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** సామాన్య ధన లాభం. ప్రత్యర్థుల వ్యూహాల వల్ల కార్య హాని.

**వృషభం:** ముఖ్యమైన పనుల్లో ఆటంకాలుంటాయి, ఓర్పుతో వుండండి.

**మిథునం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**కర్కాటకం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. వృద్ధులను దర్శిస్తారు.

**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. విద్యార్థులకు శుభయోగం.

**కన్య:** వృత్తి వ్యాపారులకు లాభం. ఇతరులకు ఆర్థికంగా బాగుంటుంది.

**తుల:** మిత్రులను కలుసుకుంటారు. దంపతుల మధ్య అన్యోన్యత ఏర్పడుతుంది.

**వృశ్చికం:** వ్యాపారులు రుణాలు చేయాల్సి వస్తుంది.

**ధనుస్సు:** వాహన యోగం. ఉద్యోగులు సంయమనంతో వుండడం మంచిది.

**మకరం:** కోర్టు వ్యవహారాలు అనుకూలం. సమస్యలు పరిష్కారమవుతాయి.

**కుంభం:** కొత్త రుణాలు చేసి పాత రుణాలు తీరుస్తారు.

**మీనం:** జాయింటు వ్యవహారాలు పరిష్కారమవుతాయి. శుభ యోగం.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# పవన్ భేటీ

≫ కృష్ణాజిల్లా ఎస్పీ జోసెప్ ప్రకటించారు.దీనిపై జెఎస్పీ కార్యకర్తలు అభ్యంతరాలు వ్యక్తం చేసారు.పార్టీ నాయకులు ఎస్పీతో మాట్లాడి కొన్ని ఆంక్షల నుంచి కొన్ని సడలింపులు పొందినట్లు సమాచారం! ఆవిర్భావ సభ కోసం నాలుగు రోజులుగా విజయవాడలోనే పార్టీ ప్రధాన కార్యాలయంలో కేంద్రీకరించి పవన్ పలు సన్నాహక కార్యక్రమాలు చేపట్టారు.బీసీలు,కాపుల సదస్సులు నిర్వహించారు.మచిలీ పట్టణంలో నిర్వహించే ఆవిర్భావ సభలో పవన్ పార్టీ స్టాండ్,ఎన్నికల సందర్భంగా అనుసరించనున్న వ్యూహన్ని ప్రకటించనున్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్

≫ స్థానాల ఎన్నికకు 351 పోలింగ్ స్టేషన్లు,మూడు స్థానిక సంస్థల స్థానాల ఎన్నికలకు 15 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసారు.మొత్తం ఎంఎల్‌సీ ఎన్నికలు జరిగే స్థానాల్లోని 1,538 పోలింగ్ స్టేషనుల్లో 584 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించిన గ్రామాల్లో ఎన్నికల సందర్భంగా భారీ పోలీసు బందోబస్తుతో పాటు పోలింగ్ కేంద్రాలకు వెలుపల కుడా వీడియో గ్రఫీని చేసేందుకు ఏర్పాట్లు చేసారు.ఎన్నికలు సందర్భంగా తిరుపతి,నంద్యాల,ఒంగోలు తదితర ప్రాంతాల్లో వైకాంగ్రెస్.టీడీపీ శ్రేణులు నడమ తోపులాటలు జరిగాయి.పోలీసులు ఇరు వర్గాలను అదుపు చేసారు.

# అవినాష్ అరెస్టుపై సర్వత్రా ఉత్కంఠ

≫రించే క్రమం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఈ ఏడాది జనవరి 28న అవినాష్‌రెడ్డిని సిబిఐ హైదరాబాదు కోఠిలోని సిబిఐ కార్యాలయంలో మొదటి సారి విచారించింది. ఫిబ్రవరి 24న 2వ సారి విచారించి గూగుల్ టేకౌట్ ఆధారంగా ఆయనపై పలు రకాల ప్రశ్నల వర్షం కురిపించింది. తాజాగా మార్చి 10న ఆయన్ను 3వ సారి సిబిఐ విచారించింది. అప్పట్లో సిబిఐ అధికారులు 160 సీఆర్‌పీసీ మేరకు ఆయన్ను ముద్దాయిగా పరిగణించి అరెస్టు చేస్తారన్న ఆరోపణలు బలంగా వినిపించాయి. అయితే అవినాష్‌రెడ్డి తనను, తన కుటుంబాన్ని సీబీఐ వేధిస్తోందని ఏకపక్షంగా విచారణ కొనసాగిస్తూ తాను చెప్పే వాంగ్మూలాన్ని వీడియో, ఆడియోల ద్వారా రికార్డు చేసే విషయం తనకు తెలపలేదని అంతేకాకుండా విచారణాధికారి మధ్య మధ్యలో టైపిస్ట్ వద్ద నుంచి మౌస్ తీసుకొని కొన్ని మార్పులు, చేర్పులు రికార్డు సమయంలో చేశారని ఆయన తెలంగాణ హైకోర్టులో 10న పిటీషన్ దాఖలు చేశారు. ఆయన పిటీషన్‌ను పరిశీలించిన న్యాయ స్థానం అవినాష్‌రెడ్డికి సంబంధించిన విచారణలో భాగంగా నమోదు చేసిన ఆడియో, వీడియోల షీల్డ్ కవర్లను తమకు అందజేయాలని కోర్టు ఆదేశించడంతో ఎట్టకేలకు కోర్టు ఆదేశాల మేరకు సోమవారం సిబిఐ షీల్డ్ కవర్‌లో ఆ వివరాలను కోర్టుకు అందజేసింది. అయితే వివేకా కుమార్తె సునీతారెడ్డి అదే రోజు 10వ తేదీ ఈ కేసులో తాను కూడా ఇంప్లీడ్ అవుతున్నట్లు హైకోర్టులో తన న్యాయవాది ద్వారా మరో పిటీషన్ దాఖలు చేసింది.

అవినాష్‌రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డిలు ఉద్దేశపూర్వకంగా తన తండ్రిపై కుట్రపన్ని సునీల్‌యాదవ్, దస్తగిరి మరికొందరి ద్వారా తన తండ్రిని హత్య చేయించారని అంతే కాకుండా ఈ హత్యకు సంబంధించిన రూ.40కోట్లను కూడా అవినాష్‌రెడ్డి ద్వారా నిందితులకు అందినట్లు ఆమె తన పిటీషన్‌లో పేర్కొంది.

ఈ కేసులో సాక్షిగా ఉన్న సింహాద్రిపురానికి చెందిన మృతుడు గంగాధర్‌రెడ్డిని ఈ హత్య తానే చేసినట్లు నేరం అంగీకరిస్తే రూ.10కోట్లు గంగాధర్‌రెడ్డికి అవినాష్ ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నాడని గూగుల్‌టేకౌట్ వివరాల్లో కూడా హత్య జరగడానికి ముందు, తరువాత నిందితులందరూ సునీల్ యాదవ్‌తో పాటు మరికొందరు అవినాష్‌రెడ్డి ఇంటి వద్దనే ఉన్నట్లు సిబిఐ వెల్లడించిందని అయితే కేవలం ఉద్దేశపూర్వకంగా ఆధారాలు లేని ఆరోపణలు తనపై తన భర్తపై అవినాష్‌రెడ్డి తామే చేయించినట్లు కోర్టు చుట్టూ తిరుగుతున్నాడని అవినాష్‌రెడ్డిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించకుండా ఉండేలా ఉత్తర్వులు జారీ చేయాలని సునీతారెడ్డి పిటీషన్‌లో పేర్కొంది.

ఈ మేరకు ఆమె తరుపు న్యాయవాది 13న తన వాదనలు వినిపించారు. సునీతారెడ్డి న్యాయవాది వాదనలు ముగిసిన తరువాత ఈ పిటీషన్‌లో ఉత్తర్వులను మంగళవారం మధ్యాహ్నంకు రిజర్వు చేసింది. మంగళవారం మధ్యాహ్నం తరువాత తీర్పు వెలువడనుంది. అయితే ఈ తరుణంలో 14న సిబిఐ మరో సారి అవినాష్‌రెడ్డిని విచారించే అవకాశాలు ఉండడంతో ఆయన్ను విచారణ పేరుతో పిలిపించి అరెస్టు చేస్తారా.. లేక కోర్టు ఉత్తర్వులు వెలువడాక మరో పర్యాయం పిలిపించి అరెస్టు చేస్తారా అనే విషయాలు తెలియాల్సి ఉంది. సిబిఐ అవినాష్‌రెడ్డితో పాటు ఆయన తండ్రిని కూడా అరెస్టు చేసేందుకు ఫిబ్రవరి 24న తాము నిర్ణయించిన గతంలో ఈనెల 10వ తేదీ హైకోర్టుకు విన్నవించిన నేపథ్యంలో సిబిఐ చెప్పిన వివరాల మేరకు అవినాష్‌రెడ్డి అరెస్టు తప్పనిసరి అని తెలియడంతో ఆయన అరెస్టుపై సర్వత్రా ఉత్కంఠత నెలకొంది.

14-03Pg3fVS:Layout 1 3/14/23 12:53 AM Page 1



# శ్రీకాళహస్తి ఎంఎల్‌సి ఎన్నికల్లో ఉద్రిక్తం

## టిడిపి నాయకుని కారు ధ్వంసం

### కనీస సదుపాయాల కల్పనలో అధికారులు విఫలం



శ్రీకాళహస్తిలో తెలుగుయువత నాయకుని కారుధ్వంసం చేసిన దృశ్యం

**శ్రీకాళహస్తి,మార్చి 13 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎంఎల్‌సి ఎన్నికలు ఉద్రిక్తత కల్గించాయి. పలు చోట్ల దొంగ ఓట్ల పోలింగ్‌ను అడ్డుకోవటానికి ప్రయత్నించిన దేశం నాయకులకు భంగపాటు తప్పలేదు. నియోజక వర్గంలోని ఏర్పేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో సిఐ,మండల అధికార పార్టీ ఇన్‌చార్జి పర్యవేక్షణలో బోగస్ ఓటర్లతో ఓట్లు వేయిస్తున్నారనే సమాచారం అందిన వెంటనే అక్కడకు వెళ్లిన దేశం నియోజకవర్గం ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి,మాజీ మార్కెటింగ్ కమిటి చైర్మెన్ చెంచయ్యనాయుడులతో వివాదాలు చోటు చేసుకున్నాయి. కాగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాలవద్ద ఉద్రిక్తత చోటు చేసుకోగా ఇక్కడ మండలానికి చెందిన పెద్దలు కలుగజేసుకొని ఇరువర్గాలను, పోలీసులను సర్దుబాటు చేసారు.

**శ్రీకాళహస్తిలో పరస్పర ఘర్షణలు: కారుఅద్దాలు ధ్వంసం:** శ్రీకాళహస్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశలలో సోమవారం మధ్యాహ్నం పోలింగ్ కేంద్రంలో దొంగఓట్లు వేస్తున్నారనే సమాచారం అందుకోవటంతో దేశం మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ చెంచయ్యనాయుడు మాజీ సింగిల్ విండో చైర్మెన్ తాటిపర్తి రవీంద్రరెడ్డి వారి అనుచరులు లోపలకు వెళ్లారు.దాంతో ఇరువర్గాల మధ్య మాటా మాటా పెరిగింది. ఘర్షణకు దారి తీసింది. పరస్పర ఘర్షణలకు పాల్పడ్డారు. దాంతో డివైయస్‌పి విశ్వనాథం,సిఐ అంజూయాదవ్,ఎస్ఐ తిమ్మయ్య వారి సిబ్బంది రచ్చ పెరగకుండా ఇరు వర్గాలను సర్దుబాటు చేసారు.అయితే పాఠశాల బయట నియోజకవర్గంకు చెందిన తెలుగు యువత తిరుపతి పార్లమెంట్ తెలుగుయువత అధ్యక్షుడు ఇన్‌చార్జి డాక్టర్ కృష్ణయాదవ్ కారు అద్దాలను గుర్తు తెలియని వ్యక్తులు పగుల గొట్టారు.

**పోలీసుల సమయస్ఫూర్తి:**
శ్రీకాళహస్తి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల వద్ద సాయంత్రం చోటు చేసుకున్న సంఘటనలో ఇరు వర్గాలు బయటకు వచ్చి రోడ్డుపై బైఠాయించుటకు ప్రయత్నించారు. అయితే పోలీసులు ఎవ్వరిని కూర్చొనివ్వకుండా ఇరు వర్గాలను చెదరగొట్టడానికి తమ లాఠీలకు పని చెప్పారు. దాంతో ఎవరికి వారు పలాయనం చిత్తగించారు.లేకుంటే పెద్ద సీను చోటు చేసుకునేది.

**పట్టభద్రులు 77 శాతం: ఉపాధ్యాయులు 97 శాతం పోలింగ్**
శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్‌లోని 8 మండలాల పరిధిలో పట్టభద్రులు 15,043 మందికి ఓట్లున్నాయి. ఉపాధ్యాయులు 811 మంది ఉన్నారు. వీరిలో పట్టభద్రులు 11,683 మంది ఓటు హక్కును వినియోగించుకొని 77.66 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఉపాధ్యాయులు 97.4 శాతం అంటే 811 మందికి గాను 768 మంది ఉపాధ్యాయులు తమఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల ప్రక్రియను శ్రీకాళహస్తి ఆర్‌డిఓ రామారావు, తహశీల్దార్ జరీనాలు పర్యవేక్షించారు. ఎన్నికల నిర్వహణకు డివిజన్ పరిధిలో మొత్తం 25 పోలింగ్ స్టేషన్లను శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు,రేణిగుంట, నాగలాపురం, నారాయణవనం, కెవిబిపురం, పిచ్చాటూరు మండలాల్లో ఏర్పాటు చేసారు.
శ్రీకాళహస్తిలో ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణను అధికారులు మొక్కుబడిగా నిర్వహించారని చెప్పవచ్చు. ఏ పోలింగ్ బూత్ వద్ద కూడా ఓటర్లు మండుటెండల్లోనే నిలబడి ఓట్లు వేయాల్సి వచ్చింది. ఇక మహిళలు పురుషులకు ఒకే క్యూలైన్‌ను ఏర్పాటు చేయటంతో మహిళలు పురుషులతో కలసి వెళ్లటానికి ఇబ్బంది పడ్డారు.



## చెన్నై పద్మావతి అమ్మవారి ఆలయంలో 17న మహాకుంభాభిషేకం

**తిరుమల,మార్చి 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తమిళనాడు చెన్నై జిఎన్ చెట్టివీధిలో నిర్మితమైన పద్మావతి అమ్మవారిఆలయంలో విగ్రహప్రతిష్ట, మహా కుంబాభిషేకం మహోత్సవ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరగనున్నాయి. ఈరెండు వేదోక్త కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు వాస్తు హోమం, పర్యాగ్నికరణం, అగ్నిమథనం, చతుష్టానార్చన, అగ్నిప్రతిష్ట, మూర్తిహోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు ఆలయ అర్చకులు పాంచరాత్ర ఆగమం ప్రకారం నిర్వహించారు.
చెన్నైవాసులకు పద్మావతి అమ్మవారి ఆలయం నూతనంగా నిర్మించిన విషయం విదితమే. తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో జరిగే రీతిలోనే చెన్నై ఆలయంలోనూ నిత్య కైంకర్యాలు, సేవలు నిర్వహిస్తారు. భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరుగు తుండటంతో భక్తులకు మరింతగా పద్మావతి అమ్మవారి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేప ట్టారు. ఈ ఆలయం నిర్మాణం పూర్తవ్వడంతో ప్రస్తుతం అమ్మవారి విగ్రహప్రతిష్టలో భాగంగా మహా కుంభాభిషేకం, ప్రాణప్రతిష్టచేస్తున్నారు. సోమ వారం సాయంత్రం 5.30 గంటల నుంచి రాత్రి 9గంటల వరకు చతుష్టానార్చన మూర్తి హోమం, ప్రాయశ్చిత్తం, పూర్ణాహుతి, విమానాధి వాసం కార్యక్రమాలు జరిపించారు. ఈ కార్యక్ర మాల్లో చెన్నై స్థానిక సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, టిటిడి సిఇ నాగేశ్వరరావు, ఎలక్ట్రికల్ ఎస్ఇ వేంకటేశ్వర్లు, ఇఇ మనోహరం, విజిఓ మనోహర్, ఆలయ డిప్యూటీ ఇఓలు గుణభూషణ్‌రెడ్డి, విజయకుమార్ పాల్గొన్నారు.



## వెంకన్న ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

### అహోబిల మఠం పీఠాధిపతి రంగనాథయతీంద్ర

**తిరుమల, మార్చి 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, స్వామివారి కరుణాకటాక్షాలు కలగాలని ప్రార్థించినట్లు అహోబిలం మఠం 46వ పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్ తెలిపారు. సోమవారం ఉదయం శిష్యులతో కలసి తిరుమల ఆలయం వద్దకు వచ్చిన రంగనాథయతీంద్రస్వామికి టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికి వెంకన్న దర్శనం ఏర్పాట్లు చేశారు.

## త్రిపుల్ ఆర్ చిత్ర బృందానికి గవర్నర్ అబ్దుల్ నజీర్ అభినందనలు

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు చలన చిత్రం త్రిపుల్ ఆర్‌కు ఒరిజనల్ సాంగ్ విభాగంలో ఆస్కార్ అవార్డు లభించడం పట్ల గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆనందాన్ని వ్యక్తం చేసారు.ఈ చిత్ర బృందాన్ని ఆయన అభినందించారు. నాటు,నాటు పాటకు ఆస్కార్ దక్కడం నిజంగా చారిత్రత్మక అంశంగా అభివర్ణించారు. రాజ్‌భవన్‌నుంచి విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన త్రిపుల్ ఆర్‌కి లభించిన అవార్డుతో తెలుగు సినిమాకు అత్యంత గౌరవం లభించిందన్నారు.చిత్ర దర్శకుడు రాజ్‌మౌళి, అవార్డు అందుకున్న సంగీత దర్శకుడు కీరవాణి,గీత రచయిత చంద్రబోస్‌ను ఆయన అభినందించారు.ఈ పాటను ఎంతో ఉద్వేగంగాను,రాగయుక్తంగా పాటిన రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవను ఆయన అభినందించారు.ఈ గీతానికి అద్భుతంగా నర్తించిన నటులు రామ్‌చరణ్,ఎన్టీఆర్‌లను అభినందించారు.

**సిఎం జగన్ అభినందనలు**
త్రిపుల్ ఆర్ సినిమాలోని "నాటు,నాటు" పాటకుగాను సంగీత ధర్శకుడు ఎంఎం కీరవాణి, గీత రచయిత చంద్రబోస్‌కు అవార్డులు రావడం పట్ల సిఎం జగన్ అభినందనలు తెలిపారు.తెలుగు జాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా గుర్తింపును తీసుకుని వచ్చే రీతిలో త్రిపుల్ ఆర్ సినిమాను రూపొందించిన రాజమౌళికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.తెలుగు జాతి చరిత్రలో ఇదొక చిరస్మరణీయం అంశంగా నిలిచిపోతుందన్నారు.తెలుగు పాటకు అంతర్జాతీయంగా గుర్తింపు రావడం పట్ల గర్వంతోఉప్పొంగిపోతున్నట్లు జగన్ చెప్పారు. దర్శకుడు రాజమౌళి, నటులు రామ్‌చరణ్, ఎన్టీఆర్, సంగీత దర్శకుడు కీరవాణి,గీత రచయిత చంద్రబోస్ గాయకులు కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్ సహా చిత్ర బృందాన్ని ఆయన అభినందించారు.తనతో సహా కోట్లాది తెలుగు ప్రజలు భారతీయులు గర్వపడేలాచేసారని జగన్ కొనియాడారు.కోరియో గ్రాఫర్‌ను అభినందించారు,

**చంద్రబాబు అభినందన**
ఆస్కార్ పోటీలో తెలుగువారు ప్రపంచానికి టార్చ్‌బేరర్‌లా నిలవటం గర్వకారణమని టిడిపి అధినేత చంద్రబాబు అన్నారు.96 యేళ్ల ఆస్కార్ చరిత్రలో 'నాటు,నాటు' పాట చరిత్ర సృష్టించిందన్నారు.తెలుగునేలను పులకరింతకు గురిచేసిందన్నారు.త్రిపుల్ ఆర్ సినిమా దర్శకుడు రాజమౌళి,సంగీత దర్శకులు కీరవాణి,గీత రచయిత చంద్రబోస్ తదితరులకు అభినందనలు తెలిపారు.త్రిపుల్ ఆర్ టీమ్ లీడర్ రాజమౌళి,రామచరణ్ ఎన్టీఆర్, ప్రేమ్ రక్షిత్,కాలభైరవ అంతా కలిసి మంచి చరిత్రను సృష్టించారన్నారు.

## టిడిపి ఎంఎల్‌సి అభ్యర్థిగా పంచుమర్తి అనురాధ

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి ఎంఎల్‌సీ అభ్యర్థిగా ఆ పార్టీ నేత పంచుమర్తి అనురాధ నామినేషన్ వేసారు. అనురాధ టిడిపి ఎఎంఎల్‌లు గోరంట్ల బుచ్చయ్యచౌదరి. మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాన తదితరులు వెంటరాగా అసెంబ్లీ ప్రాంగణానికి చేరుకుని నామినేషన్ వేసారు. శాసన సభనుంచి శాసనమండలి సభ్యులను ఎన్నుకునేందుకు జరుగుతున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.
టిడిపికి సాంకేతికంగా 23 మంది అభ్యర్థులున్నా,వారిలో నలుగురు పార్టీకి దూరంగా ప్రత్యేకంగా ఉంటున్నారు.అనురాధ నామినేషన్ సందర్భంగా తమ అభ్యర్థి విజయానికి అవకాశాలున్నాయని ఎంఎల్‌ఏ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు.తమకు 23 మంది ఎంఎల్‌ఏలు ఉన్నారని, వారందరికి పార్టీ అభ్యర్థికే ఓటు వేయాలని విప్ జారీ చేస్తామని తెలిపారు.

## వ్యర్థాల పొగతో విద్యార్థులకు అస్వస్థత

### ఏరియా ఆస్పత్రిలో చికిత్స

### పరామర్శించిన జిల్లా కలెక్టర్



చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శిస్తున్న కలెక్టర్ హిమాన్ష్ శుక్లా

**అమలాపురం రూరల్,మార్చి 13, ప్రభాతవార్త:** డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం బండారులంక విజడమ్ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు సోమవారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆ పాఠశాల ప్రక్కన అంటించిన ప్లాస్టిక్ వ్యర్థాలనుండి వచ్చిన దట్టమైన పొగ కారణంగా 40 మంది విద్యార్థులు ఊపిరాడక ఇబ్బందులు పడ్డారు.దాంతో అప్రమత్తమైన పాఠశాల యాజమాన్యం,స్థానికులు హుటాహుటిన స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంనకు విద్యార్థులను తరలించారు.అక్కడ కొంతమంది విద్యార్థులు కోలుకోగా,మిగిలిన విద్యార్థులను మెరుగైన చికిత్స కోసం 108 వాహనాల ద్వారా అమలాపురం ఏరియా ఆస్పత్రికి తరలించారు.జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్లా ఆదేశాలతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం, వైద్య సిబ్బంది విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలందించారు.దీంతో విద్యార్థులు కోలుకున్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.బండారులంక విజడమ్ ప్రైవేటు పాఠశాలలో ఎల్‌కేజీ నుండి పదవ తరగతి వరకు సుమారు 392 మంది విద్యార్థులు చదువుతున్నారు.ఈ పాఠశాలకు ఆనుకుని బిళ్ళ వేంకటేశ్వరరావు (బిళ్ళబ్బాయి) కిరాణా,కూల్‌డ్రింక్స్,హోటల్‌కు సంబందించిన ప్లాస్టిక్ వ్యర్థాలను పాఠశాల ప్రక్కనే వేసి అంటించారు.ఈ వ్యర్థాల నుండి వచ్చిన దట్టమైన పొగ గాలి ద్వారా పాఠశాలలోకి వెళ్లిందని స్థానికులు తెలిపారు.దాంతో పాఠశాలలోని విద్యార్థులు పొగ పీల్చడంతో ఊపిరాడక ఇబ్బందులు పడ్డారన్నారు. ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న 40 మంది విద్యార్థులు ఈ పొగను పీల్చడంతో తీవ్ర అస్వస్థకు గురయ్యారని తెలిపారు. అమలాపురం ఏరియా ఆస్పత్రిలో విద్యార్థులు చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్లా హుటాహుటిన ఏరియా ఆస్పత్రికి చేరుకున్నారు.దాంతో ఆస్పత్రి యంత్రాంగం అప్రమత్తమై మెరుగైన వైద్యంను అందించింది.రాష్ట్ర రవాణా శాఖామంత్రి పినిపే విశ్వరూప్ విద్యార్థుల పరిస్థితిని ఫోన్‌లో అడిగి తెలుసుకున్నారు.నిర్లక్ష్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలను అంటించిన బిళ్ళబ్బాయిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

**ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు**
సరెళ్ళ జాస్మిని,మామిడిశెట్టి గుణేశ్వరి దుర్గ,బళ్ల సాయిరామ్, ఉందుర్తి సమీర్,నాగాబత్తుల లాస్య,గొల్ల మాధురి,గుత్తుల ప్రణవి,కుడుపూడి సాయి నిఖిత,గుత్తుల భవ్య నాగశ్రీ,బళ్ళ చంద్రశేఖర్,సంసాని నిఖిత,దంగేటి గౌతం గణేష్,అంకం ప్రవల్లిక,అరిగెల లక్ష్మీదుర్గ అనురాధలు.

## ముస్లిం సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడివుంది

### జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, మార్చి 13, ప్రభాతవార్త :** ఎపి ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి అన్ని విధాలుగా కట్టుబడివుందని, వక్ఫ్‌బోర్డు ద్వారా, సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు విశేషంగా కొనసాగుతాయని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా వక్ఫ్‌బోర్డు కార్యదర్శిగా నియమితులైన జగ్గయ్యపేటకు చెందిన జుబేర్ నియామకం కాగా ఈమేరకు సోమవారం ఉత్తర్వును ఆయన జుబేర్‌కు అందజేశారు. ఈసందర్భంగా ప్రసంగిస్తూ పదవిని పొందటంతోపాటే వక్ఫ్‌బోర్డు అభివృద్ధికికూడా కృషిచెయ్యాలని సూచించారు. తనపై నమ్మకంతో ఉన్నత పదవిని కల్పించిన సిఎం వైఎస్ జగన్, విప్ ఉదయభానులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించి ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేందుకు శ్రమిస్తానని జుబేర్ అన్నారు.



## మే 1న సిపిఎస్‌పై ఉద్యోగుల ఉప్పెన

**తిరుమల, మార్చి 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిపక్షంలో ఉన్నపుడు ప్రజాసంకల్పయాత్ర చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో మే 1న సిపిఎస్ ఉద్యోగుల ఉప్పెన కార్యక్రమం చేపడుతున్నట్లు రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చీర్ల కిరణ్ తెలిపారు. మే 1న భారీ ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు ఉప్పెన కార్యక్రమానికి హాజరై సిపిఎస్ రద్దుపై నినదించడం జరుగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో ఉద్యోగులకు సిపిఎస్ రద్దుచేస్తామని చెప్పిన జగన్ ఇప్పుడు జిపిఎస్,బిపిఎస్ అని ఉద్యోగులను మోసం చేశారని విమర్శించారు. సిపిఎస్ ఉద్యోగులను మోసం చేసి ప్రయత్నం ప్రభుత్వం మానుకోవాలన్నారు. ఉద్యోగుల పక్షాన నిలబడి, సిపిఎస్‌ను రద్దుచేసి పాత ఫెన్షన్‌ను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నట్లు కిరణ్ తెలిపారు.

## ఇటు నిత్య కళ్యాణం, అటు మృత్యుంజయ అభిషేకాలు

### కా ని భక్తులతో కళకళలాడిన శ్రీకాళహస్తీశ్వరాలయం



మృత్యుంజయస్వామికి అభిషేకాలు నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, మార్చి 13 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిటకిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓవైపు స్వామి అమ్మ వార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయ స్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**నిత్యకళ్యాణంకు విశేష స్పందన:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్యమో ఆలయంలోని కంచు గడపదాటితే ఇక బయటి ప్రపంచంగుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటుచేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

**మృత్యుంజయునికి షోడషాభిషేకాలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేకా భిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదోఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈనేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించేవారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజుకాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది,పచ్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనం తరం పలురకాల సుగంధ పరిమళపుష్పాలు,గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతు లిచ్చారు.


Ref: B1/93/2023, date: 12-03-2023

ఫారం - ఏ

(6/12 నియమం చూడండి)

| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 111 | 9.34 | 9.34 | [illegible] | [illegible] | [illegible] 109 | [illegible] 111 | [illegible] | [illegible] 110 | [illegible] |
| మొత్తం | | 9.34 | 9.34 | | | | | | | |

సం//- పి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.ఎస్.
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC)

Ref: B1/99/2023, date: 11-03-2023

ఫారం - ఏ
ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు

| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 3/2 | 1.05 | 1.05 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 2 | 3/4 | 5.00 | 5.00 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 3 | 4/1 | 3.70 | 3.70 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| మొత్తం | | 9.75 | 9.75 | | | | | | | |

సం//- పి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.ఎస్.
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC)

14-3Pg4 -F:Layout 1 3/14/23 12:53 AM Page 1




వార్త

సముద్ర తీరాన్ని దాటిపోయేవారు భిన్న ప్రదేశాలను మారుస్తారే కాని, తమ అభిప్రాయాన్ని మాత్రం మార్చుకోరు.
-హోరేస్

# తెలుగు పాటకు విశ్వఖ్యాతి

కళలకు ఎల్లలు లేవు. తెలుగు చలన చిత్రంలోని పాట ఆస్కార్ పురస్కారం అందుకోవడంతో ఈ విషయం మరోసారి నిరూపితమైంది. రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన 'ఆర్ ఆర్ ఆర్' చిత్రంలోని 'నాటు నాటు' పాటకు 'బెస్ట్ ఒరిజినల్ సాంగ్' కేటగిరిలో పురస్కారం లభించడం నిజంగానే చరిత్రాత్మకం. అదేవిధంగా 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' డాక్యుమెంటరీ చిత్రానికి కూడా ఆస్కార్ లభించడం విశేషం. అంటే ఈసారి ఆస్కార్ పురస్కారాలు రెండు భారతీయ చిత్రాలకు లభించాయన్నమాట. ఆర్ఆర్ఆర్ చిత్రంలోని పాట ఇప్పటికే ఎంతో జనాదరణ పొందడమేగాక అంతర్జాతీయ ప్రశంసలు, అవార్డులు కూడా అందుకొంది. గత సంవత్సరం విడుదలైన ఈ చిత్రం రాజమౌళి దర్శకత్వం వహించిన మిగిలిన చిత్రాలకంటె ఎక్కువ వసూళ్లు చేసినట్లుగా చెబుతారు. అలా ఆర్థికంగానే గాక, అత్యున్నతమైన ఆస్కార్ పురస్కారం కూడా అందుకొని ఈ చిత్రం అంతర్జాతీయంగా కూడా పేరు ప్రతిష్టలు సాధించిందని చెప్పవచ్చు. 'నాటు నాటు' పాటకు చిత్రంలో అభినయించిన జూనియర్ ఎన్టీ ఆర్, రామ్‌చరణ్‌లకు కూడా విశేష ప్రశంసలు లభించాయి. ముఖ్యంగా సంగీతాన్ని అందించిన కీరవాణి, గీతరచన చేసిన చంద్రబోస్‌లకు దేశవిదేశాల్లోని అభిమానులందరు బ్రహ్మరథం పట్టారు. పాటను ఆలపించిన యువ నేపథ్య గాయకులు రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవలకు కూడా విశేషమైన ప్రశంసలు లభించాయి. ఈ పాట ఆస్కార్‌కు నామినేట్ అయినప్పటి నుంచే పురస్కారం లభించవచ్చనే ఊహాగానాలు కూడా పెరిగాయి. ఆస్కార్ అవార్డు గెలుపొందడానికి అవసరమైన అన్ని అర్హతలు గల పాటగా కూడా ప్రచారం జరిగింది. ఒక తెలుగు పాట ఆస్కార్‌కు నామినేట్ అయిందన్నప్పుడే 'ఆర్ ఆర్ ఆర్' చిత్రం చరిత్ర సృష్టించినట్లు భావించారు. గతంలో శంకరాభరణం వంటి సంగీత ప్రధాన చిత్రాలకు ఈ గౌరవం కోసం ప్రయత్నాలు జరిగినా అవి ఆశించిన ఫలితాన్ని అందించలేకపోయాయి. ఓ తెలుగు చిత్రం ఆస్కార్‌కు నామినేట్ కావడం కూడా ఇదే మొదటిసారి. నామినేట్ అయినా చాలా చిత్రాలు అవార్డును చేరుకోలేక పోతాయి. కానీ నాటు నాటు పాట మాత్రం నామినేషన్ నుంచి పురస్కారం పొందడం దాకా వెళ్లి భారతీయ చలన చిత్ర చరిత్రలోనే సరికొత్త రికార్డు సృష్టించింది. పాశ్చాత్య దేశాలకు చెందిన 105 మంది జ్యూరీ సభ్యులు పోటీపడిన అయిదు పాటల్లో 'నాటు నాటు'ను ఎంపిక చేయడంలోనే ఆ పాటలోని ప్రత్యేకత స్పష్టమవుతోంది. కోట్ల మంది హృదయాలను కొల్లగొట్టిన పాటగా ఆస్కార్ న్యాయనిర్ణేతల బృందం ఈ పాటను అభివర్ణించడం గమనించవలసిన అంశం. లేడీగాగా, టేలర్‌స్విఫ్ట్, రెహానా వంటి ప్రపంచ ప్రఖ్యాత గాయనీమణుల పాటను కూడా వెనక్కునెట్టి గోల్డెన్‌గ్లోబ్ అవార్డును కైవసం చేసుకున్నప్పుడే ఈ పాటలోని గొప్పతనం అందరికీ అర్థమైంది. మొత్తానికి తెలుగుదనంతో ఆస్కార్ మెట్లెక్కిన ఈ పాట పురస్కారం కైవసం చేసుకుని జేజేలు అందుకుంది. వివిధ భారతీయ భాషలలో గతంలోనే కొన్ని ఆస్కార్ పురస్కారాలు లభించినా, దక్షిణాది నుంచి ఒక చిత్రానికి లభించడం కూడా ఇదే మొదటిసారి. 1982లో విడుదలైన 'గాంధీ' సినిమాకు ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్‌గా భానుఅథయ్యా తొలిసారి ఆస్కార్ అందుకుని చరిత్ర సృష్టించారు. తర్వాత ప్రముఖ దర్శకుడు సత్యజిత్‌రే సినీరంగానికి చేసిన విశేష సేవలకు గాను 1992లో ఆస్కార్ కమిటీ గౌరవ పురస్కారాన్ని అందజేసింది. ఆ తర్వాత 81వ ఆస్కార్ (2009)వేడుకల్లో 'స్లమ్‌డాగ్ మిలియనీర్' చిత్రానికి రెండు అవార్డులు లభించాయి. ఉత్తమ ఒరిజినల్ సాంగ్, ఉత్తమ ఒరిజినల్ స్కోర్ విభాగాల్లో రెండు అవార్డులూ ప్రముఖ సంగీత దర్శకుడు ఎఆర్ రెహ్మాన్‌కే లభించడం అప్పట్లో ప్రపంచమంతా సంచలనం కలిగించింది. అలాగే బెస్ట్ సౌండింగ్ మిక్సింగ్ విభాగంలో రసూల్, బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో రచయిత గుల్జార్ ఆస్కార్ అందుకున్నారు. అయితే స్లమ్‌డాగ్ మిలియనీర్ కూడా ఆంగ్ల చిత్రమే. ఆ తర్వాత వివిధ చిత్రాలు ఆస్కార్ కోసం పోటీపడినా, 2019లో ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రంగా 'పీరియడ్ ఎండ్ ఆఫ్ ఎ సెంటెన్స్' మాత్రమే ఈ పురస్కారం అందుకో గలిగింది. అమెరికా లాస్‌ఏంజెల్స్‌లోని డోల్బీ థియేటర్‌లో జరిగిన 95వ వేడుకల్లో 'బెస్ట్ ఒరిజినల్ సాంగ్' కేటగిరిలో 'నాటు నాటు' పాటతో పాటు ఇతర దేశాలకు చెందిన మరో నాలుగు పాటలు కూడా పోటీ పడ్డాయి. చివరి వడపోతలో 'నాటు నాటు' ఎంపికయింది. అలాగే మరో రెండు భారతీయ చిత్రాలు ఈ యేడాది ఆస్కార్ బరిలో నిలిచాయి. ప్రముఖ దర్శకురాలు కార్తీకి గోన్సాల్వేస్ రూపొందించిన 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్ సబ్జెక్ట్ విభాగంలో నామినేషన్ దక్కించుకుంది. శౌనక్‌సేన్ దర్శకత్వం వహించిన 'ఆల్‌దట్‌బ్రీత్స్' బెస్ట్ డాక్యుమెంటరీ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో నామినేట్ అయింది. వాటిలో 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' ఒక్కటే చివరికి ఆస్కార్‌కు చేరువయింది. ఈ 95వ ఆస్కార్ వేడుకల్లో పది నామినేషన్స్ దక్కించుకుని, ఏడు కేటగిరీల్లో ఒక అమెరికన్ కామెడీ సినిమా కొత్త చరిత్ర సృష్టించింది. అలాగే 'ఆల్ దట్ బ్రీత్స్' చిన్న సినిమా తృటిలో అవార్డు కోల్పోయింది. ఎన్నో రోజులుగా, అందరిలో ఎంతో ఉత్సుకతను పెంచుతూ, ఆశలు పెంచుతూ 'ఆర్ ఆర్ ఆర్' సినిమా ఆస్కార్ అవార్డులకు నామినేట్ కావడమేగాక అవార్డు కూడా అందుకోవడంతో తెలుగు సినిమా ఖ్యాతి మరోసారి ఖండాంతరాలకు వ్యాపించింది. సంగీత దర్శకుడు కీరవాణి, గీతరచయిత చంద్రబోస్ ఆస్కార్ వేదికపై నిలుచుని పురస్కారం అందుకొంటుండగా ప్రతి తెలుగు హృదయమేగాక భారతీయులందరు కూడా ఎంతో ఆనందాన్ని పొందారు. ప్రపంచంలో అత్యున్నతమైన ఈ సినిమా పురస్కారాన్ని ముందు ముందు మరిన్ని భారతీయ చిత్రాలు ముఖ్యంగా మరిన్ని తెలుగు చిత్రాలు అందుకోవాలని ఆకాంక్షిద్దాం.

చెప్పదలచిన దానిని గురించి పూర్తిగా ఆలోచించు గాని, ఆలోచించిందంతా చెప్పకు. ఆలోచనలన్నీ నీవే అయినా, నీ మాటలన్నీ నీవిగా మిగలవు.



దెలానీ

చిన్న చిన్న గౌరవమర్యాదలు, ఆదరాభిమానాలు సామాజిక జీవితంలో కనబరచడం ద్వారా మన స్వభావానికి నిండుదనం వస్తుంది.



కెల్లీ

## ప్రజావాక్కు



### వలంటీర్‌లకు ఎవరు జీతాలివ్వాలి?

రాష్ట్రంలో వలంటీర్ల అధికారిక విధులేంటని న్యాయస్థానం ప్రశ్నిస్తోంది. ముఖ్యమంత్రి ఇప్పటికే వారు ఉద్యోగులే కాదని స్పష్టంగా చెప్పారు. అయితే పలువురు మంత్రులు, అధికార పార్టీ శాసనసభ్యులు వలంటీర్లను అధికార పార్టీ కోసం పని చేయాలని సమావేశాలు పెట్టి మరీ ఆదేశిస్తున్నారు. వారు అధికార పార్టీ ప్రయోజనాల కోసమే నియమించబడ్డారు అనేది సుస్పష్టం. అలాగే నియమితులైన వలంటీర్లు అందరూ అధికార పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులే. మరి వారికి నెలనెలా వేతనాలు ప్రభుత్వం చెల్లించడమేమిటి? వారి వేతనాలు పార్టీ చెల్లించాలి కానీ ప్రభుత్వం కాదు కదా? రాష్ట్ర గవర్నర్ ఈ మేరకు ప్రభుత్వానికి స్పష్టంగా ఆదేశించాలి. ఇప్పటి వరకు చెల్లించిన మొత్తాన్ని అధికార పార్టీ నుంచి రాబట్టాలి.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### టిఆర్టీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూపులు!

ఎనభైవేల ఉద్యోగాల్లో భాగంగా ఇప్పటికే వివిధ ఉద్యోగాలకి ఆర్థికశాఖ అనుమతి ఇవ్వడం నోటిఫికేషన్లు జారీ కావడం జరుగుతుంది. కానీ టెట్‌ముగిసి 10నెలలవుతున్నా ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి టిఆర్టీ నోటిఫికేషన్ జారీకి ఆర్థికశాఖ అనుమతి ఇవ్వకపోవడంవల్ల నాలుగు లక్షల మంది అభ్యర్థులు నిరాశలో ఉన్నారు. టీచర్ల పదోన్నతులు బదిలీల ప్రక్రియ హై కోర్టులో చిక్కువీడితే రాబోయే ఏప్రిల్, మే నెలలో ఈ ప్రక్రియ పూర్తి చేసినతర్వాత మళ్లీకొత్తగా టీచర్ల ఖాళీలు 9600నుండి 15వేల వరకు టీచర్‌పోస్టుల ఖాళీలవివరాలు వెల్లడి అవుతాయి. కొత్త ఖాళీలకు మే లేదాజూన్‌లో ఆర్థికశాఖ అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తే అప్పుడు టెట్ నిర్వహిస్తే జులై, ఆగస్టు తర్వాతనే టిఆర్టీ నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఎక్కువ ఉంది. మళ్లీటెట్‌అవసరం లేదనుకుంటేఉపాధ్యాయ ఖాళీలభర్తీకి టిఆర్టీ నోటిఫికేషన్ జూన్‌లో జారీ అయ్యే అవకాశం ఉంది.

-రావుల రామ్మోహన్‌రెడ్డి, హైదరాబాద్

### క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

రాష్ట్రంలో శాసనమండలి ఓటర్ల నమోదులో అనేక అక్రమాలు చోటుచేసుకోవడం, కొంతమంది అధికారులు నిబంధనలకు విరుద్ధంగా అధికార పార్టీ అభ్యర్థులకు అనుకూలంగా సమావేశాలు నిర్వహించడంపై వివిధ రాజకీయ పక్షాలు ఆధారాలతోసహా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఎన్నికల సంఘం ఫిర్యాదులపై తక్షణం దర్యాప్తు జరిపి నిజానిజాలను నిగ్గు తేల్చాలి. తప్పులు జరిగితే చట్టప్రకారం క్రిమినల్ ప్రాసిక్యూషన్ చర్యలు తీసుకొని దోషులను కఠినంగా శిక్షించాలి.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

### పొలాల బీడు దేనికి సంకేతం?

రాష్ట్రంలో రబీ సాగు విస్తీర్ణం 10 లక్షల ఎకరాలు తగ్గిందన్న వార్త వ్యవసాయ రంగం దుస్థితికి అద్దంపడుతున్నది. వర్షాలు సమృద్ధిగా పడినా పొలాలు బీడు పెడుతున్నారంటే పాలకులు వాస్తవ పరిస్థితి మదింపు చేసుకోవాలి. మరోవైపు ఊళ్లకు ఊళ్లే బతుకుతెరువు కోసం వలస బాటపడుతున్నాయి. రుణాల ఊబిలో చిక్కుకున్న రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రాష్ట్రంలో కరవు మాటే లేదన్న ముఖ్యమంత్రికి ఈ నిజాలు తెలియవా? 70శాతం ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడిన రాష్ట్రంలో ఇలాంటి దౌర్భాగ్య స్థితిలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవుతుంది. పాలకులు మోసపూరిత మాటలు కట్టిపెట్టి వ్యవసాయం లాభసాటి వృత్తిగా కొనసాగడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. రైతు సంఘాల సమావేశాలు ఏర్పాటు చేసి వారి సలహా, సూచనల మేరకు సత్వర నిర్ణయాలు తీసుకుని వ్యవసాయ రంగాన్ని గాడిన పెట్టాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### బస్సులలో వికలాంగుల సీట్లు

తెలంగాణ రాష్ట్రంలోని ఆర్టీసీ బస్సులలో వికలాంగుల కోసం కేటాయించిన సీట్లలో వికలాంగులకు కూర్చునేఅవకాశం ఇవ్వాలి. కానీ అలా జరగడం లేదు. ఇతరులు ఆ సీట్లో కూర్చొని వికలాంగులకు సీటు ఇవ్వడం లేదు. వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారు. డ్రైవర్, కండాక్టర్ తప్పనిసరిగావారికి కేటాయించిన సీట్లలో వారే కూర్చునే విధంగా చూడాలి. ఇతరులు కూర్చుంటే 500రూపాయల ఫైన్ వేసేవిధంగా ప్రభుత్వం నిబంధనలనురూపొందించాలి. వికలాంగులులేకపోతేవృద్ధులు, బాలింతలు, మహిళలు కూర్చునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### వినియోగదారులకు న్యాయం జరిగేనా?

వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం 1986 ప్రకారం తమ అవసరార్థం వస్తువులు లేదా సేవలు కొనుగోలు చేసేవారు వినియోగదారులు. కొనుగోలుదారు అనుమతితో ఆ వస్తువులు, సేవలు వినియోగించుకునేవారు సైతం వినియోగదారులే. ఈ నిర్వచనం ప్రకారం మన అందరం ఏదో ఒకరకంగా వినియోగదారులమే. టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతున్న తరుణంలో నకిలీ వస్తువులు కూడా అధికమవుతున్నాయి. నకిలీ వస్తువులు, ఎమ్మార్పీ కన్నా అధికంగా విక్రయించడం లాంటి వాటిని అరికట్టేందుకు వినియోగదారుల సమాచార కేంద్రం కృషి నామమాత్రంగా ఉంటే న్యాయం ఎలా జరుగుతుంది.

-దాసండ్ల పోషమల్లయ్య, జగిత్యాలజిల్లా

# మహిళా బిల్లుకు మోక్షమెప్పుడు?

*కేంద్రంలోని ప్రభుత్వం అధి కారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇంకా బిల్లు ముందుకు కదలలేదు. ప్రస్తుతం లోక్‌సభలో 14 శాతం, రాజ్యసభలో 11శాతం మాత్రమే మహిళా సభ్యులు ఉన్నారు. దీనిని బట్టి మహిళా రిజర్వేషన్ బిల్లు అవశ్యకత తెలుసుకోవచ్చు. మహిళలకు రాజకీయాల్లో భాగస్వామ్యం కావాలంటే 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందవలసి ఉంది. కేంద్రంలో పూర్తి స్థాయి మెజార్టీలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించి చట్టంగా తీసుకురావాల్సిన అవసరం ఉంది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేయాలనే ఆలోచనకు మూలం గ్రామ పంచాయతీల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన రాజ్యాంగ సవరణ.గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవుల్లో మూడింట ఒక వంతు (33 శాతం) మహిళలకు కేటాయిస్తూ 1993లో జరిగిన రాజ్యాంగ సవరణ ఈ బిల్లుకు మూలం.*

**డా.జొన్నకూటి ప్రమోద్‌కుమార్**

మూడు దశాబ్దాలుగా కేంద్రంలోని ప్రభుత్వాలు మహిళా రిజర్వేషన్ బిల్లుపై నాన్చుడు ధోరణి అవలంభిస్తున్నాయి. రాజకీయ సామాజిక ఆర్థిక రంగాల్లో మహిళలకు సరైన ప్రాతినిధ్యం లభించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందినప్పటికీ లోక్‌సభ ఆమోదం పొందలేదు. సోమవారం నుండి జరిగే రెండో విడత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించి మహిళల రుణం తీర్చుకోవాల్సిన అవసరం ఉంది. 2014,2019 ఎన్నికల సమయంలో బిజెపి తన మేనిఫెస్టోలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు తెలిపి పార్లమెంటులో ఆమోదిస్తామని హామీ ఇచ్చారు. కేంద్రంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇంకా బిల్లు ముందుకు కదలలేదు. ప్రస్తుతం లోక్‌సభలో 14 శాతం, రాజ్యసభలో 11శాతం మాత్రమే మహిళా సభ్యులు ఉన్నారు. దీనిని బట్టి మహిళా రిజర్వేషన్ బిల్లు అవశ్యకత తెలుసుకోవచ్చు. మహిళలకు రాజకీయాల్లో భాగస్వామ్యం కావాలంటే 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందవలసి ఉంది. కేంద్రంలో పూర్తి స్థాయి మెజార్టీలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించి చట్టంగా తీసుకురావాల్సిన అవసరం ఉంది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేయాలనే ఆలోచనకు మూలం గ్రామ పంచాయతీల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన రాజ్యాంగ సవరణ.గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవుల్లో మూడింట ఒక వంతు (33 శాతం) మహిళలకు కేటాయిస్తూ 1993లో జరిగిన రాజ్యాంగ సవరణ ఈ బిల్లుకు మూలం. మహిళా రిజర్వేషన్ బిల్లును 1996 సెప్టెంబరు 12న అప్పటి ప్రధాన మంత్రి హెచ్‌డి దేవెగౌడ నేతృత్వంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం మొదటిసారి లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అయితే ఇప్పటికీ ఇది చట్టరూపం దాల్చలేదు. లోక్‌సభ, శాసనసభ స్థానాల్లో 33శాతం స్థానాలను మహిళలకు కేటాయించాలని, చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచాలని, వారి ప్రతిభాపాటవాలను దేశం కోసం, ప్రజల కోసం వినియోగించుకోవాలనే లక్ష్యంతో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. మూడు సార్వత్రిక ఎన్నికల్లో రొటేషన్ ప్రాతిపదికపై ఈ రిజర్వేషన్లను అమలు చేయవలసి ఉంటుంది. అంటే మూడు సార్వత్రిక ఎన్నికల్లో ఒకసారి మాత్రమే ఒక నియోజకవర్గాన్ని మహిళలకు కేటాయిస్తారు. మహిళా రిజర్వేషన్ బిల్లును 1996 సెప్టెంబరు 12న అప్పటి ప్రధాన మంత్రి హెచ్‌డి దేవగౌడ నేతృత్వంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం మొదటిసారి లోక్‌సభలో ప్రవేశపెట్టింది. కానీ దీనికి ఆమోదం లభించలేదు. గీతాముఖర్జీ నేతృత్వంలోని సంయుక్త పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లును నివేదించింది. ఈ



కమిటీ తన నివేదికను 1996 డిసెంబరు 9న లోక్‌సభకు సమర్పించింది. 1998 జులై 13న ఈ బిల్లును ప్రవేశపెట్టేందుకు అప్పటి న్యాయశాఖ మంత్రి ఎం తంబిదురై (ఎన్డీయే ప్రభుత్వం) సమాయత్తమవుతుండగా, ఆర్జేడి ఎంపి సురేంద్రప్రసాద్ యాదవ్ సభ వెల్‌లోకి వెళ్లి స్పీకర్ జిఎంసి బాలయోగి వద్దనున్న ఈ బిల్లు ప్రతులను లాక్కొని చింపేశారు. ఈ బిల్లును 1999లో ఎన్డీయే ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. కానీ ఆమోదం లభించలేదు. 2002లో మరోసారి ప్రవేశపెట్టింది. దీనికి మద్దతిస్తామని కాంగ్రెస్, వామపక్షాలు హామీ ఇచ్చాయి. 2003లో అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని ప్రభుత్వం రెండుసార్లు ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టింది. ఏకాభిప్రాయం కుదరక పోయినా ఈ బిల్లుకు ఆమోదం పొందాలనుకుంటున్నామని బిజెపి అప్పట్లో ప్రకటించింది. అదే సంవత్సరం మే నెలలో ప్రతిపక్ష ఎంపిలు లోక్‌సభ వెల్‌లోకి దూసుకెళ్లి, ఈ బిల్లును ప్రస్తుత రూపంలో అనుమతించబోమని స్పష్టం చేశారు. 2004లో లోక్‌సభ ఎన్నికలకు కాస్త ముందు వాజ్‌పేయి మాట్లాడుతూ ఈ బిల్లు నిలిచిపోవడానికి కారణం కాంగ్రెస్ పార్టీయేనని ఆరోపించారు. 2004 సార్వత్రిక ఎన్నికల్లో యూపిఏ కనీస ఉమ్మడి కార్యక్రమంలో ఈ బిల్లు గురించి ప్రస్తావించారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే లోక్‌సభ, శాసనసభల్లో మూడింట ఒక వంతు స్థానాలను మహిళలకు కేటాయిస్తూ చట్టం చేసేందుకు నాయకత్వం వహిస్తామని తెలిపింది. 2005లో బిజెపి ఈ బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. అయితే మహిళలకు కోటాలో కోటా కులం ప్రాతిపదికపై ఉండాలని బిజెపి నేతలు కొందరు డిమాండ్ చేశారు. ఈ బిల్లుకు కాలదోషం పట్టకూడదనే ఉద్దేశంతో 2008లో రాజ్యసభలో ప్రవేశపెట్టారు. రాజ్యాంగం (నూట ఎనిమిదవ సవరణ) బిల్లు, 2008 లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు మొత్తం సీట్లలో మూడింట ఒక వంతు రిజర్వ్ చేయాలని కోరింది. ఈ బిల్లులోని అంశాలు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వు చేయబడిన మొత్తం సీట్లలో మూడింట ఒకవంతు ఆ సమూహాల మహిళలకు లోక్‌సభ, శాసనసభలలో రిజర్వు చేయబడుతుంది. రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతంలోని వివిధ నియోజకవర్గాలకు రొటేషన్ ద్వారా రిజర్వు సీట్లను కేటాయించవచ్చు. ఈ సవరణ చట్టం ప్రారంభమైన 15 సంవత్సరాల తర్వాత మహిళలకు సీట్ల రిజర్వేషన్లు నిలిచిపోతాయి. 2010 మార్చి 9న ఈ బిల్లును రాజ్యసభ ఆమోదించింది. సమాజ్‌వాది పార్టీ, లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడి ఈ బిల్లును గట్టిగా వ్యతిరేకించాయి. వెనుకబడిన కులాలకు చెందిన మహిళలకు మహిళా రిజర్వేషన్లలో ప్రత్యేక రిజర్వేషన్లు ఉండాలని ఈ పార్టీలు పట్టుబట్టాయి. ఈ బిల్లుకు మోక్షం కలగాలంటే లోక్‌సభ కూడా ఆమోదించవలసి ఉంది. లోక్‌సభలో ఆధిక్యత గల పార్టీ ప్రస్తుత అధికార బిజెపి దీనిని ఆమోదించే విధంగా పరిస్థితులను చక్కదిద్దగలుగుతుంది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా తల్చుకుంటే మహిళా రిజర్వేషన్ల బిల్లును కూడా ఆమోదింపచేసి, ప్రజాదరణను సొంతం చేసుకోగలుగుతారు. ●

# యువతపై చెడు ప్రభావాన్ని చూపుతున్న మొబైల్‌ఫోన్లు!

**కోట దామోదర్**

మానవ మేధస్సును ఉపయోగించి ఎప్పటికప్పుడు అనేక కొత్త యంత్రాలు, సాంకేతికతలు ఆవిష్కరింపబడుతున్నప్పటికీ అవి మనిషిపై మంచి, చెడు ప్రభావాలను చూపడం సహజమే. నేడు మనిషి కనిపెట్టిన సాంకేతిక సాధనాల్లో ఒకటైన మొబైల్ ఫోన్ మానవాళికి ఒక పక్క విలువైన సమాచారాన్ని అందచేస్తున్నప్పటికీ మరో పక్క యువత విలువైన సమయాన్ని వృథా చేస్తోందని, వారిపై తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోజుల్లో ఇంటర్నెట్ వల్ల ఎన్ని లాభాలో అన్ని నష్టాలు కూడా ఉన్నాయని అందరు అనుకుంటున్నారు. ఏదేమైనప్పటికీ లాభ, నష్టాలు అనేవి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మనం ఉపయోగించే పద్ధతిపై ఆధారపడి ఉంటుందన్న విషయం మాత్రం సుస్పష్టం. మొబైల్ ప్రధాన లక్ష్యాలు దూరంగా ఉన్న వారి సమాచారం తెలుసుకొనుటకు, వైద్యం, విద్య, బ్యాంకింగ్ సేవలు, రైలు, రవాణా సేవల సమాచారాన్ని అందించడంతో పాటు సందేశాలు పంపడం, సంగీతం వినడం, సినిమాలు చూడడం, చరిత్ర తెలుసుకోవడం, లాంటి చాలా ప్రయోజనాలు ఉన్నాయనేది అందరికి తెలిసిందే. ఈ మధ్యకాలంలో మొబైల్స్ వాడకం విపరీతంగా పెరిగిపోయిందని ఓ సర్వే వెల్లడించింది. నవంబరు 2022 సర్వే గణాంకాల ప్రకారం ప్రపంచ జనాభా 8 బిలియన్లు. అందులో 5.44 బిలియన్ మొబైల్స్ ఉపయోగిస్తున్నారు. ఈ ఆధునిక ప్రపంచంలో ఇది ప్రతి ఒక్కరికీ నిత్యావసర వస్తువుగా మారింది, మొబైల్ లేకుండా జీవించలేం అనే స్థాయికి చేరుకుంది. నేటి తరం వారు మాత్రం మొబైల్స్‌కి బానిసై నిద్ర లేచినప్పటి నుండి పడుకునే దాకా గంటల తరబడి అవసరం లేని విషయాల కోసం అమూల్యమైన సమయాన్ని వృథా చేస్తూ, పనికిరాని విషయాల మీద పట్టు సంపాదించి అవసరం లేని తగాదాలలో తలదూర్చి, పనికొచ్చే విషయాలను పక్కనపెట్టి తమ బంగారు భవిష్యత్తు కోసం ఆలోచన చేయకుండా మొబైల్స్‌తో కాలక్షేపం చేస్తున్నారు. మొబైల్ ఇప్పుడు కౌమారదశలో ఉన్న వారి దైనందిన జీవితంలో అంతర్భాగంగా ఉంది. మొబైల్ యువతపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని నిపుణులు చెబుతున్నప్పటికీ కొంత మంది యువత మొబైల్ ఆధారంగా విద్యార్థులకు తెలియని విషయాలను తెలుసుకోవడానికి ఒక అభ్యాస సాధనంగా ఉపయోగపడుతుందని నిరూపిస్తున్నారు. మొబైల్ ఫోన్ల ద్వారా ఆన్‌లైన్‌లో ప్రశ్నను శోధించడం, ఆన్‌లైన్‌లో వార్తలపై సమాచారాన్ని పొందడం, ఆన్‌లైన్‌లో విద్య వీడియోలను చూడటం వంటివి చేస్తున్నారు. మొబైల్‌ఫోన్‌లతో అభ్యాసన శైలి ప్రభావాన్ని పెంచడమే కాకుండా టీనేజ్ వారికి సులభంగా అధ్యయనం చేయడంలో కూడా ఇది సహాయపడుతుంది. కరోనా సమయంలో విద్య, ఉపాధి కల్పనలో అనేక మార్పులు వచ్చిన సంగతి అందరికి తెలిసిందే. ఇంటర్నెట్, మొబైల్ సేవలు విద్యార్థులకు ఇంటి నుండి చదువుకునే అవకాశాన్ని అందించాయి. ఉద్యోగులు కూడా కరోనా నుండి బయటపడటానికి ఇంటి నుండి పనిచేశారు. కంప్యూటర్, మొబైల్, కాలిక్యులేటర్ ఆవిష్కరణకు ముందు పిల్లలపై ఎలాంటి సాంకేతిక పరిజ్ఞాన ప్రభావం లేదు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పిన గణిత లెక్కలు ఎలాంటి ఆధారం లేకుండా అవలీలగా చేసేవారు. కానీ కాలక్రమేణా కంప్యూటర్, మొబైల్, కాలిక్యులేటర్ రాకతో విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి లోపంతోపాటు బద్ధకస్తులుగా తయారవుతున్నారు. అంతేకాకుండా మొబైల్ ఆవిష్కరణకు ముందు పిల్లలు, యువకులు ఇతరుల కంటే ఎక్కువ సృజనాత్మకతను కలిగి ఉండేవారు. అలాంటిది మొబైల్ వచ్చాక సృజనాత్మకతను కోల్పోతున్నారు. ఈవిషయాన్నీ తాజాగా అధ్యయనం చేసిన పరిశోధకులు వెల్లడించారు. మొబైల్ విడుదల చేసే రేడియేషన్ గుండెను దెబ్బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ సేపు మాట్లాడటం వల్ల వినికిడి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని, చెవి, ముక్కు, గొంతు నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువగా మొబైల్ ఫోన్లు వాడడం వల్ల మెదడుపై ప్రభావం చూపుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా ఈ మధ్య ఫుడ్‌కి సంబంధించిన అప్లికేషన్స్ రావడం వల్ల చాలామంది బయట నుండి ఫుడ్‌ఆర్డర్స్ చేస్తూ ఇంట్లో వంటికి ప్రాధాన్యత ఇవ్వడం లేదు. అందువల్ల అనారోగ్యాలకు గురవుతున్నారు. ఆరోజుల్లో టెక్నాలజీ లేదు కాబట్టి చుటుపక్కల వాళ్లు చెప్పేవే వార్తలు అనుకునేవారు. కానీ నేడు ఇంటర్నెట్ ప్రపంచంలో మానవ సంబంధాలన్నీ స్మార్ట్‌ఫోన్‌తోనే కాలం గడుపుతున్నాయి. గ్రామాల్లో కూడా వీధుల్లో కూర్చుని మాట్లాడుకునే వారు కరవయ్యారు. దీంతో పెద్దవాళ్లు కూడా సాయంత్రం అయితే చాలు టీవీల ముందు,లేదా ఫోన్ పట్టుకుని కాలం వెళ్లదీస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ మొబైల్స్‌తో సమయం వృథా చేసుకుకుంటూ మానవ సంబంధాలను దూరం చేసుకుంటున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సోషల్‌మీడియా నుండి దూరంగా ఉంచాలి. వారిని సరైన మార్గంలో ఉంచడానికి సోషల్ మీడియా, మొబైల్ గేమ్స్ కాకుండా పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలి. తద్వారా భావోద్వేగ సమతుల్యతను కాపాడుకుంటూ ఉన్న శిఖరాలను అధిరోహించే అవకాశం ఉంది. ●

# పెరుగుతున్న ధరలను నియంత్రించలేరా?

**బొల్లిముంత సాంబశివరావు**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రాజకీయ, ఆర్థిక విధానాల ఫలితంగా దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు నిరంతరం పెరుగుతూ ఉన్నాయి. పెరుగుతున్న ధరలు, పేద, సామాన్య ప్రజల జీవితాలను కల్లోలభరితం చేస్తున్నాయి. గత మూడు సంవత్సరాల వ్యవధిలో కుటుంబ ఖర్చురెట్టింపుపైగా పెరిగాయి. దేశంలో ఏర్పడిన ద్రవ్యోల్బణం, నిత్యావసర ఆహార పంటల ఉత్పత్తుల్లో స్వయం సమృద్ధి సాధించలేకపోవడం, విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడం, ఆహార పంటలపై కార్పొరేట్ సంస్థల ఆధిపత్యం, బడా వ్యాపారుల లాభార్జన ధరల పెరుగుదలకు కారణంగా ఉన్నాయి. గత మూడు సంవత్సరాల కాలంలో ఆహార వస్తువుల ధరల పెరుగుదల ఈ విధంగా ఉంది. బియ్యం 2020లో కిలో 40 రూపాయలుంటే నేడు 55 నుంచి 60 రూపాయలకు పెరిగింది. జనవరి 2023లో సన్నబియ్యం ధర క్వింటాల్‌కు వెయ్యి రూపాయలు పెరిగింది. చింతపండు ధర విపరీతంగా పెరిగింది. అటవీ గిరిజనులకు చింతపండు వారి ఆదాయంలో కీలకమైన పంట. ప్రధానంగా గిరిజనుల నుంచి, గిరిజన కార్పొరేషన్ చింతపండును సేకరిస్తుంది. గిరిజనులకు ఎప్పుడు గిరిజన కార్పొరేషన్ న్యాయమైన ధర ఇవ్వలేదు. అదొక దోపిడీ దారుగా మారింది. న్యాయమైన ధర కోసం గిరిజనులు ఆందోళన చేస్తూనే ఉన్నారు. 2020లో గిరిజనుల దగ్గర గింజ చింతపండు 32 రూపాయలకు కొనుగోలు చేసింది. మైదాన ప్రాంత వ్యాపారులు మాత్రం 45 రూపాయల దాకా కొనుగోలు చేశారు. దీన్ని గమనిస్తే గిరిజన కార్పొరేషన్ దోపిడీ ఏవిధంగా ఉందో తెలుస్తుంది. చాలా సందర్భాల్లో గిరిజన కార్పొరేషన్, వ్యాపారులు అతి తక్కువ ధర ఇస్తున్నారు. గత మూడు సంవత్సరాల క్రితం 140 రూపాయలగా ఉన్న చింతపండు నేడు కిరాణ షాపుల్లో 260 రూపాయలుగా ఉంది. కిలో 30 రూపాయలుగా ఉన్న గోధుమలు నేడు 40పైగా ఉంది. కందిపప్పు 150 నుంచి రూ.170చేరింది. పాలు మూడు సంవత్సరాల క్రితం లీటరు 60 రూపాయలైతే నేడు 70కి చేరింది. వంటగ్యాస్ సిలెండర్ ధర గత నాలుగేళ్లలో 56 శాతం పెరిగింది. 2019లో సిలిండర్ ధర 706.50 రూపాయలుగా ఉంటే నేడు రూ.1150కి పెరిగింది. గ్యాస్ ధర నిరంతరం పెరుగుతూ ఉంటే, అదేవిధంగా గ్యాస్‌పై ఇస్తున్న సబ్సిడీ తగ్గుతూ వస్తున్నది. 2018-19లో గ్యాస్‌పై 37,209 కోట్లు సబ్సిడీ ఇస్తే 2019-20 ఆర్థిక సంవత్సరంలో 24,172 కోట్లకు తగ్గింది. 2020-21లో 11,896 కోట్లకు, 2021-22లో 1,811 కోట్లకు సబ్సిడీ తగ్గిపోయింది. దీన్ని గమనిస్తే పేదలకు ఇచ్చే సబ్సిడీలను కేంద్ర ప్రభుత్వం మంగళం పాడుతుండటం వెల్లడవుతుంది. 2023లో అత్యధికంగా గ్యాస్ ధరలను పెంచుతామని కంపెనీలు ప్రకటించాయి. ఇది సామాన్యులకు మరింత భారంగా మారుతుంది. చమురు కంపెనీలకు భారీ లాభాలను చేకూరుతాయి. దేశంలో గ్యాస్ ధరలను ప్రతినెల మొదటి తేదీన ప్రభుత్వ యాజమాన్యంలోని చమురు కంపెనీలు మార్పులు చేస్తాయి. దాని ఆధారంగా వాటి షేర్లధరలు నిర్ణయించబడతాయి. అనేక కంపెనీల షేర్ల ధరలు నేడు పెరిగాయి. కంపెనీలు లాభపడి షేర్లధరలు పెరిగినప్పుడు వంట గ్యాస్ ధర



ప్రభుత్వం పెంచాల్సిన అవసరం లేదు. పెట్రోల్ లీటర్ ధర 2020లో 75 నుండి 80 రూపాయలుంటే నేడు 120చేరింది. మున్ముందు దాని పెరుగుదల భయం గొలుపుతున్నది. 2022 సంవత్సరం ఏప్రిల్ 12 కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం 2021 మార్చినెలతో పోలిస్తే 2022 మార్చి నాటికి ఆహార ధరల పెరుగుదల రెట్టింపు అయింది. ద్రవ్యోల్బణం 2021 మార్చి నాటికి 3.94 శాతం పెరిగింది. అది 2022లో 8.04 శాతానికి పెరిగింది. ఇదే విధంగా ధరల సూచిక 4.81 నుండి 7.66 శాతానికి పెరిగింది. 2022లో 8.4 శాతంగా ఉంది. దేశం మొత్తం మీద ఆహార ద్రవ్యోల్బణం ఏడాది కాలంలో 4.87 శాతం నుంచి 7.68 శాతానికి, ధరల సూచిక గత 17 నెలల్లో గరిష్టంగా 6.95 శాతం పెరిగింది. గ్రామాల్లోని ప్రజలు 2022లో ఇన్ఫ్లేషన్ వలన (ధరల పెరుగుదల) ముఖ్యంగా ఆహార ధరల పెరుగుదల ఏప్రిల్‌లో 8.04 శాతానికి చేరింది. 2021 మార్చిలో ఇది 3.94 ఉంది. కన్స్యూమర్ ఫుడ్‌సప్లయ్ ఇండెక్స్ (సిఎఫ్‌పిఐ) ఆధారంగా లెక్కించిన ఆహార ధరల ఇన్ పెరుగుదల 2022 ఫిబ్రవరిలో 5.8 శాతం రికార్డు అయిందని నేషనల్ స్టాటస్టికల్ ఆఫీసు (ఎన్‌ఎస్‌ఓ) ప్రకటించింది. వంట నూనెలు, కూరగాయలు, తృణధాన్యాలు, పాలు, మాంసం, చేపలు వంటి వాటి ధరలు పెరగడం అందుకు కారణంగా చెబుతున్నారు. ఆహార ధాన్యాలు అవసరాలకు మించి ఉత్పత్తి జరుగుతున్నప్పుడు ధరలు ఎందుకు పెరుగుతున్నాయి. గోధుమల ఎగుమతులపై ఎందుకు నిషేధం ఉంది. 70వేల కోట్లతో ప్రతి సంవత్సరం వంటనూనెలు ఎందుకు దిగుమతి చేసుకుంటున్నాం. నూనె ధరలను విదేశీ కంపెనీలు నిర్ణయిస్తాయి. నూనెల దిగుమతులపై విధించిన పన్నుల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి యేటా 35వేల కోట్ల ఆదాయం సమకూరుతున్నది. ఈ పన్నులు రద్దు చేస్తే దిగుమతి ఖర్చులు తగ్గి వాటి ధరలు తగ్గుతాయి కదా! ధరలు తగ్గడం కన్నా పన్నుల ద్వారా వచ్చే ఆదాయమే కేంద్ర ప్రభుత్వం ముఖ్యమని అనుకుంటున్నదా! దీన్ని గమనిస్తే ధరలు పెరగడానికి కేంద్ర ప్రభుత్వమే కారణమే కదా. ధరలు పెరుగుదల వలన ప్రజల కొనుగోలు శక్తి పడిపోయి అవసరాలను తీర్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా సరుకులు పూర్తిగా అమ్ముడుగాక పోవడంతో పారిశ్రామికవేత్తలు ఉత్పత్తులు తగ్గించడం కోసం, ఆ మేరకు కార్మికులను తొలగిస్తున్నారు. ఆర్థిక సంక్షోభం ఏర్పడినప్పుడు దాన్నుండి బయటపడేందుకు కార్మికుల సంఖ్యను తగ్గించడమే పారిశ్రామికవేత్తల విధానంగా ఉందేగాని అందుకు కారణమైన విధానాలను వ్యతిరేకించడం లేదు. ధరల పెరుగుదలకు బడా పెట్టుబడిదారులు కూడా కారణం కాబట్టి జాతీయ స్వభావం కలిగిన పెట్టుబడిదారులు,వారి మనుగడ కోసమైనా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ముందుకు రావాలి. ధరల పెరుగుదల ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. నిరుద్యోగం పెరుగుతూ ఉన్నది. 2022 మార్చిలో 7.28 ఉన్నది ఏప్రిల్- జూన్‌లో 12.6 శాతం పెరిగింది. 2004-06 నుంచి 2011-12 వరకు క్యాజువల్, రెగ్యులర్ కార్మికుల వేతనాల పెరుగుదల 5.2 శాతంగా ఉంటే 2018-19 నాటికి 1.05శాతానికి తగ్గింది. 2022 సంవత్సరం జనవరిలో ఉపాధి పొందుతున్న 15ఏళ్లకు పైబడిన వారి శాతం 43.1శాతం నుంచి 40.9 శాతం తగ్గింది. ఆహార ధాన్యాల కొరతకు, ధరల పెరుగుదలకు పాలకులు అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలే కారణం. దేశవాళి నూనె గింజల పంటలకు ప్రభుత్వ ప్రోత్సాహం లభించకపోవడం, వాటికి న్యాయమైన ధరలు లభించకపోవడం వలన నష్టపోతున్న రైతాంగం ఆ పంటల నుంచి వైదొలగడం ప్రారంభమై సాగు విస్తీర్ణం తగ్గతూ, ఉత్పత్తి తగ్గుతున్నది. పాలకులు నూనె గింజల పంటలకు చేయూతనిచ్చి న్యాయమైన ధరలు కల్పిస్తే నూనె ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించి దిగుమతులను పరిమితం చేయగలుగుతారు. విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయగలుగుతారు. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త





## ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న గాజువాక నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డి, ఆయన సతీమణి ఎమిలీజ్వాలా

(ప్రభాతవార్త, గాజువాక)

## పూర్తి సామర్థ్యం దిశగా విశాఖ ఉక్కు బొగ్గు, ఖనిజం లోటు లేకుండా చర్యలు

### ఎంపీ విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త



వైజాగ్ స్టీల్‌ప్లాంట్ (ఆర్ఐఎన్ఎల్) ఎదుర్కొంటున్న కోకింగ్ కోల్, ఐరన్ ఓర్ కొరత సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఉక్కు శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడించారు. రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ ఆయన ఈ విషయం తెలిపారు. భారీ పెట్టుబడులతో వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తి సామార్థ్యాన్ని ఏటా 3.2 మిలియన్ టన్నుల నుంచి 7.3 మిలియన్ మిగతా7లో

## పోలింగ్ సరళిని పర్యవేక్షిస్తున్న రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ మల్లికార్జున



విశాఖపట్నం, మార్చి 13, (ప్రభాతవార్త)

విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం పట్టభద్రుల నియోజక వర్గ శాసనమండలి ఎన్నికలను జిల్లా కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ నుంచి పోలింగ్ సరళిని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున సోమవారం పర్యవేక్షించారు. జిల్లాలో 112 పోలింగ్ స్టేషన్లలో ఉదయం 8 గంటలకే పోలింగ్ ప్రారంభమైనది. పోలింగ్ శాతం సోమవారం సాయంత్రం 4 గంటల వరకు 59.77 శాతంగా నమోదయ్యిందని తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల పోలింగ్

- 72.56 శాతం పోలింగ్ నమోదు

- పోలింగ్‌కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు మార్చి 13 ప్రభాతవార్త

ఉత్తరాంధ్రా జిల్లాల పట్టభద్రుల శాసనమండలి పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. పాడేరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 15 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టింది. పోలింగ్ అధికారులు ప్రతీ రెండు గంటలకు జరిగిన పోలింగ్ శాతాన్ని ఎన్నికల అధికారులకు తెలియజేశారు. పెదబయలు, హుకుంపేట, దుంబ్రిగుడ, అరుకు వేలీ, ముంచింగిపుట్టు పోలింగ్ కేంద్రాలలో సాయంత్రం 4.00 గంటలు దాటాక మిగతా 7లో

## పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లాకలెక్టర్ రవిపట్టన్‌శెట్టి

-క్యూలైన్‌లో నిల్చుని ఓటువాక్కు వినియోగించుకున్న కలెక్టర్



అనకాపల్లి, మార్చి 13, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ అనకాపల్లి జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. సోమవారం ఉదయం జిల్లాకలెక్టర్ రవిపట్టన్‌శెట్టి అనకాపల్లి పట్టణంలో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈక్రమంలో పట్టణంలోని జివిఎంసి ఉన్నత పాఠశాలలో ఉన్న 294 పోలింగ్‌బూత్‌లో ఆయన తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సామాన్య ఓటర్లతో పాటుగా ఆయన క్యూలైన్‌లో నిల్చుని తన ఓటు హక్కును వినియోగించుకోవడం విశేషం. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వెబ్‌కాస్టింగ్ ద్వారాజిల్లాలో జరుగుతున్న పోలింగ్‌ను పరిశీలించారు. పరిస్థితిని గమనిస్తూ ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు ఇచ్చారు.

## ఎలక్షన్ కమిషన్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రశాంతమైన ఏర్పాట్లు చేయడంపై హర్షం వ్యక్తం చేసిన డిప్యూటీ సీఎం బూడి

విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికలో భాగంగా మాడుగుల నియోజకవర్గంలోని దేవరాపల్లి , కె కోటపాడు, చీడికాడ, మాడుగుల మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్ర ప్రాంగణానిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు





సందర్శించారు. పోలింగ్ బూత్ ప్రాంగణంలో ఎన్నికల అధికారులు చేసిన ప్రశాంతమైన ఏర్పాట్లు పట్ల హర్షం వ్యక్తం చేశారు. నాలుగు మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలతో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు మాట్లాడి ఎలక్షన్ సంబంధిత అంశాలపై చర్చించారు.

## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ బూత్‌లను సందర్శించిన వై.వి.సుబ్బారెడ్డి

విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని 234, 235, 236, 237, 238, 239 పోలింగ్ బూత్‌లలో సోమవారం విశాఖ అనకాపల్లి, విజయనగరం జిల్లాల





రీజనల్ కోఆర్డినేటర్ టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు ఇతర ప్రజాప్రతినిధులుతో కలిసి సందర్శించి ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న నగర మేయర్



ఆరిలోవ, మార్చి 13, ప్రభాతవార్త

నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి సోమవారం జరిగిన శాసనమండలి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్థానిక 10వ వార్డు తోటగరువు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో పోలింగ్ కేంద్రం 281లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసేందుకు వచ్చిన పట్టభద్రులతో క్యూ పద్దతి పాటించి ఓటును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఓటు హక్కును వినియోగించుకోవాలని, జిల్లా అధికారులు, పోలీసు యంత్రాంగం ఎక్కడికక్కడే పకడ్బంది ఏర్పాట్లు చేసి ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు జరిపించారన్నారు.

## ఆర్ఆర్ఆర్‌కి ఆస్కార్ రావడంపై టిడిపి మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు హర్షం

విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త



త్రిబుల్ ఆర్ సినిమాలోని నాటు నాటు పాటకు ఆస్కార్ లభించడం తెలుగువారందరికీ గర్వకారణం అని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన ఘనత రాజమౌళిక దక్కుతుందని తెలిపారు. అద్భుతమైన సంగీతాన్ని ఇచ్చిన కీరవాణికి యూనిట్ సభ్యులకు నా అభినందనలు తెలిపారు. నటులు రామ్‌చరణ్, జూనియర్ ఎన్టీఆర్‌లకు శుభాభినందనలు తెలిపారు. ప్రతి తెలుగువారికి దక్కిన ఖ్యాతి ఇది అని కొనియాడారు.



## ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న విశాఖ జిల్లా కలెక్టర్ ఎ.మల్లిఖార్జున

(ప్రభాతవార్త, విశాఖపట్నం)

## పోలీస్ బందోబస్తు నడుమ ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

- ఎన్నికల తీరును పరిశీలించిన సీపీ శ్రీకాంత్

- సిబ్బంది విధులను పర్యవేక్షించిన డీసీపీలు సుమిత్ సునీల్, ఆనందరెడ్డి





7లో

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

### ఏపీలో మొత్తం 5 స్థానాలు

విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాలలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఏపీ తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సోమవారం ముగిసింది. ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం-విజయ నగరం-విశాఖపట్నం, ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు కడప-అనంతపురం-కర్నూలు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం స్థానిక సంస్థలు ఎమ్మెల్సీ నియోజకవర్గం స్థానాలు, పశ్చిమ గోదావరిలో రెండు శ్రీకాకుళం, కర్నూలులో ఒక్కోటి చొప్పున స్థానిక సంస్థలు ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు పోలింగ్ జరిగింది. తెలంగాణలో హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెలీస స్థానానికి పోలింగ్ కొనసాగింది. ఏపీలో అనంతపురం కడప, నెల్లూరు తూర్పుగోదావరి చిత్తూరు జిల్లాలకు చెందిన 5 స్థానిక సంస్థల నియోజకవర్గ స్థానాలు ఇప్పటికే ఏకగ్రీవం అయ్యాయి. ఉదయం 8 గంటలకు పోలింగ ప్రారంభమైంది. సాయంత్రం నాలుగ గంటలు వరకు కొనసాగింది. ఈనెల 16న ఫలితాలను వెల్లడిస్తారు మొత్తం 29,720 మంది ఓటర్లు తమ ఓటు హక్కును





వినియోగించుకోనుండగా ఎన్నికల అధికారులు 137 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశ్వారు ఇందులో 126మెయిన్ పోలింగ్ స్టేషన్లు ఉండగా 11అదనపుమెయిన్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. మొత్తం 29,720ఓటర్లలో పురుషులు 15,472మంది కాగా స్త్రీలు 14,246మంది ఇతరుల ఇద్దరు ఉన్నారు పట్టభద్రుల స్థానాలకు జరిగే ఎన్నికల్లో మొత్తం 10,00,519 పట్టభద్రులైన ఓటర్లు ఉపాధ్యాయ స్థానాల ఎన్నికల్లో 55,842మంది ఓటర్లు, స్థానిక సంస్థల నియోజకవర్గాల ఎన్నికల్లో 3,059 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పట్టభద్రుల స్థానాల ఎన్నికకు 1,172 పోలింగ్ స్టేషన్లను 3 స్థానిక సంస్థల స్థానాలు ఎన్నికలకు 15పోలింగ్ కేంద్రాలను నమస్యాత్మకమైనవిగా గుర్తించారు. వీటి వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏరా ్వట్లు

పోలింగ్ కేంద్రాల వద్ద సెల్‌పోన్స్ పై గందరగోళం

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేం ద్రాలకు వెళ్ళే ఓటర్లు సెల్‌ఫోన్ పట్టుకవెళ్ల కూడదని ఆంక్షలు విధించడంతో గందరగోళం పరిస్థితి ఏర్పడింది. సెల్‌ఫోన్స్ అనుమతించం అన్న విషయాన్ని ఎన్నికలు అధికారి ముందుగా ప్రకటించలేదు దీంతో ఓటర్లు సెల్‌ఫోన్‌తోనే ఓటు వేయడానికి వెళ్ళారు అయితే పోలీసులు



సెల్‌ఫోన్‌ల అనుమంతించక పోవడంతో ఈ ఫోన్లను ఎక్కడ పెట్టాలో ఓటర్లకు అర్ధం కాలేదు చాలామంది ఓటర్లు దూరప్రాంతంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు వెళ్ళాల్సి వచ్చింది. అలాగే గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు సుదూర ప్రాంతాలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు వెళ్ళారు సెల్‌ఫోన్‌లు ఎక్కడ వుంచాలో పోలీసులు తెలపలేదు ఒక్కో సెల్‌ఫాన్ ఖరీదు 50నుంచి 70వేల రూపాయల ఆపైనా వుంటాయి. ఉత్సా హంగా ఓటింగ్‌లో పాల్గొనే పట్టభద్రులకు సెల్‌ఫోన్ డిపాజిట్టు కేంద్రాలను సయితం పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయలేదు. ఖరీదైన సెల్‌ఫోన్లు, స్మార్ ట ఫోన్‌లనే కాదు కీ ఫ్యాడ్ ఫోన్‌లను సయితం అనుమతించలేదు.



## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికలు పర్యవేక్షణ, స్లిప్‌లు అందించిన ముత్తంశెట్టి



విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికలు పర్యవేక్షణలో భాగంగా భీమిలి నియోజకవర్గంలో ప్రతీ ప్రాంతం బాధ్యతతో సుడిగాలి పర్యటన సోమవారం భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు నిర్వహించారు. అనంతరం ఆయన ఓటర్లుకు స్లిప్‌లు అందించి నాయకులకు కార్యకర్తలకు భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఎన్నిక నిర్వహణ దశ దిశ నిర్ధేశించారు.



## కశింకోటలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు : 79 శాతం పోలింగ్





కశింకోట మార్చి 13,ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోట నెం 2 పాఠశాలలో బూత్ నెంబరు 189, 190 పోలి ంగ్ కేంద్రాలలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్లు 79 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో పట్టబద్రుల మొత్తం 1458 ఓటర్లు ఉండగా అందులో సోమవారం జరిగిన ఎన్నికలలో 189 పోలింగ్ కేంద్రంలో 788 ఓటర్లకు గాను పురుషులు 402 మంది,స్త్రీలు 246 మంది కలిగి ఉన్నారు. మొత్తం 788 మందికి గాను 648 మంది ఓటు హక్కును వనియోగించుకున్నారు,82శాతం పోల్ అయింది. 190 పోలింగ్ కేంద్రంలో 670 ఓటర్లు ఉంగడగా పురుషులు 333 మంది,స్త్రీలు 191 మంది ఓటర్లు కలిగి ఉన్నారు.670 గాను 524 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.పోలింగ్ తీరును ఎప్పటికప్పుడు అధికారుల ఎంపిడో కొంకి అప్పారావు,తహాశీల్దారు కె.సురేష్‌నాయుడు పరిశీలించారు. రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు పోలింగ్ తీరును పరిశీలించారు. రూరల్ సిఐ ఎ.రవికుమార్, కశింకోట ఎస్సై ఎ.ఆదినారాయణరెడ్డి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మూడు నెలల గిరిజన ఆడశిశువు మృతి




రాజవొమ్మంగి, మార్చి 13, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామానికి చెందిన మూడు నెలలు గిరిజన ఆడశిశువు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతూ ఈనెల 12 తేదీ రాత్రి చనిపోయినట్లు డా.శ్రీదుర్గ తెలిపారు. దూసరపాము గ్రామానికి చెందిన చిట్టోజు దీనాకుమారి గత ఏడాది డిసెంబరు 15 తేదీన రాజవొమ్మంగి పిహెచ్‌సిలో మొదటికాన్పుగా 2.800 కిలోలు బరువుతో ఆడశిశువుకి జన్మనిచ్చింది. దూసరపాము..2 అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్ఠికాహారాన్ని తీసుకుంటున్నట్లు సూపర్‌వైజర్ నాగజయలక్ష్మి తెలిపారు. ఈనెల 12 తేదీ మధ్యాహ్నం శిశువుకి తల్లిపాలు పట్టిన తరువాత శ్వాసతీసుకోవడం ఇబ్బందికరంగా ఉండటంతో రాజవొమ్మంగి పిహెచ్‌సికి తీసుకుని వెళ్ళారు. అప్పటికే పొట్టఉబ్బరంగా ఉండి, శ్వాస తీసుకోవడం ఇబ్బందిపడుతున్నట్లుగా గుర్తించి వైద్యసేవలను అందించి ఆక్సిజన్ పెట్టి కాకినాడ ప్రభుత్వ రిఫర్ చేసామని డా.శ్రీదుర్గ అన్నారు. కాకినాడ ఆసుపత్రిలో రాత్రి ఒంటిగంటకు శిశువు చనిపోయింది. ఊపిరితిత్తులల్లోకి పాలు వెళ్ళిపోవడం వలనే శిశువు చనిపోయి ఉంటుందని డా.శ్రీదుర్గ వెల్లడించారు.

## పోలీస్‌స్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్నాపత్రాలు : పరీక్షలకు ఏర్పాటు సిద్ధం

### చీఫ్ సూపరింటెండెంట్ ఆర్.విజయమోహన్‌రావు



రాజవొమ్మంగి, మార్చి 13, ప్రభాతవార్త

ఈనెల 15 తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటర్ పరీక్షలకు ప్రశ్నపత్రాలు సోమవారం రాజవొమ్మంగి రావడంతో వాటిని పోలీస్‌స్టేషన్‌లో భద్రపర్చామని రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్, చీఫ్ సూపరిండెంట్ ఆర్.విజయమోహన్‌రావు తెలిపారు. రాజవొమ్మంగి గురుకుల కళాశాల నుండి మొదటి సంవత్సరం 119 మంది, ద్వితీయ సంవత్సరం 148 మంది పరీక్షలను వ్రాస్తున్నారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి మొదటి సంవత్సరం 146 మంది, రెండో సంవత్సరం 109 మంది, అల్లూరి జూనియర్ కళాశాల నుండి మొదటి సంవత్సరం 25 మంది పరీక్షలను వ్రాస్తున్నారన్నారు. 15 తేదీన తెలుగు పేపర్.1 పరీక్ష ఉదయం 9 గంటలు నుండి 12.30ని. వరకూ జరుగుతుందని తెలిపారు. పరీక్షాకేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షలను వ్రాయడానికి 14 రూమ్‌లు ఉన్నాయని, సిసి కెమేరాలు కూడా ఏర్పాటు చేసామన్నారు.

## చెరుకుంపాలెంలో సమగ్ర భూసర్వే మూడో గ్రామసభ



రాజవొమ్మంగి, మార్చి 13, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం గ్రామ సచివాలయం వద్ద సోమవారం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు అధ్యక్షతన సమగ్ర భూసర్వే మూడో గ్రామసభ జరిగింది, చెరుకుంపాలెం గ్రామంలో గత ఏడాది అక్టోబరు 20 తేదీ నుండి 79.78 ఎకరాల భూమిని ఆరుగురు సర్వేయర్లు, ఇద్దరు వీఆర్వోలు సర్వే చేయడం జరిగింది. ఈ భూమిని 81 ల్యాండ్ పార్సిల్ మ్యాప్‌గా తయారు చేయడం జరిగిందని, అభ్యంతరాలు ఉంటే చెప్పాలని తహశీల్దారు అన్నారు. ఈ సర్వే భూమిలో 15 ఎల్పీయంలు లో 12.55 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, తహశీల్దారు వై.వి.సుబ్రహ్మణ్యాచారి, వీఆర్వో నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి నాగూర్‌వలీ, రైతులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పోలింగ్.. 78 శాతం నమోదు

### స్టేషన్‌ను పరిశీలించిన ఐటిడిఎపిఒ-'ఓటు' వినియోగించుకున్న ఎంపి మాధవి




కొయ్యూరు, మార్చి13, ప్రభాతవార్త

మండలకేంద్రమైన రాజేంద్రపాలెం పోలింగ్‌స్టేషన్ నెం.164లో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా సాగింది. నిర్ణీతసమయంలో ప్రారంభమైన పోలింగ్ ఉదయంనుండే మందకొడిగా సాగినప్పటికీ, మధ్యాహ్నంనుండి ఊపందుకుంది. మొత్తం 664మంది ఓటర్లకుగాను 514మంది పట్టభద్రులు ఓటుహక్కును వినియోగించుకున్నారు. వీరిలో 398మంది పురుషులు, 116మంది స్త్రీలు ఉన్నారు. పోలింగ్‌స్టేషన్‌ను ఎన్నికల రూట్ అధికారి, పాడేరు ఐటిడిఏపిఒ గోపాలకృష్ణరోణంకి సందర్శించారు. పోలింగ్‌జరుగుతున్న తీరును అడిగితెలుసుకున్నారు. తగుసూచనలు సలహాలు అందించారు. మండలానికి చెందిన అరకుపార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటిమాధవి తన ఓటుహక్కును కుటుంబసమేతంగా వచ్చి వినియోగించుకున్నారు. పోలింగ్‌స్టేషన్ పరిసరాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు నేతృత్వంలో కొయ్యూరు, మంప ఎస్ఐలు రాజారావు, లోకేష్‌కుమార్ పర్యవేక్షించారు. నియోజకవర్గంలోనే మెరుగైన ఓటర్లను కలిగిన మండలం కావడంతో పోలింగ్‌స్టేషన్‌లోనికి అనుమతించలేదు. స్టేషన్‌కు నిర్ణీతదూరంలో జనం గుంపులు,గుంపులుగా ఉండకుండా నియంత్రించారు. వైసిపి,టిడిపి,బిజెపి,పిడిఎఫ్ ఇలా ఎవరికివారు వేర్వేరుగా శిబిరాలను ఏర్పాటుచేసి, ఓటర్లకు స్లిప్‌లు అందించి ఆకర్షించే ప్రయత్నంచేసారు. ఎవరికివారు పోటాపోటీగా ఓటర్లకు, కార్యకర్తలకు భోజనాలు కూడా ఏర్పాటుచేసారు. మొత్తంమీద సోమవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

## వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకే రైతులకు రాయితీ

### వెల్ఫేర్ సొసైటి అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాలు



కొయ్యూరు, మార్చి 13, ప్రభాతవార్త

వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించేందుకే రైతులకు వివిధ వ్యవసాయపరికరాలు, విత్తనాలు, ఎరువుల్లో రాయితీలు ఇచ్చేందుకు ముందుకొస్తున్నట్టు వెల్ఫేర్ సొసైటి అండ్ ఫౌండేషన్ రాజమ్మంగి మండలకో ఆర్డినేటర్ పూసల చిన్నాబూరో తెలియపర్చారు. సోమవారం మండలంలోని కొయ్యూరు, రేవళ్లు, నిమ్మలపాలెం, రాజేంద్రపాలెం, ఎం.భీమవరం తదితరగ్రామాల రైతులకు మన్యం కోఆపరేటివ్ సొసైటీబ్యాంకు అండ్ గిరిజనమైత్ర వెల్ఫేర్‌సొసైటి అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ-ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయపరికరాలు, ఇతర పనిముట్లు 50శాతం, 35శాతం సబ్సిడీపై రైతులు అందించనున్నట్లు వివరించారు. అలా గేదెలు, మేకలు కొనుగోలుకు సబ్సిడీరుణాలిస్తే సహకరించనున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో మండల ఆదివాసీ జెఏసి కన్వీనర్ మాకాడబూరయ్య, కొయ్యూరు సర్పంచ్ మాకాడబాలరాజు, రేవళ్లు, రాజేంద్రపాలెం సర్పంచులు జనుమూరి వెంకటలక్ష్మి, పీటానింహాచలం, రైతులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు



గాజువాక, మార్చి 13, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం జరిగాయి. గాజువాక నియోజకవర్గంలో 5పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా






పోలింగ్ కేంద్రాల్లో తమ తమ ఓటు హక్కును ప్రముఖులు సాధారణ ప్రజలతో పాటూ క్యూలైన్లో నిల్చోని వినియోగించుకున్నారు. ఐటీ భారీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆయన సతీమణి హిమగౌరీ, తల్లి గుడివాడ నాగమణి, ఆయన పెదనాన్న గుడివాడ అప్పలరామ్మూర్తి అక్కిరెడ్డిపాలెం స్కూల్‌లో తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి ఎమిలీ జ్వాలా దంపతులు తమ ఓటు హక్కుని నడుపూరు పాఠశాలలో వినియోగించుకున్నారు. 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష్, లతీష్ దంపతులు తమ ఓటు హక్కుని అక్కిరెడ్డిపాలెం పాఠశాలలో వినియోగించుకున్నారు. అలాగే 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి తన ఓటు హక్కును అక్కిరెడ్డిపాలెం పాఠశాలలో వేశారు. మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, లావణ్యదేవిలు తమ ఓటు హక్కుని గాజువాక హైస్కూల్‌లో వినియోగించుకున్నారు. విశాఖ పార్లమెంట్ టీడీపీ మహిళ అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి తమన ఓటు హక్కుని అక్కిరెడ్డిపాలెం స్కూల్‌లో వినియోగించుకున్నారు.

## గాజువాకలో ఎమ్మెల్సీ మాదవ్ సుడిగాలి పర్యటన



గాజువాక, మార్చి 13, ప్రభాతవార్త

గాజువాక హైస్కూల్ పోలింగ్ బూత్‌లను బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పీవీఎన్ మాదవ్ సందర్శించారు. పోలింగ్ సరళి మందకొడిగా సాగడంతో మూడు గంటల సమయం పట్టడంతో పలువురు ఓటర్లు అహనంకి గురై మాదవ్‌కి ఫిర్యాదు చేశారు. నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు ఎన్నికల ఇంచార్జి కృష్ణంరాజు ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గంలో గల 18 పోలింగ్ బూతులను సందర్శించి పలువురు ఓటర్లను కలిశారు. కార్యక్రమంలో నాయకులు కోడూరు లక్ష్మీనారాయణ, గూటూరు శంకర్‌రావు, సిరసపల్లి నూకరాజు, రోహిణి, శశిధరన్‌పిల్లై, బొండా యల్లాజీరావు, సోంబాబు, జిలకర్ర భువనేశ్వరి, వరలక్ష్మీ, రమణ, శ్రీదేవి, పావని, సోమశేఖర్, నాగేశ్వరరావు, ప్లీడర్ ఈశ్వరరావు, సత్తిబాబు, పేర్ల అప్పారావు, ములకపల్లి ప్రకాశ్, డాక్టర్‌గొర్లె సత్యనారాయణ, సూరిబాబు, ప్రసాద్‌శర్మ, రంజిత్, వెంకటరావు, శ్రీరామ్మూర్తి, గురప్ప, రాహూల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న

### పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, డా.నరసింగరావు, మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి




పాడేరు, మార్చి 13,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్‌లో ప్రశాంతంగా జరిగాయి. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లా కేంద్రం పాడేరు సుండ్రుపుట్టు పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి ఓటు హక్కు విని



యోగించుకోవడానికి పట్టభద్రులు బారులు తీరారు. సుండ్రుపుట్టు పోలింగ్ కేంద్రానికి సోమవారం ఉదయాన్నే పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, తన భర్త ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్బ నరసింగరావుతో పోలింగ్ కేంద్రానికి కలిసి వచ్చి ఓటు హక్కును భాగ్యలక్ష్మి వినియోగించుకున్నారు. అలాగే మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి సుండ్రుపుట్టు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటును వేసి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.

## వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపుకై

### ఓటర్లను సమీకరించి శ్రమించిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, మండల కన్వీనర్లు



పాడేరు,మార్చి 13,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపు కోసం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పాడేరు నియోజకవర్గంలో ఉన్న పట్టభద్రుల ఓటర్ల వద్దకు వెళ్లి వారి ఓట్లను ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు ఓట్లు వేసేలా ఎంతో కృషి చేసారు.ఎమ్మెల్సీ వైసిపి అభ్యర్థిగా సీతంరాజు సుధాకర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి,వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన నాటి నుంచి నియోజక వర్గంలో ఉన్న పాడేరు, జి.మాడుగుల,చింతపల్లి,జికెవీధి,కొయ్యూరు మండలాల్లో ఉన్న పట్టభద్రులను ఓటర్లు జాబితాలో చేర్పించారు పాడేరు నియోజకవర్గంలో మండలాల వారిగా ఎమ్మెల్సీ ఎన్నికల నిమితం పార్టీ నాయకులను మండల కన్వీనర్లుగా నియమించి వారి చేత పట్టభద్రులను ఓటర్లు జాబితాలో చేర్పించేలా తగిన సూచనలు సలహాలు ఇస్తూ వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థికి ఎన్నికల పోలింగ్ రోజున ఓట్లు వేసేలా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పట్టభద్రులను సమీకరించి ఓట్లు వేసేలా కృషి చేసారు. సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా అల్లూరి జిల్లా పాడేరు పట్టణం సుండ్రుపుట్టు పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రం సమీపంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,డాక్టర్ నరసింగరావు,ఎపి ట్రైకార్ చైర్మన్ సతకబుల్లిబాలు పార్టీ నాయకులు,కార్యకర్తలతో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్నికల్లో ఓటు వేయడానికి వచ్చిన పట్టభద్రులకు ఓటర్లు షిప్‌లను స్వయంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అందజేసి వారి ఓటును వైసిపి అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు వేసేలా కృషి చేసారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మండలాల వారిగా బాధ్యతలు అప్పగించిన కన్వీనర్లతో ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్‌కు ఓట్లు వేసేలా వారితో చర్చిస్తూ పాడేరు నియోజకవర్గంలో వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థికి పట్టభద్రులంతా ఓట్లు వేసేలా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కృషి చేసారు. పట్టభద్రులు పోలింగ్ కేంద్రంలోకి వెళ్లి ఏ అభ్యర్థికి ఓటు వేసారో తెలియదుగానీ వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపుకు మాత్రం ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, మండల కన్వీనర్లు,వైసిపి ఎంపిపిలు, ఎంపిటిసిలు, జెడ్పీటిసిలు, సర్పంచులు, పార్టీ శ్రేణులు ఎంతగానో కృషి చేసారనే చెప్పాలి.పాడేరు నియోజక వర్గంలో ఎమ్మెల్సీ ఫలితాలు వస్తేనే గానీ ఏ అభ్యర్థి వైపు పట్టభద్రులు మొగ్గు చూపారో తెలనుంది.పోలింగ్ కేంద్రం వద్ద ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,డాక్టర్ నరసింగరావు,సతక బుల్లిబాబు, పార్టీ శ్రేణులు ఉదయం నుంచి సాయంత్రం వరకూ శిబిరం వద్దే ఉంటూ ఓటర్లకు స్లిప్‌లను అందజేస్తూ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపుకోసం కృషి చేసారు.ఇదిలా ఉండగా పాడేరు నియోజకవర్గ వైసిపి పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి సీతంరాజు సుధాకర్ విజయానికి పలుమార్లు పాడేరు నియోజకవర్గంలో పర్యటనలు చేస్తూ సమావేశాలు నిర్వహిస్తూ అబ్యర్థి విజయానికి పట్టభద్రులను సమీకరించడం చేస్తూ పార్టీ శ్రేణులను తరుచూ కలుస్తూ తనవంతు కృషి చేసారు. సుండ్రుపుట్టు పోలింగ్ కేంద్రం సమీపంలో తెలుగుదేశం పార్టీ,బిజెపి,సిపిఎం,ఇతర ఎమ్మెల్సీ అభ్యర్థులకు చెందిన శిభిరాలను ఏర్పాటు చేసి ఓట్లు వేయడానికి వచ్చిన పట్టభద్రులకు ఓటర్లు స్లిప్‌లను అందజేస్తూ వారివారి అభ్యర్థులకు ఓట్లు పడేలా కృషి చేసారు.

## భార్యను గొంతునులిమి కేసులో భర్తకు

### 10 ఏళ్ళు జైలుశిక్ష - రూ 2 వేలు జరిమానా

పాయకరావుపేట, మార్చి 13 ప్రభాతవార్త

వరకట్న వేదింపుల కేసులో భార్యను గొంతునులిమి చంపిన భర్తకు 10 ఏళ్ళు జైలుశిక్షతో పాటు రూ2వేలు జరిమానా విధించినట్లు పాయకరావుపేట పోలీసులు సోమవారం తెలియజేశారు. పేట పట్టణ చాకలిపేటకు చెందిన గోగులపాటి దావీదు అతని భార్యను వరకట్న వేదింపులకు చేయుచూ ఈ క్రమంలో గొంతునులిమి చంపివేసినట్లు తెలిపారు. 2013 ఏడాది అప్పట్లో ఈ కేసుకు సంభందించి ఇక్బాల్ ఐపిఎస్, ఆర్‌దామోదరన్ డిఎస్పీ, విశాలగున్నీ ఎస్పీ, అలాగే ప్రేమ్‌కుమార్ వీరంతా దర్యాప్తుచేయగా ఎడిషినల్ పిపి దేవానంద్ విచారణ సమయంలో వాదనచేయగా పేట సిఐ అప్పలరాజు విచారణ సమయంలో హాజరైనట్లు తెలిపారు. భార్యను గొంతునులిమి చంపిన గోగులపాటి దావీదుకు పలు సెక్షన్‌ల క్రింద 10ఏళ్ళు జైలుశిక్షతోపాటు రూ2వేలు జరిమానా విదించారు. న్యాయమూర్తి పిగోవర్ధన్ విధించినట్లు పోలీసులు తెలియజేశారు.

## ఓట్లకోసం ఓటర్ల పాట్లు - రెవెన్యూ నిర్లక్ష్యం

### కొంతమందికే పరిమితమైన ఓటర్ స్లిప్‌ల పంపిణీ- భారీ పోలీస్ బందోబస్తు నడుమ ఎమ్మెల్సీ ఓటింగ్ -గుక్కెడు నీళ్ళకోసం పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్ల ఇబ్బందులు



పాయకరావుపేట, మార్చి 13 ప్రభాతవార్త

రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పాయకరావుపేటలో ఎమ్మెల్సీ ఓటర్లకు పూర్తిస్థాయిలో ఓటర్ స్లిప్పులు అందలేదు. ఓటు ఉందో లేదో తెలుసుకునేందుకు ఆయా పార్టీలు ఏర్పాటుచేసిన శిబిరాల వద్దకు వెళ్ళినా నా తంటాలు పడి ఓట్ల వివరాలు తెలుసుకోవలసి వచ్చింది. తహాశీల్దార్ ఎమ్మెల్సీ ఓటర్లకు పాయకరావుపేటలో ఆయా ప్రాంతాల వారీగా వీఆర్వోలకు ఇంటింటికీ తిరిగి ఓటర్‌స్లిప్‌లు అందచేయమని చెప్పామని తహాశీల్ధార్ ప్రభాతవార్తతో అన్నారు. తహాశీల్ధార్ చెప్పిన విధంగా వీఆర్వోలు ఎవరూ ఇంటింటికీ తిరిగి స్లిప్‌లు అందజేయలేదు. కొంతమంది ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటింగ్ వేయాలని ఆసక్తితో తహసిల్ధార్ ఆఫీస్‌కు స్వయంగా వెళ్ళి ఓటర్‌స్లిప్‌లు తెచ్చుకున్నారు. కొంతమందికి సమయం లేక ఓటర్‌స్లిప్‌లు తెచ్చుకోలేకపోయారు. అసలు వారికి ఓటు ఉందో లేదో తెలియని పరిస్థితి ఏర్పడింది. అటువంటివారు పోలింగ్ కేంద్రం సమీపంలో ప్రధానపార్టీలు ఏర్పాటుచేసిన శిబిరాల వద్దకు వెళ్ళి నానాతంటాలు పడి తమకు ఓటు ఉంది అన్న విషయం తెలుసుకుని సీరియల్ నెంబర్ వ్రాసుకుని పోలింగ్ బూత్ వద్దకు వెళ్ళి ఓటు వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండలం మొత్తంమీద 1667 ఓట్లు ఉండగా ఈ ఓట్లు వేసేందుకు పాయకరావుపేట జెడ్పీహైస్కూల్లో 186, 187 సెంటర్ల పేరుతో పోలింగ్ బూత్‌లను ఏర్పటుచేశారు. నానాతంటాలు పడి ఓటు వేసేందుకు వెళ్ళినా ఉదయం 9నుంచి 2గంటల మధ్యలో ఓటర్లు లైనులో నిలబడి తాగేందుకు గుక్కెడు నీళ్ళులేక నానా ఇబ్బందులు పడ్డారు. అసలే ఎండాకాలంతో తీవ్ర ఎండలకు ఓటర్ల గొంతులు ఎండిపోయాయి. దీంతో మంచినీళ్ళు అని ఎవరిని అడిగినా బయట నీళ్ళు పెట్టకపోవడంతో నీళ్ళుఇచ్చేనాదుడే కరువయ్యాడు. పోలింగ్ కేంద్రంలోపల నీళ్ళు ఉన్నాయి. బయట నీళ్ళు పెట్టలేదు. నీళ్ళుపెట్టకూడదంట అనికొంతమంది అక్కడ ఉన్నసిబ్బంది చెప్పడం పట్ల ఇదెక్కడి ఎన్నికల నిభందనో ఎవరికీ అర్థంకాలేదు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. డిఎస్పి ప్రవీణ్‌కుమార్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ప్రధాన పార్టీలైన వైఎస్ఆర్ కాంగ్రెస్, టిడిపి, బీజేపీ పార్టీలు పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి ఓటింగ్‌కు వెళ్ళే ఓటర్లను తమపార్టీకి ఓట్లు వేయమని ప్రచారం చేసుకోవడం కనిపించింది. రెవెన్యూ సిబ్బంది వల్ల ఓటర్ స్లిప్పులు రాని వాళ్ళు ఈశిబిరాలు వద్దకు వెళ్ళి తమ ఓట్లు వివరాలు తెలుసుకుని ఓట్లు వేశారు. బీజేపీ నాయకులు తోట నగేష్ న్యాయత్వంలో ప్రచారం ముమ్మరంగా చేయడంతో బీజేపీకి కూడా ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ ఓటింగ్‌శాతం ప్రధానపార్టీలకు ఏమాత్రం తీసిపోనివిధంగా ఓట్లు పడినట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## దళిత యువకుడు హత్య పట్ల అరెస్టులపై దళితుల్లో ఆగ్రహం

### తూతూమంత్రంగా అరెస్టులు అంటున్న దళితసంఘాలు



పాయకరావుపేట, మార్చి 13 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పిఎల్‌పురం గ్రామంలో ఒదళితయువకుడు నాగేంద్ర హత్యకేసులో పోలీసులు చేసిన అరెస్టులపై దళితసంఘాలు అసంతృప్తి వెళ్ళగక్కుతున్నాయి. ఈ హత్యకేసులో సుమారు ఏడుగురు వ్యక్తుల హస్థం ఉందని దళిత సంఘాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. అగ్రవర్ణాలకు చెందిన ముగ్గురు వ్యక్తులను అరెస్టుచేసి కేసుముగించే ఆలోచన చేయడంపై దళితసంఘాలు అరెస్టుచేసిన రోజున తీవ్రంగా ఖండించాయి. చనిపోయిన ఒకవ్యక్తిని ఇద్దరు వ్యక్తులు టూవీలర్‌పై తీసుకువచ్చి నూతిలో కాళ్ళూచేతులు కట్టిపడేయడం అసాధ్యమని హత్యచేసిన సమయంతో పాటు హత్యకు గురైన నాగేంద్రను నూతిలో పడవేసేవరకూ సుమారు 7గురు నిందితుల అస్తం ఉన్నట్లు తాము అనుమానిస్తున్నామని దళితసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ హత్య ఇద్దరు వల్ల అయ్యేపని కాదని ఈ హత్య జరిగిన విధానం తీరును బట్టి చూస్తే ఎవరికైనా అర్థం అవుతుందని దళితులు పోలీసులపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఒకప్రక్క ముగ్గురు నిందుతులను అరెస్టుచేయడానికి దళితసంఘాలు పోలీసుల పనితీరును మెచ్చుకుంటూ మరోపక్క మరికొంతమందిని ఈ హత్యకేసులో తప్పించారని దళితసంఘాలు ఆరోపణలు చేస్తూ మిగిలిన దోషులను కూడా అరెస్టుచేయాలని లేకుంటే ఉద్యమబాట పడతామని హెచ్చరించిన విషయం తెలిసిందే. దళిత బహుజన పార్టీ అధ్యక్షులు సుప్రీంకోర్టున్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ రెండు రోజుల క్రితం పేటపట్టణంలో భారీర్యాలీ నిర్వహించి ఈ కేసులో అనుమానం ఉన్న వ్యక్తులను పేర్లతో సహాప్రకటించి కస్టడీలోనికి తీసుకోవాలని ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. పోలీసులు దళితసంఘాల ఒత్తిడిమేరకు మరింత లోతుగా విచారణ నిర్వహిస్తే హత్యచేసిన నిందితులు ఇంకా ఎవరైనా ఉంటే బయటపడే అవకాశాలు ఉంటాయన్న ఆరోపణలు వెళ్ళువెత్తుతున్నాయి. దళిత బహుజనపార్టీ అధ్యక్షులు కృష్ణస్వరూప్ అన్ని దళితసంఘాల నాయకులతో కలిసి సమావేశం నిర్వహించి దళిత యువకుడు నాగేంద్రహత్యపై భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక కూడా ప్రకటించారు. ఈ హత్యపై జ్యూడీషియల్ ఎంక్వయిరీ నిర్వహించాలని డిమాండ్‌చేస్తూ ఈనెల 27వ తేదీన అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం, 31వ తేదీన పాయకరావుపేట మండల కార్యాలయం వద్ద నాగేంద్ర హత్యకేసులో న్యాయం జరిగేవరకూ నిరవదిక నిరాహారదీక్ష చేసేందుకు దళితులు సిద్ధమవుతున్నారు. ఈ కేసులో 301, 201 ఐపిసి సెక్షన్‌తో పాటు హత్యాచారాల నిరోదకచట్టం 1989ను హత్యకేసులో నమోదుచేయాలని దళితసంఘాలు డిమాండ్‌చేస్తూ పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. పోలీసులు ఇప్పటికే ఈకేసులో కుస్తీలమీద కుస్తీలు పట్టి ముగ్గురు నిందుతులను అరెస్టుచేశారు. దళితసంఘాలు మాత్రం పోలీసులు పట్టిన కుస్తీలు సరిపోలేదని ఇంకాస్థ కుస్థీలు పట్టి ఈ కేసులో తప్పించుకునే ప్రయత్నంచేస్తున్న నిందుతులను అరెస్టుచేయాలని దళితసంఘాలు పెద్దఎత్తున ఆందోళన చేసేందుకు సిద్దమవుతున్నాయి. ఇప్పటికే హత్యా గ్రామంగా పాయకరావుపేట మండలం పిఎల్‌పురం గ్రామం పోలీసుల రికార్డుల్లో నమోదైంది. ఈ హత్య రాష్ట్రం అంతా సంచనలం రేకెత్తించిన విషయం తెలిసిందే. పిఎల్‌పురం గ్రామాన్ని తలదించుకునే స్థాయికి ఆ గ్రామంలో కొంతమంది అగ్రవర్ణాలు తీసుకురావడంపై చాలామంది ఇప్పటికే తలదించుకుంటున్నారు. ఒక దళితయువకుడు తప్పుచేస్తే అగ్రవర్ణాలు మందలించాల్సిందిపోయి హత్యచేస్థారా ఈ గ్రామంలో ఉన్న అగ్రవర్ణాలకు ఇంత అహం కారమా అనేవాదనలు దళిత సంఘాలనోట వినిపిస్తున్నాయి. మళ్ళీ దళితసంఘాలు నాగేంద్ర హత్య కేసులో జరిగిన అరెస్టులపై సంతృప్తి చెందకపోవడంతో ఈ హత్య కేసు భవిష్యత్‌లో దళితులు ఉద్యమాలతో ఏస్థాయికి వెళుతుందోనని ఆ గ్రామంలో నివసిస్తున్నవారు ఆవేదనతో ఉన్నట్లు తెలిసింది. దళిత సంఘాల హెచ్చరికలతో పోలీసులు ఈ కేసులో ఏవిధంగా ముందుకు వెళతారో వేచిచూడాలి.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో 74 శాతం పోలింగ్

పాయకరావుపేట, మార్చి 13 ప్రభాతవార్త

పాయకరావుపేట జెడ్పీహైస్కూలులో 13వతేదీ సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో 74శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 1667 మంది ఓటర్లు ఉండగా 1234మంది అర్హులు తమ ఓటింగ్‌ను వినియోగించుకున్నారు. ఇక్కడ హైస్కూలులో 186, 187 పోలింగ్ సెంటర్లను ఓటింగ్‌కు ఏర్పాటుచేసారు. 186 పోలింగ్ కేంద్రంలో 688మంది, 187 సెంటర్లో 546 మంది తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు.

## మోకాళ్లపై నిల్చున్నా..తలకిందులు తపస్సుచేసినా..

### రోడ్డుకై నిమ్మలగొంది గిరిజనులు 'ఆశ' వదులుకోవడమేనా..?



కొయ్యూరు, మార్చి13, ప్రభాతవార్త

తమ గ్రామానికి రోడ్డునిర్మించాలంటూ ఆ గ్రామ గిరిజనులు ఎందరో ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతులు ఇచ్చినా ఫలితంలేదు. చివరికి మోకాళ్లపై నిరశన తెలిపినా స్పందించిన నేత కనబడలేదు. దీనితో ఇక తాము రోడ్డుపై ఆశలు వదులుకోవడమేనా? అంటూ ఆ గ్రామగిరిజనులు అసహనం వ్యక్తంచేస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని మర్రివాడ పంచాయితీ, నిమ్మలగొంది గ్రామం మండలకేంద్రంతోపాటు, పంచాయితీ కేంద్రానికి సుదూరంలోని కొండప్రాంతంలో ఉంది. ఈ గ్రామం నుండి బి.కొత్తూరు మీదుగా పంచాయితీకేంద్రానికి రావాలంటే పెద్దపెద్దకొండలు దాటాల్సిందే. దీనితో ఈ మార్గంగుండా రోడ్డునిర్మాణం ఇప్పట్లో సాధ్యంకాదని తేలిపోయింది. ఈ దశలో గ్రామగిరిజనులు గూడెంకొత్తవీధి మండలం కొక్కితపాడు వరకు శ్రమదానంతోనూ, చందాలతోనూ రోడ్డు నిర్మించుకున్నారు. ఈ మార్గంగుండా రంపుల గ్రామానికివెళ్లి అక్కడనుండి పంచాయితీ,మండలకేంద్రాలకు రావడానికి వీలవుతుందని గ్రామగిరిజనులు భావిస్తూ గ్రామంనుండి కొక్కితపాడు వరకు రోడ్డునిర్మించాలని ఉన్నతాధికారులకు వినతులు ఇస్తూనే ఉన్నారు. చివరకు ఇటీవల మోకాళ్లపై గ్రామగిరిజనులంతా నిరశనప్రదర్శన కూడా చేశారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఎంపిపి బడుగు రమేష్‌బాబు, జెడ్పీటిసి వారానూకరాజు వంటివారు పట్టించుకుని తమకు రోడ్డు నిర్మించాలని ప్రాధేయపడ్డారు. అయినా ఇప్పటికీ ఏఒక్కనేతా వీరిగోడు పట్టించుకోనట్టు కనబడుతోంది. దీనితో మోకాళ్లపై నిల్చున్నా. తలక్రిందులు తపస్సుచేసినా తమకు రోడ్డురాదేమోనన్న నిరాశలో గ్రామస్థులు ఉన్నారు.

## ప్రజలచేతిలో పాశుపతాస్త్రం ఓటుహక్కు మాత్రమే..

### వినియోగించుకున్న అల్లూరి యువగిరిజన సేవాసంఘం



కొయ్యూరు, మార్చి 13, ప్రభాతవార్త

మండలంలోనేకాక చుట్టుప్రక్కల మండలాల్లో సైతం ఎప్పుడూ ఏదోఒక రూపంలో సేవాకార్యక్రమాలు నిర్వహించే అల్లూరి యువగిరిజనసేవా సంఘం సభ్యులు సోమవారం మండలకేంద్రంలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో పాల్గొని ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సంఘఅధ్యక్షుడు టి.మల్లేసు, సంఘసభ్యులు సన్యాసిరావు, నూకరాజు, దాశరధి, చెల్లయ్య, మల్లయ్య, నాగరాజు, రాజుబాబు, మల్లయ్య, గోపాలకృష్ణ, కూడాకుమారి, జంపాలక్కమ్మ, శరభ రమణమ్మ, పొటుకూరి కుమారి మాట్లాడుతూ చట్టసభల్లో గళం వినిపించగల నాయకుడుని ఎన్నుకునేందుకు నిజమైన అస్త్రం ఓటుహక్కు అన్నారు. ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా అంతా ఓటుహక్కు వినియోగించుకోవాలని అభిప్రాయపడ్డారు.

## పూర్తి సామర్థ్యం దిశగా విశాఖ ఉక్కు బొగ్గు, ఖనిజం లోటు లేకుండా చర్యలు

5వ పేజీ తరువాయి

టన్నులకు విస్తరిస్తే ప్రస్తుతం అందులో మూడింట ఒకటో వంతు మాత్రమే ఉక్కు ఉత్పత్తి జరుగుతున్న విషయం వాస్తవమేనా అని విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ అది వాస్తవం కాదని చెప్పారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో బ్లాస్ట్ ఫర్నేస్, స్టీల్ మెల్టింగ్ షాప్‌ను ఆధునీకిరించి 7.3మిలియన్ టన్నుల కెపాసిటీకి పెంచినప్పటికీ సమగ్ర ఉక్కు ఉత్పాదన సామర్థ్యాన్ని 7.3 మిలియన్ టన్నులకు విస్తరించేదని మంత్రి తెలిపారు. తీరప్రాంతంలో ఉన్నందున వాతావరణంలోని ఉప్పు సాంద్రత కారణంగా స్టీల్‌ప్లాంట్‌లోని భారీ పరికరాలకు తుప్పు పట్టే అవకాశం లేదా అన్న మరో ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ స్టీల్‌ప్లాంట్‌ను తీరప్రాంతంలో నెలకొల్పుతున్నందున ఎక్విప్‌మెంట్ సమకూర్చుకునే దిశలోనే ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకుని తగిన జాగ్రత్తలు చేపట్టినట్లు మంత్రి పేర్కొన్నారు. పూర్తి సామర్థ్యం మేరకు స్టీల్‌ప్లాంట్‌లో ఉక్కు ఉత్పాదన జరిగేలా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్మాణాత్మక చర్యలు గురించి మంత్రి ఈ విధంగా వివరించారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు నిరాటంకంగా కోకింగ్ కోల్ సరఫరా చేసే అంశంపై బొగ్గు మంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరుపుతున్నాం వైజాగ్ స్టీల్ కోసం ఒక ఇనుప ఖనిజం బ్లాక్‌ను ప్రత్యేకంగా కేటాయించాల్సిందిగా ఒడిషా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఇనుప ఖనిజ నిక్షేపాలను తమ కోసం ప్రత్యేకంగా రిజర్వ్ చేయవలసిందిగా కేంద్ర గనుల మంత్రిత్వ శాఖకు సిఫార్సు చేయముంటూ వైజాగ్ స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం ఇప్పటికే ఒడిశా చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలను కోరింది. స్టీల్‌ప్లాంట్ వర్కింగ్ కేపిటల్ అవసరాల కోసం సులభతరమైన వడ్డీతో రుణాల మంజూరు కోసం వైజాగ్ స్టీల్ యాజమాన్యం వివిధ బ్యాంకులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

**ఉత్తరాంధ్రలో 211 సీఎన్‌జి స్టేషన్లు :**

ఉత్తరాంధ్ర జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నంలో 2030 నాటికి 211 సీఎన్‌జి (కంప్రెస్ నేచురల్ గ్యాస్) స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి రామేశ్వర్ తెలీ వెల్లడించారు. రాజ్యసభలో సోమవారం విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ సీఎన్‌జి స్టేషన్లు ఏర్పాటుకు అర్హత పొందిన అధీకృత సంస్థలు ఈ ఏడాది జనవరి 31నాటికి ఉత్తరాంధ్రలో 13సీఎన్‌జి స్టేషన్లునున నెలకొల్పాయిని తెలిపారు. పైప్ ద్వారా గ్యాస్ కనెక్షన్లు, సీఎన్‌జి స్టేషన్లు ఏర్పాటు సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సిజిడి) నెట్‌వర్క్ అభివృద్ధిలో భాగం. ఈ పనులను పెట్రోలియం అండ్ నెచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డు పర్యవేక్షణలో అది ఆమోదించిన అధీకృత సంస్థలు చేపడుతున్నాయని మంత్రి తెలిపారు. 11-ఏ సీజీడీ బిడ్డింగ్ రౌండ్ పూర్తయిన అనంతరం ఆంధ్ర ప్రదేశ్ అంతటా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్‌కు అనుమతించనున్నట్లు మంత్రి తెలిపారు.

**విశిష్ట పరిశోధనా కేంద్రంగా విశాఖ ఐఐపీఈః:**

చమురు, సహజవాయవుల రంగానికి సంబంధించి వెలుగులోకి వస్తున్న కొత్త అంశాలపై విశిష్ట పరిశోధనలు చేస్తూ పెట్రోలియం ఇంధన రంగాలలో సుశిక్షితులైన మావ వనరులను అభివృద్ధి చేయడం ప్రధాన ఉద్దేశ్యంగా విశాఖపట్నంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ (ఐఐపీఈ) ఏర్పాట్లు చేసినట్లు కేంద్ర పెట్రోలియం నేచురల్ గ్యాస్ సహాయ మంత్రి రామేశ్వర్ తెలిపారు. రాజ్యసభ లో సోమవారం విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా బదులిస్తూ ఈ లక్ష్యంతోనే రాజీవ్ ఉత్తరాంధ్రప్రదేశ్‌లోని అమేధిలో రాజీవ్ గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం టెక్నాలజీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సంస్థకు అనుభంధంగా రెండు కర్ణాటక, అస్సాం రాష్ట్రాల్లో రెండు సెంటర్లను విస్తరించినట్లు తెలిపారు. చమురు సహజవాయువు రంగాల్లోని ప్రభుత్వ రంగ సంస్థలు ఐఐటీ ముంబైతో కలసి సంయుక్తంగా చమురు, సహజవాయువు రంగాల్లో పరిశోధన అభివృద్ధ కోసం ముంబైలో విశిష్ట కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఇంధన పరిశ్రమను ఏకీకృత లక్ష్యం వైపు నడిపించడం కాంప్లెక్స్ ఎనర్జీ, పర్యావరణ అంశాలకు సంబంధించి అనువైన పరిష్కారాల మార్గలు అభివృద్ధి చేయడం నైపుణ్యం కలిగిన మావన వనరులను అభివృద్ధి చేయడం టెక్నాలజీ సంబంధించి కొత్త హద్దులు అన్వేషించడం లక్ష్యంతో ఈ సంస్థను స్థాపించినట్లు మంత్రి తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల పోలింగ్

5వ పేజీ తరువాయి

కూడా అప్పటికే క్యూలైన్లో ఉన్న ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం ఓటర్లు 11,525 కాగా 7,861 మంది పురుష ఓటర్లుకుగాను 5,951 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు 3,661 మంది మహిళ ఓటర్లలో 2,411 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముగ్గురు ట్రాన్స్ జండర్లు ఓటు హక్కును వినియోగించుకోలేదు.

**ఎన్నికలు ముగిసే సమయానికి 72. 56 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది.**

ఉదయం 08.00 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యింది. ఉదయం 10.00 గంటలకు 8.5శాతం మధ్యాహ్నం 12.00 గంటలకు 20.8 శాతం,02.00 గంటలకు 46.83 శాతం సాయంత్రం 04.00 సాయంత్రం 68.51 శాతం ఓటింగ్ నమోదయ్యింది.

**సుండ్రుపట్టు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

ఎమ్మెల్యే ఎన్నికలు పోలింగ్‌లో భాగంగా పాడేరు పట్టణం సుండ్రుపట్టు పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలను అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ ప్రక్రియను పరిశీలించి ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు సలహాలు కలెక్టర్ చేశారు.

**బారులు తీరిన పట్టభద్రుల ఓటర్లు:**

ఉత్తరాంధ్ర పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునెందకు సుండ్రుపుట్టు పోలింగ్ కేంద్రం వద్ద పట్టభద్రులు ఉదయం నుంచి సాయంత్రం వరకు బారులు తీరారు. అలాగే పోలింగ్ కేంద్రం వద్ద ఎటువంటి సంఘటనలు జరగకుండా పాడేరు సీఐ సుధాకర్ పర్యవేక్షణలో పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. మండలం ఎంఆర్ఓ వంజంగి త్రినాధనాయుడు పోలింగ్ కేంద్రంలో ఉంటూ పర్యవరణ చేశారు. పాడేరు డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన 15 పోలింగ్ కేంద్రంలో కూడా ఎటువంటి సంఘటనలు జరగకుండా ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

## పరవాడ మండలంలో ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ ప్రశాంతం



పరవాడ, మార్చి13, ప్రభాతవార్త

మండలంలో గల ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ 2కేంద్రాల్లో 4బూత్‌లలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. సోమవారం ఉదయం8గంటలకు స్థానిక బాలికల పాఠశాల్లో 201,201ఏ లో ప్రారంభమైన పోలింగ్ సాయింత్రం 6 గంటల వరకు కొనసాగింది. స్టీల్‌ప్లాంట్ జ్యోతి బాలవిహార్‌లో మాత్రం సాయింత్రం4 గంటలకు పోలింగ్ ముగిసింది.పరవాడలో మెత్తం ఓటర్లు 1890 మందికి 4 గంటల వరకు 201లో 580మంది,201ఏలో 435 మంది ఓటు హక్కు వినియెగించుకోగా అనంతరం ఓటుకోసం లైన్లో వేచియున్న ఓటర్లుకు స్లిప్‌లు పంపిణీ చేయగా సాయింత్రం 6 గంటలకు 201లోమెత్తం ఉదయం నుండి సాయింత్రం వరకు 623 మందితో పాటు పోస్టల్ బ్యాలెట్‌లు7తో మెత్తం 631 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 201ఏలో మాత్రం 602 మంది వినియెగించుకున్నారు. పరవాడలో మెత్తం ఓటర్లు1890కి 1233 మంది తమ ఓట్లును వేశారు. స్టీల్‌ప్లాంట్ జ్యోతి బాలవిహార్‌లో మెత్తం ఓటర్లు 212కి 162 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పరవాడలో 201ఏ పోలింగ్ బూత్‌లో సిబ్బంది తో సమస్య కారణంగా పోలింగ్ శాతం మధ్యాహ్నం వరకు తక్కువగా ఉండడంతో క్యూలైన్‌లో ఎక్కువ మంది ఉండడంతో అక్కడే ఉన్న డిఎస్‌పి శ్రీనువాసరావు ఎన్నికల అధికారులతో మాట్లాడి అదనపు సిబ్బందిని రప్పించడంతో ఓటింగ్ ప్రక్రియ వేగవంతంగా జరిగింది. పరవాడలో డిఎస్పీ శ్రీనివాసరావు ఆద్వర్యంలో సిఐ ఈశ్వరరావు ఉదయం నుండే పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. ఓటి ంగ్‌కు వచ్చిన వారి వద్ద సెల్‌ఫోన్, పెన్నులను కూడా లోపలకి తీసుకువెళ్లకుండా గట్టి రక్షణ చర్యలు తీసుకోగా అనారోగ్యం, వృద్దాప్యం, చిన్నపిల్లల తల్లులను క్యూ లైన్‌లో నిలబడకుండా వేగవంతంగా వారు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పోలీస్, రెవెన్యు సిబ్బంది వారికి సహకరించారు.ఎండిఓ హేమసుందరరావు, తహాశీల్దార్ ప్రకాశరావు, పలువురు ఎన్నికల పరిశీలకులు పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు.

## పదోతరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి



రాజవొమ్మంగి, మార్చి 13, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగిలో ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలను సోమవారం గురుకుల అసిస్టెంట్ సెక్రటరీ బి.శేషయ్య ఆకస్మిక తనిఖీ చేసారు. పదోతరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాదించాలని ఉపాధ్యాయులకు సూచించారు. స్టోర్‌రూమ్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. డార్మటరీ, సిబ్బంది క్వార్టర్లు, పలు సమస్యలను ప్రిన్సిపాల్ సత్యవేణి ఆయన దృష్టికి తెచ్చారు. ఈకార్యక్రమంలో కన్వీనర్ ప్రిన్సిపాల్ ఎ.ఆలీషా, ప్రిన్సిపాల్ యస్.సత్యవేణి, వైస్ ప్రిన్సిపాల్ శివాజీ, ఎన్.సింహాచలం, ఎ.వీరబాబు, అద్యాపకులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి ఎన్నికల్లో పోలింగ్ ఏజెంట్‌లుగా అనర్హులు

### టిడిపి నాయకులు బండారు అప్పలనాయుడు ఆందోళన



పరవాడ, మార్చి13, ప్రభాతవార్త

పోలింగ్ కేంద్రంలో ఏజెంట్‌లుగా రాజకీయ పార్టీలకు చెందిన వారు ఆర్హులు మాత్రమే ఉండాలని అధికార పార్టీకి సంభందించిన అనర్హులు ఎక్కువ మంది పరవాడ పోలింగ్ బూత్‌లలో ఏజెంట్‌లుగా ఉన్నారని వారిని బయటకు పంపాలంటు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బండారు అప్పలనాయుడు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అయితే అధికారులు మాత్రం తాము నిభంధనలు మేరకే వ్యవహారించామంటు విషయాన్ని దాటవేసారు. కాగా ఉదయం నుండే తెలుగుదేశం పార్టీ తరుపున మాజి మ ంత్రి బండారు సత్యనారాయణమూర్తి పోలింగ్ బూత్‌లకు సమీపంలో టిడిపి వారు ఏర్పాటు చేసిన శిభిరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు కొంత సేపు కూర్చుని ఓటు వేసేందుకు వెళుతున్న ఓటర్లుతో మాట్లాడారు. బండారు అప్పలనాయుడు అయితే ఉదయం నుండి పోలింగ్ ముగిసే వరకు పోలింగ్ బూత్‌ల వద్ద ఉంటు పోలింగ్ తీరును పరిశీలించారు. తమ ఏజెంట్లకు అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. తెదేపా శిభిరంలోకార్పొరేటర్ రౌతు శ్రీనువాసరావు, మాజి ఎంపిపిలు పైల జన్నాధరావు,మాదంశెట్టి నీలబాబు, మాసవరపు అప్పలనాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అద్యక్షులు వియ్యపు చిన్నా,నాయకులు అట్టా సన్యాసిఅప్పారావు తదితరులు ఉన్నారు.

## ధర్మశ్రీ కుటుంబ సభ్యుల ఓట్లు గల్లంతు

### విచారణ చేపట్టాలని అధికారులకు వినతి



చోడవరం మార్చి 13 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కరణం ధర్మశ్రీ కుటుంబానికి చెందిన 13 ఎమ్మెల్సీ ఓట్లు గల్లంతయ్యాయి. సోమవారం జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు చోడవరం మెయిన్ యుపి స్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి వెళ్లిన ధర్మశ్రీతోపాటు కుటుంబ సభ్యులు ఓటర్ లిస్టులో పేర్లు లేవన్న సంగతి తెలుసుకొని అవాక్కయ్యారు. గత ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు వేసుకున్న మేము ఈసారి తమ పేర్లు లేకపోవడం విచారకరమని దీనిపై తక్షణం విచారణ జరపాలని సంబంధిత అధికారులను ఆయన కోరారు. పద్మశ్రీ కుటుంబ సభ్యులు చోడవరం మండలం అంబేరు పురంలో ఓటర్లుగా నమోదు అయి ఉన్నారు. వారంతా కథ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఓటు హక్కును వినియోగించుకోగా ఈసారి ఓటర్ లిస్ట్‌లో పేరు లేకపోవడం విచారకరమనీ కుటుంబ సభ్యులు వాపోయారు.

## ఓటింగ్ సరళని పరిశీలించిన ఉపముఖ్యమంత్రి

### ఏర్పాట్లపై అధికారులకు ప్రశంస



మాడుగుల మార్చి 13, ప్రభాతవార్త

సోమవారం జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలు సందర్భంగా అధికారులు చేసిన ఏర్పాట్లతో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. ఈ విషయంలో అధికారులు తీసుకున్న చొరవను ఆయన ప్రశ్నించారు. మాడుగుల నియోజకవర్గంలోని దేవరాపల్లి, కె.కోటపాడు, చీడికాడ, మాడుగుల మండల కేంద్రంలలోని పోలింగ్ కేంద్రల ప్రాంగణాల్లో ఆయన పార్టీ అనుచరులతో కలిసి ఎమ్మెల్సీ ఓటింగ్ సరళని పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ బూత్ ప్రాంగణంలో ఎన్నికల అధికారులు చేసిన ప్రశాంతమైన ఏర్పాట్ల పట్ల ఆయన సంతృప్తిచేశారు. ఈ సందర్భంగా నాలుగు మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలతో మంత్రి మాట్లాడి ఎలక్షన్ సంబంధిత అంశాలపై చర్చించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే



చోడవరం మార్చి 13 ప్రభాతవార్త

చోడవరంలో జరిగిన ఉత్తరాంధ్ర శాసనమండలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎంఎస్ రాజు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్థానిక యూపీ మెయిన్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో తోటి పట్టభద్రులతో కలిసి గంట సేపు తన అనుచరులతో క్యూ లైన్‌లో నిలబడ్డ కేఎస్ ఎన్ఎస్ రాజు తమ ఓటు హక్కును వినియోగించుకొని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయం ఖాయమంటూ చెప్పారు.

## 16న వాహనాలు వేలం

మాడుగుల మార్చి 13 ప్రభాతవార్త

వివిధ ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడి జప్తు చేయబడిన పలు వాహనాలను ఈనెల 16వ తేదీ ఉదయం 8 గంటలకు మాడుగుల ఎన్‌ఫోర్స్‌మెంట్‌బ్యూరో కార్యాలయం ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించబడనని ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ ఎస్ సింహాద్రి సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పాటలో పాల్గొనదలచిన అభ్యర్థులు ముందుగా 5000 రూపాయలు డిపాజిట్ చెల్లించాలని, ఈ మొత్తాన్ని పాట అనంతరం పాడుకోలేని అభ్యర్థులకు తిరిగి చెల్లించబడునని పేర్కొన్నారు. ఏ ఈ ఎస్ రవికుమార్ పరిరక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు, ద్విచక్ర వాహనాలతో పాటు ఆటో కూడా బహిరంగ వేలం నిర్వహించబడునని ఆసక్తి కలవారు ముందుగా వాహనాలను పరిశీలించుకుని వేలం పాటలో పాల్గొనవచ్చని తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న గవిరెడ్డి



మాడుగుల మార్చి 13 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు సోమవారం జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో చిటికెడు కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చీడికాడ హైస్కూల్లో ఓటు వేయించుకున్న తర్వాత అయన మాట్లాడుతూ డాక్టర్ వేపడ చిరంజీవి రావు కి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఈ రాష్ట్రంలో దుర్మార్గపు పాలనకు అంతం ఈ ఎమ్మెల్సీ ఎన్నికలతో ప్రారంభం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



యలమంచిలి, మార్చి 13 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన పోలింగ్‌లు ఉపాధ్యాయులు, పట్టభద్రులు ఓట్లను వేసేందుకు ఎండన సైతం లెక్కచేయకుండా బారులు తీసి నిలబడ్డారు. పట్టణంలోని గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడు పోలింగ్ బూత్లను ఏర్పాటు చేశారు. రెండు మున్సిపాలిటీ పరిధిలోను ఒకటి రూరల్ మండల పరిధిలోని పట్టభద్రులు ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం నాలుగు గంటలకల్లా యలమంచిలి మండలం పరిధిలోగల పోలింగ్ బూత్ 183లో 540 ఓట్లకు గాను 459 పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు 85.95 శాతం నమోదయినట్లు అధికారులు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 182/ఏలో 820 ఓట్లు గాను 670 మంది పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. బూత్ నెంబరు 182 పోలింగ్ బూత్‌లో 1027 మంది ఓటర్లకు గాను 797 మంది పట్టుభద్రులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం యలమంచిలి పట్టణ మండలం పరిధిలో 2354 మంది ఓటర్లకు గాను 1926 మంది పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 81.81 శాతం ఓటింగ్ పోల్ అయినట్టు అధికారులు తెలిపారు. ప్రశాంతంగా పోలింగ్ ముగించడంలో అసిస్టెంట్ పోలింగ్ అధికారి తాసిల్దార్ రాణి అమ్మాజీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్ తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో యలమంచిలిలో ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రశాంతంగా నిర్వహించారు. టౌన్ ఎస్ఐ పాపి నాయుడు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.పురుషులు 1204 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు మహిళలు 722మంది పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



యలమంచిలి, మార్చి 13 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రం వద్దకు ఎమ్మెల్యే యు వి రమణ మూర్తి రాజు, వైఎస్ఆర్సిపి పార్టీ నియోజకవర్గ పరిశీలకులు జగన్నాథం, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార వర్మ సోమవారం పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న నాయకులకు కార్యకర్తలకు పోలింగ్ శాతం అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు అనంతరం ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు గుప్త వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు దొర వైఎస్ఆర్సిపి పార్టీ రూరల్ అధ్యక్షుడు త్రినాధ్‌కు ఓటింగ్ అడిగి తెలుసుకున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళని పర్యవేక్షించిన మాజీ ఎమ్మెల్యే



యలమంచిలి, మార్చి 13 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళని తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్సీ నాగ జగదీశ్వర్ రావు పర్యవేక్షించారు. యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు సీనియర్ నాయకులు లాలం భాస్కర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులకు కార్యకర్తలకు పోలింగ్ పూర్తయ్యే వరకు ఎవరు పోలింగ్ కేంద్రాల వద్ద నుండి వెళ్ళవద్దని పోలింగ్ జరిగే తీరును జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు.

## శాంతిపురం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

విశాఖపట్నం, మార్చి 14 ప్రభాతవార్త

విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించే నిమిత్తం మంగళవారం 14న ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో 11కెవి పి అండ్ టి కాలనీ ఫీడర్, 11కేవీ శాంతిపురం ఫీడర్, ఎల్‌టి లైన్లు విద్యుత్ మరమ్మతులు చేయు నిమిత్తం ఉదయం 9.30గం.ల నుండి సాయంత్రం 4.30గం. వరకు శాంతిపురం ఏరియా, పి అండ్ టి కాలనీ ఏరియా, ఎన్ఎమ్‌సిహెచ్ స్కూల్ ఏరియా, పోస్ట్ ఆఫీస్ ఏరియా, ఎంఆర్వో ఆఫీస్ ఏరియా, సునీత నర్సింగ్ హోమ్ ఏరియా తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ జోన్ -1 జి.సత్యనారాయణ తెలిపారు.

## పోలీస్ బందోబస్తు నడుమ ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

### ఎన్నికల తీరును పరిశీలించిన సీపీ శ్రీకాంత్

### -సిబ్బంది విధులను పర్యవేక్షించిన డీసీపీలు సుమిత్ సునీల్, ఆనందరెడ్డి

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖ నగరంలో జరుగుతున్న గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో సోమవారం కృష్ణ కాలేజ్, ఏవిఎన్ కళాశాలల్లో పోలింగ్ కేంద్రాలను నగర పోలీస్ కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్ సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఓటు వేసే క్యూలైనులు, పార్కింగ్ ప్రదేశాలు, ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న తీరును పరిశీలించి, ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం విధులు కొనసాగాలని అక్కడ బందోబస్తు విధులలో ఉన్న పోలీసు అధికారులకు, సిబ్బందికి సీపీ శ్రీకాంత్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నగరంలోని 43 లొకేషన్ల లో 112 పోలింగు కేంద్రాల్లో ఎన్నికలు ప్రశాంతగా జరిగాయన్నారు. ప్రజలందరూ క్యూలైన్‌లో నిలబడి తమ ఓట్ హక్కును వినియోగించుకున్నారన్నారు. ఎవరికి ఎటువంటి ఇబ్బందీ లేకుండా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో బందోబస్తు నిర్వహించిందన్నారు. అదేవిధంగా సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అ ప్రాంతాలలో సీనియర్ ఆఫీసర్స్ స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషలిస్ట్ స్ట్రైకింగ్ ఫోర్సెస్‌తో బందోబస్తు నిర్వహింపజేశామన్నారు. ఎక్కడ కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదన్నారు.

**పోలింగ్ కేంద్రాలను సందర్శించిన డీసీపీలు..**

నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు డీసీపీలు సునీల్ సుమిత్ గరుడ, కె.ఆనంద్ రెడ్డి, జీ.నాగన్నలు సోమవారం ఉదయం పోలింగ్ ప్రారంభం నుంచి పోలింగ్ ముగిసే వరకు నగరంలో అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందిని పర్యవేక్షిస్తూ, సమస్యాత్మక ప్రాంతాలలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సెస్‌తో కట్టుదిట్టమైన భద్రతతో ప్రజలు తమ ఓటుహక్కును ప్రశాంతంగా వినియోగించుకునేలా పటిష్ఠ బందోబస్తును నిర్వహింపజేశారు.

## విద్యుత్ శక్తి అంతరాయంతో రోగుల ఇబ్బందులు



యలమంచిలి, మార్చి 13 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రి లో విద్యుత్ శక్తి అంతరాయంతో ఆసుపత్రిలోనే రోగులు చాలా ఇబ్బందులు గురయ్యారు. సోమవారం ఉదయం 10 గంటల నుండి ప్రభుత్వ ఆసుపత్రి లో విద్యుత్ అంతరాయం ఏర్పడింది అటు డాక్టర్లు గాని వైద్య సిబ్బంది గాని ఎవరూ పట్టించుకోలేదని వార్డుల్లో ఉన్న రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 10 గంటల నుండి రాత్రి అవుతున్న కనీసం విద్యుత్ పునరుద్దించకుండా ఇన్వర్టర్ తో లైట్లు వెలిగించారని ఫ్యాన్లు తిరగడం లేదని ఆసుపత్రి సిబ్బందికి తెలిపిన ఎవరూ పట్టించుకునే పాపానికి పోలేదని రోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రోగులు ఉండే వార్డుల్లో మహిళా వార్డులోనూ, పురుషువార్డుల్లోనూ ఫ్యాన్లు తిరగకపోవడంతో ఎండ తీవ్రతకు రోగులు అల్లాడిపోయారు. ఎంత జరుగుతున్న విధి నిర్వహణలో ఉన్న డాక్టర్లు మాత్రం తనకి ఏమీ పట్టనట్లు వ్యవహరించారు దీనిపై డ్యూటీలో ఉన్న డాక్టర్ను సంప్రదించగా రాత్రి సుమారు 8 గంటల ప్రాంతంలో డ్యూటీ డ్యూటీలో ఉన్న డాక్టర్ని సంప్రదించగా అంతగా అవసరమైతే వారిని ఎమర్జెన్సీ వార్డులో ఉన్న ఫ్యాన్లు కిందకు తరలిస్తామని చక్కగా సెలవిచ్చారు. రోగులు మాత్రం ఉదయం నుండి రాత్రి అవుతున్న రోగులు ఉన్న వార్డుల్లో ఒక్క ఫ్యాన్ కూడా పనిచేయకపోవడంతో దోమల మధ్యనే ఉండవలసిన పరిస్థితి నెలకొందని రోగులు వాపోతున్నారు. యలమంచిలి నియోజకవర్గంలో ప్రధాన ఆసుపత్రి దీని మీద జాతీయ రహదారి మీద ఎటువంటి ప్రమాదాలు జరిగిన ఇక్కడే ఆసుపత్రికి ప్రమాదానికి గురైన వారిని ఇక్కడికే తీసుకువస్తారు. కనీసం రాజకీయ నాయకులు గానీ అధికారులు కానీ యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయడంలో విఫలమవుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

## ఆనందపురంలో 72 శాతం పట్టభద్రులు ఓటు వినియోగం

ఆనందపురం మార్చి 13 ప్రభాతవార్త

అనందపురం మండలంలో 72 శాతం పట్టాభద్రులు ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రెండు పోలింగ్ కేంద్రాలలో 1600 పట్టభద్రులు ఓటర్లకు గాను 1153 మంది ఓటు హక్కును వినియో గించుకున్నారు. రెండు పోలింగ్ కేంద్రాలను ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కేంద్రాలు నిర్వహించారు. 293 పోలింగ్ కేంద్రంలో 781 ఓటర్లకు గాను 592 మంది 294 పోలింగ్ కేంద్రంలో 819 మంది ఓటర్లకు గాను 561 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో 72.06% ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం నుండి మందకోడిగా సాగిన ఓటింగ్ మధ్యాహ్నం మూడు తర్వాత పోలింగ్ కేంద్రాల దగ్గర ఓటర్లు బార్లు తీరారు. ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా స్థానిక తాసిల్దార్ లోకవరపు రామారావు సీఐ రామచంద్ర రావు ఉదయం నుండి పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట చర్యలు చేపట్టారు.

## సీతంరాజు సుధాకర్ గెలుపు ఖరారు

### మెజారిటీ ఎంతన్నదే తేలాల్సి ఉంది -వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జీవీఎంసీ 19వ వార్డు ఇన్‌చార్జి సూరాడ వెంకటలక్ష్మి దాస్



విశాఖపట్నం, మార్చి 13 ప్రభాతవార్త

ఓటింగ్ సరళని గమనిస్తే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపు ఖరారు అయిందని జీవీఎంసీ 19వ వార్డు ఆ పార్టీ ఇన్‌చార్జి పోరాడ వెంకటలక్ష్మి దాస్ పేర్కొన్నారు. 19వ వార్డు పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నికల సరళని ఆమె పరిశీలించిన అనంతరం సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. ముందుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోలింగ్ ఏజెంట్లుగా వెళ్లిన పోలవరపు త్రివేణి, సూరాడ ఈశ్వర్ శివ, నక్క ప్రసాద్ ఓటింగ్ ముగిసిన అనంతరం ప్రత్యేకంగా సమావేశమై ఎన్నికల సరళిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెంకటలక్ష్మి దాస్ మాట్లాడారు. ఓటింగ్ సరళిని గమనించిన అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపు 12 గంటలకే ఖరారు అయిందని తెలిపారు. ఇక 18వ తేదీన ఎంత మెజార్టీ వస్తుందనే విషయం తెలియాల్సి ఉందని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఓటర్లంతా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సుముఖత వ్యక్తం చేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు. సంక్షేమ సారథి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనకు ప్రజలంతా మద్దతు తెలిపారని పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి అభ్యర్థి గెలిస్తేనే రాష్ట్రంలో మరింత అభివృద్ధి సాధ్యం అనే విష యాన్ని ఓటర్లలో వ్యక్తం అయిందని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఓటు వేసేందుకు వచ్చిన ప్రతి గ్రాడ్యు యేట్ ఓటర్ కు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా పనిచేసిన ప్రతి కార్యకర్తకూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ తూర్పు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు సూరాడ దాసు, యాత కార్పొరేషన్ డైరెక్టర్ పోలవరం అప్పారావు, 19 వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడ మొదుల గణేష్, 19వ వార్డు యువ నాయకులు సూరాడ చిన్న, ఉమ్మడి ఎర్రయ్య, గరికిన లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రం వద్ద వైసిపి, టిడిపి నాయకుల సందడి



పరవాడ, మార్చి13, ప్రభాతవార్త

ఎంఎల్‌సి ఎన్నికల సందర్భంగా వైసిపి సిఇసి సభ్యులు పైలశ్రీనువాసరావు, జెడ్‌పిటిసి పైల సన్యాసిరాజుల ఆద్వర్యంలో పెద్దఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు ఉదయం నుండే పోలింగ్ కేంద్రం సమీపంలో ఏర్పాటు చేసిన వైసిపి శిభిరం వద్ద ఉండి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలిస్తునే ఉన్నారు. సాయింత్రం4 గంటల తరువాత పోలింగ్ కేంద్రం గేటు మూసివేసిన తరువాత వారు పోలింగ్ కేంద్రం బయట రోడ్డుపై కొంత సేపు ఉన్నారు.ఓటు వేసి బయటకు వచ్చిన ఓటర్లుతో మాట్లాడారు. తమ పార్టీ అభ్యర్థి గెలపు ఖాయమని తమ ప్రభుత్వ పధకాలు, సంక్షేమమే తమకు అండగా నిలుస్తాయని ఈ సందర్భంగా వారు అన్నారు. పోలింగ్ బూత్ వద్దకు కలపాక సర్పంచ్ కనకారావు,వైస్ ఎంపిపి బూస అప్పలరాజు, వైసిపి నాయకులు చల్లాకనకారావు,గొర్లి గోపి, బుగిడి గోవింద్,పైల హరీష్ తదితరులు ఉన్నారు.

## మాకవరపాలెంలో ఎమ్మెల్సీ పోలింగ్‌లో 78 శాతం ఓటింగ్





మాకవరపాలెం మార్చి 13 ప్రభాతవార్త

మాకవరపాలెం మండలంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటింగ్ ప్రశాంతాగంగా ముగిసింది.ఈమేరకు సోమవారం స్థానిక జిల్లాపరిషత్ హైస్కూల్లో జరిగిన ఓటింగ్‌లో 78శాతం ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నారు. హైస్కూల్లో రెండు బూత్‌లు వేర్వేరుగా ఏర్పాటుచేయగా మాకవరపాలె ం మండలంలో 1485 ఓట్లు ఉండగా దీనిలో 1158మంది ఎమ్మెల్సీ ఎన్నికల్లో మత ఓటును వినియోగించుకున్నారు. వీటిలో 180బూత్‌లో 833ఓట్లునుగాను 663 బూత్ నెంబరు 181లో 652ఓట్లు ఉండగా వీటిలో 495ఓట్లు పోలయ్యాయి. మండలంలో ప్రధానంగా వైసిపి టిడిపి పార్టీలు బలపరచిన అభ్యర్థుల మద్య హోరాహోరీ పోటీ కనిపించింది. పిడిఎఫ్ బిజెపి బలపరచిన అభ్యర్థులకు కాస్త పోటీ ఇచ్చినట్లు కనిపించింది. గతంలో జరిగిన ఎమ్మెల్యే ఎన్నికలకు ఈరోజు జరిగిన ఎన్నికలకు చాలా వ్యత్యాసం కనిపించింది. మాకవరపాలెం సోమవారం ఉదయం 7గంటలకే టిడిపి వైసిపి పార్టీలు రెండూ ప్రత్యేక శిభిరాలు ఏర్పాటుచేసి పగడ్బంధీగా ఎన్నికల్లో ఉత్సహంగా పాల్గొన్నారు. ఓటర్లు మరింత ఉత్సహంగా మండుటెండలు సైతం లెక్కచేయకుండా ఓట్లు వేసేందుకు సాయింత్రం 6గంటల వరకూ భారులు తీరారు. ఎమ్మెల్యే ఓటింగ్‌కు అవసరమైన ఏర్పాట్లు స్థానిక తహాశీల్ధార్ ప్రసాద్‌రావు పర్యవేక్షణలో జరిగింది. కాగా పోలింగ్ కేంద్రాలు వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుకుండా ఎస్సై రామకృష్ణ అధ్వర్యంలో బందోబుస్తు నిర్వహించారు.

## చింతపల్లిలో ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఎన్నికల పోలింగ్



చింతపల్లి, మార్చి 13, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. స్థానిక అదనపు ఏఎస్పి ప్రతాప్ శివ కిషోర్, తహశీల్దార్ ఎస్‌వివిఎల్ ప్రసాద్‌ల పర్యవేక్షణలో స్థానిక సీఐ రమేష్ ఎస్ఐ అరుణ్ కిరణ్‌ల ఆధ్వర్యంలో సిఆర్పిఎఫ్, సివిల్ పోలీసుల పటిష్టమైన భద్రతతో పోలింగ్ నిర్వహించారు. ఓటర్లు వరుస క్రమంలో నిలబడి ఓటు వేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడంతో ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. స్థానిక జెడ్పీహెచ్ పాఠశాలలో పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ కేంద్రానికి సుమారు 100 గజాల వరకు బయట వ్యక్తులు ప్రవేశించకుండా 144 సెక్షన్ అమలుచేశారు. ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వెళ్లేటప్పుడు మొబైల్స్ తీసుకువెళ్లరాదని సూచించడంతో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కౌంటర్ వద్ద మొబైల్స్ వదిలి ఓటు వేయడానికి వెళ్లాలని సూచించగా ఓటర్లు సహకరించారు. దీంతో ఎన్నిక సజావుగా సాగింది. మొత్తం 1021 ఓట్లకు గాను 48 ఓట్లు ఇతర మండలాలవి కలిసిపోగా 979 ఓట్లకు గాను ఎన్నికల సమయం ముగిసేసరికి 646 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే క్రమంలో పాడేరు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి గోపాలకృష్ణ రోణంకి జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహిస్తున్న పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఎన్నికల అధికారి లకే రవిబాబు పాత్రుడు, తహశీల్దార్ ఎస్‌పిఎల్ ప్రసాద్‌లను పోలింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ బాక్సులు భారీ భద్రత నడుమ పాడేరు తరలించారు. ఎన్నికలు సజావుగా ముగియడంతో పార్టీల నాయకులే గాక అధికారులు సైతం ఊపిరి పీల్చుకున్నారు. ఈ క్రమంలో వైకాపా నుంచి పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి, తెదేపా నుంచి ఆ పార్టీ అల్లూరి జిల్లా పరిశీలకుడు రాజమండ్రి నారాయణ, భారతీయ జనతా పార్టీ నుంచి గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు, కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు జైతి ప్రభాకర్, పిడిఎఫ్ అభ్యర్థికి సంబంధించి సిపిఎం, సిపిఐ నాయకులు బోనంగి చిన్నయ్య పడాల్, పేట్ల పోతురాజులు పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 15న సిపిఐ పార్టీ అల్లూరి జిల్లా సమితి సమావేశం

### సిపిఐ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ



చింతపల్లి, మార్చి 13 ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరి జిల్లా సమితి సమావేశం 15న చింతపల్లిలో నిర్వహించనున్నామని ఆ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అన్నారు. సోమవారం చింతపల్లి వచ్చిన ఆయన ఆ పార్టీ స్థానిక మండల కార్యదర్శి పేట్ల పోతురాజుతో కలిసి మాట్లాడుతూ నూతనంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఏర్పడిన తరువాత మొట్టమొదటి జిల్లా సమితి సమావేశం చింతపల్లి మండల కేంద్రంలో ఈనెల 15న నిర్వహించ తలపెట్టామని ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని మండలాల పార్టీ కార్యదర్శులు, శాఖ కార్యదర్శులు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, అభిమానులు హాజరుకావాలని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ విచ్చేయుచున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పార్టీ నాయకులు రాజు, ఉంద్ర మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## విజయవంతంగా పట్టభద్రుల ఎన్నికలు



హుకుంపేట, మార్చి 13 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికలను మరిపించేలా పట్టభద్రుల ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి. సోమవారం 8 గంటలకు ప్రారంభమైన ఎన్నికలు కొంత సమయం వరకు నడకగా సాగినప్పటికీ 11గంటల సమయం నుండి ఒక్కసారిగా ఓటర్లు బార్లు తీశారు. మండలంలో సుమారు 1720 మందిఓటర్లు ఉండగా 1196 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 807, స్త్రీలు 289 మంది వరకు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్థానిక ఎన్నికల సైతం మైమరిపించేలా జరిగిన ఎన్నికలలో అత్యధిక మంది ఓటర్లు ఓటును సద్వినియోగం చేసుకున్నారు. గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించి ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా సక్రమంగా ఓటు హక్కు వినియోగించేటట్లు అధికారులు చర్యలు తీసుకోవడంతో ఎటువంటి సంఘటనలు గాని అల్లర్లు గాని జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు ముగిసింది. ఎన్నికల తీరును పరిశీలించేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమీత్ కుమార్ పోలింగ్ స్టేషన్లను సందర్శించి ఎన్నికల జరుగుతున్న తీరును స్థానిక తహశీల్దార్ రాజలక్ష్మి మరియు ఎంపీడీవోను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల జరుగుతున్న సమయంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం చూడాలని అలాగే ఎన్నికల సజావుగా జరుగకుండా ఆటంక పరిచిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## విధులకు డుమ్మా కొట్టిన ఇన్‌చార్జ్ కార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

హుకుంపేట, మార్చి 13 ప్రభాతవార్త

పట్టభద్రుల ఎన్నికల సమయంలో విధులకు డుమ్మా కొట్టిన హుకుంపేట స్థానిక ఇన్‌చార్జ్ కార్యదర్శి శ్రీనాథ్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నిక సమయంలో అధికారులకు దగ్గరుండి అన్ని సమాచారం అందించవలసిన కార్యదర్శి ఎటువంటి సెలవు కానీ సమాచారం కానీ లేకుండా విధులకు గైర్హాజరవడంతో ఎంపీడీఓ, తహశీల్దార్ కార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

## డిప్యూటీ తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి : వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు

ఎటపాక, మార్చి 13 ప్రభాతవార్త

స్థానిక రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న సుబ్బారావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు సోమవారం తెలిపారు. గిరిజనుల భూములను గిరిజనేతరులకు కట్టబెడుతున్నారని అన్నారు. ఎటువంటి ఆధారాలు రికార్డులు లేకుండా భూమి పనులు పూర్తి చేస్తున్నారు అని పేర్కొన్నారు. రెవెన్యూ కార్యాలయంలో పనులు పూర్తి కావాలి అంటే ముడుపులు చెల్లిస్తే తప్ప పని పూర్తి కాదు అని అన్నారు. సామాన్యులు కార్యాలయానికి వెళితే పట్టించుకోని వారే కరువయ్యారు అన్నారు. ఆయన విధులు నిర్వర్తించే సమయంలో ఉన్న రికార్డులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

### ఫ్యాన్సీ నెంబర్లు వేసుకొని తిరుగుతున్న

## 39 వాహనాలపై కేసులు నమోదు.. 5 వాహనాలు సీజ్



పాడేరు, మార్చి 13 ప్రభాతవార్త

మద్దిలపాలెం పీలనగర్ పలు ప్రాంతాల్లో ఫ్యాన్సీ నెంబర్ ప్లేట్లతో తిరుగుతున్న వాహనాలు 39 వాహనాలపై కేసు నమోదు చేసి 5 వాహనాలను సీజ్ చేశారు. ఈ ప్రత్యేక తనిఖీల లో ఎంవిఐ బాలాజీ రావు, వి.శిరీష ఏఎంవిఐ పాల్గొన్నారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని ఉప రవాణా కమిషనర్ తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



ముంచంగిపుట్టు, మార్చి 13 ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర సోమవారం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ (జి.టి.డబ్ల్యు.ఎ) ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీనికి ముందు ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను సుభద్ర పరిశీలించారు.

## మండుటెండలో... చంటి పిల్లాడితో...



ముంచంగిపుట్టు, మార్చి 13 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు, ముంచింగిపుట్టు మండలం, వనభసింగి గ్రామం, పాంగి సరోజిని (అతిథి) 45 రోజుల చంటిపిల్లాడితో మండు ఎండలో బాధ్యతగా పట్టభద్రుల ఓటు వేసింది.

## చిరంజీవి రావు గెలుపుపై టిడిపి శ్రేణులు ధీమా



అరకులోయ, మార్చి 13, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి చిరంజీవి రావు గెలుపుపై ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల భాగంగా అరకులోయలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర ఎస్టీ ఎస్సీ మాజీ కమిషన్ సభ్యుడు సివేరి అబ్రహం, ఆ పార్టీకి చెందిన పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సివేరి అబ్రహం విలేకరులతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి చిరంజీవి రావు విజయం సాధించడం ఖాయమన్నారు. పట్టభద్రులందరూ చిరంజీవి రావును గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకుడు సివేరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం

### పలు శాఖల అధికారులు హాజరుకాని వైనం



కూనవరం, మార్చి 13, ప్రభాతవార్త

కూనవరం మండలం పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీపీ కార్యాలయంలో సోమవారం మొక్కుబడిగా జరిగింది. ఈ సమావేశానికి స్థానిక ఎంపీపీ పాయం రంగమ్మ అధ్యక్షత వహించారు. సమావేశానికి పలు శాఖల అధికారులు హాజరు కాకపోవడం గమనార్హం. కొన్ని శాఖలు, క్రింది స్థాయి సిబ్బంది సమావేశానికి హాజరయ్యారు. పలు గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, వేసవి సమీపిస్తున్నప్పటికీ ఇంకా ప్రపోజల్స్‌లోనే ఉన్నాయని సభ్యులు ఆర్‌డబ్ల్యూఎస్ పద్దుపై విమర్శించారు. జలజీవన్ పనులు అస్తవ్యస్తంగా అసంపూర్తిగా ఉన్నాయని సభ్యులు విమర్శించారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మాట్లాడుతూ ఎక్కడైనా బోర్ వెల్స్ పనిచేయకపోతే మరమ్మత్తులు చేయించడం జరుగుతుందని, అలాగే గోదావరిలో నీరు తగ్గుతుండగా వేసవిని దృష్టిలో పెట్టుకుని స్థానిక గోదావరి ఒడ్డున ఇన్ఫిల్టరేషన్ వెల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల 14 గ్రామాలకు నీరు చేరుతుందని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ పద్దుపై సూపర్‌వైజర్ శ్రీనివాసరావు మాట్లాడుతుండగా వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య కలుగజేసుకుని సమావేశానికి డాక్టర్ హాజరు కాకపోవడం విచారకరమని, అలాగే కోతుల గుట్ట వద్ద ఉన్న ఆసుపత్రిలో డాక్టర్లు రెండు గ్రూపులుగా వ్యవహరిస్తూ, కొందరు డాక్టర్లు రాజీనామా చేసి వెళ్లడం జరిగిందన్నారు. అక్కడ డాక్టర్లు అసలు లేరన్నారు. అలాగే అడ్వైజరీ కమిటీ సమావేశానికి ప్రజా ప్రతినిధులను ఆహ్వానించకపోవడంపై విమర్శించారు. తర్వాత విద్యా పద్దుపై ఎంఈఓ బాలరాజు మాట్లాడుతూ నాడు-నేడు రెండవ విడత క్రింద 15 పాఠశాలలకు నిధులు మంజూరు అయినట్లు వివరించారు. ఈ సమావేశంలో స్థానిక ఎంపీడీవో ఫణీంద్ర కుమార్, తహశీల్దార్ అనసూయ, జెడ్పీటిసి గుజ్జా విజయ, కొన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుకున్న దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి



ముంచంగిపుట్టు, మార్చి 13 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాండురంగ స్వామి మాట్లాడుతూ ఈ ఎన్నికలో చిరంజీవి రావు గెలుపొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలో ముంచంగిపుట్టు మండల వ్యాప్తంగా మొత్తం 777 ఓట్లు పోల్ అవ్వగా అందులో పురుషులు 587 ఓట్లు, 190 ఓట్లు పోల్ అయ్యాయి. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావును గెలిపించి ఆయన గొంతును వినిపించాలని ప్రజలు కోరుతున్నారన్నారు.

## సిఐటియూ ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ



మోతుగూడెం/చింతూరు, మార్చి 13, ప్రభాతవార్త

కేంద్రంలో వున్న మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులు రైతులు ప్రజల సమస్యలను మరింత జఠిలం చేసింది. మోడీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కార్మిక రైతు ప్రజావ్యతిరేకంగాను ప్రైవేట్ కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగాను వుంది. ఇటువంటి విధానాల కోసం ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే కార్మిక కర్షక పోరాటంలో పాల్గొని విజయవంతం చేయాలనీ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ పిలుపునిచ్చారు. సోమవారం చింతూరులో అంగన్వాడీ జిల్లా అధ్యక్షులు సున్నం రంగమ్మ అధ్యకతన జరిగిన సమావేశంలో పల్లపు వెంకట్ మాట్లాడుతూ కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే విధంగా మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకొచ్చిందని సమ్మె యూనియన్ కనీస వేతనం పని గంటలు ఇపిఎఫ్ ఇఎస్ఐ తదితర కార్మిక హక్కులపైన దాడి చేసిందని విమర్శించారు. గ్రామీణ ఉపాధి పథకానికి తూట్లు పొడుస్తూ బడ్జెట్‌లో 30 వేల కోట్లు కోత పెట్టిందని అన్నారు. మోడీ విధానాల వలన నిరుద్యోగం అధిక ధరలు పేదరికం, ఆకలి మంటలు దేశాన్ని చుట్టుముట్టాయని అన్నారు. సంపన్నుల ఆదాయం పన్ను తగ్గించిన మోడీ ప్రభుత్వం ఆ భారాలను పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్‌లపైన పన్నులు పెంచి సామాన్య ప్రజలపైన భారాలు వేస్తుందని అన్నారు. కనుక ఈ విధానాలు వ్యతిరేకిస్తూ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని కనీస పెన్షన్ కార్మికులకు 10 వేలు ఇవ్వాలని స్కీమ్ వర్కర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అధిక ధరలను అరికట్టాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ ఆపాలని పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని కార్పొరేట్ పన్నులు పెంచాలని, ప్రజాపంపిణీ వ్యవస్థను అందరికి అందుబాటులోకి తేవాలని తదితర డిమాండ్ల తోటి ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే కార్మిక కర్షక ఆందోళనను జయప్రదం చేయాలనీ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పూనెం సత్యనారాయణ కార్మికులు వెంకటరమణ అన్నపూర్ణ సూర్యకుమారి భద్రమ్మ రాజేశ్వరి లలిత ప్రసన్న నూకరత్నం నాగమణి ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



పీఎం పాలెం, మార్చి 13 ప్రభాతవార్త

డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం 14న నిర్వహించనున్నామని పత్రికా సమావేశంలో తెలిపారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డా.పి.జగదీశ్వరరావు మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాలో అల్బెండజోల్ మాత్రలు మింగవల్సిన వారి టార్గెట్ 4,93,960 కాగా అల్బెండజోల్ మాత్రలు 6,40,000 మందికి సిద్ధంగా ఉంచామని బఫర్ స్టాఫ్‌కు కూడా కలిపి మాత్రలు అందరికి అందుబాటులో చేరాయని, ఈసారి ఎంపీడీఓ, స్కూల్ ఉపాధ్యాయులను కూడా వినియోగించుకోవడం జరుగుచుందని తెలిపారు. ముఖ్యంగా విశాఖ జిల్లాలో 1 సంవత్సరం నుండి 19 సం.లు గల బాల బాలికలకు, అనగా అంగన్వాడీ, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థి, విద్యార్థినులకు, కౌమార బాల, బాలికలకు నులిపురుగుల నిర్మూలన నిమిత్తం అల్బెండజోల్ మాత్రలు ఉచితంగా ఇస్తారని తెలిపారు. ఈ మాత్రలను 1-2 సం.లు వయస్సు గల పిల్లలకు సగం మాత్రను నీటిలో కరిగించి త్రాగించాలని 2,3సం.ల వయస్సుగల పిల్లలకు పూర్తి మాత్రను నీటిలో కరిగించి త్రాగించాలి. 3,19సం.ల వయస్సు గల పిల్లలకు పూర్తి మాత్రను మధ్యాహ్నం భోజనం చేసిన అరగంట తర్వాత చప్పరించేటట్లు చూడాలని తెలిపారు. రెండో త్రైమాసికంలో ఉన్న గర్భిణీ స్త్రీలకు అల్బెండజోల్ 400ఎంజీ ఇవ్వబడునని ఈ మేరకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ మాత్రను చప్పరించడం వలన ఎటువంటి దుష్పరిణామాలు కలుగచేయవని తెలిపారు. మాత్రను సాధ్యమైనంతవరకు అందరికి అందేటట్లు చేయడమైందని ఒకవేళ ఎవరైనా తప్పితే మాపప్ రౌండ్ 18న జరిగే కార్యక్రమంలో ఈ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, విశాఖపట్నం వారి ఆదేశాల మేరకు విద్యాశాఖ, మహిళ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, ఇతర శాఖల సహకారంతో నిర్వహించుచున్నారు. తదుపరి జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డా.సమత, సమన్వయకర్త, డా.పూర్ణేంద్రబాబు, బి.నాగేశ్వరరావు, డా.హీనా దీక్షిత్, కన్సల్టెంట్, శాంతి ప్రియ, మేనేజర్, సయ్యద్ బేగం, హెల్త్ ఎడ్యుకేటర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల పోలింగ్ సరళిపై మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆరా




అరకులోయ, మార్చి 13, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సోమవారం అరకులోయలో జరిగిన పోలింగ్ సరళని, పరిస్థితులను తెలుగుదేశం పార్టీ అరకులోయ ఇన్‌చార్జి, మాజీ మంత్రి కేదారి శ్రావణ్ కుమార్ ప్రత్యేకంగా తెలుసుకున్నారు. దీనిలో భాగంగా ఆరకువేలి మండల కేంద్రంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూత్‌లో జరుగుతున్న ఎన్నికల పరిస్థితులను, సరళిని అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీకి సంబంధించి అరకులోయలో జరిగిన పోలింగ్‌లో 76 శాతం పోలింగ్ జరిగిందని, ఓటు హక్కును వినియోగించుకున్న పట్టభద్రులందరికీ ఈ సందర్భంగా మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్ తమ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రస్తుతం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సెమీఫైనల్ లాంటివని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, తెలుగు యువత నాయకుడు కిల్లో శ్యామ్, అరకులోయ నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షులు రత్నరాజు, పెదలబుడు పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, చొంపి ఎంపీటీసీ బాలు, మాజీ వైస్ ఎంపీపీ పొద్దు ఆమ్మన్న, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజర్ కార్యదర్శి సాయిరాం, టీడిపి మహిళా అధ్యక్షురాలు బొరి బొరి లక్ష్మి, మండల ఉపాధ్యక్షురాలు ద్రౌపతి, టీడిపి సీనియర్ నాయకులు నాగరాజు, పాడి చందు, మండల ప్రధాన కార్యదర్శి కళావతి మహిళ కార్యదర్శి నూకరత్నం, ఆర్తి, యువత కార్యదర్శి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు వైసీపీ వెంటే.. సుధాకర్ గెలుపు తథ్యం

### శాసనసభ్యులు చెట్టి పాల్గుణ

అరకులోయ, మార్చి 13, ప్రభాతవార్త



పట్టభద్రులందరూ వైసిపి వెంటే ఉన్నారని, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసిపి బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపిస్తారని అరకులోయ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. సోమ వారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళని పరిశీలించిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసిపి బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపు తధ్యమన్నారు. సీతంరాజు సుధాకర్ గెలుపుతో పలు సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓట్లు వేసేందుకు వెయిట్ చేసిన ఓటర్లు

### 75.19% పోలైన ఓట్లు.. ఓటు వేసేందుకు ఆసక్తి చూపిన పట్టభద్రులు



గొలుగొండ, మార్చి 13 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గొలుగొండ మండల కేంద్రంలో బూత్ నెంబర్ 165లో పోలింగ్ సాయంత్రం వరకు జరిగాయి. ఓట్లు వేసేందుకు ఉదయం నుండే పట్టభద్రులు భారీగా తరలివచ్చారు. సాయంత్రం నాలుగు గంటలతో గడువు ముగిసినా అప్పటివరకు బూత్ వద్ద వేచి ఉన్న ఓటర్లకు స్లిప్‌లను అందజేశారు. అయితే ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అధికార ప్రతిపక్ష పార్టీలు ఓటర్లను కేంద్రానికి రప్పించడానికి సఫలమయ్యారు అనే చెప్పవచ్చు. వచ్చిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎంత టైం అయినా వేచి ఉండటం గమనార్హం. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎక్కువ పోలింగ్ నమోదవడంతో పార్టీలు చేసినా ప్రయత్నం ఫలించిందని చెప్పవచ్చు. ఓటు హక్కు వినియోగంలో కూడా విద్యావంతులు ఉత్సాహం చూపారు. అలాగే చివరి నిమిషంలో ఓటు హక్కు కోసం వచ్చిన వాటర్‌లు నాలుగు గంటల తర్వాత అనుమతించకపోవడంతో వైసిపి టిడిపి మధ్య కొంత వివాదం నెలకొంది. పోలీసులు ఏం చేసుకొని ఎస్.నారాయణరావు ఇరువర్గాలను బయటకు పంపించేశారు. ముందు మందకొడిగా ప్రారంభమైన ఓట్లు మధ్యాహ్నంకి 300కి కూడా చేరుకోలేదు. తదుపరి పోలింగ్ వేగం అందుకోవడంతో ఎన్నడూ లేని విధంగా 75.19% నమోదయ్యింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి వ్యవహార తీరుపై పట్టభద్రులు అసహనం వ్యక్తం చేశారు. ఆర్డీవో జయరాం, అడిషినల్ ఎస్పీ సత్యనారాయణ, సిఐ రమణయ్య, మాజీ మంత్రి అయ్యన్న, ఎమ్మెల్యే గణేష్ శిబిరాలను సందర్శించారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు .. 76 శాతం పోలింగ్ నమోదు



అరకులోయ, మార్చి 13, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సోమవారం అరకులోయలో జరిగిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాల్లో పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పట్టభద్రులు బారులు తీరారు. కాగా అరకులోయలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియగా, 76.19 శాతం పోలింగ్ నమోదయ్యింది. రెండు పోలింగ్ కేంద్రాల్లో 1819 మంది ఓటర్లు ఉండగా, వారిలో 1386 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అరకులోయలో ఏర్పాటు చేసిన 149 పోలింగ్ కేంద్రంలో 945 ఓటర్లకు గాను 745 మంది ఓటర్లు అలాగే 150 పోలింగ్ కేంద్రంలో 874 మంది ఓటర్లకు 641 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు విలేకరులు తెలియజేశారు. ఇదిలా ఉండగా అరకులోయలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జిడి బాబు నేతృతంలో అరకులోయ ఎస్సైలు సతీష్, కుమార్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడ ఇటువంటి అమాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అటు అధికారులు, ఇటు ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## 19న నర్సీపట్నంలో ఉచిత సంతాన సౌఫల్య శిబిరం

### శ్రీ లలిత మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ స్త్రీ వైద్య నిపుణులు డా.శ్రీదేవి



నర్సీపట్నం మార్చి 13 ప్రభాతవార్త

నర్సీపట్నం శ్రీలలిత మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వారి సౌజన్యంతో లండన్ ఐవిఎఫ్ సెంటర్ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో 19న శ్రీలలిత మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వద్ద ఉచిత సంతాన సౌఫల్య శిబిరం నిర్వహిస్తున్నామని ఆసుపత్రి ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డా.ఎ.శ్రీదేవి తెలిపారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లా డుతూ ఈ శిబిరంలో ఉచితంగా కన్సల్టేషన్, స్కానింగ్, కౌన్సి లింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ శిబిరానికి ఇన్ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ చంద్రా రెడ్డి సమక్షంలో ఈ శిబిరం నిర్వహిస్తామన్నారు. రిజిస్ట్రేషన్, ఎన్రోల్మెంట్ కొరకు 8978425444, 8978545444, 9618551521 కాల్ చేయాలని సూచించారు. కావున ఈ శిబిరాన్ని పిల్లలు లేని దంపతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నర్సీపట్నం పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత... చెదరగొట్టిన పోలీసులు



నర్సీపట్నం మార్చి 13 ప్రభాతవార్త

నర్సీపట్నంలో పోలింగ్ అనంతరం కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రధాన పార్టీల శ్రేణులు స్థానిక ఐదు రోడ్ల జంక్షన్లో ఒకరి మీద ఒకరు కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. దీంతో వెంటనే స్పందించిన పోలీసు బలగాలు ఇరు పార్టీ శ్రేణులను చెదరగొట్టారు. డీఎస్పీ ప్రవీణ్ కుమార్, సిఐ లక్ష్మి, ఎస్ఐ గోవిందరావు ఆధ్వర్యంలో పోలీస్ బలగాలు పార్టీ కార్యకర్తలకు నచ్చజెప్పి అక్కడి నుంచి పంపించేశారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్



నర్సీపట్నం మార్చి 13 ప్రభాతవార్త

నర్సీపట్నంలో ఎమ్మెల్సీ ఓటింగ్ నేపథ్యంలో మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఓటింగ్ శాతం బాగా పెరిగింది. మునిసిపల్ చైర్‌పర్సన్ ఆదిలక్ష్మి లైన్లో వేచి ఉండి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలి కేంద్రం బయట ఆమె మాట్లాడుతూ పట్టభద్రులు కచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. సాయంత్రం నాలుగు దాటినా భారీగా ఓటర్లు క్యూలైన్‌లో వేచి ఉన్నారు. ఈసారి కొత్తగా నమోదు అయిన ఓటర్లు భారీగా పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల టిడిపి శిబిరాన్ని సందర్శించిన మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం మార్చి 13 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నాతవరం మండలం నాతవరంలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో మాజీ మంత్రి పోలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఎమ్మెల్సీ ఎన్నికల శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ నాయకులు కార్యకర్తలు తోటి ఎన్నికల సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు తోటి అయ్యన్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు వేసే విధంగా చూడాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవి వరకు మొదట ప్రాధాన్యత ఓటు వేయించాలని నాయకులకు సూచించారు. ఆయనతోపాటు నాతవరం మండలం నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## నాతవరంలో పోలింగ్ కేంద్రాలను సందర్శించిన డి.ఎస్.పి కే.ప్రవీణ్ కుమార్



నర్సీపట్నం మార్చి 13 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నాతవరం మండల కేంద్రంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా నాతవరంలో పోలింగ్ కేంద్రాలను డి.ఎస్.పి కే.ప్రవీణ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా డిఎస్పి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ కేంద్రాల్లో ప్రశాంతంగా ఓటింగ్ జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు.

## ప్రశాంతంగా నర్సీపట్నంలో ఎమ్మెల్సీ ఎన్నికలు

నర్సీపట్నం మార్చి 13 ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లా నర్సీపట్నంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా సాగింది. నియోజకవర్గంలో నాలుగు మండలాల వారీగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ నాతవరం మండలంలో మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు గొలుగొండ మండలంలో పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పలువురు ఓటర్లు ఎండను సైతం లెక్కచేయకుండా భారీ క్యూలైన్‌లో నిలుచుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నాలుగు మండలాల్లో పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేయడం జరిగింది. చివరి నిమిషం వరకు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్ల ఆసక్తి కనబరిచారు. సాయంత్రం 4గంటల వరకు వేచి చూసిన అధికారులు అనంతనం పోలింగ్ కేంద్రాల గేట్లు మూసివేశారు. నర్సీపట్నంలో ఆర్డిఓ హెచ్.వి జయరాం ఓటర్ల కోసం చివరి క్షణం వరకు వేచి చూశారు. అనంతరం గేటు మూసివేసి లోపల ఉన్న ఓటర్లకు ఓటింగ్ సదుపాయం కల్పించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో కలెక్టర్ వైఫల్యం:అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం మార్చి 13 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో కలెక్టర్ మల్లికార్జున పూర్తిగా విఫలమయ్యారని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు సోమవారం నర్సీపట్నంలో విమర్శించారు. కనీస అనుభవం లేని ఉద్యోగులను ఎన్నికల సిబ్బందిగా నియమించారని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిని ఓడించడానికి ప్రభుత్వం కుట్ర చేసి ఓటింగ్ నెమ్మదిగా సాగేలా చేసిందని ఓటర్లకు పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేవని పేర్కొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years
మంగళవారం, 14 మార్చి 2023

## జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్.. జిల్లాలో 73.54 శాతం పోలింగ్



**పార్వతీపురం, మార్చి 13 ప్రభాతవార్త :** జిల్లాలో పట్టభద్రుల శాసన మండలి సభ్యుల ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ నేతృత్వంలో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు, సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత విస్తృతంగా పర్యవేక్షణ చేశారు. జిల్లా కలెక్టర్ సోమ వారం ఉదయం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నుండి జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎప్పటి కప్పుడు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. సెక్టార్ అధికారులు తమ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. మొదటి రెండు గంటల సమయం ఉదయం 10 గంటల నాటికి 9.94 శాతం, 12 గంటల నాటికి 23.67 శాతం, మధ్యాహ్నం ఒంటి గంట నాటికి 34.85 శాతం, 2 గంటల నాటికి 43.85 శాతం, 3 గంటల నాటికి 53.21 శాతం పోలింగ్ జరిగింది. చివరిగా 73.54 శాతం పోలింగ్ జరిగింది. 12,516 మంది పురుష ఓటర్లు, 6,002 మంది మహిళా ఓటర్లు వెరసి 18,520 మంది ఓటర్లకుగాను 13,619 మంది ఓటు హక్కును వినియోగించుకు న్నారు. ఇందులో 9,002 మంది పురుషులు, 4,617 మంది మహిళలు ఉన్నారు. మధ్యాహ్నం 3 గంటల తరువాత ఓటర్లు ఎక్కువగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలో 18,520 మంది ఓటర్లకు 24 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లా యంత్రాంగం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది. వివిధ వర్గాల పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకున్నారు.

### రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీల్లో

## సత్తాచాటిన జిల్లా క్రీడాకారులు


### – ఓవరల్ ఛాంపియన్ షిప్ ద్వితీయ స్థానం కైవసం



**విజయనగరం టౌన్, మార్చి13 (ప్రభాత వార్త) :** ఈ నెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు యలమంచిలి వైఎస్ఆర్ ఇండోర్ స్టేడియంలో మూడు రోజులు పాటు జరిగిన రాష్ట్ర టైక్వాండో పోటీల్లో విజయనగరం ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నట్లు విజయనగరం జిల్లా టైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గురాన అయ్యలు, సి.హెచ్.వేణుగోపాలరావు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గురాన అయ్యలు మాట్లాడుతూ జిల్లాకు ఐదు పసిడి, ఐదు రజిత, పదిహేడు కాంస్య పతకాలు సాధించార న్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తూ, బంగారు పతకాలు సాధించిన వారు ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు రాజస్తాన్‌లో జరగనున్న జాతీయ స్థాయి టైక్వాండో పోటీల్లో మంచి ప్రతిభను కనబరచి జిల్లాకు మంచి కీర్తి, ప్రతిష్టలు ఇనుమడింపజేయాలని కోరారు. ప్రధాన కార్యదర్శి సి.హెచ్. వేణుగోపాల్ మాట్లాడుతూ టైక్వాండో క్రీడాకారులకు విజయనగరం జిల్లా పెట్టింది పేరని, మంచి శిక్షణలో ఉన్న క్రీడాకారులు అహర్నిశలు శిక్షణ పొందుతూ టైక్వాండో క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో నూతన ఒరవడిని సృష్టించాలన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు క్రీడా సంఘాలు, క్రీడాభిమానులు అభినందనలు తెలిపారు.

## సీతంరాజు గెలుపు ఖాయం

### – ఎమ్మెల్యే కడుబండి, ఎమ్మెల్సీ ఇందుకూరి



**శృంగవరపుకోట, మార్చి 13 ప్రభాతవార్త :** వైసీపీ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపు ఖాయ మని ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజులు తెలిపారు. సోమవారం నిర్వహించిన ఉత్త రాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బాగంగా ఎస్ కోట,జామి, లకవరపుకోట మండలాల్లో వైసీపీపార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ శిబిరాలను ఎమ్మెల్యే కడుబండి, ఎమ్మెల్సీ రఘురాజులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లా డుతూ సీఎం జగన్ నాయకత్వంలో రాష్ట్రంలో అన్ని విధాలుగా అభివృద్ధి, సంక్షేమం జరిగిందని అదేవిధంగా ఉత్తరాంధ్ర అభివృద్ధికి సీఎం జగన్ ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని తెలిపారు.రానున్న రోజుల్లో ఉత్తరాంధ్రంలోని విశాఖ రాష్ట్రంలోనే కేంద్ర బిందువుగా మారుతుందన్నారు. ఇక త్వరలోనే విశాఖ కేంద్రలో చాలా పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని అందుకు సంబంధించి ఇటీవలే విశాఖలో జరిగిన ఇన్వెస్టర్ల సమ్మిట్ లో ఒప్పందాలు కుదుర్చుకున్నారని వారు తెలిపారు.అభివృద్ధి, సంక్షేమం ఒక్క సీఎం జగన్ తోనే సాధ్యమన్నారు. జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రుల ఓటర్ల అందరూ వైసీపీ పార్టీకే మద్దతు పలికేరని వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపు ఖాయమని అత్యధిక మెజార్టీతో సీతంరాజు గెలుస్తారని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కొప్పలవెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలనాయుడుబాబు,ఎంపీపీలు ఎస్.సోమేశ్వర రావు, గేదల శ్రీనువాసరావు, వైస్ఎంపీపీలు సుధారాజు, వెంకటరమణ, రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడరాంబాబు,రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ సత్యారావు,డిసిసిబి డైరెక్టర్ పి.సంజీవరావు, వైసీపీ నేతలు గొర్లె రవికుమార్, కురాకుల సూరితాత, గుమ్మడి సత్యనారాయణ,ఇందుకూరి రామరాజు (బుల్లిబాబు), పలువురు సర్పంచ్, ఎంపీటీసీలు, వార్డమెంబర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు



**కొత్తవలస, మార్చి 13 ప్రభాతవార్త :** మండలంలో కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య ఎమ్మెల్సీ ఎన్నికలు తహాశీల్దార్ ప్రసాదరావు ఆధ్వర్యంలో కొత్తవలస జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలలో రెవిన్యూ పోలీస్‌శాఖ పంచాయతీరాజ్ ఆరోగ్యశాఖ 200 మంది సిబ్బంది అధికారులతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు మధ్య 37 మంది ఎమ్మెల్సీ అభ్యర్థుల భవిష్యత్తు నిర్వహించే ఎన్నిక ప్రశాంతంగా నిర్వహించారు ఉదయం 8గంటలకే పోలింగ్ కేంద్రాలకు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రజలు భారీగా తరలి రాగా పోలింగ్ కేంద్రం 145లో మందకొడిగా పోలింగ్ నమోదు కావడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అదనపు సిబ్బందిని కేటాయించారు పోలింగ్ మొదలైన రెండు గంటల్లో 12 శాతం ఓట్లు మాత్రమే నమోదు కాగా మధ్యాహ్నం 12 గంటల సమయానికి 28 శాతం నమోదు కాగా మధ్యహ్నం ఒంటిగంట సమయానికి వేగం పంచుకొని 55 శాతానికి పెరిగిందని ఎన్నికల పూర్తయ్య సమయానికి 60 శాతం వరకు ఓటింగ్ నమోదు కావచ్చునని కొత్తవలస తహాశీల్దార్ తెలిపారు కానీ ఎన్నిక ఇంకా ఆసేపట్లో ముగుస్తుందనగా పోలింగ్ కేంద్రానికి ఎమ్మెల్యే కడవండి శ్రీనివాసరావు కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు చేరుకున్నారన్న సమాచారం తెలుసుకున్న టీడీపీ శ్రేణులు కూడా పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకోవడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. సీఐ బాల సూర్యరావు ఇరువర్గాల వారికి నచ్చజెప్పి పంపించడంతో సమస్య పరిష్కారమైంది.

## వాహనాలు తనిఖీ చేసిన రవాణా శాఖాధికారులు



**కురుపాం, మార్చి 13 ప్రభాతవార్త :** కురుపాంలో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టిన రవాణా శాఖ అధికారులు రోడ్ టాక్స్ కట్టని వాహనాలు తనిఖీ లో దొరికితే 200 పెనల్టితో జరిమాన విధించడం జరుగుతుందని ఆర్.టి.ఓ మల్లికార్జునరెడ్డి తెలిపారు. జిల్లాలో సోమ వారం కురుపాం, చినమెరంగి, గుమ్మ లక్ష్మీపురం మండలాల్లో విస్తృతంగా తనిఖీలు చేసినట్లు తెలిపారు. అలాగే హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లు అన్ని వాహనాలకు తప్పనిసరిగా వుండాలని వాహనదారులకు సూచించారు. ఆటోలో పరిమితికి మించి ప్యాసింజర్స్ వెల్లినట్లైతే అటువంటి వాహనలపై కేసులు నమోదు చేయడం జరిగింది. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు శేసికూమర్, రమేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## మెరకముడిదాంలో ప్రశాంతంగా పోలింగ్



**మెరకముడిదాం, మార్చి 13 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మెరకముడిదాంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండల పోలింగ్ కేంద్రంలో 989 ఓట్లుకు గాను 846 ఓట్లు పోలయ్యాయి. బుదరాయవలస ఎస్.ఐ నవీన్ పడాల్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తును పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రం వద్ద ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శిబిరాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావుతో పాటు రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు పర్యవేక్షించారు.

## ప్రశాంతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు



**సాలూరు, మార్చి 13 ప్రభాతవార్త :** సాలూరు పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా పట్టభద్రుల తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం ఉదయం 8 గంటల సమయానికి ఓటింగ్ ప్రారంభం కాగా పట్టణ,మండల పట్టభద్రుల ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓట్లు వేశారు. పోలీస్ అధికారులు 144 సెక్షన్ విధించగా పార్వతీపురం దిశ డిఎస్పీ హర్షిత్‌చంద్ర ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించారు. అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీ సుకోవడంతో ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగింది. అలాగే సాలూరు పట్టణ, మండలం పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లు 2191 కాగా సాయంత్రం సమయానికి 1562 పట్టభద్రుల ఓట్లు వినియోగించుకున్నారని సుమారు 71 శాతం ఓటింగ్ జరిగినట్లు రెవెన్యూ శాఖ అధికారులు ప్రకటించారు.

**ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు వేసిన డిప్యూటీ సీఎం :**

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రానికి వైకాపా నాయకులు, కార్యకర్తలతో డిప్యూటీ సీ ఎం పీడిక. రాజన్నదొర మధ్యాహ్నం చేరుకుని తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైఎస్ఆర్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగపండు అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్, దండి శ్రీనువాసరావు పాల్గొన్నారు.

## మదనాపురంలో పెద్దపులి కలకలం

### – అప్రమత్తమైన అటవీ శాఖ సిబ్బంది



**గంట్యాడ, మార్చి 13 ప్రభాతవార్త :** మండలంలోని మదనాపురం గ్రామ శివారులో గేద దూడపై పులి దాడి చేసి హతమార్చింది. సోమవారం ఈ విషయం వెలుగు చూసింది. పులి దాడిలో గ్రామానికి చెందిన వర్రి శ్రీను అనే రైతుకు చెందిన దూడ హతమైంది. దూడ పడి ఉన్న ప్రదేశంలో పులి పాదముద్రలుగా అనుమానించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ మేరకు అటవీశాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పులి పాదముద్రలుగా నిర్ధారించారు. పులి దాడి కారణంగానే దూడమృతి చెందినట్లు నిర్ధారించారు. అటవీ శాఖ ఇరువైపులా ఉన్న గ్రామాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అడవికి వెళ్లవద్దని ప్రజలను అప్రమత్తం చేశారు.

## అన్ని చోట్ల ప్రశాంతంగా ఎన్నికలు : జేసీ



**బొబ్బిలి,మార్చి 13 ప్రభాతవార్త :** డివిజన్ పరిధిలో అన్ని చోట్ల ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ స్థానిక ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఆర్‌డిఓ శేషశైలజకు తగు సూచనలు చేశారు. జిల్లా మొత్తం ప్రశాంతంగా ఓట్లు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఎక్కడ ఏవిధమైన ఆవాంచనీయ సంఘటనలు చోటు చేసుకొలేదని అన్నారు. ఆర్‌డిఓ శేషశైలజ తమ ఓటు హాక్కు స్థానిక రాజాకళాశాల పోలింగ్ కేంద్రంలో తమ ఓటును వినియోగించు కున్నారు. ఆరు పోలింగ్ భూతల్లో రెండు గంటలకు 2301 ఓట్లు నమోదయ్యాయి. 50.72 శాతం నమోదు చేసారు. 3గంటలకు నియోజకర్గంలో 6769ఓటర్లు ఉండగా 4201 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. 62శాతం ఓట్లు పోలయ్యాయి. బొబ్బిలి 4536 ఓట్లుకు 3234 ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ కేంద్రాలు ముగింపు సమయానికి నియోజకవర్గంలో 73.85శాతం ఓట్లు పోలయ్యాయి. ఎక్కవ ఓటర్లు పిడిఎఫ్ అభ్యర్థికి ఓట్లు వేసినట్లు తెలుస్తోంది. గడువు ముగిసేలోగా జనాలు క్యూలో నిలుబడటంతో అదనపు సమయం కేటాయించారు. ఈకార్యక్రమంలో ఆర్‌డిఓ శేషశైలజ , తహాశీల్దార్ జోగారావు, జోనల్‌అధికారి ఉమాశంర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## పాచిపెంటలో 76.42 శాతం పోలింగ్



**పాచిపెంట, మార్చి 13 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పాచిపెంట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోమ వారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల, జోనల్ అధికారి సత్యంనాయుడు సోమ వారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తహాశీల్దార్ శేఖర్‌తో ఎన్నికల వివరాలు అడిగి తెలుసుకున్నారు. చివరి సమయానికి 76.42 శాతం పోలింగ్ అయినట్లు ఎన్నికల జోనల్ అధికారి సత్యం నాయుడు తెలిపారు. 92 బూత్‌లో 386 ఓట్లుకి 295 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం.. 81 శాతం ఓటింగ్



**మక్కువ, మార్చి 13 ప్రభాతవార్త :** సోమవారం నాడు జరిగిన పట్టబద్రుల ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రక్రియ పోలింగ్ కేంద్రం 81లో ప్రశాంతంగా సాగింది మొత్తం 716 ఓట్లు ఉండగా 539 ఓట్లు పట్టభద్రులు వేయడం జరిగింది. పురుషులు 370 మంది మహిళలు 169 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పార్వతీపురం మన్యం ఆర్డీవో కె.హేమలత పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. తహశీల్దార్ ఎ.సూర్యనారాయణను ఎంపీడీవో దేవకుమార్‌ను సిఐ ధనుంజయరావు ఎస్ఐ పైడిరాజును వివరాలు అడిగి తెలుసుకున్నారు. 144 సెక్షన్ అమలు గురించి పోలీసు శాఖను అడిగి తెలుసుకున్నారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని పోలీస్ శాఖ ఆర్డిఓకి వివరించారు.

## వేపాడలో 70.81 శాతం పోలింగ్



**వేపాడ, మార్చి 13 ప్రభాతవార్త :** వేపాడ మండలంలో సోమవారం నిర్వహించిన ఎమ్మెల్సీ పోలింగ్లో 70.81 శాతం మంది పట్టబద్రులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు .1319 మంది ఓటర్లకు గాను 934 మంది వోటర్లు ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకున్నారు. గతంలో కంటే ఈ విడతలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లందరూ ప్రత్యేకమైన శ్రద్ధ చూపించడంతో సమయం దాటిన తర్వాత కూడా 197 మంది ఓటర్లు బారులు తీరి వరుసలో నిలబడడంతో వారికి ప్రత్యేక స్లిప్పులు ఎన్నికల సిబ్బంది పంపిణీ చేయడంతో వారంతా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో వల్లంపూడి ఎస్.ఐ కె.రాజేష్ పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు నిర్వహించడంతో ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ మధుసూదన్‌రావు, తహాశీల్దార్ కృష్ణంరాజు ,సిఎస్డిటి రామకృష్ణ, హెచ్ డి టి సన్యాసినాయుడు, పెట్రోలింగ్ డి.ఎస్.పి.ఎల్ మోహన్ రావు పోలింగ్ సరళిని పర్యవేక్షించారు.

## ఉత్తరాంధ్రలో విజయనగరమే నెం.1

### – జిల్లాలో అత్యధికంగా 74.98 శాతం ఎమ్మెల్సీ పోలింగ్ నమోదు
### – యంత్రాంగం సమష్టి కృషికి నిదర్శనమన్న కలెక్టర్ ఎ.సూర్యకుమారి
### – ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ



**విజయనగరం, మార్చి 13 (ప్రభాత వార్త) :** ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 వరకు సాగింది. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 72 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం నుంచి పోలింగ్ ముగిసే వరకు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు ఆసక్తి కనబరిచారు. దీనికి తగ్గ ఏర్పాట్లను సంపూర్ణ స్థాయిలో జిల్లా యంత్రాంగం చేసింది. సోమవారం జిల్లాలో జరిగిన ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రక్రియ చాలా సజావుగా జరిగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఇటు రెవెన్యూ అధికారులు, అటు పోలీసు అధికారులు పూర్తి స్థాయి పర్యవేక్షణ వహించడంతో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఇదిలా ఉండగా సోమవారం జరిగిన ఓటింగ్ ప్రక్రియలో విజయనగరం జిల్లాలో 74.98 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఉత్తరాంధ్ర జిల్లాల్లోనే అత్యధికంగా పోలింగ్ శాతం నమోదవ్వడం విశేషమని, ఇది జిల్లా యంత్రాంగం చేసిన కృషికి నిదర్శనమని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది చేసిన కృషి వల్లే ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల్లో విజయనగరం జిల్లా పోలింగ్ విషయంలో ప్రథమ స్థానంలో నిలిచిందని ఉద్ఘాటించారు. జిల్లాలో 58,502 మంది ఓటర్లు ఉండగా 43,862 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని వివరించారు. వారిలో పురుషులు 29,162, మహిళలు 14,700 మంది ఉన్నారని పేర్కొన్నారు.

**పోలింగ్ సరళి ఇలా కొనసాగింది :**

ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం వరకు సాగిన ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రక్రియలో అత్యధికంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం భోజన సమయం వరకు 53 శాతం పోలింగ్ నమోదు అవ్వగా సాయంత్రానికి మొత్తం 74.98 శాతానికి చేరుకుంది. జిల్లాలో భోగాపురం మండలంలో అత్యధికంగా 90.45 శాతం పోలింగ్ నమోదయ్యింది. ఓవరాల్ శాతం పరంగా చూస్తే విజయనగరంలో 67.25 శాతం పోలింగ్ నమోదు అయినప్పటికీ అత్యధిక మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. విజయనగరం పరిధిలో 17,399 మంది ఓటర్లు ఉండగా 11,700 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించిన కలెక్టర్ :**

జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి సోమవారం జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ప్రక్రియను కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షించారు. ఎప్పటికప్పుడు తాజా సూచనలు చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందీ కలకగకుండా పోలింగ్ ప్రక్రియ వేగవంతంగా జరిగేలా అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేశారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన మానిటర్ ద్వారా పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అక్కడ పరిస్థితులకు అనుగుణంగా అధికారులకు సూచనలు చేశారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఆమెతో పాటు డీఆర్వో ఎం.గణపతిరావు, జిల్లా పరిషత్ సీఈవో అశోక్ కుమార్, ప్రత్యేక ఉప కలెక్టర్లు, జోనల్ అధికారులు తదితరులు ఉన్నారు.

## అరుదైన ఏబి నెగిటివ్ గ్రూప్ రక్తదానం



**విజయనగరం, మార్చి 13 ప్రభాతవార్త :** అత్యవసర పరిస్థితుల్లో పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో యాక్సిడెంట్ అయిన వ్యక్తికి ఏబి నెగిటివ్ రక్తం అవసరమైన నేపథ్యంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ బ్లడ్ బ్యాంక్ వాట్సప్ గ్రూప్‌లో వచ్చిన మెసేజ్ ఆధారంగా , సంబంధిత వ్యక్తులకి విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్ ఇల్తామాష్ వివరాలు తెలుసుకొని వెంటనే ఫౌండేషన్ సభ్యులు స్పందించి కోట జంక్షన్ వద్ద గల విజయ బ్లడ్ బ్యాంక్‌కు రక్తదాతను పిలిపించి ఏబి నెగిటివ్ రక్తాన్ని కుటుంబ సభ్యులు అందజేశారు. కుటుంబ సభ్యులు చేసిన మేలు మర్చిపోలేనిదనిదంటూ విజయనగరం యూత్ ఫౌండేషన్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్ ఇల్తమాష్, సభ్యులు అశోక్, సాయి, రాయల్ క్యాబ్స్ శరత్, రాము, విజయ్, విజయ బ్లడ్ బ్యాంక్ స్టాఫ్ పాల్గొన్నారు.

## డీవార్మింగ్ డేను విజయవంతం చేయండి



**పార్వతీపురం/వీరఘట్టం, మార్చి13 (ప్రభాత వార్త) :** ఈ నెల 14వ తేదీన పార్వతీపురం మన్యం జిల్లాలోని పాలకొండ నియోజక వర్గంలోని వీరఘట్టం, పాలకొండ, సీతం పేట, భామిని మండలాల్లో నులిపురుగుల నివారణ దినోత్సవం (డీవార్మింగ్ డే) సందర్భంగా అల్బెండజోల్ మాత్రలు పంపిణీకి సిద్ధం చేశామని, దీన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి బి.జగన్నాధరావు కోరారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్న పిల్లలకుకూడా ఈ మాత్రలను పంపిణీ చేస్తామన్నారు. ఈ నాలుగు మండలాల్లో 1 నుంచి 19 సంత్సరాలలోపు ఉన్న 51,776 మందికి ఈ మాత్రలను అందజేయడం జరుగుతుందన్నారు. 5వ నెల నిండిన గర్భిణీ స్త్రీలకు కూడా ఈ మాత్రలను పంపిణీ చేయాలని తమ సిబ్బందిని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 14న ఎవరైనా మిస్ అయినా అటువంటి వారిని గుర్తించి మరలా 18వ తేదీన మాత్రలను అందించడం జరుగుతుందన్నారు. డిఎంఅండ్‌హెచ్‌ఓతో పాటు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పి.ఉమామహేశ్వరి, హెల్త్ ఎడ్యుకేటర్, కె.ఆదిలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మండలంలో 81.22 శాతం పోలింగ్



**గరివిడి, మార్చి 13 ప్రభాతవార్త :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సోమవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసు కోలేదు. పోలీసులు గట్టి భద్రత నడుమ బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలో 81.22 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో 1683 పట్టభద్రుల ఓట్లు ఉండగా సోమవారం జరిగిన పోలింగ్‌లో 1367 ఓట్లు పోలయ్యాయి. 106 బూత్‌లో 698 (780), 105 బూత్‌లో 669 (899) ఓట్లు పోలయ్యాయి. కొండపాలెం ఉన్నత పాఠశాలలో జరిగిన పోలింగ్ ప్రశాతంగా జరగడంతో అధికారులు, పోలీసులు, ఎన్నికల అధికార, సిబ్బంది ఊపిరిపీల్చుకున్నారు. కొండపాలెంలో జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు ఓటు హక్కు వినియోగించుకున్నారు. వైకాపా, తెలుగుదేశం, పిడిఎఫ్ నాయకులు తమకు మద్దతు అభ్యర్థులకు ఓటు వేయాలని ఓటర్లకు పోలింగ్ కేంద్రానికి దూరంగా ఓట్ల అభ్యర్థించారు. తహశీల్దార్ టి.గోవింద్ ఇతర ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో ఎన్నికలు సజావుగా జరిగాయి.

## పట్టభద్రులందరూ చిరంజీవి వైపే

### – మాజీ ఎమ్మెల్యే కోళ్ల



శృంగవరపుకోట, మార్చి 13 ప్రభాతవార్త :

పట్టభద్రులందరూ వేపాడ చిరంజీవి వైపే ఉన్నారని ఎమ్మెల్సీగా చిరంజీవి అఖండ మెజార్టీతో విజయం సాధిస్తారని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు. సోమవారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎస్ కోటలో టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ శిబిరాలను మాజీ ఎమ్మెల్యే కోళ్ల పరిశీలించారు. ఈసందర్భంగా వేపాడ చిరంజీవికి ఓటువేసి గెలిపించాలని ఆమె ఓటర్లును అభ్యర్థించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంపై నిరుద్యోగ యువత, ఉద్యోగులు నుంచి తీవ్ర వ్యతిరేకత ఉందని జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసీపీపార్టీకి ఘోర పరాజయం తప్పదని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని ఇక సంక్షేమం విషయానికొస్తే ఆపార్టీ శ్రేణులుకే సంక్షేమం తప్పా పేదలకు సంక్షేమం జరగడం లేదన్నారు. ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందక నానా అవస్థలు పడుతున్నారని, యువత విషయానికొస్తే ఉద్యోగవకాశాలు లేక నిరుద్యోగంతో నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసీపీ పార్టీ దొంగ ఓట్లును సృష్టించి అక్రమాలకు పాల్పడిందన్నారు. ఇలా అన్ని రకాలుగా వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తుందని ఆమె ఆరోపించారు. రాష్ట్ర భవిష్యత్తు ఒక్క టీడీపీ పార్టీ తోనే జరుగుతుందని తెలిపారు. ఇక జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులందరూ టీడీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి వైపే ఉన్నారని అఖండ మెజార్టీతో చిరంజీవి గెలుస్తారని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ రమణాజీ, టీడీపీ నేతలు ఇందుకూరి శ్రీనువాసరాజు, ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్.కిరణ్, మల్లేశ్వరరావు, తెలుగు యువత, తెలుగు మహిళ, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



సంతకవిటి, మార్చి 13 ప్రభాతవార్త :

మండలంలో సోమవారం జరిగిన పట్టుబద్ధుల ఎమ్మెల్సీ ఎన్నికలు చెదుర మధుర ఘటనల మధ్య ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో 1249 మంది ఓటర్లు ఉండగా 901 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం పదిన్నర గంటల ప్రాంతంలో ఐటీడీపీ కోఆర్డినేటర్ రామారావు వైఎస్ఆర్‌సీపీ సర్పంచ్ మధ్య స్వల్ప వివాదం చోటుచేసుకుంది. అనంతరం పోలింగ్ కేంద్రాల వద్ద వైఎస్సార్‌సిపికి చెందిన ఇద్దరు వాటర్ బాటిల్ మూడు గంటల ప్రాంతంలో పంపిణీ చేస్తుండగా ఈ ఘటన చోటు చేసుకోవడంతో పోలీసులు జోక్యంతో సర్దుమణిగింది. ఈ ఘటన అనంతరం పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. నాలుగు గంటలకు ముగించాల్సిన ఓటింగ్ ప్రక్రియ ఓటర్లు బారులు తీయడంతో ఆరు గంటల 30 నిమిషాలకు వరకు ఓటింగ్ ప్రక్రియ జరిగింది రాజాం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కొండ్రు మురళీ మోహన్, రాష్ట్ర తూర్పు ఆపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గట్టి భాను, శ్రీకాకుళం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిరిపురం జగన్ మోహన్‌రావు, వివిధ శాఖ అధికారులు, రాజాం రూరల్ సీఐ సంతకవిటి ఎస్ఐ జనార్దన్‌రావు తహశీల్దార్ సులోచనరాణి, ఎంపీడీవో రఘునాథచారి, డీటీ రంజిత్ కుమార్ తదితరులు ఎన్నికల పర్యవేక్షణ చేశారు భారీ స్థాయిలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు




శృంగవరపుకోట, మార్చి 13 ప్రభాతవార్త :

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కార్యక్రమం ఎస్.కోటలో సోమవారం ప్రశాంతంగా ముగిసింది. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం నాలుగు ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం 2,524 మంది పట్టభద్రులు ఓటును నమోదు చేసుకోగా ఇందులో 1989మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక ఓటు హక్కును వినియోగించుకున్నవారిలో పురుషుల ఓటర్లు 1314, మహిళల ఓటర్లు675 మంది ఉన్నారు. మిగతా 535మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోలేదు. మొత్తం 78% శాతం పోలింగ్ నమొదు జరిగిందని ఎన్నికల అధికారులు తెలిపారు. ఇక పోలింగ్ కేంద్రాలను ఎన్నికల పరిశీలకులు ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, తహశీల్దార్ శ్రీనువాసరావులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. అలాగే పోలింగ్ కేంద్రాలు వద్ద సిఐ సింహాద్రినాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐ తారకేశ్వరరావు పర్యవేక్షణలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇక పోలింగ్ కేంద్రాలు వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. దీంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. ఎస్.కోటలో ఓటు హక్కు వినియోగించుకున్నవారిలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, రాష్ట్ర జీసీసీ సంస్థ చైర్మన్ శోభా స్వాతిరాణిలు ఉన్నారు.

## అగ్నిప్రమాద బాదిత కుటుంబానికి సహాయం



కొత్తవలస, మార్చి 13 ప్రభాతవార్త :

మండలంలో కంటకాపల్లి పంచాయితీ శివారు సాంబయ్యపాలెం గ్రామానికి చెందిన సత్తిబాబు ఇల్లు విద్యుత్ షార్ట్ ఆయి ఇంట్లో ఉన్న సామాగ్రి మంటల్లో కాలిపోవడం జరిగింది. ఆ కుటుంబానికి కంటకాపలి సర్పంచ్ మదినట్ లక్ష్మి, అప్పల రమణ రెండు వేల రూపాయలు 5 కేజీల బియ్యం ఇచ్చి పరామర్శించారు. ఆ కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకుంటామని తెలిపారు. పి.ఎస్.ఎన్.పాత్రుడు వెయ్యి రూపాయలు, 10 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.శ్రీనివాసరావు, పి.రాజేష్, ఎల్.ఎస్.పాత్రుడు, పి.నాగేశ్వర రావు, పి.అప్పలరాజు, ఎల్.త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రేగిడిలో 76.66 శాతం పోలింగ్



రేగిడి, మార్చి 13 ప్రభాతవార్త :

మండలంలోని ఉంగరాడమెట్ట సమీపంలో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకల పాఠశాలలో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. గురుకుల పాఠశాలలో నిర్వహించిన రెండు పోలింగ్ కేంద్రాల్లో 1410 ఓట్లు ఉండగా 1081 ఓట్లతో 76.66 శాతం పోలైనట్లు పీఓలు ప్రభాకర్, రవీంద్రలు తెలిపారు. ఎస్‌డిసి నూకరాజు, ఎపిఓ టి.కళ్యాణ్‌చక్రవర్తిలు పర్యవేక్షణలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఈ.శ్రీనివాస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఓటింగ్‌లో చురుగ్గా పాల్గొన్న ఓటర్లు



గరుగుబిల్లి, మార్చి 13 ప్రభాతవార్త :

గరుగుబిల్లి మండల కేంద్రంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రం నెం.74గా ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్ కేంద్రంలో మొత్తం 723 ఓట్లు పోలవ్వాల్సి ఉంది. పిఒ, ఎపిఒ, ఒపిఒ-2 నలుగురు సిబ్బందితో పార్టీ ఎన్నికల ఏజెంట్లతో ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్ నిర్వహించారు. మొత్తం 723 ఓట్లుకుగాను, 530 ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ కేంద్రాన్ని, ఓటర్ల సరళి, క్యూలో ఉన్న ఓటర్లును పార్వతీపురం రెవెన్యూడివిజనల్ అధికారిణి కె.హేమలత పరిశీలించారు. దొంగ ఓట్లు పడకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచనలు ఇచ్చారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గంనకు 37 మంది పోటీ పడినందుకు బ్యాలెట్ నమూనా పెద్దసైజ్‌లో ఉండటమే ఓటర్లకు చాలా ఇబ్బంది కలిగించింది. ఎన్నిక ప్రస్తుత అధికార పార్టీ వైసీపీకి వ్యతిరేకంగా పడిన్నట్లు ఓటర్ల అంచనా. యువతకు ఎక్కువ ప్రాధాన్యత కల్పించి చురుకుగా పోలింగ్‌లో ఓటర్లు పాల్గొన్నారు. పోలింగ్ కేంద్రంలో మండల తహశీల్దార్ అజూరఫీజాన్, ఎస్ఐ ఎం.రాజేష్, పోలీస్, రెవెన్యూ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గజపతినగరంలో 83.42 శాతం పోలింగ్

### – పోలింగ్ తీరును పరిశీలించిన జేసీ అశోక్



గజపతినగరం, మార్చి 13 ప్రభాతవార్త :

ఉత్తరాంధ్ర పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గజపతినగరం మండలంలో సోమవారం ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ ఆద్యంతం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ముగియడంతో ఎన్నికల అధికారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. మండలం మొత్తం 1641 ఓట్లు గాను, 1368 ఓట్లు పోలయ్యాయి. రెండు బూతుల్లో పోలింగ్ జరగగా 99 బూతు లో 805 ఓట్లు గాను 703, 100 నెంబర్ బూతు లో 836 ఓట్లకు గాను 665 పోలయ్యాయి. మొత్తం 83.42% ఓట్లు నమోదైనట్లు అధికారులు ధ్రువీకరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు ఏర్పాటుచేసిన సౌకర్యాలను తాసిల్దార్ అరుణ కుమారిని అడిగి తెలుసుకున్నారు. ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు మందకొడిగా సాగిన పోలింగ్ తర్వాత ఊపందుకుంది. మధ్యాహ్నం రెండు గంటలకి 60 శాతం పోలింగ్ పూర్తయింది. మధ్యాహ్నం మూడు గంటల వరకు ఓటర్లు క్యూ లైన్ లో బారులు తీరారు .ఆ తర్వాత ఓటర్లు ఒక్కొక్కరుగా వచ్చి ఓటు వేసుకున్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. అప్పలనాయుడు, ఎస్ఐ సి.హెచ్.గంగరాజు పోలింగ్ చివరి వరకు పర్యవేక్షణ చేపట్టారు.

## ప్రశాంతంగా పోలింగ్.. 80 శాతం నమోదు



కురుపాం, మార్చి 13 ప్రభాతవార్త :

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కురుపాం నియోజకవర్గంలో ఐదు మండలాల్లో 80 శాతం ఓట్లు పోలింగ్ జరిగింది. సోమవారం జరిగిన ఈ ఎన్నికల్లో జియ్యమ్మవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి తన ఓటును వినియోగించుకున్నారు. పలు సంఘాల నాయకులు తమ, తమ మండలాల్లో తమ ఓట్లను వినియో గించుకున్నారు. కురుపాం నియోజక వర్గంలో చివరగా పోలింగ్ వివరాలిలా ఉన్నాయి. 350 మొత్తం ఓట్లకుగాను 2534 ఓట్లు పోల య్యాయి. కురుపాంలో 86.42 శాతం, జియ్యమ్మవలసలో 83 శాతం, గరుగుబిల్లిలో 73.16 శాతం, గుమ్మలక్ష్మీపురంలో 89.3 శాతం, కొమరాడలో 73.56శాతం ఓట్లు పోలయ్యాయి.

## గంట్యాడలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

### – గణనీయంగా 80 శాతం పోలింగ్



గంట్యాడ, మార్చి 13 ప్రభాతవార్త :

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గంట్యాడలో ప్రశాంతంగా ముగిసింది. ఈ పోలింగ్ కేంద్రంలో మూడు బూతులకు సంబంధించి 2054 ఓట్లు ఉండగా గణనీయంగా 1654 ఓట్లు పోలయ్యాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు పట్టభద్రులు క్యూ కట్టారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎస్ఐ కిరణ్ కుమార్ నాయుడు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే కొండపల్లి అప్పలనాయుడు తమ ఓటు హక్కును తన స్వగ్రామంలో వినియోగించుకున్నారు. డి.ఎస్.పి శ్రీనివాసరావు పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం నాలుగు గంటలకు ప్రశాంతంగా ముగిసింది.

## పోలింగ్ కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు

### – డిఎం అండ్ హెచ్‌ఓ



వీరఘట్టం, మార్చి 13 ప్రభాతవార్త :

పార్వతీపురం మన్యం జిల్లాలో సోమవారం జరిగిన పట్టభద్రుల నియోజక వర్గ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద 24 మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారి బగాది జగన్నాథరావు తెలిపారు. వీరఘట్టం ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ఆకస్మికంగా సందర్శించారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున వడదెబ్బకు గురి కాకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లును సిద్ధం చేశామన్నారు. అన్ని రకాల మందులను కూడా శిబిరాల వద్ద ఏర్పాటు చేశామన్నారు. ఇందుకు తగిన ఆరోగ్య సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచామన్నారు. పార్వతీపురంలో ఆరు పోలింగ్ కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు నిర్వహించగా సాలూరులో 3, పాలకొండలో 2, సీతంపేట, వీరఘట్టం, జయ్యమ్మవలస, మక్కువ, కోతురాడ తదితర చోట్ల ఈ వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఎండలో తీవ్రంగా ఉండడం వలన ఇమ్యూనైజేషన్ ప్రక్రియను కూడా తల్లులకి, పిల్లలకి ఉదయాన్నే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఉదయం 11 నుంచి 3 గంటల వరకు ఎండలో తిరగవద్దని, అత్యవసరమైతే గొడుగును తీసుకువెళ్లాలని, ఎక్కువగా నీరు తాగాలని సూచించారు.

## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జేసీ



రామభద్రపురం, మార్చి 13 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అంతటా ఎమ్మెల్సీ ఎన్నిక జరిగిందన్నారు. ఓటింగ్ పోలింగ్ శాతం 70 శాతం పోలయ్యాయి. 16వ తేదీన ఓట్లు లెక్కింపు జగనున్నాయన్నారు. డిఎస్పీ బి.మోహనరావు, కేంద్రాన్ని సందర్శించి వీరితో పాటు ఎస్.ఐ బి.సురేంద్ర నాయుడు, తహశీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## ఓటింగ్ కోసం బార్లు తీరిన ఓటర్లు



సీతంపేట, మార్చి 13 ప్రభాతవార్త :

పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలు సీతంపేట ఏజెన్సిలో ప్రశాంతంగా ముగిశాయి. సోమవారం మండల కేంద్రం సీతంపేటలో గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఎంఎల్‌సి ఎన్నికలు జరిగాయి. మండలంలో మొత్తంగా 868 ఓట్లు వుండగా సోమవారం సాయంత్రానికి 754 ఓట్లు నమోదయ్యాయి. గతంలో ఏనాడూ ఇంత మొత్తంలో ఎంఎల్‌సి ఎన్నికలకు ఓటింగ్ శాతం పెరగలేదని పలువురు చర్చించుకుంటున్నారు. మొత్తం మీద ఓటింగ్ సరలి చూస్తే సీతంపేట మండలానికి సంబంధించి 87 శాతం నమోదైనట్టు ఎన్నికల ప్రత్యేకాధికారి తహశిల్దార్ నరసింహమూర్తి తెలిపారు. ఎన్నికల ప్రక్రియను సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్, ఎంపిడిఒ గీతాంజలిలు కేంద్రాలను పర్యవేక్షించారు.

## రాజాంలో 76.82 శాతం పోలింగ్ నమోదు



రాజాం, మార్చి 13 ప్రభాతవార్త :

మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఉదయం నుంచి ఓటర్లు బారులు తీరారు. మొత్తం ఓట్లు 3,200 ఉండగా 2,320 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం పోలింగ్ శాతం 76.82 నమోదైంది. సాధారణ ఎన్నికలు ఏ విధంగా జరుగుతాయో అంతకుమించి ఈ ఎన్నికలు జరిగాయి. చదురుముదురు ఘటనలతో, ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎస్పీ



విజయనగరం క్రైం, మార్చి 13 ప్రభాతవార్త :

జిల్లాలోని ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించునే విధంగా పటిష్టమైన పోలీసు బందోబస్తు ముందుస్తు వ్యూహరచనతో ప్రశాంతంగా ముగిసినట్లుగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. జిల్లాలో 72 పోలింగు కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు అన్ని భద్రత చర్యలు చేపట్టామన్నారు. ప్రతీ పోలింగు కేంద్రం వద్ద ఎస్ఐ స్థాయి అధికారిని నియమించామని, బందోబస్తు ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ఒక్కొక్క రూట్‌కు సిఐ స్థాయి అధికారిని నియమించామన్నారు. అంతేకాకుండా, 5కంటే ఎక్కువ పోలింగు కేంద్రాలు ఉన్న ప్రాంతంలో మరింత భద్రత చర్యలు చేపట్టామన్నారు. ఎన్నికల్లో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందుగా చేపట్టిన భద్రతా చర్యలు సత్ఫలితాలిచ్చినట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. ఎన్నికలు జరిగిన పోలింగ్ కేంద్రాల్లో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదన్నారు. కొన్ని పోలింగు కేంద్రాలపై పోలీసుశాఖ ముందుగానే ప్రత్యేక దృష్టి సారించి స్ట్రైకింగు, స్పెషల్ స్ట్రైకింగు ఫోర్సులను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని భోగాపురం, పూసపాటి రేగ, డెంకాడ, విజయనగరం పట్టణంలోని సంస్కృత పాఠశాల, ఎం.ఆర్ సంగీత కళాశాల, ఎం.ఆర్ కళాశాల, కస్పా మున్సిపల్ హైస్కూల్, కంటోన్మెంట్ మున్సిపల్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ ఎం.దీపిక స్వయంగా సందర్శించి, భద్రతా చర్యలపై సిబ్బందిని, అధికారులను అప్రమత్తం చేశారు. ఎస్పీ వెంట డిఎస్పీలు ఆర్.శ్రీనివాసరావు, ఎం.వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ సిఐ జి.రాంబాబు, విజయనాథ్, జె.మురళి, 1వ పట్టణ సిఐ బి.వెంకటరావు, 2వ పట్టణ సిఐ సిహెచ్. లక్ష్మణరావు, పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాలు వద్ద బారులు తీరిన పట్టభద్రులు



గుర్ల, మార్చి 13 ప్రభాతవార్త :

మండలంలోని సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీసులు తగిన చర్యలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాల వద్దకు పట్టభద్రులు బారులు తీరారు. ఉదయం ఎనిమిది గంటల ప్రారంభమైంది. కేంద్రాలు ముందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ టీడీపీ, బీజేపీ, ఇండిపెండెంట్ తరపున శిబిరాలు ఏర్పాటు చేశారు. ఎన్నడూ లేనివిధంగా ఈసారి పట్టభద్రులను ఎన్నికకు రాజకీయ రంగులు అలుముకున్నాయని చెప్పుకోవచ్చు. పోలింగ్ కేంద్రాల వద్ద వైఎస్సార్ శిబిరాల పనితీరును జిల్లాపరిషత్ చైర్మన్ చిన్నశ్రీను పర్యవేక్షించారు. గుర్లలో మొత్తం ఓట్లు 1344 ఉండగా 1131 ఓట్లు పోలయ్యాయి. అలాగే గరివిడిలో 1683 ఓట్లు ఉండగా 1377 ఓట్లు పోలయ్యాయి. చీపురుపల్లిలో 1503 ఓట్లు ఉండగా 1255 ఓట్లు పోలయ్యాయి. మెరకముడిదాం మండలంలో 989 ఓట్లు ఉండగా 846 ఓట్లు పోలయ్యాయి.

## ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం



బాడంగి, మార్చి 13 ప్రభాతవార్త :

మండలంలోని భీమవరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చునని మాస్టర్ ట్రైయినర్ శ్రీనివాసు అన్నారు. భీమవరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం సేద్యంలో భాగంగా రైతులతో టైప్2 ఘనజీవామృతం తయారు చేశారు. వాటి వినియోగం, ఫలితాలు గురించి వివరించారు. రసాయన ఎరువులు వాడకం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో మాస్టర్ ట్రైయినర్ ఆర్.శ్రీనివాసు, ఐసీఆర్‌పి.గౌరమ్మ, లీడ్ ఫార్మర్ కుమారి, భవానీ పాల్గొన్నారు.

## సెంచూరియన్‌లో ముగిసిన క్రీడా పోటీలు



నెల్లిమర్ల, మార్చి 13 (ప్రభాతవార్త) :

సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో గత నాలుగు రోజుల పాటు నిర్వహించిన అంతర యూనివర్శిటీ క్రీడా పోటీలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా వివిధ క్రీడాంశాల విజేతలకు వైస్ చాన్సలర్ జీఎస్ఎన్ రాజు చేతుల మీదుగా బహుమతులును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ శారీరక, మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతగానో దోహద పడతాయన్నారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల వారికి ఏకాగ్రత పెరగడంతో పాటు చదువులో బాగా రాణించే అవకాశంఉందని అన్నారు. ఈ పోటీల్లో అత్యధిక బంగారు పతకాలు సాధించిన ఇక్కడి క్యాంపస్ విద్యార్థి మనివరన్‌కు వైస్ చాన్సలర్ స్వంతంగా ఐదు వేలరూపాయిల నగదుప్రోత్సాహకాన్ని అందించారు. ఈపోటీల్లో ఇక్కడి విద్యార్థులతో పాటు పర్లాకిమిడి, రాయగడ, ఛత్రపూర్, బొలంగీర్, గోపాల్‌పూర్‌లకు చెందిన వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పిఎస్‌వి రమణారావు, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ఎస్ వర్మ, డాక్టర్ సన్నీడియోల్, డీన్ డాక్టర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, అసిస్టెంట్ డైరెక్టర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిమర్లలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతం



నెల్లిమర్ల, మార్చి 13 (ప్రభాతవార్త):

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ సోమవారం నెల్లిమర్లలో ప్రశాంతంగా ముగిసింది. ఇక్కడ ఏర్పాటు చేసిన రెండు బూత్‌లకు గాను మొత్తం 21 80 మంది ఓటర్లు ఉండగా వారిలో 1771 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 81.20 శాతం పోలింగ్ నమోదయింది. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమయింది. మద్యాహ్నం 12 గంటల వరకు ఓటర్లు క్యూలైన్‌లలో బారులు తీరినిల్చున్నారు. మళ్లీ మద్యాహ్నం 3 గంటల తర్వాత ఓటర్ల సంఖ్య మరింత పెరిగింది. పోలింగ్ సమయం 4 గంటలకే ముగిసినప్పటికి అప్పటికే క్యూలైన్‌లలో ఉన్న ఓటర్లందరూ ఓటు వేసే సరికి సమయం సాయంత్రం ఆరుగంటలయింది. 7 గంటల సమయంలో బ్యాలెట్ బాక్సులను గట్టి పోలీసు బందోబస్తు మధ్య ప్రత్యేక వాహనంలో విశాఖపట్నం తరలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా నెల్లిమర్ల ఎస్ఐ పి.నారాయణరావు గట్టి బందోబస్తు నిర్వహించారు. ప్రక్రియ పూర్తయినంత వరకు టిడిపి, వైసిపి, పిడిఎఫ్, బిజెపి శ్రేణులు పోలింగ్ కేంద్రానికి కొద్ది దూరంలో ప్రత్యేక టెంట్‌లు వేసుకుని ఉన్నారు. వైసిపి తరపున ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పల నాయుడు, ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు), పరిశీలకుడు అంధవరపు సూరిబాబులతో పాటు దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, మత్స సత్య నారాయణ, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠంనాయుడు, నగరపంచాయితీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, వైస్‌చైర్మన్‌లు సముద్రపు రామారావు కారుకొండ కృష్ణ, కార్పొరేషన్‌ల రాష్ట్ర డైరెక్టర్‌లు రేగాన శ్రీనివాసరావు, జనా ప్రసాద్, మద్దిల వాసు, నౌపడ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు. టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజుతో పాటు పార్టీ మండల కమిటి అద్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయితీ అధ్యక్షురాలు లీలావతి, కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి, కాళ్ల రాజశేఖర్, సత్యవతి తదితరులు ఉన్నారు.

## వంగరలో 72 శాతం పోలైన ఓట్లు



వంగర, మార్చి 13 ప్రభాతవార్త :

మండలంలో గ్రాడ్యుటీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 72 శాతం ఓట్లు పోల య్యాయి. ఓటింగ్ ప్రారంభం నుంచి పోలింగ్ చివరి వరకు ప్రశాంతంగా ముగిశాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగాయి. సోమవారం ఉదయం 8 గంటల ప్రారంభమై సాయంత్రం వరకు ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. జోనల్ ఆఫీసర్ తుంబలి చంద్రశేఖర్, తహశీల్దార్ ఐజాక్, ఎంపిడిఒ శ్రీనివాసరావు, డి.టి సుందరరావు, ఎస్.కోట బి.లోకేశ్వరరావు, పోలీస్ బందోబస్తు మధ్య ఎన్నికలు జరిగాయి.

## విశాఖ పోర్టు అథారిటీని సందర్శించిన నేషనల్ డిఫెన్స్ కాలేజ్ బృందం



విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త

17మంది సభ్యులతో కూడిన నేషనల్ డిఫెన్స్ కాలేజ్ బృందం సోమవారం విశాఖపట్నం పోర్టును సందర్శించింది పోర్టును సందర్శించిన వారిలో కాలేజ్ ఫాకల్టీతో పాటు కోర్సు సభ్యులు పాల్గొన్నారు. నేషనల్ డిఫెన్స్ కాలేజ్ బృందానికి పోర్టు చైర్మన్ కె రామమోహన్‌రావు సాదర స్వాగతం పలికారు. పోర్టు పరిపాలనా కార్యాలయంలోని బోర్డు రూంలో వారితో చైర్మన్ సమావేశమయ్యారు. ఈసందర్భంగా పోర్టులోని మౌలిక వసతులు, ఎగుమతులు, దిగుమతులకు ఉన్న అవకాశాలను వారికి విరించారు. పోర్టులో ఆధునికీరణ, యాంత్రీకరణ అంశాలను 100 శాతం సోలార్ విద్యుత్ వినియోగిస్తున్న తీరును వారికి తెలియజేశారు. పోర్టు అంతర్గత అవసరాల కోసం వినియోగిస్తున్న నీటి శుద్ధి ప్రక్రియను వివరించారు. పెట్టుబడి అవకాశాలు, ఎగుమతులు,దిగుమతుల మెరుగుదలకు సంబంధించి అందుబాటులో ఉన్న అంశాలను చైర్మన్ వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్‌కుమార్, దూబె, సెక్రటరీ వేణుగోపాల్, విభాగాధిపతులు పాల్గొన్నారు.

## ఎలమంచిలి నియోజకవర్గంలో పలు వార్డులను పరిశీలించిన రొంగలి జగన్నాథం



విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎలమంచిలి, అచ్యుతాపురం, రాంబిల్లి మండలాలు, విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని 40,50,51 వార్డులకు సంబందించిన పలు పోలింగ్ బూత్‌లను సందర్శించిన ఎలమంచిలి నియోజకవర్గం పరిశీలకులు మరియు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం వారితో పాటు పాల్గొన్న ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ రమాకుమారి ఎంపిపిలు, జడ్పిటిసిలు, కౌన్సిలర్లు విశాఖ ఉత్తర నియోజకవర్గంవార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో వై.వి.సుబ్బారెడ్డి సారథ్యంలో మన పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపు కోసం సోమవారం జరిగిన పోలింగ్ కార్యక్రమంలో కష్టపడి ఎన్నికలు సజావుగా జరగడానికి కృషి చేసిన వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ రొంగలి జగన్నాథం ధన్యవాదాలు తెలిపారు.



## 16 నుంచి గీతంలో ఐఇటిఇ సాంకేతిక ఉత్సవం



రుషికొండ, మార్చి 13, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్ (ఐఇటిఇ) ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సాంకేతిక యువజనోత్సవం ఐస్వేర్ ఆర్ 02023 నిర్వహిస్తున్నట్లు విభాగం అధిపతి ప్రొఫెసర్ జె బి సెవెన్త్‌లైన్ తెలిపారు. విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రాజెక్టులతో పాటు వర్క్‌షాప్‌లు సాంకేతిక ప్రసంగాలు 16, 17 తేదీలలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. దాదాపు 200మంది విద్యార్థులతో జరిగిన ఈకార్యక్రమంలో ఫ్యాకల్టీ సలహాదారులు డాక్టర్ ఎస్ నీరజ, డాక్టర్ పి రాజు, కె వి సత్యకుమార్, సిఎస్ఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఆర్ శిరీష పాల్గొన్నారని తెలిపారు.



ముగిసిన పోలింగ్, కట్టుదిట్టమైన భద్రత మధ్య విశాఖపట్నంలోని స్వర్ణభారతి ఆడిటోరియంకు చేరుతున్న పోలింగ్ బాక్స్‌లు

(విశాఖపట్నం, ప్రభాతవార్త)





## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఓటు వినియోగించుకున్న ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్, సతీమణి పద్మజ



విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త

విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ ఆంధ్రాయూనివర్సిటీ హైస్కూల్‌లో గల 248 పోలింగ్ కేంద్రంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి ఓటు హక్కును వినియోగించుకునే విధంగా సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేశారని ఈ సందర్భంగా తెలిపారు.

## గీతం అధ్యాపకులకు నిరంతర శిక్షణ



విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నూతనంగా బోధన వృత్తిని స్వీకరించిన అధ్యాపకులకు నిరంతర శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు గీతం అకడమిక్ ప్రోవైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్ పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం నూతన అధ్యాపకులకు ఈనెల 17వ తేదీ వరకు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. నూతన విద్యా విధానం లో చోటు చేసుకున్న మార్పులు ఐటీ రంగంతో ముడిపడిన బోధన విధానాలు అధ్యాపకులు అర్థంచేసుకుని కాలానుగుణంగా బోధనలో ఉన్నత ప్రమాణాలు పాటించాలని సూచించారు. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ మాట్లాడుతూ ఏటా 300మంది అధ్యాపకులు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ప్రపంచ శ్రేణి విశ్వవిద్యాలయంగా గీతం ను తీర్చిదిద్దడానికి ఈ తరహా శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. గీతం ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి వి ఆర్ శర్మ మాట్లాడుతూ బోధన పరిశోధనలలో అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమాలు రూపొందించామని తెలిపారు. కార్యక్రమంలో గీతం క్యాంపస్ లైఫ్ ప్రొఫెస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు గీతం హైదరాబాద్, బెంగళూరులకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.

## జిమ్స్‌ర్ ఆధ్వర్యంలో గ్లకోమా అవగాహన వారోత్సవాలు

రుషికొండ, మార్చి 13, ప్రభాతవార్త

నేత్ర సంబంధ గ్లకోమా వ్యాధిపై గ్రామీణ ప్రాంతాల వారిలో ఇంకా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్స్‌ర్) ప్రో.వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ బి గీతాంజలి పేర్కొన్నారు. జిమ్స్‌ర్ వైద్యాలయంలో గ్లకోమా అవగాహనా వారోత్సవాలను సోమవారం ఆమె ప్రారంభించారు దేశంలో దాదాపు 12 మిలియన్ల జనాభా గ్లకోమాతో బాధపడుతున్నారని 50 శాతం కేసులలో బాధితులు ఏ చికిత్సకు నోచుకోకుండా ఉండిపోతున్నారని పేర్కొన్నారు. 60 సంవత్సరాలు పైబడిన వారిలో గ్లకోమాను గుర్తించి సకాలంలో చికిత్స చేయకపోతే అంధత్వానికి దారితీస్తుందన్నారు. గ్లకోమా స్క్రీనింగ్ తోపాటు చికిత్సకు అవసరమైన ఆధునాతన వైద్య సదుపాయాలు గీతం వైద్యాలయంలో ఉన్నాయన్నారు. నగర ప్రజలు గీతంలోని నేత్రవిభాగాన్ని సంప్రదించవచ్చునన్నారు. గ్లకోమా చికిత్సా నిపుణుడు డాక్టర్ కె వి వి సత్యనారాయణ మాట్లాడుతూ 40సంవత్సరాలు వయస్సు దాటి మధుమేహం కలిగిన వారు దీర్ఘకాలం స్టెరాయిడ్స్ వాడుతున్నవారు కుటుంబంలో గ్లకోమా వంశపారం పర్యంగా కలిగినవారు విధిగా నేత్రవైద్యులని సూచించారు. గీతం వైద్యాలయం నేత్ర విభాగం అధిపతి డాక్టర్ వి వి ఎల్ నరసింహారావు నేత్ర పరీక్షల నిర్వహణలో పారామెడికల్ విద్యార్థులను భాగస్వామ్యులను చేస్తున్నట్లు తెలిపారు.

## పోర్టు ఎస్సీ ఎస్టీ అధికారుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు

విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త





విశాఖ పోర్టు అధారిటి ఎస్సీ ఎస్టీ అధికారుల సంక్షేమ సంఘంలో ఇటీవల ఖాళీ అయిన పోస్టులను ఎన్నికల ప్రక్రియ ద్వారా భర్తీ చేశారు. అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎలక్షన్ కన్వీనర్ యంఎన్ఎస్ఎస్ సింగ్ ఆధ్వర్యంలో ఈ ఖాళీ పోస్టుల ఎన్నిక ప్రక్రియ జరిగింది. ఇందులో భాగంగా అసోసియేషన్ అధ్యక్షులుగా ఎం దేవేశ్వరరావును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ కార్యదర్శిగా జి ఉమామహేశ్వరరావు యధావిధిగా కొనసాగనున్నాను ఇక ఉపాధ్యక్షులుగా పి ప్రసన్నకుమార్, డా.టి ఎస్ దీప్తిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు ఎలక్షన్ కన్వీనర్ సింగ్ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఎస్టీ అధికారులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## జిల్లాలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

### 59 శాతం శాతం పోలింగ్

అనకాపల్లి, మార్చి 13, ప్రభాతవార్త

మూడు జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెలీస ఎన్నిక సజావుగా సాగింది. ఉదయం 8గంటల నుంచి 4 వరకు ఓటర్లు బారులు తీరారు. జిల్లాలో సుమారుగా 59 శాతం పోలింగ్ జరిగింది. జిల్లాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి, ఎసీ ్ర గౌతమిశాలి ఆధ్వర్యంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనకాపల్లి పట్టణంలో గాంధీనగరం హైస్కూల్‌లో జరిగిన ఎన్నికల ప్రక్రియను మంత్రి గుడివాడ అమర్నాథ్ పరిశీలించారు. మాజీ ఎమ్మెల్సీ పీలా గోవింద సత్యనారాయణ ఎలక్షన్ బూత్‌లను పర్యవేక్షించారు. అనకాపల్లి గవరపాలెంలో అనకాపల్లి టిడిపి అధ్యక్షుడు బుద్దనాగజగదీస్, ఎన్నికల బూత్‌లు పరిశీలించారు. ఎస్పీ ఆదేశాల ప్రకారం డిసిపి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

## ఉత్సాహంగా మహిళా సంబరాలు

### ఆకట్టుకున్న లోకేష్ మధురగానం



జగదాంబ, మార్చి 13, ప్రభాతవార్త

శారదా స్వర సంగమం ఆధ్వర్యంలో విశాఖ పౌర గ్రంధాలయంలో సోమవారం సాయంత్రం మహిళా దినోత్సవ సంబరాలు లెఫ్టినెంట్, గాయకుడు సంస్థ అధ్యక్షుడు లోకేష్ సారథ్యంలో కరోకి చిత్రగీతాలు, కూచిపూడి,జానపద నృత్యాలు, కామెడీ స్కిట్స్, మిమిక్రివంటి సాంస్కృతిక కళారూపాలతో కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవందిస్తున్న సంఘసేవకురాలు చెక్కారమాదేవి, మంజులా పట్నాయక్, ఎఎం పద్మావతి, దీప్తి గొన్నభత్తులలను ఉత్తమ మహిళా పురస్కారాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయనిర్మాణ్ సంస్థ అధినేత డా.ఎస్.విజయ్‌కుమార్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంగీత కళాకారుల సంఘం గౌరవాధ్యక్షులు కొణతాల రాజు, సినీనటులు, దర్శకులు రెడ్నెంయాదకుమార్, ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చెన్నాతిరుమలరావు, న్యాయవాది ఎస్ఎస్ఎన్ రాజు, కోరుకొండ రంగారావు, నిర్వాహకులు కె.శారద, లక్ష్మి స్వరూప, మీడియా ఇన్‌చార్జి జెవిస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అన్నప్రసాద వితరణ



జగదాంబ, మార్చి 13, ప్రభాతవార్త

వాగ్దేవి పాఠశాల ప్రాంగణంలో నిరుపేదలకు అభాగ్యులకు అన్నప్రసాదాన్ని అందచేసారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్ ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తు గత 12 సంవత్సరాలుగా నిర్విరామంగా ప్రతి ఆదివారం నిరుపేదలకు, అభాగ్యులకు అన్నప్రసాద వితరణ చేస్తున్న దాతలను అభినందించారు. ఈ కారక్రమంలో వాగ్దేవి పాఠశాల ప్రిన్సిపాల్ ఎంవివి. సత్యనారాయణ, బివిపి నారీ కార్యదర్శి ఎంఎస్ఎల్ శైలజ, జివి.కుమార్, ఎస్.శ్రీనివాస్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబసమేతంగా ఓటుహక్కు వినియోగించుకున్న కొణతాల శ్రీనివాస్



జగదాంబ, మార్చి 12, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో జాతీయ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎపి వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ప్రతిపాదించిన, హ్యూమన్‌రైట్స్ యాంటీ క్రైమ్ అసోసియేషన్, పలుప్రజా సంఘాల మద్దతుతో ఎన్నికల బరిలో దిగిన కొణతాల శ్రీనివాస్ మంగళవారం ప్రైమా హైస్కూల్లో బూత్ నంబర్ 256లో కుటుంబ సమేతంగా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన బూత్ బయట విలేకరులతో మాట్లాడుతూ పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించానని, పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోం దన్నారు. విద్యావంతులు, మేధావులైన ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఈసారి భారీ సంఖ్యలో రావడం విశేషమన్నారు. పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతతో ఎన్నికలు నిర్వహిస్తునా న్నరని, ఎన్నికల అధికారులు ఓటువేయడానికి వచ్చిన వారికి చక్కని అవగాహన కల్పిస్తున్నారని కొనియాడారు.ప్రచారంలో ముందంజలో ఉన్న తనకు అన్ని వర్గాల నుంచీ విశేష మద్దతు లభించిందని విజయం తనదేనని కొణతాల శ్రీనివాస్ మరోసారి ధీమా వ్యక్తం చేసారు.

## హిమోఫిలియా 'హీల్ ఎ సోల్' ప్రాజెక్టు



ఆరిలోవ, మార్చి 12, ప్రభాతవార్త

హిమోఫిలియా సొసైటీ చాప్టర్ వారు భారత హెవీలక్ట్రికల్స్ సహాకారంతో 'హీల్ ఎ సోల్' ప్రాజెక్టు 4వ దశ కార్యక్రమాలను స్థానికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వి.చంద్రశేఖరం మాట్లాడుతూ హిమోఫిలియా వ్యాధితో బాధపడుతున్న రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గురించి క్లుప్తంగా వివరించారు. ఈ వ్యాధి నివారణకు చాల కాలంగా సహాకరిస్తున్న భారత్ హెవీలక్ట్రికల్స్ యాజమాన్యం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హిమోఫీలియా ఫెడరేషన్ ఇండియా గురించి మరియు హిమోఫీలియా వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న సేవలను కె.వి.ఎస్ ప్రసాద్ తెలియజేశారు. సంతోష్‌కుమార్ గుప్త మాట్లాడుతూ హీల్ ఎ సోల్ ప్రాజెక్ట్ 2011 సంవత్సరంలో ప్రారంభించటం జరిగిందని, ఇప్పటివరకు ఈ ప్రాజెక్టు నుండి 1250 మందికి పైగా రోగులు లబ్ధి పొందినట్లుగా తెలిపారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్ ... విశ్వాశానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం, డి.నెం. 9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003

**స్వాధీనత ప్రకటన** (లాంఛనాత్మక)

**Annexure-13 (Revised SI-10 )** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్** (బ్రాంచ్ పేరు ఎల్ ఐ.సి. బిల్డింగ్ (046200), విశాఖపట్నం) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: శ్రీ కొల్లి ఎరుకు నాయుడు మరియు శ్రీమతి కొల్లి జ్యోతి** వారు తేది.**01-07-2022** నాటికి (అసలు + వడ్డీ) చెల్లించవలసిన బకాయి మొత్తం **అకౌంట్ నెం. 046200NC00004650కు మరియు 0462009900000824కు కలిపి రూ.18,52,574.34 పై.** (అక్షరాల పద్దెనిమిది లక్షల యాభై రెండు వేల ఐదు వందల డబ్బై నాలుగు రూపాయల ముప్పై నాలుగు పైసలు మాత్రమే) + **తేది.02-07-2022** నుండి తదుపరి వడ్డీ వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.18-11-2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది (**తేది.01-07-2022న ఎన్.పి.ఏ అయినది**).

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.08-03-2023న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీన** పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది.**01-07-2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.18,52,574.34 పై.** (అక్షరాల పద్దెనిమిది లక్షల యాభై రెండు వేల ఐదు వందల డబ్బై నాలుగు రూపాయల ముప్పై నాలుగు పైసలు మాత్రమే) + **తేది.02-07-2022** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

**స్థిరాస్తి వివరములు**

**శ్రీమతి కొల్లి జ్యోతి గారి పేరున గల ఆస్తి:** సమాన తనఖా యొక్క శ్రీకాకుళం జిల్లా, రాజాం మండలం, రాజాం నగర పంచాయితీ, గోపాలపురం రోడ్డులో 1వ లైన్, పొలిపల్లి పైడితల్లి గుడి దగ్గర, సర్వే నెం.107-2లోని ప్లాట్ నెం.4,5 మరియు 3వ భాగంలోని 166.66 చ॥గ॥ల స్థలంలో అస్సెస్మెంట్ నెం.1168/ఏతోగల క్రింద మరియు మొదటి అంతస్తులతో కూడిన ఆర్‌సిసి స్లాబ్డ్ ఇల్లు. **ఆస్తినకు హద్దులు: తూర్పు:** రంప సూర్యనారాయణ గారి ప్లాట్ నెం.3లోని మిగిలిన భూమి, **దక్షిణం:** 12 అ॥ల కామన్ రోడ్డు, **పడమర:** దరఖాస్తుదారు యొక్క అమ్మకందారుని ప్లాట్ నెం.6, **ఉత్తరం:** అద్దంకి మహేశ్వర రావు గారు ఇతరులకు అమ్మిన డ్రై భూమి.

తేది:08-03-2023 ప్రదేశం: విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి పంజాబ్ నేషనల్ బ్యాంక్


## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ దృశ్యాలు



ఓటు హక్కును వినియోగించుకోవడానికి క్యూలైన్‌లో నిల్చున్న ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్



ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకోవడానికి క్యూలైన్‌లో బారులుతీరిన ఓటర్లు



ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



ఓటు హక్కును వినియోగించుకున్న గీతం అధ్యక్షుడు శ్రీభరత్



ఓటు హక్కును వినియోగించుకున్న మాధవ్



ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీ జీవిఎల్


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

ఆర్ ఓ స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, రీజినల్ ఆఫీస్: 10-1-44/10&11, 4వ అంతస్తు, పీజే ప్లాజా, విఐపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం-03., e-mail: sarvis@bankofbaroda.com

అధీకృత అధికారి పేరు : శ్రీ పంకజ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.8292217500, 7995565212

**స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ.-వేలం అమ్మకం ప్రకటన**

అపెండిక్స్- IV – A (రూల్ 6 (2) & 8(6) చూడుము)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారు **ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు** చెల్లించవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తము + వడ్డీ, ఇతర ఖర్చులు వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా వున్నది అక్కడ "** మరియు **" అక్కడ ఏమున్నదో అదే "** పద్ధతి పై విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా **ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులకు** ఇందుమూలముగా సూచించటమైనది. **ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు, బకాయిలు, ఆస్తుల వివరాలు, ఇ-వేలం తేది, సమయం, రిజర్వు ధర, ధరావత్తు మరియు బిడ్డు పెంచు మొత్తం వివరములు దిగువ తెలుపబడినవి.**

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) మెస్సర్స్ శ్రీ వెంకట సీతారామ రైస్ & జి.యస్.ఆయిల్ మిల్, ప్రొప్రయిటర్: శ్రీ ఆకి వెంకట రామసర్వేశ్వర రావు, ఎన్‌హెచ్-16, పూసపాటిరేగ, విజయనగరం, ఆంధ్రప్రదేశ్- 535204. 2) శ్రీమతి ఆకి ఆదిలక్ష్మి (హామీదారు), భర్త: ఎ.వి.ఆర్.సర్వేశ్వరరావు, బ్యాంక్ ఆఫ్ బరోడా వీధి, పూసపాటిరేగ,విజయనగరం, ఆంధ్రప్రదేశ్-535204. 3) శ్రీ ఆకి వెంకటేష్ (హామీదారు), తండ్రి:ఎ.వి.ఆర్.సర్వేశ్వరరావు, బ్యాంక్ ఆఫ్ బరోడా వీధి, పూసపాటిరేగ,విజయనగరం, ఆంధ్రప్రదేశ్- 535204. బ్యాంక్‌కు రావలసిన మొత్తం బకాయి : రూ.26,06,995.94/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల ఆరు వేల తొమ్మిది వందల తొంభై ఐదు రూపాయల తొంభై నాలుగు పైసలు మాత్రమే) + తేది.11.12.2016 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి.

ఆస్తుల వివరములు (స్వాధీనత స్వభావం : భౌతిక)

వ.నెం.-1: విజయనగరం జిల్లా, గజపతినగరం సబ్-డిస్ట్రిక్ట్, బొండపల్లి మండలం, దేవుపల్లి గ్రామ పంచాయితీ మరియు రెవెన్యూ గ్రామం, దేవుపల్లి గ్రామం, బజారు వీధి, దక్షిణం వైపు, సర్వే నెం.556 లోని డి.నెం.5-39, పంచాయితీ అసెస్మెంట్ నెం.517తో గల 390 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అందు గల రెండు పెంకుటిల్లులు ప్రక్కన గల ఖాళీ స్థలంతో సహా. ఖాళీ స్థలం హద్దులు: తూర్పు నుండి పడమర : 30 అ॥లు., ఉత్తరం నుండి దక్షిణం: 117 అ॥లు., ఖాళీ స్థలం విస్తీర్ణం 390 చ॥గ॥లు., 390 చ॥గ॥లలో నిర్మించిన రెండు పెంకుటిల్లుల కొలతలు: ఐటమ్ నెం-1: తూర్పు నుండి పడమర : 30 అ॥లు., ఉత్తరం నుండి దక్షిణం: 40 అ॥లు., అనగా 1200 చ॥అ॥లు., ఐటమ్ నెం-2: తూర్పు నుండి పడమర : 30 అ॥లు., ఉత్తరం నుండి దక్షిణం: 40 అ॥లు., అనగా 1200 చ॥అ॥లు., మొత్తం ఆస్తినకు హద్దులు: తూర్పు : ఖాళీ స్థలం మరియు శ్రీ బండారు సత్యారావు గారి పెంకుటిల్లు, పడమర: రామ మందిరం, ఉత్తరం : బజారు వీధి, దక్షిణం : సాలె వీధి.

రిజర్వు ధర : రూ.3,90,000 /- (అక్షరాల మూడు లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే)

ధరావత్తు : రూ.39,000 /- (అక్షరాల ముప్పై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే)

బిడ్ పెంపుదల మొత్తం : రూ.5,000/- (అక్షరాల ఐదు వేల రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేది మరియు సమయం : 29-03-2023 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు వేలం ముగిసేవరకు ప్రతీ 10 నిమిషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్షన్ ఉండును.

పై ఆస్తులను తేది.22-03-2023 ఉ॥11.00 నుండి సా॥ 04.00 గం॥ల వరకు తనిఖీ చేసుకోగలరు.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్ సైట్ :https://www.bankofbaroda.in/e-auction.htm and https://ibapi.in. లింక్‌ను రిఫర్ చేయండి. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క మొబైల్: 8292217500, 7995565212 ను సంప్రదించగలరు.

తేది : 10-03-2023, ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

## నర్సీపట్నంలో ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాల తనిఖీ

నర్సీపట్నం మార్చి 13 ప్రభాతవార్త

నర్సీపట్నంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఐదు రోడ్ల జంక్షన్లోని జెడ్పీ మెయిన్ స్కూల్లో నాలుగు పోలింగ్ బూత్లను ఏర్పాటు చేశారు. నర్సీపట్నం మున్సిపాలిటీ, రూరల్ మండలంలో 4019 మంది ఓటర్లు ఉన్నారు. ఉదయం నుంచి ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులు తీరారు. ఓటర్లను క్షుణ్ణంగా తనిఖీ చేసి పోలింగ్ కేంద్రాలకు అనుమతి ఇచ్చారు. అలాగే నర్సీపట్నం డిఎస్పీ ప్రవీణ్ కుమార్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలీసులకు పలు సూచనలు చేశారు. నర్సీపట్నం ఆర్డీవో హెచ్వి జయరాం పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి కౌన్సిలర్ పద్మావతి, ఆయన కుమారుడు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## జీకేవీధి మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

### పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎన్నికల ప్రత్యేక అధికారి

### అల్లూరి జిల్లా సబ్ కలెక్టర్ అభిషేక్ -78.39% శాతం పోలింగ్ నమోదు





గూడెంకొత్తవీధి మార్చి 13 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన ఎన్నికలు సాయంకాలం నాలుగు గంటల వరకు జరిగాయి. పోలింగ్ కేంద్రాలలో ఎటువంటి గొడవలు జరగకుండా జీకేవీధి సీఐ అశోక్ కుమార్, ఎస్సై అప్పల సూరి, సీలేరు ఎస్సై రామకృష్ణ కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. పోలింగ్ కేంద్రానికి సుమారు 200 మీటర్ల వరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 144 సెక్షన్ విధించారు. సిఆర్పిఎఫ్, సివిల్ పోలీసుల పహారలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వెళ్లేటప్పుడు చరవాణిలు తీసుకు వెళ్లరాదని సూచించటంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్ వద్ద చరవాణిలు వదిలి ఎన్నికలకు పట్టభద్రులు సహకరించారు. బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 384 మంది ఓటర్లు కాగా 301మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల కేంద్రంలో 78.39 శాతం ఓట్లు నమోదయ్యాయి. అప్పర్ సీలేరు పోలింగ్ కేంద్రంలో 56 ఓట్లు ఉన్నప్పటికీ 46 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అప్పర్ సీలేరులో 82.14% ఓట్లు నమోదు అయ్యాయి. పోలింగ్ కేంద్రాల్లో రిటర్నింగ్ అధికారులుగా జీకేవీధి ఎమ్మార్వో గిడ్డి రాజు కుమార్ ఎన్నికల సరళిని పర్యవేక్షించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రత్యేక అధికారి అల్లూరి జిల్లా సబ్ కలెక్టర్ అభిషేక్, జోనల్ అధికారి ఏపీడి ఎల్ రామారావు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. సాయంకాలం పోలింగ్ ముగిసిన తర్వాత కట్టుదిద్దమైన భద్రతాతో పోలింగ్ బాక్సలను పాడేరు తరలించారు. ఎన్నికలు ఎటువంటి వివాదాలకు తావు లేకుండా ప్రశాంతంగా జరగటంతో నాయకులే కాక అధికారుల సైతం ఊపిరి పీల్చుకున్నారు.

## జీకేవీధిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షురాలు మత్స్యరస వెంకటలక్ష్మి

గూడెంకొత్తవీధి మార్చి 13 ప్రభాతవార్త




గూడెంకొత్తవీధి మండలంలో జరుగు తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు మత్స్యరస వెంకటలక్ష్మి పరిశీలించారు. ఎన్నికలలో ఎటువంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోత దేముడు, సర్పంచులు కుందేరి రామకృష్ణ, పాంగి కృష్ణారావు, విరోజి నాగరాజు, కంకిపాటి వీరేంద్ర ప్రసాద్, ఎంపీటీసీలు పసుపులేటి నాగమణి, పోతురాజు కృష్ణ మూర్తి, పిఎసిఎస్ చైర్మన్ వసపరి ప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ వి త్రిమూర్తి, వైసిపి సీనియర్ నాయకులు అరుణ్, రామారావు, గబ్బడి శేఖర్, బాలకృష్ణ, ఆంజనేయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్కార్ వచ్చిన సందర్భంగా టీం తారక్ ట్రస్ట్ సభ్యులు వేడుకలు

ఆనందపురం, మార్చి13 ప్రభాతవార్త



ప్రపంచ వ్యాప్తంగా కోట్ల మంది ప్రేక్షకులను అలరించిన తెలుగు పాట నాటు నాటుకు ఆస్కార్ అవార్డు వచ్చిన శుభ సందర్భంగా టీం తారక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జూ.ఎన్టీ ఆర్ అభిమానులు నీళ్లకుండీలు జంక్షన్ వద్ద కేక్ను కట్ చేసి, జూ.ఎన్టీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సంద్భంగా టీం తారక్ ట్రస్ట్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు లెంక సురేష్ మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ ఉత్తమ అవార్డు దేశంలోనే మొదటిసారి తెలుగు చిత్రానికి రావటం సంతోషంగా ఉందని, ఈ సినిమాతో జూ.ఎన్టీఆర్ నటన, నాట్యం కోసం మరోసారి ప్రపంచ వ్యాప్తంగా అభినందనలు వెల్లువడటం గర్వంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సినిమాతో జూ.ఎన్టీఆర్ గ్లోబల్ స్టార్గా ఎదిగారని, ఈ సినిమాలో పనిచేసిన రాజమౌళి అండ్ టీంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీం తారక్ ట్రస్ట్ సభ్యులు నాగిశెట్టి పృథ్వీరాజ్, బూర్లు శ్రీను, పక్కుర్తి అప్పలనాయుడు, లెంక అప్పారావు, ఉమ్మిడి సురేష్, నాగిశెట్టి రమేశ్, నాగిశెట్టి నర్సింగ్ రావు, కోరుకుండ రమేష్, చిన్ని నాగేష్, బొద్దపు సురేష్, నాగిశెట్టి శ్రీను, యమారాణి సురేష్, బూర్లు రవి, పక్కుర్తి సాయి, బూర్లు అప్పలనరసయ్య, కారుమూరి సురేష్, తోనంగి అప్పారావు, బోడసింగి నాని, అంజిత్, నాగిశెట్టి సురేంద్ర, పట్నాల అశోక్, గండ్రెడ్డి భరత్, కోరాడ వాసు, గుర్ల కళ్యాణ్, పాండ్రంకి శ్రీనివాస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భీమిలిలో ప్రశాంతంగా భారీ పోలింగ్

భీమునిపట్నం,మార్చి 13,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికలలో భాగంగా సోమవారం భీమిలి, తగరపు వలసలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. భీమిలిలో భారీగా పోలింగ్ జరిగింది. సుమారు 85 శాతం పోలింగ్ జరిగింది. భీమునిపట్నంలో రెండు పోలింగ్ బూత్లు (295,296), అదేవిధంగా తగరపువలస (297)లో ఒక పోలింగ్ బూత్లలో ఉదయం 8 గంటల నుంచే ప్రారంభమయింది. 295 పోలింగ్లో ఓటర్లు 1348 ఉండగా, 296 పోలింగ్ బూత్లో 1396 మంది ఓటర్లు, అదేవిధంగా తగరపువలస (297) పోలింగ్ కేంద్రంలో 1412 ఓటర్లు ఉన్నారు. అయితే ఉదయం కొంచెం మందకొడిగా సాగిన తర్వాత ఓటర్ల సంఖ్య బాగా పెరిగింది. భీమిలి మండలంలో ఉదయం ప్రారంభమైన నుంచి 10 గంటల వరకు 11 శాతం పోలవ్వగా, 12 గంటలు అయ్యే సరికి 24 శాతం ఓట్లు, సాయంత్రం =కి 80 శాతం ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ సజావుగా జరిగే విధంగా స్థానిక తహశీల్దార్ వేణుగోపాల్, సి.ఐ లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు పర్యవేక్షణ చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు తగు భద్రతా ఏర్పాట్లు చేశారు. 4 గంటలకు క్యూలో ఉన్న వారందరికీ టోకెన్లు ఇచ్చి పోలింగ్ జరిగింది.

## పద్మనాభంలో ప్రశాంతంగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు

పద్మనాభం మార్చి 13 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో ఉన్న పద్మనాభం గ్రామంలో గల జడ్పీ హైస్కూల్లో సోమవారం ఎమ్మెల్సీ ఎలక్షన్ల ఓటింగ్ ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల్లో భాగంగా 22 గ్రామ పంచాయతీలో 1067. ఓట్లకు గాను 780 పోలయ్యాయి. ఇందులో 287 ఓట్లు పోల్ కాలేదు. ఇందులో 780 ఓట్లు పురుషులు 197 ఓట్లు మహిళలు ఉన్నారు. ఒక మహిళ నాలుగు నెలల చంటి బిడ్డతో వచ్చి ఓటు వేశారు ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు ఇవ్వకపోవడంతో చాలామంది ఓటింగ్లో పాల్గొనలేక పోయారు. ఈ ఎన్నికల నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతంగా జరిగాయి. అన్ని రాజకీయ పార్టీలు శిబిరాలు ఏర్పాటు చేశాయి. సుధీర ప్రాంతాల నుండి చాలామంది ఓటర్లు పోలింగ్ సమయానికే వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఛలో రాజభవన్ కార్యక్రమం అడ్డుకోవడం తగదు

భీమునిపట్నం, మార్చి 13, ప్రభాతవార్త

అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆదేశాల మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, కార్యనిర్వాక అధ్యక్షులు, పిసిసి డెలిగేట్స్, ఇతర కాంగ్రెస్ నాయకులతో తలపెట్టిన ఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేయడం దుర్మార్గమైన చర్య అనీ భీమిలి నియోజకవర్గ పిసిసి అధ్యక్షుడు తెడ్డు రాందాసు అన్నారు. శాంతియుతంగా జరుగుతున్న కార్యక్రమాన్ని పోలీసులు అంతరాయం కలిగించడం సమంజసం కాదనీ, పిసిసి అధ్యక్షుడు, కార్యనిర్వాహక అధ్యక్షులను బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం దుర్మార్గపు చర్యనీ తెలిపారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వందలాది మంది కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్య విలువలని కాపాడలేని వారు నాయకు డే కాదనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇండ్లకు వెళ్లి పోలీసులు ముందస్తు అరెస్టులు నోటీసులు జారీ చేయడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమనీ, కొంతమందిని పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం, మరి కొంతమందిని హౌస్ అరెస్ట్ చేయడం ఇది ఏ పాటి ప్రజాస్వామ్యం మనీ, కేంద్ర ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని త్రిప్పి కొట్టాలనీ, పోలీస్ వారు ప్రజాస్వామ్య వాదులను కాపాడాలనీ, రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో ఉద్యమాలను నిరసన లను అణిచివేయాలని అనుకోవడం హేయమైన చర్య కేవలం అవినీతిని ప్రశ్నించినందుకే నియంత పాలన చేయడం పిచ్చోడి చేతిలో రాయిలా ఉందని చెప్పారు.

## వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ పర్యవేక్షించిన కలెక్టర్

పాడేరు మార్చి13,ప్రభాతవార్త



పట్టభద్రుల శాసన మండలి పోలింగ్ ప్రక్రియను వెబ్కాస్టింగ్ ద్వారా జిల్లా కలెక్టర్ సుమీత్ కుమార్ పర్యవేక్షించారు. పాడేరు డివిజన్ పరిధిలో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించడానికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ విధానం ద్వారా పర్యవేక్షించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం పట్టభద్రుల శాసన మండలి నియోజక వర్గం ఎన్నికలు-2023 సోమవారం ప్రారంభమయ్యాయి. అల్లూరి సీతా రామ రాజు జిల్లా పాడేరు డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో గల 15 పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఓటింగ్ ప్రక్రియను ఉదయం 8గంటల నుంచి పర్యవేక్షిస్తున్నారు. కాగా, స్థానిక సుండ్రుపుట్టు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన 153,154 పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ స్వయంగా సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాలుగు గంటలలోపు పోలింగ్ కేంద్రంలోకి వచ్చిన ఓటర్లు ఓటు నమోదు చేసే వరకు పోలింగ్ ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు. ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా పారదర్శకంగా పోలింగ్ నిర్వహించాలని పోలింగ్ అధికారులకు ఆదేశించారు.

## బ్యాలెట్ బాక్సులతో పాడేరు చేరుకున్న పోలింగ్ సిబ్బంది

పాడేరు, మార్చి13,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సి ఎన్నికల్లో భాగంగా అల్లూరి జిల్లా పాడేరు డివిజన్లో ఏర్పాటు చేసిన 15 పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బందితో పంపిన బ్యాలెట్ బాక్సులను పోలింగ్ అనంతరం సోమవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు వివిధ ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఎన్నికల సిబ్బంది పాడేరు తలారిసింగి పాఠశాలలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రానికి చేరుకుంటున్నారు. షీల్డు చేసి ఉన్న బ్యాలెట్ బాక్సులను పరిశీలించి కలెక్టర్ స్ట్రాంగ్ రూములో భద్రపరుస్తున్నారు.

## కుమ్మరిపుట్టు సమీపంలో గుర్తు తెలియని మృతదేహం

పాడేరు, మార్చి13,ప్రభాతవార్త



సోమవారం సాయంత్రం అల్లూరి జిల్లా పాడేరు మండలం కుమ్మరిపుట్టు గ్రామ శివారులో ఒక గుర్తు తెలియని మృతదేహం అస్థిపంజర స్థితిలో లభ్యమైందని పాడేరు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సుధాకర్ పేర్కొన్నారు. స్థానిక విఆర్ఓ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాడేరు ఎస్సై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని సిఐ తెలిపారు. అనుమాన స్పదంగా అస్తి పంజరం ఉన్న ప్రదేశాన్ని పాడేరు సీఐ సుధాకర్, ఎస్సై లక్ష్మణరావు సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీమ్తో పరిశీలించారు. మూడు నెల క్రితం తప్పిపోయిన టీచర్ పాంగి వెంకట రమణగా కుటుంబ సభ్యులు అనుమానిస్తున్నారని సీఐ సుధాకర్ తెలిపారు.

## అంగన్వాడి సెంటర్లను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాషా

పాడేరు, మార్చి13,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలోని చింతలవీధి గుడివాడ సెరిబైలు మరియు కుమ్మరి పుట్లోని గురుకుల బాలికల పాఠశాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి డాక్టర్ భాషా విజిట్ చేసి ఈనెల 14వ తేదీన జరుగు నేషనల్ డి వార్మింగ్ డే కార్యక్రమం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆల్బెండజోల్ మాత్రలు పూర్తిస్థాయిలో అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అంగన్వాడి టీచర్లతో మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలకు ఏ విధంగా ఉపయోగించాలో ఏ వయసు వారికి ఏ విధంగా ఉపయోగించాలో సవివరంగా అవగాహన కల్పించడం జరిగింది. అంగన్వాడి సెంటర్లలో ఎవరైతే బరువు తక్కువ పిల్లలు ఉన్నారు వాళ్ళకి పౌష్టికాహారం ఏవిధంగా ఇవ్వాలో పూర్తిగా వివరించి చెప్పారు. వారి ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని వీలైతే జిల్లా ఆస్పత్రిలో వాళ్ళని చేర్పించి ఇంకా పూర్తిస్థాయిలో పౌష్టికాహారం అందిలాగా చూడాలని ఆయన సూచించారు. గురుకుల పాఠశాలలో సందర్శించిన అనంతరం సెవెన్ గ్రామ్స్ కంటే తక్కువ విద్యార్థులను గుర్తించి వారికి పౌష్టికారమందేలాగా చూడాలని జిల్లా ఆస్పత్రిలో వైద్యులను సంప్రదించి పూర్తిగా వైద్యం అందేలాగా చూడాలని ఆయన సూచించారు. ఆరోగ్య కార్యకర్తతో మాట్లాడుతూ ఈనెల 14న మాత్రలు పిల్లలందరి చేత వేయించాలని పిల్లలు మాత్రలు వేసుకున్న అరగంట వరకు అబ్జర్వేషన్లో ఉంచాలని ఎటువంటి దుష్ప్రభావులు జరిగిన వెంటనే స్థానికంగా ఉన్న ఆరోగ్య సిబ్బందికి తెలియచేయాలని, పిల్లలకు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగిస్తూ రోజు వేడి నీరు త్రాగమని చెప్పాలని వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత గురించి రోజు బోధిస్తూ ఉండాలని ఆయన సూచించారు. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న చోట ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి ఆరోగ్య సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు హెల్త్ అసిస్టెంట్ శెట్టి నాగరాజు పాల్గొన్నారు.

## ఎఎస్ఆర్ లేఅవుట్ తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, మార్చి 13 ప్రభాతవార్త

పి.శ్రీనివాసురావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, సూచనల మేరకు 14న మంగళవారం 33/11 కెవి పీఎం పాలెం సబ్ స్టేషన్లో గల 11 కెవి స్టేడియం ఫీడర్, 11కెవి ఎంవీవీ సిటీ ఫీడర్ నిర్వహణ పనులు చేయుటకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఏఎస్ఆర్ లేఅవుట్, మాలతాంబ స్కూల్ ఏరియా, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వెనుక లైన్, ఎంవీవీ సిటీ ఫేజ్-1, 2, ఎంవీవీ ఓజోన్ ఏరియా, మీదిలాపురి ఉడా కాలనీ ఏరియా, పిలకవానిపాలెం మొదలగు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పీ ఎం పాలెం విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.అప్పలనాయుడు తెలిపారు.

## ప్రశాంతంగా పోలింగ్.. మాడుగుల్లో 73% ఓటింగ్

మాడుగుల మార్చి 13 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర శాసనమండలి ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సోమవారం మాడుగుల నిర్వహించిన పోలింగ్ కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. మొత్తం 73% ఓటింగ్ జరిగింది. మాడుగుల బాలిక ఉన్నత పాఠశాలలో 159 160 నెంబర్లలో గల పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్. నిర్వహించారు. మొత్తం 1506 మంది ఓటర్లు కాగా సోమవారం జరిగిన పోలింగ్లో 1102 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో 804 మంది పురుషులు, 298 మంది మహిళలు ఉన్నారు. 159వ నంబరు పోలింగ్ బూత్లో 775 మంది ఓటర్లకు 64 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో 436 మంది పురుషులు, 168 మహిళలు ఉన్నారు. అలాగే 160 నెంబర్ పోలింగ్ కేంద్రంలో 731 మంది ఓటర్లుగా 498 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు వారిలో 368 మంది పురుషులు 130 మంది మహిళలు ఉన్నారు. మొత్తం మీద ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని, పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంచామని తహశీల్దార్ పివి రత్నం చెప్పారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మాడుగుల జరుగుతున్న పోలింగ్ సరళని పరిశీలించి పార్టీ శ్రేణులతో ముచ్చటించారు. అలాగే బిజెపి తెలుగుదేశం వైసిపి నాయకులు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటింగ్ సరళిని పరిశీలించారు.

## చీడికాడలో 75.81 శాతం పోలింగ్

మాడుగుల మార్చి 13 ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గం పరిధిలో గల చీడికాడ మండలంలో సోమవారం నిర్వహించిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. ఈ మండలంలో 75.81 శాతం పోలింగ్ జరిగింది. మండలంలో మొత్తం 1400 మంది ఓటర్లు ఉండగా వారిలో 1096 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు దీంతో 75.81 శాతం పోలింగ్ జరిగి నట్టు అధికారులు తెలిపారు. చీడికాడ హైస్కూల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో 158 నెంబరు పోలింగ్ కేంద్రంలో 700 మంది ఓటర్లకు 549 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారిలో 49 మంది పురుషులు 140 మంది స్త్రీలు ఉన్నారు, అలాగే మరో పోలింగ్ కేంద్రంలో 710 మంది ఓటర్లకు 547 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారిలో 399 మంది పురుషులు, 148 మంది స్త్రీలు ఉన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంచారు వివిధ పార్టీల నాయకులతో పాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బుడి ముత్యాల నాయుడు కూడా ఎమ్మెల్సీ ఎన్నికల సర్వే పరిశీలిం చారు. మొత్తం మీద ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.

## విద్యుత్ తీగలు తగిలి గడ్డి ట్రాక్టర్ దగ్ధం

చోడవరం మార్చి 13 ప్రభాతవార్త

విద్యుత్ తీగలు తగిలి ట్రాక్టర్తో వెళ్తున్న గడ్డివాము అతని సమాచారంతో అగ్నిమాకు సిబ్బంది సంఘటన స్థలాన్ని చేరుకున్న ఫలితం దీంతో లక్షల రూపాయలు నష్టం వాటిలింది. సోమవారం చోడవరం ఎడ్ల వీధి నుంచి మార్కెట్ యార్డుకు వెళ్లే దారిలో ట్రాన్స్ఫార్మ్ విద్యుత్ తీగలు తగలడంతో గడ్డితో వెళ్తున్న ట్రాక్టర్ దగ్ధమైంది. సకాలంలో స్థానికులు అప్రమత్తమైనప్పటికీ, అగ్నిమాపక యంత్రం వచ్చినప్పటికీ మంటలను అదుపు చేయలేకపోయారు.

## బైక్పై నుండి జారిపడి మహిళ మృతి

ఎస్.రాయవరం, మార్చి 13, ప్రభాతవార్త



మండలంలోని చిన గుమ్ములూరు గ్రామానికి చెందిన మైలారు లక్ష్మి బైక్పై నుండి జారిపడి మృతి చెందినట్టు మృతురాలి సోదరుడు నాగేశ్వరావు ఫిర్యాదులో తెలిపారు. వివరాల్లోకి వెళ్తే శనివారం తన సోదరి మైలారు లక్ష్మి తన కుమారునితో బైక్పై పేట సూదిపురం గ్రామంలో నివసిస్తున్న తన సోదరి ఇంటికి సుమారు ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో వెళ్తుండగా గోకులపాడు జాతీయ రహదారి వద్ద కుక్క అడ్డు రావడంతో సడన్ బ్రేక్ వెయ్యడంతో జారి పడిందని తలకు బలమైన గాయం కావడంతో హుటాహుటిన అనకాపల్లి ఎన్టీఆర్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కేజీహెచ్కు తీసుకెళ్లమని వైద్యులు సూచించారని ప్రయివేట్ అంబులెన్సులో గాజువాకలో గల కిమ్స్ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మరణించిదని తెలిపారు. ఈ ఘటనపై ఎస్.రాయవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ల అవస్థలు

### గంటల కొద్దీ క్యూలో పడిగాపులు -ఆలస్యం భరించలేక వెనుదిరిగిన పట్టభద్రులు -సింగిల్ కౌంటర్తో పోలింగ్ ఆలస్యం

ఎస్.రాయవరం, మార్చి 13, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల్లో భాగంగా ఎస్.రాయవరం మండలంలోని ధర్మవరం అగ్రహారం పోలింగ్ బూత్ వద్ద ఓటర్లు పలు అవస్థలు పడ్డారు. అధికారులు ఈ పోలింగ్ బూత్లో ఒకే కౌంటర్ ఏర్పాటు చేయడంతో ఒక్కొక్కరు ఓటు వేయడం ఆలస్యం కావడంతో సాయంత్రం నాలుగు గంటల సమయానికి సుమారు నూట యాభై మంది ఓటర్లు క్యూలో పడిగాపులు పడ్డారు. ఈ సందర్భంగా గారా శివ కుమార్ అనే ఓటరు మాట్లాడుతూ మధ్యాహ్నం పదకొండు గంటల సమయంలో ఓటు వేయడానికి వచ్చానని సాయంత్రం నాలుగు గంటలకు ఓటింగ్ సమయం ముగిసినా ఇంకా ఓటు వేయలేదని అధికారులు గేట్లు మూసివేసి లోపల నిలబెట్టారని ఓటు వేయకుండా వెళ్ళిపోదామని అనుకున్న వెళ్ళనీయకుండా అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఎస్.రాయవరం మండలం మొత్తానికి ఒకే పోలింగ్ బూత్ అవ్వడం వల్ల సింగిల్ కౌంటర్ కాకుండా మరొక కౌంటర్ ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదని పలువురు ఓటర్లు అభిప్రాయం వెలిబుచ్చారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సింగిల్ కౌంటర్ ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్ శ్యామ్ కుమార్ పరిస్థితిని కలెక్టర్కు తెలుపగా హుటాహుటిన యలమంచిలి నుండి మరొక బ్యాలెట్ బాక్స్ రప్పించి మరొక కౌంటర్ను అధికారులు ఏర్పాటు చేశారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ

నక్కపల్లి, మార్చి 13 ప్రభాతవార్త



నక్కపల్లి మండలంలో గల డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల నందు పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే 10 ఇంటర్ విద్యార్థినిలకు పరీక్ష సామాగ్రిని సోమవారం పంపిణీ చేశారు. సిఐడి డిఎస్పీ కాళిదాసు సహకారంతో తేజస్విని వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ ఆధ్వర్యంలో 230 మంది విద్యార్థులకు సంస్థ నిర్వాహకులు అందజేశారు. పెన్నాడ అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అప్పలరాజు మాట్లాడుతూ విద్యార్థులకు ముందుగా శుభాకాంక్షలు తెలిశారు. అందరు బాగా కష్టపడి చదివి కళాశాలకు, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన తెలిపారు. విద్యార్థులకు కాళిదాసు తరుపున ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తేజస్విని వెల్ఫేర్ సొసైటీ మెంబెర్స్ కుంచా లోవరాజు, కాకర కుమార్, ఉప్మాక శేఖర్ కళాశాల ప్రిన్సిపాల్ శారద, పలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పోలింగ్ .. కోటవురట్లలో పోలింగ్ 75.90 శాతం

కోటవురట్ల, మార్చి 13 ప్రభాతవార్త



కోటవురట్ల మండలంలో గల గవర్నమెంట్ హైస్కూల్ నందు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా జరిగింది. ఉదయం 7 గంటల నుంచి పోలింగుకు అన్ని సిద్ధం చేశారు. హక్కును వినియోగించుకోవడానికి వచ్చిన పట్టభద్రులు ఐడెంటి కార్డులను పరిశీలించి ఓటు వేసేందుకు అనుమతించారు. ఇది ఇలా ఉండగా బ్యాలెట్ పేపర్ సైజ్ పెద్దగా ఉండటం వల్ల బ్యాలెట్ పేపర్ను పరిశీలించిన పట్టభద్రులు కొంత తికమక పడ్డారు. దాని కారణంగా ఓటింగ్ నత్తనడకన సాగింది. ఉదయం 11గంటల సమయానికి సుమారు 150 ఓట్లు పోలయ్యాయి. అప్పటివరకు పోలింగ్ పెద్దగా నమోదు కాలేదు పెద్దగా నమోదు కాలేదు. పోలింగ్ స్టేషన్ నెంబర్ 179 సెంటర్ను పోలింగ్ అధికారి ఎంపీడీఓ. చంద్రశేఖర్, తహశీల్దార్ జానకి ఎన్నికల ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. డి.ఎస్.పి ప్రవీణ్ కుమార్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి సిఐ నారాయణరావును పోలింగ్ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కోటవురట్ల మండలంలో 1092 పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోవడానికి అవకాశం ఉండగా 818 మంది ఓట్లు మాత్రమే వినియోగించుకున్నారు. కోటవురట్ల మండలంలో 75.90 శాతంగా పోలింగ్ నమోదయిందని అధికారులు తెలియజేశారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్...

### ఎస్.రాయవరంలో 66.31 శాతం పోలింగ్.. పరిశీలించిన డీఎస్పీ ప్రవీణ్

ఎస్.రాయవరం, మార్చి 13, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. సోమవారం ఉదయం మండలంలోని ధర్మవరం అగ్రహారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ 188 నందు పట్టభద్రులు తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. ఎస్.రాయవరం మండల పరిధిలో 1131మంది పట్టభద్రులు ఓటు హక్కు కలిగి ఉండగా 750 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, 66.31% శాతం పోలింగ్ నమోదు అయ్యిందని తహశీల్దార్ వై.శ్యామ్ కుమార్ తెలిపారు. నిర్ణీత సమయానికి రెవెన్యూ అధికారులు ఎన్నికలు ప్రారంభించగా, ఎన్నికల సరళిని ఎంపిడివో రామచంద్రమూర్తి, నర్సీపట్నం డిఎస్పీ కె.ప్రవీణ్ కుమార్ పర్యవేక్షించారు. నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నారాయణరావు ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ ప్రసాదరావు ఇతర పోలీసు సిబ్బంది ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ముందుగా ఏజెంట్లను వారి వివరాలు పరిశీలించి పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించారు. అనంతరం సమయానికి పోలింగ్ ను సిబ్బంది ప్రారంభించారు. పట్టభద్రులు వారి వద్దనున్న గుర్తింపు కార్డును బట్టి ఓటు జాబితా ఆధారంగా పరిశీలించి ఓటింగ్కు అనుమతించారు. ఇక్కడ ఒక బూతే కావడంతో పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు గంటల తరబడి క్యూలైన్లో ఉండాల్సి వచ్చింది. అధికారులు పరిశీలించి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేశారు.

## ఔషధ పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిపిఎం వినతి

నక్కపల్లి, మార్చి 13 ప్రభాతవార్త



స్థానిక ఔషధ పరిశ్రమ యాజమాన్యంపై తక్షణమే చర్య తీసుకోవాలని కోరుతూ సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్, మండల కమిటీ సభ్యులు ఎం.మహేష్ బాబులు ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. సోమవారం జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్సి ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఎంఎల్సి అభ్యర్థిగా పోటీచేసిన సీతంరాజు సుధాకర్కు ఓట్లు వెయ్యాలని కంపెనీ యాజమాన్యం ఓటర్లకు వెండినాణేలు పంపిణీ చేశారని, ఇది పూర్తిగా ఎన్నికల నిబంధనలకు ఉల్లంఘించడమే అవుతుందని, దీనిపై కంపెనీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా నక్కపల్లి పోలింగ్ కేంద్రాలు పరిశీలనకు వచ్చిన నర్సీపట్నం డీఎస్పీ ప్రవీణ్ కుమార్ కి వినతి పత్రం ఇవ్వబోగా ఆయన సూచిన మేరకు నక్కపల్లి ఎన్నికల అసిస్టెంట్ అధికారి నీరజ, నక్కపల్లి ఎస్ఐ శిరీషలకు వేరువేరుగా వినతి పత్రాలు ఇవ్వడం అందజేశారు. వారిని కలిసిన వారిలో నాయకులు బి.రాము, పి.రాజు, ఎం.లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇది అర్థ రహితమైన ఆరోపణ యాజమాన్యం ప్రతినిధులు

నక్కపల్లి, మార్చి 14 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లకు ఔషధ పరిశ్రమ నుంచి వెండి నాణేలను పంపిణీ చేశామని, చేస్తున్న ఆరోపణలో నిజం లేదని, అర్థరహితమైన ఆరోపణని సంస్థ ప్రతినిధులు సుబ్బారెడ్డి, కుల్లయ్య రెడ్డి ఆదివారం రాత్రి తెలిపారు. కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగులు వారి వారి విధులు తప్ప మిగతా విషయాలు యాజమాన్యాలకి అవసరం లేదని ఇది గుర్తించాలని సూచించారు. వారు చేస్తున్న ఆరోపణలో నిజం లేదని, కంపెనీ యాజమాన్యానికి ఇంత పని చేయాల్సిన అవసరం లేదని వారన్నారు. ఇటువంటి అర్థరహితమైన ఆరోపణ మానుకోవాలని సూచించారు.

## పాయకరావుపేట నియోజకవర్గంలో 73% ఓటింగ్

పాయకరావుపేట, మార్చి 13 ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం పాయకరావుపేట నియోజకవర్గంలో 5008 మంది పట్టభద్ర ఎమ్మెల్సీ ఓటర్లున్నారు. వీరిలో 3656 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు ఓటింగ్ సరళి 73 శాతంగా నమోదైంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 444, మృతి ఒక్కరు

### దేశంలో మొత్తం బాధితులు 4,46,90,936

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి 13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 444 కేసులు నమోదయ్యాయి. మృతి ఒక్కరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,90,936కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,56,345 మంది కోలుకోగా 3809మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,782కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,38,437కి చేరగా,79,89,462 మంది వరకు కోలుకున్నారు.1,48,424మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,31,624కి చేరింది.అందులో 67,58,479మంది కోలుకున్నారు.71,590మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్‌కేసుల సంఖ్య 40,74,788కి చేరింది.అందులో 40,33,955 మంది కోలుకున్నారు.40,312మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,95,238కి చేరింది. అందులో 35,56,953 మంది కోలుకున్నారు. 38,050మంది మరణించారు.

# పుతిన్ ప్రత్యర్థి నవాల్నీ డాక్యుమెంటరీకి ఆస్కార్



**లాస్‌ఏంజెల్స్,మార్చి 13:** ఆస్కార్ 95 అవార్డుల్లో నవాల్నీ డాక్యుమెంటరీ చిత్రానికి ఒక ప్రత్యేకత ఉంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ విధానాలన్ని తీవ్రస్థాయిలో విమర్శించిన విపక్షనాయకుడు అలెక్సీ నవాల్నీపై ఈ డాక్యుమెంటరీని తీశారు. ఆదేశ ప్రతిపక్షనేత నవాల్నీ జీవితం ఆధారంగా తెరకెక్కించారు. అధ్యక్ష ఎన్నికల్లో పుతిన్‌పై పోటీచేయడంతో దేశవ్యాప్తంగా ఆదరణ లభించింది. ఈక్రమంలోనే 2020లో సెర్బియా పర్యటనలో ఉన్నప్పుడు ఆయనపై విషప్రయోగం జరగడం సంచలనం సృష్టించింది. నవాల్నీ నరాల్లోకి విషపూరిత ఇంజక్షన్‌ను ఎక్కించడంతో ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. జర్మనీలో కొన్నినెలలపాటు చికిత్స తీసుకుని ప్రాణాలతో బయటపడ్డ ఆయన 2021లో జనవరిలో రష్యాకు వచ్చీరాగానే పోలీసులు ఆయన్ను ఎయిర్‌పోర్టులోనే అరెస్టు చేశారు. నిధుల దుర్వినియోగం సహా పలు అభియోగాలపై ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు అప్పట్లో రష్యా అధికారులు వెల్లడించారు. ఆ తర్వాత ఆయనను కోర్టులో హాజరుపరచగా జైలుశిక్ష విధించింది.

46 యేళ్ల నవాల్నీ గడచిన రెండేళ్లుగా జైలులోనే ఉన్నారు. ఈ పరిణామాలు మొత్తంప్రపంచాన్ని కుదిపేశాయి. ఈక్రమంలోనే నవాల్నీ రాజకీయ జీవితం, ఆయనపై విషప్రయోగం, అరెస్టు తదితర నిజజీవిత అంశాలు ఆధారంగా కెనడాకు చెందిన దర్శకుడు డేనియల్ రోహెర్ నవాల్నీపేరుతో ఓ డాక్యుమెంటరీ ఫిలిమ్ తెరకెక్కించారు. ఈ యేడాది ఈ చిత్రం ఆస్కార్‌కు నామినేట్‌కాగా ఉత్తమ డాక్యుమెంటరీ ఫీచర్‌ఫిలిమ్‌గా అకాడమీ అవార్డు సొంతంచేసుకుంది.

# సొంత పట్టణాన్ని నిర్మించనున్న ఎలాన్ మస్క్



**టెక్సాస్, మార్చి 13:** ప్రపంచ కుబేరుడు, అమెరికాకు చెందిన ఎలాన్ మస్క్ సొంతంగా ఓ పట్టణాన్ని నిర్మించేందుకు ప్రణాళికను రూపొందించారని వాల్‌స్ట్రీట్ జర్నల్ తెలిపింది. టెక్సాస్ రాష్ట్రంలోని ఆస్టిన్‌కు సమీపంలో 3500 ఎకరాల భూమిని మస్క్‌కు సంబంధించిన కంపెనీలు కొనుగోలు చేశాయి. 'స్నెయిల్ బ్రూక్' పేరుతో పట్టణాన్ని నిర్మించే పనుల్లో మస్క్ నిమగ్నమయ్యారని ఆ కథనం పేర్కొంది. మస్క్‌కు చెందిన కంపెనీలైన టెస్లా, బోరింగ్ కంపెనీ, స్పేస్ ఎక్స్‌లకు సంబంధించిన ఉత్పత్తి కేంద్రాలన్నీ ఆస్టిన్‌కు సమీపంలోనే ఉన్నాయి. 100కుపైగా ఇళ్లను కొత్త పట్టణంలో నిర్మించనున్నారు. వాటిని తమ సంస్థల్లో పని చేసే ఉద్యోగులకు మార్కెట్ ధర కంటే తక్కువ రేట్‌కు అద్దెకు ఇచ్చే ప్రణాళికను మస్క్ రూపొందించినట్లు తెలుస్తోంది.ఆ పట్టణంలో స్విమ్మింగ్‌పూల్, జిమ్, క్రీడామైదానం లాంటి ఇతర ఏర్పాట్లు కూడా చేయనున్నారు. టెస్లా ప్రధాన కార్యాలయంతోపాటు తన వ్యక్తిగత నివాసాన్ని కాలిఫోర్నియానుంచి టెక్సాస్‌కు మారుస్తానని గతంలోనే మస్క్ ప్రకటించడం గమనార్హం. మస్క్ చేపట్టిన ఈ ప్రాజెక్ట్‌ను కొందరు ఊహాస్వర్గం(యుటోపియా)గా వర్ణిస్తున్నారు. 16వ శతాబ్దానికి చెందిన బ్రిటీష్ సామాజిక తాత్వికుడు థామస్ మోర్ తన యుటోపియా అనే గ్రంథంలో ఓ ఊహాస్వర్గం గురించి వర్ణించాడు.

## ఐపిఎస్ అధికారిణిని పెళ్లి చేసుకోనున్న పంజాబ్ మంత్రి



**చండీగఢ్, మార్చి13:** పంజాబ్ రాష్ట్ర విద్యాశాఖమంత్రి హర్జోత్‌సింగ్‌బెయిన్స్ త్వరలో వివాహం చేసుకోనున్నారు. పంజాబ్‌లో ఐపిఎస్ అధికారిణిగా పని చేస్తున్న జ్యోతియాదవ్‌తో ఇటీవలే ఆయనకు నిశ్చితార్థం జరిగిందని ఆమ్‌ఆద్మీ పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ జంటకు ఆ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ కుల్తార్‌సింగ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల చివరి వారంలో వీరి వివాహం జరగనున్నది. ఆనంద్‌పూర్‌సాహిబ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన హర్జోత్ పంజాబ్ విద్యాశాఖమంత్రిగా పని చేస్తున్నారు. 32యేళ్ల హర్జోత్..ఆప్ యువజన విభాగానికి నేతృత్వం వహించారు. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో సాహ్నేవాల్ నుంచి పోటీ చేసిన ఆయన ఓడిపోయారు. జ్యోతియాదవ్ మాన్సా జిల్లా ఎస్‌పిగా పని చేస్తున్నారు. పంజాబ్ కేడర్‌కు చెందిన జ్యోతియాదవ్ స్వస్థలం హర్యానాలోని గురుగ్రామ్. లూధియానా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా పని చేస్తున్న సమయంలో లూధియానా సౌత్ ఎమ్మెల్యే రాజీందర్ పాల్ కౌర్‌తో ఓ వివాదం ద్వారా జ్యోతి అందరి దృష్టిని ఆకర్షించారు. కౌర్ ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన మహిళా ఎమ్మెల్యే. గతేడాది జులైలో కౌర్ నియోజక పరిధిలో జ్యోతి ఆధ్వర్యంలో పోలీసులు కొందరు నేరస్థుల కోసం సోదాలు నిర్వహించారు. అయితే, ముందుగా తనకు ఆ సమాచారం ఎందుకు ఇవ్వలేదని జ్యోతితో కౌర్ వాదనకు దిగారు. ఆ తర్వాత ఇద్దరూ సర్దుకుపోయారు.

## గ్యాంగ్‌స్టర్ అతీక్‌అహ్మద్ భార్య హైకోర్టులో బెయిల్ పిటిషన్

### ఆమె కోసం గాలిస్తున్న యుపి పోలీసులు



**ప్రయాగ్‌రాజ్, మార్చి 13:** ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన గ్యాంగ్‌స్టర్, మాజీ ఎంపి అతీక్ అహ్మద్ భార్య శాయిస్తా పర్వీన్ యాంటిసిపేటరీ బెయిల్ కోసం సోమవారం అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు ఆమె ఆచూకీ కోసం పోలీసులు రూ.25 వేల రివార్డు ప్రకటించారు. యుపిలో ఫిబ్రవరి 24న జరిగిన ఉమేశ్‌పాల్ హత్య కేసులో అతీక్ అహ్మద్, ఆయన సోదరుడు అష్రఫ్,శాయిస్తా పర్వీన్ నిందితులుగా ఉన్నారు. ప్రస్తుతం అతీక్ అహ్మద్ గుజరాత్ జైలులో ఉండగా, శాయిస్తా పర్వీన్, వీరి కుమారుడు అసద్‌సహా పలువురు నిందితులు పరారీలో ఉన్నారు. ఉమేశ్‌పాల్ భార్య ఫిర్యాదుతో పర్వీన్‌తోపాటు మిగతా నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. పర్వీన్ బెయిల్ పిటిషన్ మరో వారంలో విచారణకు రానున్నట్లు భావిస్తున్నారు. ఈ కేసులో తమ కుటుంబ సభ్యులను రాజకీయ దురుద్దేశాలతో ఇరికించారని, తాను అమాయకురాలినని ఆమె తన పిటిషన్‌లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. పర్వీన్ కుమారుడు అసద్ నేపాల్‌కు పారిపోయినట్లు అనుమానిస్తున్నారు. అతనిపై రూ.2.5 లక్షల రివార్డును పోలీసులు ప్రకటించారు.2005లో జరిగిన బిఎస్‌పి ఎమ్మెల్యే రాజుపాల్ హత్య కేసులో అతీక్ అహ్మద్ ప్రధాన నిందితుడు. ఈ కేసులో ముఖ్య సాక్షి అయిన ఉమేశ్‌పాల్‌తోపాటు ఆయన ఇద్దరు అంగరక్షకులను ఇటీవల కాల్చి చంపారు.ఈ హత్యాకాండకు పాల్పడిన ఐదుగురు షూటర్లలో అసద్ కూడా ఒకరు.

# ఇండిగోలో ప్రయాణికుడి మృతి



**న్యూఢిల్లీ, మార్చి 13:** దేశ రాజధాని ఢిల్లీ నుంచి దోహా బయల్దేరిన ఓ ఇండిగో విమానంలో మెడికల్ ఎమర్జెన్సీ చోటు చేసుకుంది. విమానంలో ప్రయాణిస్తున్న ఓవ్యక్తి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. దీంతో అప్రమత్తమైన సిబ్బంది విమానాన్ని వెంటనే దారిమళ్లించి పాకిస్థాన్‌లోని కరాచీలో అత్యవసరంగా దించేశారు. ల్యాండ్ అయిన తర్వాత ఎయిర్‌పోర్టు మెడికల్ బృందం ఆ ప్రయాణికుడిని పరీక్షించగా, అప్పటికే మృతి చెందినట్లు వెల్లడించింది. దీంతో ఆ ప్రయాణికుడి మృతదేహంతో సహా విమానం తిరిగి ఢిల్లీఎయిర్‌పోర్టుకు చేరుకుంది. ఈ ఘటనపై ఇండిగో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించింది. విమానంలోని ఇతర ప్రయాణికులను దోహా పంపించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది. కాగా మృతుడు నైజీరియాకు చెందిన 60యేళ్ల అబ్దుల్లా అని గుర్తించారు. అతడి మరణానికి గల కారణాలపై పూర్తి స్పష్టత లేదు.

## ఢిల్లీ ఎమ్మెల్యేల జీతాలు 66శాతం పెంపు!



**న్యూఢిల్లీ, మార్చి 13:** ఢిల్లీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశానికి ముందు ఎమ్మెల్యేల జీతాలు, అలవెన్సులు 66శాతానికిపైగా పెరిగాయి. గత యేడాది జులై 4వ తేదీన ఎమ్మెల్యేల జీతాలు పెంచుతూ ఢిల్లీ అసెంబ్లీ తీర్మానం చేసింది. ప్రస్తుతం ఆ నిర్ణయానికి భారత రాష్ట్రపతి ఆమోదం లభించింది. 12యేళ్ల తర్వాత ఢిల్లీ ఎమ్మెల్యేల జీతాలు పెరిగాయి. ఢిల్లీ ప్రభుత్వ లా డిపార్ట్‌మెంట్ నోటిఫికేషన్ ప్రకారం, ఎమ్మెల్యేలకు ఇప్పుడు నెలకు రూ.90వేలు లభించనుంది. గతంలో రూ.54వేలు మాత్రమే ఉన్న జీతాలు అమాంతం పెంచుతూ ఢిల్లీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ముఖ్యమంత్రి, మంత్రులు, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్, ప్రతిపక్షనేతలకు కూడా జీతం, అలవెన్సులు నెలకు రూ.72వేల నుంచి రూ.లక్షా 70వేలకు పెంచినట్లు నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఎమ్మెల్యేల మూలవేతనాన్ని నెలకు రూ.12వేల నుంచి రూ.30వేలకు, మంత్రులకు నెలకు రూ.20వేల నుంచి రూ.60వేలకు పెంచారు. రోజువారీ భత్యం కూడా రూ.1000 నుంచి రూ.1500కి పెంచారు. జులై 2022లో ఢిల్లీ అసెంబ్లీ ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలను పెంచుతూ ఢిల్లీ అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ ప్రతిపాదనకు రాష్ట్రపతి ఆమోదం లభించడంతో లా డిపార్ట్‌మెంట్ జీతాల పెంపునకు సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇక మాజీ శాసన సభ్యుల పెన్షన్లు కూడా పెరిగాయి. ఇంతకుముందు కేవలం నెలకు రూ.7,500 అందుకునే వారంతా ఇక నుంచి నెలకు 15వేల రూపాయలు అందుకోనున్నారు. జీతాల పెంపు తర్వాత ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ విప్ దిలీప్ కుమార్ పాండే స్పందించారు. ప్రస్తుతం ఎమ్మెల్యేల జీతాలు పెరిగినప్పటికీ, ఈ జీతాలు ఇతర రాష్ట్రాల ఎమ్మెల్యేల జీతాలతో పోలిస్తే తక్కువేనని గుర్తుచేశారు. 2015లో ఓ సారి ఢిల్లీ ప్రభుత్వం ఎమ్మెల్యేల జీతాలు పెంచడానికి ప్రయత్నించింది. 2.10 లక్షల నెల జీతం ఇవ్వాలని ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనను కేంద్ర హోంశాఖ కొట్టిపారేసింది.

## గోవా రిసార్టులో పర్యాటకులపై కత్తులతో దాడి

# సిఎం ఆగ్రహం, నిందితుల అరెస్ట్

**పనాజీ, మార్చి 13:** గోవా బీచ్ సమీపంలో ఇటీవల ఢిల్లీ నుంచి వెళ్లిన పర్యాటకులపై జరిగిన దాడి ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయింది. దాంతో, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హింసకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంజునా ప్రాంతంలోని ఓ రిసార్టు వద్ద జరిగిన ఘటనలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడగా, మిగతావారికి స్వల్ప గాయాలయ్యాయి. ఆదివారం స్పాజియో లీజర్ రిసార్ట్‌లోకి వెళ్లిన పర్యాటకులకు అక్కడి సిబ్బందితో స్వల్ప వాగ్వాదం జరిగింది. దాంతో, పర్యాటకులు మేనేజర్‌కు ఫిర్యాదు చేశారు. సిబ్బందిని మేనేజర్ చీవాట్లు పెట్టారు. దానిని మనసులో పెట్టుకున్న రోషన్(సిబ్బందిలో ఒకడు)..ఆ కుటుంబం రిసార్టు నుంచి బయటకు వచ్చిన సమయంలో తన స్నేహితులతో కలిసి పిడిగుద్దులు గుద్దడంతోపాటు కత్తులు, బెల్టులతో దాడి చేశాడు. ఈ దాడిలో జతిన్‌శర్మ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ఆయన ఆ దాడికి సంబంధించిన వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. సిసిటివి ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించారు. రిసార్టులో రిసెప్షనిస్ట్‌గా పని చేసే రోషన్‌తోపాటు మరో ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరంతా అంజునా ప్రాంతానికి చెందినవారిగా పోలీసులు గుర్తించారు. ఈ కేసులో నిందితుల పట్ల పోలీసులు మెతకగా వ్యవహరిస్తున్నారని బాధితులు ఆరోపించారు. దాంతో, దర్యాప్తు అధికారిపై ఉన్నతాధికారులు విచారణ ప్రారంభించారు.





# పార్లమెంటును కుదిపేసిన 'అదానీ'రగడ

**న్యూఢిల్లీ, మార్చి 13:** హిండెన్‌బర్గ్ ఆదానీ వ్యవహారంపై పార్లమెంటు ఎలాంటి కమిటీనీ నియమించలేదని స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ ఈ వ్యవహారాలపై దర్యాప్తు చేస్తోందని లోక్‌సభలో మంత్రి ప్రహ్లాద్‌జోషి వివరించడంతో విపక్షాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో రెండోవిడత సమావేశాలు తొలిరోజే విపక్ష సభ్యుల గందరగోళంతో సభలువాయిదాపడ్డాయి. ఆదాని వ్యవహారంపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని విపక్షాలు మొత్తం పట్టుబట్టాయి. అయితే దీనిపై ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్‌చౌదరి మాట్లాడుతూ ఇండోనేసియా బొగ్గును ఆదాని దిగుమతి చేసుకోవడంపై ప్రత్యేక దర్యాప్తు జరుగుతోందని వివరించారు. ఆదాని అంశంపై విపక్ష సభ్యులు అనేకమంది పలు ప్రశ్నలను ప్రభుత్వానికి సంధించారు.వీటిపై మంత్రి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఆదానిగ్రూప్, హిండెన్‌బర్గ్ ఆరోపణలపై విచారణ ఏదైనా నిర్వహించారా అన్నదానికి మంత్రి నో అని సమాధానం ఇచ్చారు. జనవరి 24వ తేదీ నివేదికలో అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్బర్గ్ రీసెర్చి ఆదాని గ్రూప్ స్టాక్ అవకతవకలకు పాల్పడిందని, అకౌంటింగ్ మోసాలు చేసిందని ఆరోపించారు. డొల్లకంపెనీల సాయంతో స్టాక్‌ధరలను ఒక్కసారిగా పెంచి చూపించిందన్నారు. అయితే హిండెన్‌బర్గ్ ఆరోపణలను ఆదాని ఖండించింది.ఇవన్నీ నిరాధారమని, వ్యూహాత్మకంగా తమ గ్రూప్ కంపెనీలను దెబ్బతీసేందుకు జరుగుతున్న కుట్రగా అభివర్ణించింది. ఆదాని గ్రూప్‌లోని తొమ్మిది లిస్టెడ్ కంపెనీలు 60శాతం మార్కెట్ విలువలు నష్టపోయాయయని హిండెన్‌బర్గ్ నివేదికవచ్చిన వెంటనే ఇవన్నీ కూలబడ్డాయని చెప్పారు. అలాగే సెబీ సెక్యూరిటీ మార్కెట్ల నియంత్రణ సంస్థ అని అంతేకాకుండా ఇందుకు సంబంధించి స్థిరమైన లావాదేవీల నిర్వహణకు గాను ఇన్వెస్టర్ల సొమ్ముకు భద్రత కల్పించేందుకు సెబీ పర్యవేక్షణ చేస్తుందని మంత్రి చౌదరి వివరించారు. ఎలాంటి ఆరోపణలు ఉల్లంఘనలు వెల్లువెత్తినా సెబీ ఏసంస్థపైన అయినా దర్యాప్తుచేస్తుందని అన్నారు. అందువల్ల ఆదాని గ్రూప్ కంపెనీలపై వచ్చిన మార్కెట్‌ల ఆరోపణలపై దర్యాప్తుజరుగుతున్నదని చెప్పారు. అంతకుమించి మంత్రి వివరాలు ఇవ్వకపోవడంతో విపక్షాలు మళ్లీ తీవ్ర నిరసన తెలిపాయి. ఇండోనేసియానుంచి ఆదానిగ్రూప్ బొగ్గు దిగుమతులకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం విచారణకు ఆదేశించింది. బాంబే హైకోర్టు ఆదాని గ్రూప్‌కు ఇచ్చిన ఊరట ఉత్తర్వులపై స్టేవిధించింది. బాంబే హైకోర్టు వివిధ దేశాలకు పంపించిన ఎల్‌ఆర్‌లనుంచి ఊరటనిచ్చింది. వీటన్నింటినీ సుప్రీం నిలిపివేసి డిఆర్ఐ విచారణకు ఆదేశించింది. ఇక హిండెన్‌బర్గ్ ఆరోపణలపై చౌదరి మాట్లాడుతూ సెబీ ఇప్పటికే సుప్రీంకోర్టుకు నివేదిక ఇచ్చిందని, ఇప్పటికే ఆరోపణలపై విచారణ జరుగుతోందని, మార్కెట్ కార్యకలాపాలపైనా దర్యాప్తుచేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈనెల 2వ తేదీనే సెబీని దర్యాప్తుపూర్తి చేయాలని, రెండు నెలల్లోపు నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. బిఎస్ఇ సెన్సెక్స్‌లో ఆదాని గ్రూప్‌సంస్థల మార్కెట్ విలువలు 60 శాతానికపైగా నష్టపోయాయయని, బిఎస్ఇ సెన్సెక్స్‌లో ఈగ్రూప్ విలువ మొత్తం ఒకటిశాతంగా నిఫ్టీలో ఉందని అన్నారు. ఇక ప్రభుత్వరంగంలోని జీవితబీమాసంస్థ ఆదానిగ్రూప్‌నకు 6182.64 కోట్ల రూపాయలు ఆదానికి ఇచ్చిందని వివరించారు. ఐదు ప్రభుత్వరంగ బీమా సంస్థలు కూడా ఈ గ్రూప్‌నకు ఎలాంటి రుణం, నిధుల అందచేత లేదని వివరించాయన్నారు.

# ఆస్కార్ అవార్డులు పొందిన చిత్రాల జాబితా

**లాస్‌ఏంజెల్స్, మార్చి 13:** అంగరంగ వైభవంగా సాగిన ఆస్కార్ అవార్డుల వేడుకలో ఈసారి తెలుగు చలనచిత్రం ప్రపంచస్థాయిలో తన సత్తాను చాటింది. ఉదయం ఐదున్నర గంటల నుంచి లాస్‌ఏంజెల్స్‌లోని డాల్బీథియేటర్‌లో ప్రారంభం అయిన అవార్డుల పంపిణీ అత్యంత అట్టహాసరంగా జరిగింది. ఈ అవార్డుల్లో అత్యధికంగా ఎవ్రిథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్‌వన్స్ చిత్రం ఏడు అవార్డులను సొంతంచేసుకుని 2023 షో టాపర్‌గా నిలిచింది. ఆర్ఆర్ఆర్ తో పాటు ది ఎలిఫెంట్ విస్పరర్స్ మనదేశానికి రెండు అవార్డులు తెచ్చిపెట్టాయి. 95వ అకాడమీ అవార్డులు అందుకున్న వ్యక్తులు చిత్రాల జాబితాను ఆస్కార్ నామినేషన్ ప్రకటించింది.



**ఉత్తమచిత్రంగా ఎవ్రిథింగ్ ఎవ్రీవేర్ ఎట్‌వన్స్,**

**ఉత్తమనటి:** మిచెల్‌యో (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్‌ఎట్‌వన్స్)

**ఉత్తమ నటుడు :** బ్రెండన్ ఫ్రేజర్(దివేల్)

**ఉత్తమ దర్శకుడుగా** డేనియల్ క్వాన్, డేనియల్ షినెర్ట్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్‌వన్స్)

**ఉత్తమ ఒరిజినల్‌సాంగ్‌గా** నాటునాటు (ఆర్ఆర్ఆర్)

**ఉత్తమ డాక్యుమెంటరీ ఫీచర్** నవాల్నీ

**ఉత్తమ అడాప్టెడ్ స్క్రీన్‌ప్లే:** ఉమెన్ టాకింగ్

**ఉత్తమ ఒరిజినల్‌స్క్రీన్‌ప్లే :** ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్‌వన్స్,

**ఉత్తమ కాస్ట్యూమ్స్ డిజైన్:** బ్లాక్‌పాంథర్ వకాండ ఫరెవర్

**ఉత్తమ అంతర్జాతీయ ఫీచర్‌ఫిలిమ్** ఆల్‌క్వైట్ ఇన్‌ది వెస్ట్రన్‌ఫ్రంట్

**ఉత్త సహాయనటుడుగా** కే హుయ్‌క్వాన్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్')

**ఉత్తమ యానిమేటెడ్‌ఫీచర్:** గిల్లెర్మో డెల్ టొరోస్ పినోచియో

**ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్:** అవతార్ దివే ఆఫ్ వాటర్

**ఉత్తమ సినిమాటోగ్రఫీ:** ఆల్‌క్వైట్ ఆన్‌ది వెస్ట్రన్‌ఫ్రంట్

**ఉత్తమసహాయనటిగా :** జామీ లీకర్టిస్(ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్‌వన్స్'

**ఉత్తమ ఫిలిం ఎడిటింగ్:** ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్‌వన్స్

**ఉత్తమస్కోరు:** ఆల్‌క్వైట్ ఆన్‌ది వెస్ట్రన్‌ఫ్రంట్

**ఉత్తమసౌండ్:** టాప్‌గన్ మావెరిక్

**ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్:** ఆల్‌క్వైట్ ఆన్‌ది వెస్ట్రన్‌ఫ్రంట్

**ఉత్తమ మేకప్:** హెయిర్ స్టైలింగ్: దివేల్

**ఉత్తమ డాక్యుమెంటరీ షార్ట్‌సబ్జెక్ట్:** ది ఎలిఫెంట్ విస్పరర్స్

**ఉత్తమ షార్ట్‌ఫిలిం యానిమేటెడ్:** దిబాయ్ ది మోల్ దిఫాక్స్ అండ్‌ది హార్స్

**ఉత్తమ షార్ట్‌ఫిల్మ్ లైవ్ యాక్షన్ :** యాన్ ఐరిష్ గుడ్‌బై చిత్రాలకు దక్కాయి.


# ప్రపంచదేశాల్లో పెరుగుతున్న కరోనా కేసులు

## రికవరీలు పెరుగుతున్నా తగ్గని కొత్తకేసులు

### 68.16 కోట్ల మంది బాధితులు, 68.12 లక్షల మృతులు

**జెనీవా, మార్చి 13:**ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి .సోమవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.16 కోట్లమందికికరోనాసోకి 68.12 లక్షలమందిచనిపోయారు. మరో 40,314 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.45 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.69 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.22 లక్షలమంది చనిపోయారు. మరో 6446 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 24.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.72 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.50 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.15 లక్షలమంది చనిపోయారు. మరో 7531 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 12.03 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.02 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో 21.47 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.38 లక్షలమంది చనిపోయారు. మరో 15,549 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.93 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.80 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.51 లక్షలమంది చనిపోయారు. మరో 10,185 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,07,312 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,610 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,64,250 మందిపరిస్థితి మరింతగా విషమించిందని తెలుస్తోంది. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్ల మందికిపైగా బాధితులుంటే వారిలో 26,243 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్ల మందికిపైగా రికవరీలుంటే వారిలో 1,39,648 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నట్లు ఆదేశాలు ప్రకటించాయి.

## థాయ్‌లాండ్‌లో వాయుకాలుష్యంతో 2 లక్షలమంది ఆస్పత్రుల్లో చేరిక



**బ్యాంకాక్, మార్చి 13:** థాయ్‌లాండ్‌లో గాలి కాలుష్యం రోజురోజుకూ పెరుగుతోంది. వాయు కాలుష్యం వల్ల గతవారం 13 లక్షలమంది అస్వస్థకు గురికాగా, వారిలో దాదాపు రెండు లక్షలమంది ఆస్పత్రుల్లో చేరారని థాయ్‌లాండ్ ఆరోగ్యశాఖ వెల్లడించింది. వాహన కాలుష్యం, పరిశ్రమల నుంచి విడుదలయ్యే కర్బన ఉద్గారాలు, పంట వ్యర్థాలు తగులబెట్టడం వల్ల వెలువడే పొగ కారణంగా థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో గాలి నాణ్యత తీవ్రంగా పడిపోయింది. దాంతో, గర్భిణీ స్త్రీలు, పిల్లలు బయటకు రావొద్దని అక్కడి ఆరోగ్యశాఖ సూచించింది. 50 జిల్లాల్లో గాలి కాలుష్యం సురక్షితంకాని 2.5 పిఎం స్థాయికి పడిపోయింది. గాలిలో ఉండే అతి సూక్ష్మ ధూళి కణాలు మనిషి రక్తంలో చేరి శరీర అవయవాలను దెబ్బతీస్తాయి. ప్రస్తుతం థాయ్‌లాండ్‌లో వాయు కాలుష్యం ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ణయించిన ప్రామాణికాలను దాటిపోయింది. అందుకే తమ దేశ ప్రజలను ఇంటి నుంచే పని చేయాలని, ఓవేళ బయటకు వస్తే ఎన్ 95 మాస్కులు ధరించాలని సూచించామని థాయ్ ఆరోగ్యశాఖ పేర్కొంది. పిల్లలు గుమికూడే పాఠశాలలు, పార్క్‌లులాంటి చోట్లో నో డస్ట్ రూమ్స్ పేరుతో ఎయిర్ ప్యూరిఫయర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. బ్యాంకాక్ తర్వాత చియాంగ్‌మై నగరంలో వాయు కాలుష్యం అధికంగా ఉన్నట్లు వెల్లడించింది.

## గతేడాది బ్రిటన్‌లోకి 683మంది భారతీయుల అక్రమ వలస

**లండన్, మార్చి 13:** గతేడాది 683మంది భారతీయులు తమ దేశంలోకి అక్రమంగా ప్రవేశించారని బ్రిటన్ హోంశాఖ నివేదికలో పేర్కొన్నారు. యుకె లోకి అక్రమ వలసలు పేరుతో ఈ నివేదికను వెల్లడించారు. భారత్ నుంచి అక్రమ వలసలు అంతకుముందు రెండేళ్లతో పోలిస్తే ఈ సంఖ్య అత్యధికమని తెలిపారు. 2020లో 64మంది, 2021లో 67మంది భారతీయులు బ్రిటన్‌లోకి చొరబడ్డారని పేర్కొన్నారు. బ్రిటన్‌లోకి అక్రమంగా ప్రవేశించినవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, వారిని శరణార్థులుగా పరిగణించబోమని ఆ దేశప్రధాని రిషి సునాక్ ఇటీవల అక్కడి పార్లమెంట్‌లో స్పష్టంచేశారు. ఇంగ్లీష్ ఛానల్ ద్వారా చిన్నపడవల్లో బ్రిటన్‌లోకి భారతీయులు ప్రవేశిస్తున్నట్లుగా తెలుస్తోంది.

## చైనాను వణికిస్తున్న ఇన్‌ఫ్లూయెంజా

### కరోనా తరహా లాక్‌డౌన్‌లు



**బీజింగ్, మార్చి 13:** ఇన్‌ఫ్లూయెంజా కేసులు రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్న కారణంగా చైనా హడలెత్తిపోతోంది. దీంతో నివారణ చర్యగా జియాన్ నగరంలో కరోనా లాక్‌డౌన్ తరహా ఆంక్షలు విధిస్తున్నారు అధికారులు. గత వారంతో పోలిస్తే పాజిటివిటీ రేటు 25.1 శాతం నుంచి 41.6 శాతానికి పెరిగినట్లు చైనా అంటువ్యాధుల నియంత్రణ కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది. మరోవైపు కొవిడ్ పాజిటివిటీరేటు 5.1శాతం నుంచి 3.8శాతానికి పడిపోయింది. ఇన్‌ఫ్లూయెంజా వ్యాప్తిని నియంత్రించేందుకు కరోనాకు తీసుకున్న చర్యలే తీసుకుంటామని అధికారులు తెలిపారు. స్కూళ్లు, వ్యాపార కార్యకలాపాలు మూసివేస్తున్నట్లు వెల్లడించారు. జియాన్ నగరంలో దాదాపు 1.3 కోట్ల మంది నివసిస్తున్నారు. అధికారుల లాక్‌డౌన్ నిర్ణయాన్ని వీరు వ్యతిరేకిస్తున్నారు. లాక్‌డౌన్ విధించడం కంటే వ్యాక్సిన్ ఇవ్వడం ఉత్తమమని జియాంగ్ నగరవాసులు చెబుతున్నారు. వ్యాపార కార్యకలాపాలు నిలిపివేస్తే ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు.

## రైతుల ఆత్మహత్యలు: 'మహా'మంత్రి వ్యాఖ్యలపై

## ప్రతిపక్షాల మండిపాటు, క్షమాపణకు డిమాండ్



**ముంబయి, మార్చి 13:** రైతుల ఆత్మహత్యలపై మహారాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అబ్దుల్ సత్తార్ చేసిన వ్యాఖ్యలపై ఆ రాష్ట్రంలోని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. రైతులు ఆత్మహత్యలు చేసుకోవడంలో కొత్తదనమేమీ లేదు, అలాంటి సంఘటనలు ఎన్నో యేళ్లుగా జరుగుతున్నవే అని సత్తార్ అన్నారు. ఆదివారం తన నియోజకవర్గమైన సిల్లాడ్ ప్రాంతంలో పంట నష్టాలను పరిశీలించేందుకు వెళ్లినసందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రైతుల కోసం తమ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందని, కేవలం ఒక్క రూపాయికే పంటల బీమా కల్పిస్తున్నదని సత్తార్ అన్నారు. సత్తార్ వ్యాఖ్యల్ని కాంగ్రెస్, ఎన్‌సిపి, శివసేన(ఉద్ధవ్ వర్గం) నేతలు ఖండించారు. రైతుల కష్టాలను అపహాస్యం చేసేలా మాట్లాడటం తగదని ఎన్‌సిపి నేత అజిత్ పవార్ అన్నారు. రైతులకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు నానాపటోలే డిమాండ్ చేశారు. వివాదాస్పద వ్యాఖ్యలకు సత్తార్ కొత్తేమీ కాదని, గతంలోనూ ఆయన ఇలాంటి మతితప్పిన మాటలు మాట్లాడారని శివసేన(ఉద్ధవ్ వర్గం) నేత భాస్కర్ జాదవ్ అన్నారు. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనేందుకు మంత్రి చేసిన వ్యాఖ్యలే నిదర్శనమని జాదవ్ అన్నారు. శివసేన చీలిపోయిన తర్వాత షిండే వర్గంలో చేరిన సత్తార్..గతేడాది నుంచి పలుమార్లు వివాదాల్లో చిక్కుకున్నారు. మహారాష్ట్రలో జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఫలితాల విషయంలో మోసం జరిగినట్లు తేలడం, అందులో తన ఇద్దరు కుమార్తెలు డిబార్ కాగా, సత్తార్ స్పందించిన తీరు వివాదాస్పదమైంది. ఉద్ధవ్ థాకరే కుమారుడు ఆదిత్యథాకరేను చోటాపప్పు అంటూ కామెంట్ చేయడంపైనా ఉద్ధవ్ వర్గం కార్యకర్తల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది.

# 'నాటు నాటు..'కు ఆస్కార్...



ప్రపంచ సినిమా అవార్డుల వేదికపై రాజమౌళి 'ఆర్‌ఆర్‌ఆర్' రికార్డు

తెలుగు చలన చిత్ర పరిశ్రమచరిత్రలో సోమ వారం అపూర్వ అధ్యాయం ఆవిర్భవించింది.. గగన వీధులను ముద్దాడిన ఘన చరిత్రను తెలుగు 'తెర' సొంతం చేసుకుంది.. ప్రపంచ యవనికపై రికార్డు సృష్టించే స్థాయికి చేరింది.. ఇవన్నీ కలిసి 'ఆర్‌ఆర్‌ఆర్' 10 కోటన లమంది తెలుగు ప్రజల ఆశలను సజీవం చేస్తూ ప్రపంచ అవార్డును దక్కించుకుంది. ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్‌ను సొంతం చేసు కుంది. కాగా ఉత్తమ ఒరిజినల్ సాంగ్ విభాగంలో 'నాటు నాటు .'పాట ఆస్కార్ అవార్డును గెలుచు కుంది..

## భారత్‌కు తొలి ఆస్కార్

తాజాగా 96వ ఆస్కార్ అకాడమీ అవార్డుల ప్రదానోత్సవంలో భారత్ తొలి ఆస్కార్ అవార్డును కైవసం చేసుకుంది.. ప్రపంచ వేదికపై భారత చలనచిత్ర రంగాన్ని సగర్వంగా నిల బెట్టింది.. ఉత్తమ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మనదేశం నుంచి నామినేట్ అయిన 'ది ఎలిఫెంట్ విస్ప రర్స్'చిత్రానికి ఆస్కార్ గౌరవం దక్కింది.. డాక్యుమెంటరీ దర్శకురాలు కార్తికి గోన్సాల్వెన్, నిర్మాత గునీత్ మోగ్న.. అవార్డు



ను అందుకున్నారు. తమ శ్రమను గుర్తించి ప్రతిష్టాత్మక అవార్డును అందిం చిన అకాడమీ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. కాగా ప్రకృతితో మనిషికి ఉన్న సంబంధాన్ని , ప్రకృతికి రక్షించుకోవాలనే ప్రధాన ఇతివృత్తంతో ఈ డాక్యుమెంటరీని నిర్మించారు.. అడవుల పరిరక్షణ మూగజీవాల రక్షణకు ఈ డాక్యుమెంటరీ పెద్దపీట వేసింది. నెట్‌ఫ్లిక్స్ సంస్థ దీనికి నిర్మాతగా వ్యవహరించింది.. 97 శాతం మంది ఇష్ట పడటం విశేషం..

## 'ఆస్కార్'తోపాటు పాటందుకున్న కీరవాణి

ఆస్కార్ అందుకునేందుకు వేదికపై వెళ్లిన ఎంఎం కీరవాణి తన స్పీచ్‌తో ఆకట్టుకున్నారు. అవార్డు దక్కిన ఆనందం లో ఆయన మాట్లాడుతూనే పాట రూపంలో తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. తన చిన్నప్పుడు తాను కార్పెంటర్స్ (అమెరికన్



సింగర్స్) మ్యూజిక్ వినేవాడినని ఇపుడు ఆస్కార్ అవార్డును అందుకుని ఇక్కడ ఉన్నాని చెబుతూ తన బట్టతలను సవరించుకున్నారు.. ఆ తర్వాత ఆయన పాట పాడుతూ, ఆస్కార్ అవార్డు అందుకోవటం చాలా సంతోషంగా ఉందని. నామైండ్‌లో ఒకే ఒక కోరిక ఉండేదని, రాజమౌళి సహా మా కుటుంబం అలాగే ప్రతి భారతీయుడు గర్వించేలా ఆర్‌ఆర్‌ఆర్ ఆస్కార్ అవార్డు అందుకోవాలని, ఆర్‌ఆర్ ఆర్ అలానే అవార్డు అందుకుందన్నారు. నన్ను ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంచింది ఇది పాజిబుల్ అవటానికి కృషిచేసిన కార్తికేయకు థాంక్స్ అని పాట పాడి అలరించారు.. ఇక మరోవైపు లిరిసిస్ట్ చంద్రబోసన తన ఆనందాన్ని అదుపు చేసుకోలేక కీరవాణి స్పీచ్ అయ్యాక వెంటనే నమస్తే అంటూ అందరినీ పలకరించారు. తెలుగు వాళ్ల చేసిన ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలోని నాటు నాటు. సాంగ్‌కు ఆస్కార్ వరించటం పట్ల సినీ సెలబ్రిటీలు దేశంలోని ప్రముఖులు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రతి భారతీయుడు గర్వపడే క్షణం ఇది అంటూ సోషల్‌మీడియాలో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

## ఆస్కార్ చరిత్రలో అత్యంత ఖరీదైన డ్రెస్

ప్రపంచ ప్రశిద్ధిగాంచిన సినిమా అవార్డుల వేడుక ఆస్కార్ 2023. ఈసారి ఈ వేడుక తెలుగువారికే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయుల్లో ఆసక్తిని పెంచింది.. రాజమౌళి, ఎన్టీఆర్, రామ్‌చరణ్, కీరవాణి సహా ఆర్‌ఆర్‌ఆర్ కు పనిచేసిన పలువురు ఆస్కార్క్ ఈ వేడుకలో పాల్గొన్నారు.. లాస్ ఏంజెల్స్‌లో నైట్ పార్టీల్లో మన స్టార్లంతా హంగామా చేశారు. ఇదిలా ఉంటే ఆస్కార్స్‌లో మొదటిసారి 2.65



లక్షల డాలర్ల ఖరీదైన డ్రెస్ హాట్ టాపిక్‌గా మారింది.. నిజానికి ఇక్కడ ధరించే డ్రెస్ విలువ స్టార్‌డమ్ ఆధారంగా మారుతూ ఉంటుంది. కాబట్టి ఆస్కార్స్ ఒక లుక్ సగటు ధర సుమారు 1.5 మిలియన్ డాలర్లుగా ఉంది. కేట్ బ్లాంచెట్ 2014లో 18.1 మిలియన్ల డాలర్ల ఖరీదైన రూపంతో ఆస్కార్స్‌లో చరిత్ర సృష్టించింది.. ఆమె లక్ష డాలర్ల ఆర్మానీ ప్రైవ్ గౌను ధరించగా, కేవలం నగల కోసం 16 మిలియన్ల డార్లు ఖర్చుచేసిందని అంచనా...

## ఆస్కార్ వేదికగా ఎన్టీఆర్ 30' అప్‌డేట్



ఆస్కార్ వేడుకకు యంగ్‌టైగర్ ఎన్టీఆర్, రామ్‌చరణ్, ఉపాసన సహా మిగతా యూనిట్ పాల్గొంది.. ఈ అవార్డును అందుకున్న తర్వాత ఎన్టీఆర్ చాలా ఎమోషనల్ అయ్యారు. మా ఆనందాన్ని వ్యక్తపరచటానికి నాకు ప్రస్తుతం అసలు పదాలే దొరకటం లేదని, ఈ ఆర్‌ఆర్‌ఆర్ యూనిట్‌కు మాత్రమే కాదు.. భారతదేశానికి కూడ గర్వకారణం అన్నారు. ఇది ప్రారంభం మాత్రమే అని.. నేను నమ్ముతున్నానని అన్నారు. ఇంకా ఇండి యన్ సినిమా ఎంతదూరం వెళుతుందో తాను చెప్పలేనని, కీరవాణి చంద్రబోస్‌కు అభినందనలు అన్నారు. అలాగే దర్శకుడు రాజమౌళి అనే మాస్టర్ స్టోరీ టైలర్ లేకుంటే ఇవి సాధ్యం కాదని, చెబుతూనే ఇవాళ్ల విజయం సాధించిన ఎలిఫెంట్ విస్పరర్స్ టీంకు కూడ అభినందనలు అని పేర్కొన్నారు. ఇంతకు ముందు మీడియా ఛానల్స్‌తో ఆయన మాట్లాడారు. తన తదుపరి ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ, మార్చి 29 నుంచి ఎన్టీఆర్ 30 షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్టు తెలిపారు. ఇంకా టైటిల్ ఫిక్స్ చేయని ఈచిత్రానికి కొరటాల శివ దర్శకుడిగా వ్యవహరిస్తున్నారని ఎన్టీఆర్ తెలిపారు.



## ఆకట్టుకున్న జోడీ...



విశ్వవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకట్టుకున్న ఆస్కార్ 2023 వేడుకల్లో రామ్‌చరణ్, ఉపాసన దంపతుల వస్త్రధారణ మెప్పిస్తోంది.. కస్టమ్ మేడ్ ఎటైర్‌లో చూపుల దృష్టిని ఆకర్షించారు. ఈ జంట అత్యంత ప్రతిభావంతులైననిపుణుల పనితనాన్ని ప్రదర్శించేలా వారి దస్తులు కన్పించాయి.. రామ్‌చరణ్ సతీమణి ఉపాసన కాస్ట్యూమ్స్ కూడ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాయి.. జయతిరెడ్డి డిజైన్ చేసిన స్క్రాప్ రిసైలిక్డ్ సిల్క్‌శారీని ఆమె ధరించారు. బీనా గోయెంకా మెరుగులు దిద్దిన లిలియమ్ నెక్‌ఫీస్ అదనపు ఆకర్షణగా నిలిచింది..

## మనసుకు నచ్చిన సినిమాలే చేస్తున్నా: మాళవిక నాయర్

యువ హీరో నాగశౌర్య, దర్శకుడు శ్రీనివాస్ అవసరాల కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ ఫలానా అబ్బాయి, ఫలానా అమ్మాయి.. ఈ ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఫిల్మ్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. టీజీ విశ్వప్రసాద్, పద్మజ దాసరి నిర్మాతలు.. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. ఈనెల 17న ఈచిత్రం విడుదలకానుంది. ఈసందర్భంగా హీరోయిన్ మాళవిక నాయర్ సోమవారం మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే.. ఈచిత్రం ట్రైలర్‌నుమళ్లీమళ్లీ చూస్తేనే ఉన్నాను. నటిగా నేను ఎవరనేది చూపించే చిత్రమిది.. ఇప్పటిదాకా ఒక నటిగా సినిమాలు చేశాను. నటిగా ఏం చేయాలో అంతవరకే చేశాను.. కానీ ఇది అన్నివిభాగాల పరంగా నాకు దగ్గరైన సినిమా.. ప్రతిభగల దర్శకుడితో పనిచేయటం సంతోషంగా ఉంది.. ఈచిత్రంలో అనుపమ పాత్రలో కన్పిస్తాను. నా నిజ జీవితానికి దగ్గరగా ఏముండదు. నాగశౌర్య పోషించిన సంజయ్ పాత్ర మాత్రం కాస్త దగ్గరగా ఉంటుంది.. అయితే పాత్రలు, సన్నివేశాలు సహజంగా నిజజీవితంలో మనకు ఎదురైనట్టుగా ఉంటాయి.. ఇది ఒకింత ప్రయోగాత్మక సినిమానే.. అలా అని మనకు తెలియని భావోద్వేగాలు కాదు. చూస్తున్నంత సేపు ఓ మంచి అనుభూతి కలుగుతుంది.. ఏం చేసినా ప్రేక్షకులను మెప్పించగలిగేలా తీస్తే చాలు.. ఇందులో సందేశాలు ఇవ్వటం లేదు.. సహజమైన సన్నివేశాలు, సంభాషణలతో స్వచ్ఛమైన వినోదాన్ని పంచుకోబోతున్నాం.. నటిగా చాలా సంతృప్తిగా ఉంది.. ఈ పదేళ్ల ప్రయాణంలో ఎన్నో మార్పులు, మన



ఆలోచనా విధానం మారుతుంది.. మన భావోద్వేగాలు మారుతుంటాయి.. అందుకే నాపాత్రలో నటనకి ఎంతో ఆస్కారం ఉంది. ఈ సినిమాలో ముద్దుసీను నాకు ఇబ్బందిగా అన్పించ లేదు.. ఎందుకంటే అది కావాలని పెట్టిన సన్నివేశం కాదు. కథలోభాగమైన కథకి అవసరమైన సన్నివేశం.. వచ్చిన ప్రతిసినిమానుచేయటం లేదు.. నా మనసుకి నచ్చిన సినిమాల ను మాత్రమే ఎంపిక చేసుకుని నటిస్తున్నాను.. కళ్యాణ్‌మాలిక్‌గారు మంచి సంగీతం అందించారు.. తదుపరి చిత్రాలు అన్నీ మంచి

## 'కబ్జ' అందరినీ మెప్పిస్తుంది: ఉపేంద్ర

ఇండియన్ రియల్‌స్టార్ ఉపేంద్ర హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా మూవీ కబ్జ... పునీత్ రాజ్‌కుమార్ జయంతి సందర్భంగా మార్చి 17న తెలుగు, కన్నడ, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా రాబోతోంది.. ఆర్‌చంద్రు దర్శక నిర్మాణంలో రూపొందిన ఈచిత్రం తెలుగులో ప్రముఖ నిర్మాత ఎన్.సుధాకర్‌రెడ్డి సమర్పకుడిగా హీరో నితిన్ బ్యానర్స్



రుచిరా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎన్ సినిమాస్‌పతాకాలపై తెలుగులో రిలీజ్ అవుతుంది.. తాజాగా ఈచిత్రం యూనిట్ మీడియాతో మాట్లాడింది.. ఉపేంద్రమాట్లాడుతూ, ఇవాళ చాలా స్పెషల్ డే అన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ ఆస్కార్ అందుకోవటం పట్ల యూనిట్‌కు అభినందనలు అని తెలిపారు. కాగా ఈచిత్రం విజువల్ వండర్‌గా ఉంటుందన్నారు. దీని క్రెడిట్‌అంతా ఆర్‌చంద్రుగారికే దక్కుతుదన్నారు. ఈ మూవీ అద్భుతంగా వచ్చిందన్నారు..ఈచిత్రాన్నిప్రేక్షకులు ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత లక్ష్మీకాంత్‌రెడ్డి, శ్రీకాంత్, కోప్రొడ్యూర్ ఆర్కా సాయికృష్ణ, శ్రియాశరణ్ ప్రసంగించారు.

## ఉగాదికి వస్తున్నా.. విశ్వక్‌సేన్



విశ్వక్‌సేన్ తొలి పాన్‌ఇండియా మూవీ దాస్ కీ ధమ్కీ... ఈ నెల 22న విడుదల కానుంది.. మేకర్స్ ప్రమోషన్స్ జోరును పెంచారు.. తాజాగా కరీంనగర్‌లో పబ్లిక్ ఈవెంట్‌ను నిర్వహించారు.. ఈచిత్రం ఈచిత్రం ట్రైలర్‌ను మంత్రి గంగుల కమలాకర్ లాంచ్ చేశారు.. ఈసందర్భంగా విశ్వక్‌సేన్ మాట్లాడారు.. ఈచిత్రం అందరినీ ఆకట్టుకునేలా ఉంటుందన్నారు.. ఈనెల 17న జరిగే ప్రీరిలీజ్ ఈవెంట్‌కు ఎన్టీఆర్‌గారు వస్తున్నారని అన్నారు. ఉగాదికి ఈనెల 22న ఈచిత్రం విడుదల అవుతుందన్నారు.. నేను పూర్తిగా నమ్మకంతో చెబుతున్నానని, వస్తున్నా కొడుతున్నా ఇది విశ్వక్‌సేన్ 2.0 అని అన్నారు. కార్యక్రమంలో ప్రసన్నకుమార్ బెజవాడ,నివేదా పేతురాజ్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కరాటే రాజు, మహేష్, లియోన్ జేమ్స్ మాట్లాడారు.. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది..

## గొప్ప సినిమా చేశానని అభినందిస్తున్నారు:

దిల్‌రాజు సారథ్యంలో శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్, హన్షిత నిర్మించిన చిత్రం బలగం... ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్‌రామ్ హీరోహీరోయిన్లుగా నటించారు. ఈ మూవీని వేణు ఎల్దండి తెరకెక్కించారు.. మార్చి3న విడుదలైన ఈ చిత్రం హిట్ అయ్యింది.. ఈసందర్భంగా



ప్రియదర్శి మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.చాలా మంది ఈచిత్రాన్ని చూసి ఓ గొప్ప చిత్రం అని అంటున్నారు. చాలా సంతోషంగా ఉంది.. మనిషిని లోలోతుగా కదిలించిన చిత్రమని అంటున్నారు. ఈచిత్రం స్టార్టింగ్‌లో నేను కూడ ఎంజాయ్ చేశాను. అప్పటికింకా బుడగ జంగం దేవర పాట రాలేదు. పాట యాడ్ చేసిన తర్వాత ఇంకా హార్ట్ టచింగ్‌గా అన్పించింది.. హాట్‌స్టార్‌లో సేవ్ ది టైగర్స్ వెబ్‌సిరీస్ చేశాను. సుయోధన అనే మరో సినిమాలో నటిస్తున్నాను.. ఇదొక క్రైమ్‌డ్రామా.. కొన్ని రోజులు మాత్రమే షూటింగ్ బ్యాలెన్స్ ఉంది..

## ప్రఖ్యాత నిర్మాణ సంస్థల ప్రాజెక్టుల్లో...

రోషన్ మేకా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో యువ నటుడు.. సీనియర్ నటుడు శ్రీకాంత్, నటి ఊహల కుమారుడు ..ఈ కుర్రాడు మొదట బాలనటుడిగా రుద్రమదేవి



చిత్రంలో తెరపై కన్పించారు. తర్వాత ప్రధాన పాత్రలో తొలిసారిగా నటించారు. నిర్మలా కాన్వెంట్ 2016లో.. మరియు త్తుమ నటుడిగా సైమా అవార్డును అందుకున్నారు.. తర్వాత డాక్టర్ కె.రాఘవేంద్రరావు పర్యవేక్షణలో గౌరి రోణంగి దర్శకత్వం వహించిన రొమాంటిక్ కామెడీ చిత్రం పెళ్లిసంద-డి చిత్రంలో హీరోగా నటించారు. రోషన్ మేకా నటనలో ప్రవేశించే ముందు అధికారికంగా శిక్షణ పొందారు. ముంబైలో బాలీవుడ్‌లో అసిస్టెంట్ డైరెక్టర్‌గాపనిచేశారు. రోషన్ ఇప్పటికే తన లుక్స్, ఆన్‌స్క్రీన్ ప్రెజెన్స్,డైలాగ్ డెలివరీతో తన విలువైన సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. పెళ్లిసంద-డి విజయం తర్వాత రోషన్ కొత్త సినిమాపై అంచనాలు పెరిగాయి.. ఈ యువ హీరో ఇపుడు వైజయంతీ మూవీస్ , వేదాంస్ పిక్చర్స్ ప్రొడక్షన్స్ చిత్రాలతో పఖ్యాత నిర్మాణ సంస్థ ల్లో రాబోతున్నాయని రోషన్ చాలా ఉత్సాహంగా వెల్లడించారు.

## శివన్నారాయణకి మంచి భవిష్యత్తు ఉంటుంది

శ్రీకాకుళం, మార్చి 13 ప్రభాతవార్త



శివన్నారాయణకి మంచి భవిష్యత్తు ఉంటుందని, సమాజానికి సేవ చేసేవారు అవసరమని, వారికే నా మద్దతు అని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రెడ్డి చిరంజీవి కుటుంబానికి ఎంతో గౌరవం, మంచిపేరు ఉందని, ఆ కుటుంబం నుంచి వచ్చిన యువకులు సమాజంలో సేవ చేసి ఈ నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడాలని పిలుపునిచ్చారు. వారికి మంచి భవిష్యత్తు కల్పిస్తామని తన సపోర్ట్ ఎప్పుడూ ఉంటుందని మామీ ఇచ్చారు. ఈ అవకాశాన్ని యువకులు ఉపయోగించుకుని సమాజానికి ఈ ప్రాంత వాసులకు తల్లిదండ్రులకు గౌరవం తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో బలగ ప్రాంతంలో యువకులు, నాయకులు, రెడ్డి చిరంజీవి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శిరీష పరామర్శ

మందస, మార్చి 13 ప్రభాతవార్త



మందస మండలం హంసరాలి పంచాయతీ మాజీ సర్పంచ్ తమిరియ భాస్కరరావు అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స పొందుతున్నారు. హంసరాలిలో భాస్కరరావు ఇంటికి వెళ్లి అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని, అండగా ఉంటామంటూ ధైర్యం చెప్పిన గౌతు శిరీష, ఈ కార్యక్రమంలో శిరీషతో పాటు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా బిజెపి అభ్యర్థి మాధవ్‌దే విజయం

మందస, మార్చి 13 ప్రభాతవార్త



పలాస నియోజకవర్గ బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం పలాసలోని గణపతి రెసిడెన్సీలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ల కన్నారావుఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి మాధవ్ గెలుపు కోసంపార్టీ కార్యకర్తలు ఉత్తరాంధ్ర ప్రాంతం అంతా విసృ్తతంగా ప్రచారం చేయడం జరిగింది.పి.వి.ఎన్.మాధవ్ గత ఎమ్మెల్సీ పదవీ కాలంలో ఉత్తరాంధ్ర ప్రజా సమస్యలపరిష్కారానికి శాసన మండలిలో మరియు బయట నిరంతర కృషి చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసిన ప్రాజెక్టులు, సంస్థలకు రాష్ట్ర పభుత్వం నుంచి భూకేటాయింపులు చేయించడంలో మాధవ్ కీలక పాత్ర పోషించారు. ఇఎస్ఐ, ఐఐపిఇ, ఐఐఎం, గిరిజన విశ్వవిద్యాలయంలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసి భూ కేటాయింపు సమస్యలను పరిష్కరించడంలో సఫలీకృతం అయ్యారు. ఉత్తరాంధ్రలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాజెక్టులకు రైతులు, ప్రజలు తమ భూములను ఇచ్చారు. వారికి సరైన నష్టపరిహారంతో పాటు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేలా పివిఎన్ మాధవ్ కృషి చేస్తున్నారు. వంశధార, తోటపల్లి,మద్దువలస, స్టీలుప్లాంట్, గంగవరం, ఫార్మాసిటి, భార్క్ నిర్వాసితుల సమస్యల మీదపోరాడుతూ వారికి అండగా ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు సకాలంలో ట్రెజరీనుంచి ఇప్పించడానికి కృషి చేశారరు. ఉత్తరాంధ్రలోని కొన్ని ప్రాంతాలను జాతీయస్థాయిలో పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారు. అనేకజాతీయ రహదారులను ఉత్తరాంధ్రకు తేవడం జరిగింది. కాంట్రాక్ట్ టీచర్స్, లెక్చరర్‌ఉద్యోగులకు మినిమం టైంస్కేల్ అమలు చేయడం, ఎంటిఎస్ ఉద్యోగస్తులు, టీచర్స్‌ని క్రమంగా క్రమబద్దీకరణ చేసే విధానాన్ని తీసుకు రావడానికి కృషి చేశారు. నిరుద్యోగయువతకు బాసటగా, ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తున్నారు. ఈ విధంగా ఉత్తరాంధ్ర అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి మాధవ్ నిరంతర కృషి చేస్తున్నారు.ప్రధాని నరేంద్రమోడీ మరియు కేంద్ర ప్రభుత్వ మంత్రులకు నేరుగా చేరువగా ఉండేబిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివిఎన్ మాధవ్‌కు మరొకసారి ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీగాగెలిపించుకుని ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని గ్రాడ్యుయేట్ఓటర్లందరు కోరుకుంటున్నారు. ఓటర్ల ఆశీర్వాదంతో మాధవ్ గెలుపు ఖాయమని బిజెపినాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి ఓబిసి రాష్ట్ర అధ్యక్షులు రొంగలగోపీ శ్రీనివాస్, పలాస విస్తారక్ పిక్కి నాగేంద్ర, పలాస పట్టణ అధ్యక్షుడు పాలవలసవైకుంఠరావు, రామానంద స్వామి, జగదీష్ పండా, కొర్రాయి బాలకృష్ణ, కొంచాడసురేష్, రౌతు చిరంజీవి, మోహన్‌రాజు, ధర్మారావు, హరికృష్ణ, దువ్వాడ రామారావు, ప్రధాన మన్మధరావు, కరుణాకర్, చిలక వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పోలింగ్

గార, మార్చి 13 ప్రభాతవార్త



మండల కేంద్రంలో సోమవారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగాముగిసాయి. ఉదయం 8 గంటల నుంచి జరిగిన పోలింగ్‌లో అధిక సంఖ్యలో ఓటర్లు పాల్గొన్నారు. సుమారు 75 శాతం ఓటింగ్ జరిగింది. పోలింగ్ కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గార ఎస్సై పి.మధుసూదనరావు పోలీస్ బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ కోసం ఓటర్లను ఎంపిపి వైస్ చైర్మన్ పి.వి.రమణమూర్తి, బి.వెంకటప్పారావు, టీడీపీ తరుపున పర్యవేక్షించారు.

## లోకకళ్యాణార్థం మహారుద్రాభిషేకం

కోటబొమ్మాళి, మార్చి 13 ప్రభాతవార్త



కోటబొమ్మాళిలో రేగిడి మండలం ఖండ్యాం గ్రామానికి చెందిన సహస్ర చండీ మహాయజ్ఞ బిరుదాంకితులు బ్రహ్మశ్రీ అంబోలు ఉమా రుద్రకోటేశ్వరశర్మ ఆధ్వర్యంలో కోటబొమ్మాళి గ్రామ పురోహితులు శ్రీవిద్యోపాసకులు సుసరాపు గణపతి శర్మ పర్యవేక్షణలో 27 మంది ఋత్విక్కులు లోక కళ్యాణార్ధం మహా రుద్రాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ అంబోలు ఉమా రుద్ర కోటేశ్వరశర్మ స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పరిషత్తు, మండప పూజలు, వేద స్వస్తి వల పూజలతో ప్రారంభించిన లోక కళ్యాణార్థం మృత్యుంజయ మంత్ర సంపుటిత రుద్ర నమక, చమక పారాయణ అనంతరం చండీ పారాయణ, శ్రీమహా విష్ణు పారాయణ నిర్వహించి సూర్య నమస్కారములు ఆలాగే మహా రుద్రాభిషేక కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం చండీ హోమమునిర్వహించారు. మహారుద్రాభిషేక, సూర్య నమస్కారములు, తదితర కార్యక్రమ తీర్థప్రసాదములు భక్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 27 మంది ఋత్విక్కులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో 74 శాతం పోలింగ్

సంతబొమ్మాళి, మార్చి 13 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళి ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 74 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలం మొత్తం మీద 1067 మంది పట్టభద్రుల ఓటర్లుండగా 794 మంది ఓటు వేశారు. వీరిలో 780 మంది పురుషులకు 573 మందికను చేయగా 287 మంది మహిళలకు 221 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని ఎన్నికల అధికారి రాము తెలిపారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఈ పోలింగ్ మధ్యాహ్నం సమయానికి కేవలం 50 శాతం పోలింగ్ జరిగింది. ఎండ తీవ్రంగా ఉన్నప్పటికీ ఓటు వేసేందుకు పట్టభద్రులు చైతన్యం ఎంగి బారులు తీరారు. సాయంత్రం 3 నుంచి 4 గంటల మధ్య సమయంలోనే ఓటర్లు ఎక్కువ మంది తరలి రావడంతో పోలింగ్ శాతం పెరిగింది. టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి పోలింగ్ కేంద్రానికి వచ్చి ఎన్నికల సరళిని పరిశీలించారు. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కూడా పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. తెదేపా, వైసీపీ నాయకులు, ఓటర్లకు ఓటరు స్లిప్పులు ఇస్తూ క్రమంలో ప్రభావితం చేసేందుకు ప్రయత్నం చేశారు. సంతబొమ్మాళి తహశీల్దార్ చలమయ్య పర్యవేక్షణలో రెవెన్యూ సిబ్బంది ఎన్నికలకు పూర్తి సహకారం అందించారు. అలాగే టెక్కలి సిఐ చంద్రమౌళి ఆధ్వర్యంలో సంతబొమ్మాళి ఎస్సై మధుసూదనరావు, పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఎన్నికల సమయం ముగిసాక కేంలలో ధరణి అనే మహిళా ఓటరుకు అనుమతి ఇవ్వాలని తెదేపా నాయకులు అభ్యంతరం చెప్పడంతో వైసీపీ తెదేపా నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

ఆమదాలవలస, మార్చి 13 ప్రభాతవార్త



ఆమదాలవలసలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికలు ఉదయం 8 గంటల నుంచి అధికారులు ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పోలింగ్ కేంద్రాలు నాలుగు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఉదయం చాలా మంది క్యూలైన్‌లో ఉండడం చాలా మంది ఓటర్లు వెనుదిరిగారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత ఒక్కసారి ఓటర్లు రావడంతో 44, 45 కేంద్రాల వద్ద ఒక్కసారి ఓటర్లు బారులు తీరారు. 43, 43 'ఎ' వద్ద ఓటర్లు పెద్దగా లేరు. మహిళలకు ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేయకపోవడంతో చాలా మంది ఇబ్బందులు పడ్డారు. నాలుగు గంటల వరకు లోనికి ఓటర్లు విడిచిపెట్టారు. ఆ తర్వాత వచ్చిన ఓటర్లను లోనికి పంపించలేదు. ఆమదాలవలస జూనియర్ కళాశాల మైదానంలో ఎన్నికలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై కృష్ణ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆమదాలవలసలో మొత్తం 3123 మంది ఓటర్లుకు గాను 2286 మంది పట్టబద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 837 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోలేదు. మొత్తం ఆమదాలవలసలో 73.19 శాతం పోలింగ్ అయ్యిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.సంపతిరావు తెలిపారు. పోలింగ్ కేంద్రానికి ఆరుగురు సిబ్బంది చొప్పున నాలుగు కేంద్రాలకు 24 మంది సిబ్బంది విధులు నిర్వహించారన్నారని ఎఆర్ఓ తెలిపారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు పోలింగ్

కంచిలి, మార్చి 13 ప్రభాతవార్త

కంచిలిలో సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది.

ఉదయం 8 గంటల నుంచి 11 గంటల మధ్య 16.87 శాతం 162 ఓట్లు పడ్డాయి. 12 గంటలకు 23.2 శాతం, 1గంటకి 33.3 శాతం, 2 గంటలకు 43.3 శాతం, 3 గంటలకు 51శాతం, 4 గంటలకు 63.7 శాతం పోలింగ్ అయినట్లు అధికారులు ఎర్కొన్నారు. పోలింగ్ బూత్ నెంబరు 13లో 960 ఓట్లుకు గాను 725 ఓట్లు పోలింగ్ అయినట్లు చెప్పారు. మగ 452, మహిళలు 273 మొత్తం 725 ఓట్లు పోలింగ్ జరిగాయి. పోలింగ్ బూత్‌ల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కంచిలి ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. ఇచ్ఛాపురంఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు పోలింగ్ కే ంద్రాల వద్దకు వచ్చి పరిశీలించారు.

## పోలీస్‌స్టేషన్ ముందు ఎమ్మెల్సీ దువ్వాడ ధర్నా

సంతబొమ్మాళి, మార్చి 13 ప్రభాతవార్త



పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ నాయకులుపై దుర్భాషలాడి, దురుసుగా పవర్తించిన తెదేపా నాయకులను అరెస్ట్ చేయాలని సంతబొమ్మాళి పోలీస్‌స్టేషన్ ముందు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సోమవారం రాత్రి ధర్నా చేశారు. ఎన్నికల సమయం ముగిసిన తర్వాత కూడా ఒకమ హిళా ఓటరుకు అనుమతి ఇచ్చారని తెదేపా నాయకులు వైసీపీ నాయకులుపై వాగ్వివాదానికి దిగిన విషయం తెల్సిందే. ఈ మేరకు సంతబొమ్మాళి మాజీ సర్పంచ్‌లు మెండ అప్పారావు, కూచెట్టి కాంతారావు, అల్లు రమేష్, చల్ల జగ్గారావు, కల్లాడ శివ, అప్పిని వెంకటేష్‌లు దళిత మహిళ అయిన సర్పంచ్ కళింగపట్నం లక్ష్మితో పాటు ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, జెడ్పీటిసి పాల వసంతరెడ్డి మరికొంత మంది నాయకులపై దురుసుగా ప్రవర్తించినందుకు వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని దువ్వాడ డిమాండ్ చేశారు. మీ ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకంటామని టెక్కలి సిఐ, పోలీసులు చెప్పినప్పటికి దువ్వాడ శాంతించలేదు. చివరకు డిఎస్పీ శివరామరెడ్డి సంతబొమ్మాళి చేరుకుని మీరు ధర్నా విరమిస్తే వారిని అరెస్ట్ చేస్తామని అన్నప్పటికి దువ్వాడ అరెస్ట్‌లు చేశాకే ఇక్కడ నుంచి కదిలేదని పట్టుబట్టారు. దీంతో చేసేదేమీ లేకఫిర్యాదులో పేర్కొన్న వ్యక్తులను గాలించేందుకు వెళ్లారు.

## సాధికారిక దిశగా స్వయంశక్తి సంఘాలు : ఎపిఎం

ఆమదాలవలస, మార్చి 13 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతంలో స్వయంశక్తి సంఘాలు తమంతట తామే సమావేశాలు నిర్వహించుకోవడం, సమిష్టి నిర్ణయాలు తీసుకోగలగడం, పుస్తక నిర్వహణ, జవాబు దారీతనం పెంపొందించుకుని సాధికారత దిశగా అడుగులు వేస్తున్నట్లు వైఎస్సార్ క్రాంతిపదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. సోమవారం మండల పరిధిలో గల వంజంగిపేట గ్రామ సంఘం సభ్యులు షెడ్యూలు ప్రకారం, గ్రామ సంఘం సమావేశం సిబ్బంది సహకారం ఆశించకుండా తమంతట తామే ఐకమత్యంగా నిర్వహించుకుని ఉమ్మడి నిర్ణయాలతో తీర్మానించుకుని సభ్యుల జీవనోపాదులకు సంబంధించిన పరపతి కోసం గ్రామ సంఘానికి ధరఖాస్తు చేసుకున ్న వారిని పరిశీలించి మండల సమాఖ్యకు సిఫార్సు చేశారు. స్త్రీనిధి రుణాలను రీపేమెంట్ చేసుకుని విఓఎ సహకారంతో ఆన్‌లైన్‌లో పొందుపర్చుకున్నట్లు వివరించారు. ఆర్థిక అంశాలతో పాటు సామాజిక అంశాలైన పారిశుధ్యం, మహిళల ఆరోగ్యం, బాలికా విద్యను ప్రోత్సహించడం, బాల్య వివాహాల నిర్మూలనపై మహిళలందరికీ అవగాహన కల్పించడం, తదితర అంశాలపై తమంతట తామే చర్చించుకుని మహిళా సాధికారత దిశగా ప్రయాణిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో విఓఎ చంద్రకళ, గ్రామ సంఘం ప్రతినిధులు, స్వయంశక్తి సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

జలుమూరు/నరసన్నపేట, మార్చి 13 ప్రభాతవార్త



నరసన్నపేట, జలుమూరు, పోలాకి, సారవకోట మండలాల్లో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైంది. నాలుగు మండలాల్లో పోలింగ్ ఒక్క నరసన్నపేట వైకాపా, టీడీపీ నాయకులు మధ్య వాగ్వాదము జరిగిన సమయంలో ఎస్సై జోక్యం చేసుకుని ఇరు వర్గాలకు సర్ది చెప్పారు. నరసన్నపేట పోలింగ్ బూత్ నెంబరు 47-446/593, 48లో 427/605. కాని బూత్ నెంబర్ 46లో సాయంత్రం 6.45 నిమిషాల వరకు పోలింగ్ జరుగుతున్నదన్న సమాచారం మేరకు 845/1231 వరకు జరిగినట్లు తెలిపారు. అదే విధంగా జలుమూరులో బూత్ నెంబర్ 35లో 725/1040, సారవకోట బూత్ నెంబర్ 29లో 829/1102, పోలాకి బూత్ నెంబరు 49లో 541/743 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎక్కువగా పోటీ అనేది టీడీపీ నుంచి చిరంజీవి, పీడీఎఫ్ అభ్యర్థిగా కోరెడ్ల రమాప్రభ పోటీ ఉన్నట్లు ఓటర్లు అంటున్నారు. వైకాపా నుంచి సీతంరాజు సుధాకర్ కూడా గెలుపు తథ్యమని మండల నాయకులు భరోసా పలుకుతున్నారు. పలు పార్టీలకు చెందిన నాయకులు ఓటర్లును ఆకట్టుకునే విధంగా భోజన సదుపాయాలను కల్పించారు. జలుమూరులో ఎమ్మార్వో బి.సత్యం పర్యవేక్షణలో ఎస్సై పారినాయుడు భద్రతా ఏర్పాట్లు చర్యలు తీసుకున్నారు. ప్రశాంతంగా పట్టబద్రుల ఎన్నికలు ముగిసాయి. స్వతంత్ర అభ్యర్థిగా శ్రీముఖలింగంనకు చెందిన నాయుడుగారి రాజశేఖర్ పోటీ చేసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే విధంగా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాసు, మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, బగ్గు లక్ష్మణరావు, ఆయా పార్టీలకు చెందిన నాయకులు, ఎంపీపీ వానగోపి, పిఎసిఎస్ అధ్యక్షులు ముసలినాయుడు, రాజప్పలనాయుడు, కనుసు సీతారాం, వెలమల రాజేంద్ర, బగ్గు గోవిందరావు, రామచంద్రరావు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు దామ మన్మధరావు ఓటర్లు ఆకట్టుకున్నారు.

## పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం

పాతపట్నం, మార్చి 13 ప్రభాతవార్త



పాతపట్నం మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో సోమవారం పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పాతపట్నం మండలంలోని పట్టభద్రులు 1678 ఓటర్లు ఉండగా 863 మంది పురుషులు, 372 మంది మహిళలు మొత్తం 1235 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 73.5 శాతం పోలింగ్ నమోదైందని తహశీల్దార్ రవిచంద్ర తెలిపారు. పోలింగ్ కేంద్రాలను టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై కామేశ్వరరావు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.

## శ్రీశ్రీశ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి కళ్యాణం... కమనీయం


కొత్తూరు, మార్చి 13 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని పారాపురం గ్రామంలో గత మూడు రోజులుగా శ్రీశ్రీశ్రీ వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ ప్రతిష్టా కార్యక్రమం జరుగుతున్న విషయం పాఠకులకు విధితమే. ఈ మేరకు సోమవారం పిఠాపురం పుణ్యక్షేత్ర వాస్తవ్యులు, శతాధిక ప్రతిష్టాచార్యులు, ప్రముఖ వేద వైదిక జ్యోతిష్య మంత్ర శాస్త్ర పండితులు బ్రహ్మశ్రీ ద్విభాష్యం సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో గత మూడు రోజుల కార్యక్రమాల నేపథ్యంలో వేద పండితులచే స్వయంభుహూ శ్రీషిర్డీసాయి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మితమైన ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారి ఆలయ నిర్మాణ దాతలు కొత్తూరుకు చెందిన ప్రముఖ బంగారు వ్యాపారి ఊన్న కామేశ్వరరావు విజయకుమారి దంపతుల కుమారుడు ఊన్న ప్రదీప్‌కుమార్ నగీన దంపతులచే నిర్మించబడిన శ్రీశ్రీశ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో ఆలయ నిర్మాణ దాతలతో పాటు స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే తోట తులసీదాస్‌నాయుడు స్వర్ణకుమారి దంపతుల కుమారులు గ్రామపెద్దలు జిల్లా గ్రంథాలయ మాజీ అధ్యక్షులు తోట నందకుమార్ సతీమణి భాగ్య వసంతలక్ష్మి మరియు తోట కిరణ్‌కుమార్ సతీమణి తోట సుజాతలతో పాటుమరికొంత మంది దంపతులచే విశేష పూజలు గణపతి పూజ, గోపూజ, మండప పూజ, నవరత్నన్యాసము, యంత్ర స్థాపన, పుష్కరాంశమందు పరివార దేవతా సహిత శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి దివ్య ప్రతిష్ట అనురాధా నక్షత్రయుత వృషభ లగ్నమందు బ్రహ్మశ్రీద్విభాష్యం సుబ్రహ్మణ్యశర్మచే స్వామి వారి దివ్య ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిపారు. అనంతరం మహాపూర్ణాహుతి, ప్రాణ ప్రతిష్ట, జీవ కళాన్యాసము, మహాపూజతో పాటు మధ్యాహ్నం సుమారు 5వేల మంది మహాఅన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి దివ్య తీర్థప్రసాదాలు స్వీకరించారు. దీంతో పాటు సాయంత్రం 4 గంటలకు షిరిడిసాయి ఆలయ ప్రాంగణంలో స్వామి వారి శాంతి కళ్యాణం అత్యంత కనుల పండువగా వేద మంత్రాల నడుమ శాస్త్రోక్తంగా వేదపండితులచేఆలయ స్థల ధర్మకర్తలు మరియు ఆలయ నిర్మాణ దాతలు వందలాది మంది దంపతులు, వేలాది మంది భక్తుల నడుమ మంగళవాయిద్యాలతో అత్యంత వైభవంగా జరిగింది. అనంతరం షిరిడిసాయి ఆలయ కమిటీ సభ్యులు, షిరిడీసాయి ఆలయ స్థల దాతలు తోట స్వర్ణకుమారిని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ దాతలు ఊన్న కామేశ్వరరావు విజయకుమారి దంపతుల కుమారుడు ఊన్న ప్రదీప్‌కుమార్ నగీనాలను దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.అలాగే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ నిర్మాణ దాతలు ఊన్న కుటుంబ సభ్యులు వేద పండితులకు దుశ్శాలువ కప్పి ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

మెళియాపుట్టి, మార్చి 13 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు చాపర ప్రభుత్వ హైస్కూల్‌లో నిర్వహించారు. మండలంలో మొత్తం గ్రాడ్యుయేషన్ ఓట్లు 852కి పోలైన ఓట్లు 646. ఇందులో మగవారు ఓట్లు 473, ఆడవారు ఓట్లు 173 పోలయ్యాయి. మొత్తంపైన 75.82 శాతం పోలైనట్లు మెళియాపుట్టి మండల తహశీల్దార్ సరోజిని తెలియజేశారు. పట్టభద్రుల ఓటింగ్ ప్రశాంతంగా జరిగిందని ఎటువంటి గొడవలు జరగకుండా పోలీస్ సిబ్బంది, ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్లు మరియు ప్రజాప్రతినిధులు అందరి సహకారంతో పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని తెలియజేశారు.

## ప్రశాంతంగా శాసన మండలి ఎన్నికలు

వీరఘట్టం, మార్చి 13 ప్రభాతవార్త



మండలంలో స్థానిక బాలికోన్నత పాఠశాలలో సోమవారం జరిగిన శాసన మండలి ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 1319 ఓట్లుకు గాను 949 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 598 మంది పురుషులు, 351 మంది మహిళా పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 71.9 శాతంగా పోలింగ్ నమోదైంది. పాలకొండ సబ్ కలెక్టర్ నూరల్ కమర్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు అందించారు. పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి పోలింగ్ కేంద్రానికి విచ్చేసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాలకొండ సిఐ ఎం.మురళీధర్ పర్యవేక్షణలో గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సిహెచ్ సత్యన్నారాయణ, ఎంపిడిఓ ఎ.ప్రభాకరరావు, ఎస్సై ఎం.హరికృష్ణ తదితరులు పాల్గొని ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



## ప్రశాంతంగా ఇచ్ఛాపురంలో 75 శాతం పోలింగ్

ఇచ్ఛాపురం, మార్చి 13 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్ర నియోజకవర్గ శాసన మండలి అభ్యర్థుల ఎన్నికకు నిర్వహించినపోలింగ్ ఇచ్ఛాపురంలో ప్రశాంతంగా జరిగింది. స్థానిక పంజావీధి మున్సిపల్ పాఠశాల ఆవరణలో పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ నిర్వహించారు. మొత్తం ఓటర్ల సంఖ్య 1446 కాగా పోలింగ్ ముగిసే సమయానికి 1087 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. 75.17 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 11 గంటలకు 73.28 శాతం పోలింగ్ నమోదు కాగా మధ్యాహ్నం 1 గంటకు 77 శాతం పోలింగ్ నమోదైంది. వీరిలో పురుషులు 672 మంది, స్త్రీలు 415 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. తహశీల్దార్ ఎస్.గురు ప్రసాద్, ఎన్నికల డీటీ శ్రీహరి పోలింగ్‌ను పరిశీలించారు. సిఐ ఆర్.ఈశ్వరప్రసాద్ ఆధ్వర్యంలో టౌన్ ఎస్సై కె.గోవిందరావు, రూరల్ ఎస్సై రామకృష్ణ శాంతిభద్రతలు పర్యవేక్షించారు. స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ వినియోగించారు. ఎటవంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. తెలుగుదేశం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ భారతీయ జనతాపార్టీలు పోలింగ్ కేంద్రాల సమీపంలోనే శిబిరాలు ఏర్పాటు చేసి పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తూ ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేశారు. న్యాయవాదులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులు తీరారు. కాశీబుగ్గ డిఎస్పీ ఎం.శివరాంరెడ్డి పోలింగ్ ంంద్రాన్ని పరిశీలించారు

## స్థానిక సంస్థల ఓటింగ్‌కు తరలిన ప్రజాప్రతినిధులు

ఇచ్ఛాపురం, మార్చి 13 ప్రభాతవార్త



స్థానిక సంస్థల శాసనమండలి అభ్యర్థుల ఎన్నిక కోసం నిర్వహించిన పోలింగ్ ంంద్రంనకు మండలం, మున్సిపాలిటీ నుంచి ప్రజాప్రతినిధులు తరలి వెళ్లారు. పలాసలో నిర్వహించిన పోలింగ్ కేంద్రంనకు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రజాప్రతినిధులంతా తరలి వెళ్లారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌పిలక రాజ్యలక్ష్మి,వైస్‌చైర్‌పర్సన్లు లాబాల స్వర్ణమణి, ఉలాల భారతిదివ్య, జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, ఎంపీపీ బోర పుష్ప, వైస్ ఎంపీపీలు, కౌన్సిలర్లు ఓటు వేసేందుకు తరలి వెళ్లారు. తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు కూడా ఓటింగ్‌లో పాల్గొన్నారు.

## పాలకొండ ప్రశాంతంగా ఎంఎల్‌సి ఎన్నికలు

పాలకొండ, మార్చి 13 ప్రభాతవార్త



పాలకొండ మండలంలో సోమవారం జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రులు, స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం కాస్తా మందకొడిగా సాగిన ఈ ఎన్నికలు మధ్యాహ్నం నుండి సాయింత్రం నాలుగు గంటల వరకు ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాలకొండ మండలంలో పట్టబ ధ్రుల ఎంఎల్‌సికి సంబంధించి రెండు కేంద్రాలు, పాలకొండ, రాజాం నియోజకవర్గం స్థానిక సంస్థలకు సంబంధించి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఒక కేంద్రంలో ఎన్నికలు జరిగాయి. పట్టబద్రుల ఎంఎల్‌సికి సంబంధించి పాలకొండ ప్రభుత్వ ఉన్నతపాఠశాల(బాలురు)లో 23, 24 రూముల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా మొత్తం 2257 ఓట్లు వుండగా మొత్తం 1165 ఓట్లు నమోదైనట్టు 67 శాతంగా ఎన్నికల అధికారులు గుర్తించారు. 23వ కేంద్రంలో మొత్తం 804 ఓట్లకు గాను పురుషులు 480, మహిళలు 324 మంది ఓటును వినియోగించుకున్నారు. అలాగే 24వ కేంద్రంలో మొత్తం 1092 ఓట్లకు గాను 730 ఓట్లు పోలింగ్‌కాగ పురుషులు 518, మహిళలు 212 మంది ఓటును వేశారు. ఈ ఎన్నికల ప్రక్రియను పాలకొండ సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్ పర్యవేక్షించారు. అలాగే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డిఎస్‌పి జివి క్రిష్ణారావు ఆధ్వర్యంలో సిఐ మురళీధర్, ఎస్ఐ బి.శివప్రసాద్‌లు గట్టి బందోబస్తును నిర్వహించారు.

**సజావుగా స్థానిక సంస్థల ఎంఎల్‌సి పోలింగ్**

పాలకొండ మండలంలో స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వున్న పోలింగ్ కేంద్రంలో పాలకొండ, రాజాం నియోజవర్గాలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ సోమవారం జరిగింది. రెండు నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 153 ఓట్లు వుండగా వీరిలో 147 ఓట్లు పోలింగ్ అయినట్టు ఎన్నికల అధికారి నూరుల్ కమర్ తెలిపారు. పాలకొండ ఎంఎల్‌ఎ విశ్వాసరాయి కళావతి, రాజాం ఎంఎల్‌ఎ కంబాల జోగులు, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయక్రిష్ణ, ఆనెపు రామక్రిష్ణ, తదితర జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు స్థానిక సంస్థల ఓటింగ్‌లో పాల్గొన్నారు. సంతకవిటి, రాజాం, పాలకొండ వీరఘట్టంకు సంబంధించి నాలుగు ఎంపిటిసిలు ఓటు హక్కును వినియోగించుకోకపోవడం విశేషం. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ పోలింగ్ కేంద్రాన్ని సబ్‌కలెక్టర్‌తో పాటు తహశిల్దార్ సోమేశ్వరరావు, డిఎస్‌పి క్రిష్ణారావులు పర్యవేక్షించారు. సిఐ మురళీధర్, ఎస్ఐ శివప్రసాద్‌ల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఏది ఏమైనా పట్టభద్రులు, స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికలు ఎటువంటి అవరోధాలు లేకుండా సజావుగా సాగాయని చెప్పవచ్చు. వివిధ పార్టీలకు సంబంధించి కార్యకర్తలు ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేయడంలో నిమగ్నమయ్యారు.

**అధికంగా నమోదు కాని పట్టభద్రుల ఓటర్లు**

పాలకొండ మండలంలో సోమవారం జరిగిన పట్టభద్రుల ఎంఎల్‌సి ఓటింగ్ విధానంలో అధికశాతం పట్టభద్రులు తమ ఓటు హక్కును కోల్పోయారు. గతంలో ఇదే ఓటింగ్ విధానానికి తమ ఓట్లు వుండేవని, కొత్తగా రెన్యూవల్ చేస్తే గాని ఓటుహక్కు వుండదని అధికారులు చెబుతున్నారు. అయితే దీంతో పోలింగ్ కేంద్రాలకు ఆధార్, ఓటరు కార్డులు పట్టుకొని తమ ఓటుకోసం గాలించి తిరుగుముఖం పట్టారు. అయితే ఇది ఎలక్షన్ అధికారుల తప్పిదమా లేక మరలా ఓటరు నమోదు చేసుకోవాలని సూచించినా నమోదు చేసుకోని ఓటరు తప్పిదమా అన్నది తెలియరావడం లేదు. పట్టభద్రుల ఓటింగ్ విధానంలో ప్రతిఒక్క గ్రాడ్యుయేట్‌కు ఇంటింటా వెల్లి ఓటింగ్ స్లిప్పులు పంపిణీ చేసేవారని, ప్రస్తుతం ఓటింగ్ ప్రక్రియకు అధికారులు చొరవ చూపలేదని పలువురు గ్రాడ్యుయేట్‌లు ఆరోపిస్తున్నారు.

## ప్రశాంతంగా పట్టభద్రుల పోలింగ్


కోటబొమ్మాళి, మార్చి 13 ప్రభాతవార్త



మండల కేంద్రం కోటబొమ్మాళిలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 34వ పోలింగ్ స్టేషన్‌లో 705 ఓట్లుకు గాను 542 మంది పట్టభద్రులు తమ ఓట్లను వినియోగించుకోగా 76.8 శాతం, అలాగే పోలింగ్‌స్టేషన్ 35లో 938 ఓట్లుకు గాను 657 మంది ఓటు హక్కును వినియోగించుకోగా 70.2 శాతం నమోదైందని రెండు పోలింగ్ కేంద్రాల్లో కలిసి 1648 మంది ఓటర్లు ఉండగా 1199 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారని మొత్తం 73.5 శాతం పోలింగ్ జరిగిందని తహశీల్దార్ జి.ఈశ్వరమ్మ తెలిపారు. అయితే పోలింగ్ కేంద్రంలో ఉదయం నుంచి పోలింగ్ మందకొడిగా సాగింది. పోలింగ్ కేంద్రం వద్ద మంచినీటి సౌకర్యం కల్పించలేదని పట్టభద్రుల ఓటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. టెక్కలి జెడ్పీటిసి సభ్యురాలు దువ్వాడ వాణి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు సౌకర్యం లేదని తహశీల్దార్‌కు నిలదీశారు. టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, టెక్కలి సిఐ సూర్యచంద్రమౌళి, కోటబొమ్మాళి ఎస్సై ఎస్.కె.మహమ్మద్ ఆలీ పోలింగ్ కే ంద్రాన్ని సందర్శించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సతీమణి కింజరాపు విజయమాధవి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోటాపోటీగా వైఎస్సార్ సీపీ, టీడీపీ వాళ్లు శిబిరాలను ఏర్పాటు చేసుకున్నారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

పాతపట్నం, మార్చి 13 ప్రభాతవార్త



సోమవారం ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా సాగాయి. ఉదయం నుంచి తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు బారులు తీరారు. చివరి సమయం వరకు నాలుగు గంటల వరకుకూడా ఓటర్లు లైన్‌లో నిల్చుని తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. పాతపట్నం మండలానికి సంబంధించి పట్టభద్రుల ఓట్లు 1675 ఓట్లు కాగా అందులో 1234 ఓట్లు పోలయ్యాయి. ఇందులో పురుషులు 863 మంది ఓటుహక్కును వినియోగించుకోగా స్త్రీలు 371 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 73.5 శాతం పోలయ్యాయి. వైసీపీ శిబిరం వద్ద ఉదయం నుంచి సందడిగా కనిపించింది. టీడీపీ శిబిరం వద్ద ఒక మోస్తారుగా కనిపించగా బిజెపి, ఇండిపెండెంట్ శిబిరాల వద్ద నిసత్తుగా కనిపించింది. పోలింగ్ శిబిరం వద్దకు పాతపట్నం ఎమె ్మల్యే రెడ్డి శాంతి మరియు మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తిలు హాజరయ్యారు.

## గ్రాడ్యుయేట్ ఓటుహక్కు వినియోగించుకున్న ప్రజాప్రతినిధులు

ఇచ్ఛాపురం, మార్చి 13 ప్రభాతవార్త



స్థానిక పంజావీధి పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రంలో గాడ్యుయేట్ ఓటుహక్కును మున్సిపల్ ప్రజాప్రతినిధులు వినియోగించుకున్నారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, కౌన్సిలర్లు పల్లంటి మధుమూర్తి, టెంక లక్ష్మి, తదితరులు వినియోగించుకున్నారు. తెలుగుదేశం పార్టీ నుంచి 22వ వార్డు కౌన్సిలర్ కాళ్ల దిలీప్‌కుమార్ ఓటుహక్కును వినియోగించుకున్నారు. గ్రాడ్యుయేట్ ప్రజాప్రతినిధులు పట్టభద్ర ఓటుహక్కును మరియు స్థానిక సంస్థల ఓటు హక్కును రెండింటిని వినియోగించుకోవడం విశేషం.

14-03Pg10exHMNWJQE:Layout 1 3/14/23 12:57 AM Page 1



# బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ భారత్ కైవసం



## చివరిటెస్ట్ మ్యాచ్ డ్రా

## 2:1 తేడాతో భారత్ విజయం

**అహ్మదాబాద్:** బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలో చివరి మ్యాచ్ డ్రాగా ముగియడంతో అప్పటికే అగ్రగామిగా ఉన్న టీమిండియా ట్రోఫీని గెలుచుకుంది. చివరి టెస్టు డ్రాగా ముగిసింది. 3/0తో ఐదోరోజు ఆట ప్రారంభించిన ఆస్ట్రేలియా చివరిరోజుఆటను 175/2 వద్ద ముగించింది. చివరి టెస్టు డ్రాగా ముగిసినప్పటికీ టీమిండియా 2:1 తేడాతో బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీని గెలుపొందింది. స్పిన్ ద్వయం అశ్విన్ జడేజా ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా నిలవగా విరాట్ కోహ్లీ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. 2017 నుంచి ఇప్పటివరకూ నాలుగు బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలను టీమిండియా వరుసగా 2:1 తేడాతో గెలుచుకోవడం గమనార్హం. భారత్‌కు సొంత గడ్డపై వరుసగా 16వ టెస్టు సిరీస్ విజయం కావడం గమనార్హం. శ్రీలంకతోజరిగిన టెస్టులో న్యూజిలాండ్ విజయం సాధించడంతో రోహిత్‌సేన వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరింది. జూన్ ఏడో తేదీ జరిగే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాతో భారత్ తలపడనుంది. అహ్మదాబాద్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఉస్మాన్ ఖవాజా 180, కామెరాన్‌గ్రీన్ 114 సెంచరీలు చేయడంతో ఆస్ట్రేలియా 480 పరుగులుచేసింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ 571 పరుగులకు ఆలౌట్ అయింది. శుభ్‌మన్‌గిల్ 128 సెంచరీచేయగా కోహ్లీ 186పరుగులుచేసి కొద్దిలో డబుల్ సెంచరీచేసే ఛాన్స్ కోల్పోయాడు. అక్షర్ పటేల్ 113 బంతుల్లో 79 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. నాలుగోరోజు మరికాసేపట్లో ముగుస్తుందనగా భారత్ ఆలౌట్ కావడంతో బ్యాటింగ్‌ప్రారంభించిన ఆసీస్ వికెట్ నష్టపోకుండా ఆరోజు ఆటను ముగించింది.

నైట్‌వాచ్‌మెన్‌గా క్రీజ్‌లోకి వచ్చిన కునేమాన్ ఆరుపరుగులుచేసి చివరిరోజు ఉదయాన్నే అశ్విన్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. ట్రావిస్ హెడ్ 90, మార్నస్ లబుషేన్ 213 బంతుల్లో 63 పరుగులుచేసి నాటౌట్‌గా కొనసాగాడు. రెండో వికెట్‌కు వీరు 139 పరుగులు జోడించారు. లబుషేన్ భారత బౌలర్లను తీవ్రంగా విసిగించాడు. చివరకు ఆస్ట్రేలియా స్కోరు 173/2 వద్ద మ్యాచ్ డ్రాగా ముగిసినట్లుప్రకటించారు. నాగ్‌పూర్‌వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత్ ఇన్నింగ్స్ 132 పరుగుల తేడాతో విజయం సాధిం చింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 177 పరుగులకు ఆలౌట్‌కాగా 400 పరుగులుచేసిన టీమిండియాకు 223 పరుగుల ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ 91పరుగులకే ఆలౌట్ అయింది. ఢిల్లీ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో భారత్ ఆరువికెట్ల తేడాతో గెలిచింది. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 263 పరుగులకు ఆలౌట్‌కాగా ఓదశలో 125 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన అక్షర్‌పటేల్ 74 పోరాటంతో 262 పరుగులకు ఆలౌట్ అయింది. రెండో ఇన్నింగ్స్‌లో జడేజా ఏడు వికెట్లతో చెలరేగడంతో ఆసీస్ 113 పరుగులకే ఆలౌట్ అయి భారత్ ఆరువికెట్ల తేడాతో గెలిచింది. ఇక ఇండోర్ వేదికగా జరిగిన మూడో టెస్టులో ఆసీస్ తొమ్మిది వికెట్ల తేడాతో విజయంసాధించింది. మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ 109 పరుగులకే ఆలౌట్ అయింది. బదులుగా ఆస్ట్రేలియా 197 పరుగులుచేసింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో టీమిండియా 163 పరుగులే చేయగా 78/1తో ఆసీస్ తొమ్మిది వికెట్ల తేడాతో విజయం సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో లియాన్ ఏకంగా ఎనిమిది వికెట్లు తీసాడు.



## రెండోసారి ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు భారత్

**న్యూఢిల్లీ:** రెండోసారి వరుసగా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ఫైనల్‌చేరిన తొలి జట్టుగా భారత్ చరిత్రసృష్టించింది. క్రైస్ట్‌చర్చి వేదికగా శ్రీలంకతో జరిగిన టెస్టులోన్యూజిలాండ్ థ్రిల్లింగ్‌విక్టరీ అందుకోగానే టీమిండియా అనుకోకుండా డబ్ల్యుటిసి ఫైనల్‌కు అర్హత సాధించింది. గత సైకిల్‌లోనూ డబ్ల్యుటిసి ఫైనల్‌కు చేరిన భారత్ తుదిసమరంలో న్యూజిలాండ్‌చేతిలో ఓడింది. ఇపుడు అదే న్యూజిలాండ్ సాయంతో వరుసగా రెండోసారి టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో అదృష్టం పరీక్షించుకోనుంది. రెండోసారి భారత్ డబ్ల్యుటిసి ఫైనల్‌కు చేరడానికి అనేక సమీకరణాలుకలిసి వచ్చాయి. గత ఏడాదిచివరిలో పాకిస్థాన్ గడ్డపై ఇంగ్లండ్ టెస్టుసిరీస్‌ను క్వీన్‌స్వీప్ చేయడంతోపాటు భారత పర్యటనకు రావడానికిముందు ఆస్ట్రేలియా తమ సొంత గడ్డపై దక్షిణాఫ్రికాను కూడా ఓటమి పాలుచేయడం టీమిండియాకు కలిసి వచ్చింది. బంగ్లాదేశ్‌తోజరిగిన ఏకైక టెస్టులో గెలిచిన భారత్ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాలపై కచ్చితంగా గెలిస్తేనే డబ్ల్యుటిసికి అర్హత సాధించే విధంగా ఉంది. తొలిరెండు టెస్టుల్లో ఆస్ట్రేలియాను ఓడించిన రోహిత్‌సేన డబ్ల్యుటిసి ఫైనల్‌దిశగాముందడుగు వేసింది కానీ ఇండోర్‌టెస్టులో ఆస్ట్రేలియా గెలిచింది. అప్పటికే దక్షిణాఫ్రికా రేసునుంచి దాదాపు విరమించగా శ్రీలంకమాత్రమే ఫైనల్‌రేసులో ఉంది. శ్రీలంక డబ్ల్యుటిసి ఫైనల్‌చేరాలంటేన్యూజిలాండ్‌ను ఓడించాలి. కానీ తొలిటెస్టులో న్యూజిలాండ్ గెలవడంతో భారత్‌కు అడ్డంకులు తొలగిపోయాయి. జూన్ ఏడో తేదీ లండన్‌లోని ఓవల్ వేదికగా భారత్ ఆస్ట్రేలియా మధ్య డబ్ల్యుటిసి జరుగుతుంది. 2021లో తొలిసారి జరిగిన ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో న్యూజిలాండ్‌చేతుల్లో ఓడిన భారత్‌ముందు ఇపుడు మరోసారి ఐసిసిట్రోఫీని గెలుచుకునే అవకాశం ఉంది. 2003 వన్డే వరల్డ్‌కప్ ఫైనల్ తర్వాత భారత్ ఆస్ట్రేలియా ఐసిసి ఫైనల్‌లో తలపడనుండటం ఇదే తొలిసారి.

## డబ్ల్యుటిసి ఫైనల్‌కు రోహిత్‌ప్లాన్!



**అహ్మదాబాద్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాను ఓడించిన టీమిండియా సిరీస్ గెలవడంతోపాటు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హతసాధించింది. జూన్‌ఏడో తేదీ లండన్‌వేదికగా భారత్ ఆస్ట్రేలియాలమధ్య ప్రపంచ టెస్ట్‌ఫైనల్స్ జరుగుతుంది. ఈలోపే ఇరుజట్లమధ్య వన్డేసిరీస్‌తోపాటు ఐపిఎల్‌జరుగుతుంది. ఐపిఎల్ ఫైనల్‌ముగిసిన తొమ్మిదిరోజులకే భారత ఆటగాళ్లు డబ్ల్యుటిసి ఫైనల్‌లో ఆసీస్‌తో తలపడాల్సి ఉంది. వేర్వేరు ప్రాంఛైజీల తరపున ఆడుతున్న ఆటగాళ్ల అంతాకలిసి ఓచోట చేరి లండన్ వెళ్లడం, బలమైన ఆస్ట్రేలియా జట్టును ఓడించడం అంత తేలికేమీ కాదు. టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్‌సైతం ఇదే అన్నాడు. కానీ డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం ఆటగాళ్ల సన్నద్ధతను పెంచడంకోసం కెప్టెన్‌రోహిత్ ఓప్లాన్ వేసాడు. ఐపిఎల్‌లో పది ఫ్రాంఛైజీలు ఆడుతున్నాయని,మే 21నాటికి ఆరుజట్లు ప్లే ఆఫ్‌రేసునుంచి విరమిస్తాయని,ప్లేఆఫ్స్ చేరలేని జట్లకు ఆటగాళ్లను త్వరగా లండన్ విమానం ఎక్కించి అక్కడిపరిస్థితులను అలవాటుపడేలాచూస్తామని అక్కడ వాళ్లు వీలనంతగా ఎక్కువ ప్రాక్టీస్‌చేసేలాచూస్తామని అహ్మదాబాద్ టెస్టుముగిసిన అనంతరం రోహిత్‌శర్మ అన్నాడు. అయితేప్రాక్టీకల్‌గా అమలుచేయలేమని చెపుతున్నారు. ముంబయి జట్టులో రోహిత్, బుమ్రా, ఆర్సీబీలో కోహ్లీసిరాజ్, చెన్నైలో జడేజా,రాజస్థాన్‌రాయల్స్‌లో అశ్విన్ గుజరాత్ టైటాన్స్‌లో శుభ్‌మన్‌గిల్, లక్నోలో కెఎల్‌రాహుల్ ఇలా వేరువేరు ప్రాంఛైజీలకు ఆడుతున్నారు. ఐపిఎల్‌తోపాటు ఐసిసిట్రోఫీ గెలవడంకూడా ప్రతిష్టాత్మకమే టీమిండియాకు తొలిప్రాధాన్యంయిచ్చి డబ్ల్యుటిసికి ఎంపికయని ఆటగాళ్లంతా ఐపిఎల్‌ను పక్కనపెట్టి ముందుగానే లండన్ విమానం ఎక్కడం మంచిదనిక్రికెట్ పండితులు చెపుతున్నారు. అటు ఐపిఎల్, ఇటు డబ్ల్యుటిసి ఫైనల్ బిసిసిఐ ముందు పెద్ద సవాలే. ఎలా డీల్‌చేస్తారో చూడాలి. మొదటిసారి ఫైనల్‌లో ఓడినా లక్కీగా రెండోసారి ఫైనల్‌లో తలపడే అవకాశాన్ని బిసిసిఐ రెండు చేతులా ఒడిసిపట్టుకోవాల్సిందే.

## అఫ్ఘాన్‌తో టి20 సిరీస్‌కు పాక్ కెప్టెన్ షాదాబ్ !



**కరాచి:** పాకిస్థాన్ జట్టుకు కొత్త కెప్టెన్ వచ్చాడు. ఆఫ్ఘనిస్తాన్‌తోజరిగే టి20 సిరీస్‌కోసం పాక్‌జట్టు కీలక ఆటగాళ్లకు విశ్రాంతికల్పించడంతో కొత్త కెప్టెన్‌ను ఎంపికచేసింది. గత రెండేళ్లుగా పరిమిత ఓవర్లలో క్రికెట్‌లోవైస్‌కెప్టెన్‌గా కొనసాగుతున్న ఆల్‌రౌండర్ షాదాబ్‌ఖాన్‌కు పిసిబి కెప్టెన్సీ పగ్గాలు అప్పగించింది. ఈనెల 24న ప్రారంభం కానున్న మూడు టి20 సిరీస్‌లో ఆతడి నాయకత్వంలోనే పాక్‌జట్టు బరిలోకి దిగనుంది. రెగ్యులర్‌కెప్టెన్ బాబర్ ఆజమ్ ఓపెనర్ ఫకార్ జమాన్‌పేసర్లు హారీస్ రవూఫ్ షాహీన్ ఆఫ్రిదిఈలతోపాటు వికెట్‌కీపర్ బ్యాటర్ మహ్మద్‌రిజ్వాన్‌కు పాకిస్థాన్‌మేనేజ్‌మెంట్‌విశ్రాంతి కల్పించింది. 2024 టి20 ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని ఆటగాళ్లపై పనిభారం తగ్గించడానికి కొత్త ఆటగాళ్లనుపరీక్షించడానికి పిసిబి ఈ నిర్ణయం తీసుకుంది. ఆసిఫ్ ఆలీ, హైదర్ ఆలీ, మహ్మద్ హస్నైన్, ఖుష్దిల్‌షా లాంటి ఆటగాళ్లు పాక్ జట్టులో చోటు దక్కించుకోలేకపోయారు. గత ఏడాది చివిరిలో ఆసీస్ గడ్డపై జరిగిన టి20 ప్రపంచకప్‌లో పేలవమైన ఫామ్ రావడంతో పిసిబి వీరిపై వేటువేసింది. ఈ నలుగురి స్థానంలో అన్‌క్యాప్డ్ ఆటగాళ్లు ఇహ్సానుల్లా సయిమ్ ఆయుబ్ తయ్యాబ్ తాహిర్ జమాన్‌ఖాన్‌లను 15 మంద ఇసభ్యులున్న జట్టులోకి తీసుకుంది. అబ్దుల్లా షఫీక్, ఆజమ్‌ఖాన్,ఫహీమ్ అష్రాఫ్, ఇమాద్ వసీమ్‌లకు సైతం పిలుపునిచ్చింది. ఆఫ్ఘనిస్తాన్‌తో టి20 సిరీస్‌కె షాహీన్‌ఆఫ్రిదిని కెప్టెన్‌గా ఎంపికచేయాలని పిసిబి భావించింది. అయితేచివరకు షాదాబ్‌ఖాన్‌పేరును కెప్టెన్‌గా తెరపైకి తెచ్చారు. పూర్తిఫిట్‌గా ఉన్న బాబర్‌కు విశ్రాంతికల్పించి వేలిగాయంతో ఇబ్బందిపడుతున్న షాదాబ్‌ఖాన్‌ను కెప్టెన్ చేయడం ఏంటని పాకిస్థానీ నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. ఇక పాక్‌జట్టులోకెప్టెన్ షాదాబ్‌ఖాన్‌తోపాటు అబ్దుల్లా షఫీక్, ఆజమ్‌ఖాన్,ఫహీమ్ అష్రాఫ్, ఇఫ్తికార్ అహ్మద్, ఇహ్సానుల్లాహ్, ఇమాద్ వసీమ్, మహ్మద్ హ్యారిస్, మహ్మద్‌నవాజ్ మహ్మద్ వసీం జూనియర్, నసీమ్‌షా, జమాన్‌ఖాన్, తయ్యూబ్ తాహిర్, షాన్ మసూద్, నయిమ్ ఆయూబ్‌లు ఉంటారు.

## చివరి బంతికి కివీస్‌ను గెలిపించిన కేన్‌విలియమ్సన్!

**క్రైస్ట్‌చర్చ్:** శ్రీలంకతోజరిగిన తొలిటెస్టులో న్యూజిలాండ్ నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించడంతో అహ్మదాబాద్‌టెస్టు విక్టరీతో సంబంధం లేకుండానే భారత్‌ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరింది. ఐదోరోజు న్యూజిలాండ్ విజయానికి 257 పరుగులు అవసరం కాగా శ్రీలంక విజయానికి తొమ్మిది వికెట్లదూరంలో నిలిచింది. కేన్ విలియమ్సన్ అజేయ సెంచరీకి డారెల్‌మిచెల్ 81 పరుగులతో తోడు కావడంతో కివీస్ విజయం సాధించింది. ముందు బ్యాటింగ్‌చేసిన ఎలంక 355 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ కుణరత్నే 50, కుశాల్‌మెండిస్ 87, అర్థసెంచరీలుచేసారు. మాథ్యూస్ 47, ధనుంజయ డిసిల్వా 46 పరుగులతో రాణించారు. బదులుగా న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 373 పరుగులుచేసింది. కివీస్ ఓదశలో 260 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. కానీ డారెల్‌మిచెల్ 102, మ్యాట్‌హెన్రీ 72పరుగులతోరాణించడంతో శ్రీలంకపై తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం సాధించారు. మాథ్యూస్ సెంచరీతో శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో 302 పరుగులకు ఆలౌట్ అయింది. నాలుగోరోజు ఆటముగిసేసమయానికి డెవాన్ కాన్వే వికెట్ కోల్పోయి 28/1వద్ద ఆటముగించింది. ఐదోరోజు ఉదయం లాథమ్ 24, నికొలస్ 20 వికెట్లనుకోల్పోయిన కివీస్ 90 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లోపడింది. ఈదశలో కేన్ విలియమ్సన్ 194 బంతుల్లో 121పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచారు. డారెల్‌మిచెల్ 86బంతుల్లో 81 పరుగులుచేసి న్యూజిలాండ్‌నుఆదుకున్నారు. వర్షం కారణంగా మ్యాచ్‌కు కాసేపు అంతరాయం కలిగింది. మ్యాచ్ తిరిగిప్రారంభం అయ్యాక కేన్, మిచెల్ శ్రీలంక బౌలర్లతో ఆడుకున్నారు. జట్టుస్కోరు 266 పరుగులవద్ద ఆరోవికెట్‌గా మిచెల్ ఔట్ అయ్యాడు. ఓ ఎండ్‌లో వికెట్లుపడుతున్నా మరోఎండ్‌లోనిలిచిన విలియన్సన్ కివీస్‌ను రెండువికెట్ల తేడాతో గెలిపించాడు.

# యుఎస్ సిగ్నేచర్ బ్యాంకు క్లోజ్

**వాషింగ్టన్, మార్చి 13:** సిలికాన్ వ్యాలీ బ్యాంకు ఉదంతం ఇంకాప్రకంపనలు సృష్టిస్తుండగానే, అమెరికాలో మరో బ్యాంకు మూతపడింది. క్రిప్టో పరిశ్రమతో ఎక్కువగా సంబంధాలున్న సిగ్నేచర్ బ్యాంకును మూసివేస్తున్నట్లు అక్కడి నియం



త్రణ సంస్థలు ఆదివారం సాయంత్రం ప్రకటించాయి. కేవలం రెండురోజుల వ్యవధిలోనే అమెరికాలో ఇలా కీలక బ్యాంకులు మూతపడడంతో బ్యాంకింగ్ రంగంలో తీవ్ర ఆందోళన వ్యక్తమవు తోంది. సిగ్నేచర్ బ్యాంకును 'ది ఫెడరల్ డిపాజిట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎఫ్‌డిఐసి)' తన నియంత్రణలోకి తీసుకుంది. సిగ్నేచర్‌కు గత యేడాది ముగిసే నాటికి 110.36 బిలియన్‌డాలర్ల ఆస్తులు, 88.59 బిలియన్ డాలర్ల డిపాజిట్లున్నాయి. అయితే ప్రస్తుతం బ్యాంకు డిపాజిటర్లు తమ నిధులను ఉపసంహరించు కునేందుకు అనుమతి ఉంటుందని ఎఫ్‌డిఐసి పేర్కొంది. అందుకోసం తాత్కాలికంగా ఓ 'బ్రిడ్జ్ బ్యాంకు'ను ఏర్పాటు చేశామని తెలిపింది. దీని ద్వారా సిగ్నేచర్ కస్టమర్లు, డిపాజిటర్లు తమ నిధులకు యాక్సెస్ పొందవచ్చని పేర్కొంది. ఈ తాత్కాలిక బ్యాంకు గ్రెగ్ కార్మికేల్ అనే బ్యాంకింగ్ నిపుణుడిని సిఇఒగా నియమించింది. సిగ్నేచర్ బ్యాంకు న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న ఓ వాణిజ్య బ్యాంకు. స్థిరాస్తి, డిజిటల్ అసెట్స్ బ్యాంకింగ్ సహా మొత్తం తొమ్మిది విభాగాల్లో ఈ బ్యాంకు సేవలందిస్తోంది. గత యేడాది సెప్టెంబరు నాటికి ఈ బ్యాంకు డిపాజిట్లలో మూడో వంతు క్రిప్టో రంగం నుంచి వచ్చినవే. అయితే తమ క్రిప్టో ఆధారిత డిపాజిట్లను త్వరలోనే 8 బిలియన్ డాలర్లకు కుదించుకుంటామని డిసెంబరులో బ్యాంకు ప్రకటించింది. మరోవైపు తమ సిఇఒ జోసెఫ్ డీపావోలో సీనియర్ సలహాదారుగా మారనున్నారని ఫిబ్రవరిలోనే తెలిపింది. ఆయన స్థానంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎరిక్ హోవెల్ బాధ్యతలు స్వీకరిస్తారని పేర్కొంది. బ్యాంకు ప్రారంభమైన 2001 నుంచి డీపావోలో సిఇఒ, అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. ఎస్‌విబి, సిగ్నేచర్ బ్యాంకు పతనానికి కారణమైన వారిపై కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. అలాగే డిపాజిట్లు సురక్షితంగా ఉంటాయని హామీ ఇచ్చారు. ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, పన్ను చెల్లింపుదారులు సహా మొత్తం ఆర్థిక వ్యవస్థను రక్షించేలా నియంత్రణ సంస్థలు ఒక పరిష్కారాన్ని కనుగొన్నాయని, అందుకు తాను హర్షిస్తున్నానని తెలిపారు.

# బంగారం ధరలు పైపైకి

**ముంబై, మార్చి 13:** బంగారం ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. వరుసగా నాలుగు రోజులుగా బంగారం ధరలు పెరిగాయి. నాలుగు రోజుల్లో దాదాపు రూ.1500కుపైనే పెరిగింది. సోమవారం హైదరాబాద్‌లో బంగారం ధరలు చూస్తే ఆభరణాల తయారీకి ఉపయోగించే బంగారం 10 గ్రాముల ధర రూ.290 పెరిగి రూ.52,160 నుంచి రూ.51,450 ధరలకు చేరుకుంది. ఇక గతవారం స్వచ్ఛమైన బంగారం ధర రూ.56వేలలోపు ఉండగా, ఇప్పుడు రూ.57 వేల మార్క్ దాటేసింది. హైదరాబాద్‌లో స్వచ్ఛమైన బంగారం ధర 10 గ్రాముల ధర రూ.330 పెరిగి రూ.56,890 నుంచి రూ.57,220 ధరకు చేరుకుంది. మరోవైపు వెండి ధర కూడా రూ.800 పెరిగి రూ.69,500లుగా ఉంది. గత మూడు రోజుల్లో కిలో వెండిపై రూ.2,200 ధర పెరిగింది. మార్చి 10 నుంచి మార్చి 13 వరకు 22



క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,550 పెరగ్గా, 24 క్యారెట్ల ధర రూ.1,690 పెరిగింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో కూడా బంగారం, వెండి ధరలు భారీగాపెరిగాయి. గోల్డ్ 2023 ఏప్రిల్‌ఫ్యూచర్స్ 0.79శాతం అంటే రూ.445 పెరిగి రూ.56,595 వద్ద ట్రేడవుతోంది. ఎంసిఎక్స్‌లో సిల్వర్ 2023మే ఫ్యూచర్స్ 1.03శాతం అంటే రూ.645 పెరిగి రూ.63,535 వద్ద ట్రేడవుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో కూడా బంగారం ధర భారీగా పెరిగింది. ప్రస్తుతం ఔన్స్ బంగారం ధర 1,880.20 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో వెండి ధర స్వల్పంగా పెరిగింది. ఔన్స్ సిల్వర్ ధర 21.00 డాలర్ల దిగువలోనేఉంది. ప్రస్తుతం 20.82 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.


# ఎస్ బ్యాంకు షేర్లు పతనం



**ముంబై, మార్చి 13:** ఎస్ బ్యాంకు షేర్లు సోమవారం నష్టాల్లో కొనసాగాయి. ఉదయం దాదాపు 12శాతం క్షీణించి రూ.14.40 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరింది. కొనుగోళ్ల మద్దతుతో తర్వాత కనిష్టాల నుంచి పుంజుకుంది. ఇంట్రాడేలో 3.94శాతం క్షీణించి రూ.15.85 వద్ద ట్రేడయింది. ఆర్‌బిఐవిధించిన మూడేళ్ల లాకిన్ గడువు సోమ వారం ముగియనుంది. దీంతో వ్యక్తిగత ఇన్వెస్టర్లతో పాటు ఎక్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల నుంచి ఎస్ బ్యాంకు షేర్లకు అమ్మకాలు వెల్లువెత్తొచ్చని విశ్లేషకులు అంచనా వేశారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా నేతృత్వంలోని 9 బ్యాంకుల కన్సార్టియం 2020 మార్చిలో ఎస్ బ్యాంకులో సుమారు 49శాతం వాటాను కొనుగోలు చేసింది. రూ.2 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరును రూ.8 ప్రీమియంతో కలిపి రూ.10కి కొనుగోలు చేసింది. ఆర్‌బిఐ ఉద్దీపన ప్రణాళికలో భాగంగా, ఈ వాటా కొనుగోలుకు ఎస్‌బిఐ ముందుకొచ్చిన విషయం విదితమే. ఎక్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లు కూడా ఈ షేర్లను విక్రయించే అవకాశం ఉన్నట్లు సమాచారం. మొత్తం మీద రిటైల్, హెచ్‌ఎన్‌ఐలు, ఎన్‌ఆర్‌ఐలు వంటి వ్యక్తిగత ఇన్వెస్టర్ల వద్ద 135 కోట్ల ఎస్ బ్యాంకు షేర్లు లాకిన్ గడువులో ఉన్నాయి. మరో 6.7 కోట్ల షేర్లు ఈటిఎఫ్‌ల వద్ద ఉన్నాయి.

# జనరల్ మోటార్స్‌తో హ్యుండాయ్ డీల్

**న్యూఢిల్లీ, మార్చి 13:** మహారాష్ట్రలో ఉన్న తలెగావ్‌లోని జనరల్ మోటార్స్ తయారీ కేంద్రాన్ని కొనుగోలు చేసేందుకు 'టర్మ్ షీట్'పై సంతకం చేసినట్లు హ్యుండాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ సోమవారం ప్రకటించింది. భూమి, భవనాలు, యంత్రాలు, ఇతర సామగ్రి కొనుగోలు ఒప్పందంలో ఉన్నట్లు వెల్లడించింది. ఈ ఒప్పందం విలువ ఎంత అనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఈ ఒప్పందం ఇంకా ప్రాథమిక దశ మాత్రమేనని పేర్కొంది. నియంత్రణా సంస్థల అనుమతికి ముందే ఇంకా కొన్ని అంశాలపై స్పష్టత రావాల్సి ఉందని తెలిపింది. అవన్నీ ఖరారైతేనే కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని స్పష్టం చేసింది. హ్యుండాయ్ మోటార్ ఇండియా గత 26యేళ్లుగా చెన్నై ప్లాంట్‌లోనే



వాహనాల తయారీ చేపడుతోంది. ఆ ప్లాంట్ వార్షిక సామర్థ్యం 7.50 లక్షల యూనిట్లు. గిరాకీ పెరుగుతున్న నేపథ్యంలో తయారీ సామర్థ్యాన్ని కూడా పెంచుకోవాలని కంపెనీ భావిస్తోంది. పైగా హ్యుండాయ్ మోటార్ కార్పొరేషన్‌కు హెచ్‌ఎంఐఎల్ ప్రధాన ఎగుమతి వనరుగా ఉంది. ప్రస్తుతం ఇక్కడి నుంచే ఆఫ్రికా, పశ్చిమాసియా, లాటిన్ అమెరికా, ఆస్ట్రేలియా, ఆసియా-పసిఫిక్ ప్రాంతాలకు వాహనాలు ఎగుమతి అవుతున్నాయి.

# టాప్‌గేర్‌లో బాలెనో సేల్స్

**ముంబై, మార్చి 13:** భారతదేశంలో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ 'మారుతి సుజుకి' గత నెలలో మంచి అమ్మకాలను సాధించింది. అమ్మకాలపరంగా కంపెనీ 2022 ఫిబ్రవరి కంటే 10శాతం పెరుగుదలను నమోదు చేసింది. మారుతి సుజుకీ అమ్మకాల్లో బాలెనో 18,592 యూనిట్లను విక్రయించి క్రితం యేడాది ఇదే నెలకంటే 47.91 శాతం వృద్ధిని నమోదుచేసింది. 2022 ఫిబ్రవరిలో దీని అమ్మకాలు 12,570 యూనిట్లు. తర్వాత వరుసలో 18,114 యూనిట్ల అమ్మకాలతో స్విఫ్ట్ నిలిచింది. అయితే స్విఫ్ట్ అమ్మకాలు మునుపటి సంవత్సరం కంటే 4.11శాతం తగ్గాయి. 56.82శాతం పెరుగుదలతో మారుతి ఆల్టో మూడవ స్థానంలో నిలిచింది. ఆల్టో అమ్మకాలు గత నెలలో 18,114 యూనిట్లు. వ్యాగన్-ఆర్ అమ్మకాలు 16,889 యూనిట్లు కాగా, డిజైర్ సేల్స్ 16,798 యూనిట్లతో ఐదవ స్థానంలో నిలిచింది. డిజైర్ అమ్మకాలు 2022లో 3.67శాతం తగ్గాయి. బ్రెజ్జా, ఈకో అమ్మకాలు వరుసగా 15,787, 11,352 యూనిట్లు. ఈ యేడాది దేశీయ మార్కెట్లో విడుదలైన గ్రాండ్ విటారా ఏకంగా 9,183 యూనిట్ల అమ్మకాలతో టాప్10లో ఒకటిగా నిలిచింది. ఎర్టిగా, ఇగ్నిస్ రెండూ 6,472 యూనిట్లు, 4,749యూనిట్లను విక్రయించి తొమ్మిది, పదవ స్థానాల్లో నిలిచాయి. ఎస్‌విబి, సిగ్నేచర్ బ్యాంకు పతనానికి కారణమైన వారిపై కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. అలాగే డిపాజిట్లు సురక్షితంగా ఉంటాయని హామీ ఇచ్చారు. ఉద్యోగులు, చిన్నవ్యాపారాలు, పన్నుచెల్లింపుదారులు మొత్తం ఆర్థికవ్యవస్థను రక్షించేలానియంత్రణ సంస్థలు ఒక పరిష్కారాన్ని కనుగొన్నాయని, అందుకు తాను హర్షిస్తున్నానని తెలిపారు.



# వాణిజ్యం

## స్టాక్‌సూచీలపై ఎస్వీబి ఎఫెక్ట్

### బ్యాంకు సూచీలు భారీ పతనం

**ముంబై, మార్చి 13:** దేశీయ స్టాక్ మార్కెట్లలో సూచీలు సోమవారం భారీ నష్టాలు మూటగట్టుకున్నాయి. మూడోరోజు కూడా మార్కెట్లు నష్టాల్లోనే ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాల్లో సూచీలు లాభాలతో ట్రేడింగ్ ప్రారంభించిన కొద్దిసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. మార్కెట్ల సమయం గడిచేకొద్దీ దిగజారుతూనే ఉన్నాయి. ఇంట్రాడే గరిష్టాల నుంచి సెన్సెక్స్ ఏకంగా 1200 పాయింట్లకుపైగా నష్టపోయింది. నిఫ్టీ ఫిబ్రవరి నెల కనిష్టం కంటే కిందకు దిగజారింది. సిలికాన్‌వ్యాలీ బ్యాంక్ పతనం, సిగ్నేచర్ బ్యాంక్ మూసివేతతో ప్రపంచ మార్కెట్ల సెంటిమెంట్ బలహీనపడింది. ఈ సంక్షోభం తీవ్రత ఇంకా ఏస్థాయిలో ఉంటుందోనన్న అందోళనలున్నాయి. సెన్సెక్స్ 59.033.77వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 58,094.55 వద్ద కనిష్టాన్ని నమోదుచేసింది. చివరకు 897.28 పాయింట్ల నష్టంతో 58,237.85 వద్దస్థిరపడితే నిఫ్టీ 17,421.90 వద్దప్రారంభం అయి 17,113.45 వద్ద కనిష్టానికి చేరింది. చివరకు 258.60 పాయింట్లు నష్టపోయి 17,154.30 వద్ద ముగిసింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువలు 82.11 రూపాయల వద్ద నిలిచింది. సెన్సెక్స్‌లో టెక్ మహీంద్రా మినహా అన్ని షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎస్‌బిఐ, టాటామోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంకు, ఇన్ఫోసిస్ అల్ట్రాటెక్ సిమెంట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు ఎక్కువ నష్టపోయాయి. బ్యాంకు నిఫ్టీ సుమారుగా 850 పాయింట్లు నష్టపోయింది. ఇండస్ ఇండ్ బ్యాంకు 7.33శాతం, ఎస్‌బిఐ 3.15శాతం, యాక్సిస్ బ్యాంకు 2.11 శాతం నష్టపోయాయి. సిఎస్ ఇండస్ట్రియల్ సర్వీసెస్‌లో వాటాను కొనుగోలు చేసేందుకు ఎల్గీ ఎక్విప్‌మెంట్స్ అమెరికా యూనిట్ ఒప్పందం కుదుర్చుకుంది. దీనితో ఎల్గీ షేరు 1.81శాతం లాభపడి 477.50 వద్ద ముగిసింది. అదానీగ్రూప్‌లోని పది కంపెనీల్లో ఐదు షేర్లు ఎగువకు చేరాయి. మిగిలినవన్నీ నష్టపోయాయి. బలహీన మార్కెట్‌లోనూ అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ పవర్, అదానీ టోటల్‌గ్యాస్, అదానీ ట్రాన్స్‌మిషన్ అప్పర్ సర్క్యూట్‌ని తాకడం గమనార్హం. అదానీ ఎంటర్‌ప్రైజెస్ 1.49శాతం నష్టపోయింది. రిలయన్స్ షేర్లు ఇంట్రాడేలో 1.8శాతం నష్టపోయి 2281వద్ద 52 వారాల కనిష్టానికి చేరింది. చివరకు 1.65శాతం నష్టపోయింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.